# నీలగిరి ప్రసంగములు

**మాస్టర్ పార్వతీకుమార్**

3వ రోజు సాయంత్రము

# తొలి ఉపన్యాసము

గురు సంకల్పముగా ఈనాడు ఇచట సమావేశమైన సోదర సోదరీ మణులందరకు హృదయపూర్వాక సోదరాభినందనములు – గురు సంకల్పము వలననే గురు సన్నిధి నుండుటగాని, ఈ చోట కలసి మెలసి ఉండ గలుగుట గాని సాధ్యము. మన మనస్సులు సంసిద్ధతతో తెరువబడి యున్నపుడే సాన్నిధ్యము ఇచటకు దిగివచ్చుట కూడా జరుగును. మన మనస్సు అనేక సమస్యలతో తలమునకలై యుండగా తాను ప్రశాంతత కోల్పోయిన పరిస్థితిలో, సంసిద్ధత లేకపోగా తాను కుంచించుకుపోయి యున్న స్థితిలో తనకు ఒక విజ్ఞానదాయక కార్యక్రమము కూడ కేవలము 'ఇది భ్రమరా' యని అనిపించును. కుంటెసాకు లెపుడూ కాచుకొని ఉంటాయి. కాని ఒక పని నిర్వహించేటపుడు తగు అప్రమత్తత, చురుకుదనము లేకపోతే మాత్రము ఆ కుంటిసాకు గోతిలోపడటము మాత్రము ఖాయమే. ఇహ పరాలకు సంబంధించిన ఏ పని నీవు చేస్తున్నా అందులో చీలిక లేదు– ఇది ఇది అని. చీలికను మనస్సు ఎత్తి చూపిస్తుంది– అసలు పనిలో విభజన అనునది లేనే లేదు.మనం ఆ దృష్టితో చూస్తే మాత్రం అంతగాను, చీలిక కనిపిస్తుంది. మనస్సు విరగదీస్తుంది కాని, హృదయం కలుపుతుంది. ఈ లౌకిక పరిధిలో పనిచేస్తున్నప్పటికీ నీలో ఏ ఒకింతనైనా, దైవముతో కలిపి యుంచవచ్చును. దైవముతో మనలో కొంతలో కొంతనైనా సంధానము ఏర్పడి యుండిన తాను తన విధిని నిర్వర్తించ వచ్చును. పాక్షికముగ నైనను తాను, దివ్యత్వముతో కూడి యుండి, జీవితమున నడచుకొనుటకు అదే సూత్రము. నీలో కొంత భాగము దైవాంశ, మరికొంత భాగము మానవాంశగా యున్నది. ఇది సత్యమే గదా! ముఖ్యంగా మనం దైవశక్తినే ఇహపరమైన కార్యక్రమాల్లోనూ వినియోగిస్తాము, అయితే ఏ క్షణంలో ఏ శక్తిని వినియోగించుచున్నామనే విచక్షణ జ్ఞానము మాత్రము మనకు లేదు. ఒక చక్కని వాక్యమును మనం చెప్పుకుంటాం– 'అంతా దైవమయమే' అన్నింటా అన్ని వ్యవహారములందు దైవమును దర్శించే వానికి, ఆ మహావాక్యము

సత్యము ప్రతి పనిలోనూ చేస్తున్నది దైవమేనని దర్శించినవానికి, ఈ ప్రపంచమున జరిగేదంతా ఒక లీలగ తోస్తుంది. దేని గురించో మీ మనస్సు చివుక్కుమన్నపుడు ఆ సమయములో ఈ మాట లీలగా మీ చెవిని పడ్డదంటే మీరు ఛర్రుమంటారు. అంతా 'దైవలీల' అని ఎవరైనా అంటే సమయా సమయాల్లో చికాకు పడతారు. తాను దైవ చింతనలో నున్నపుడు, తమ జీవ వ్యాపారము లౌకికమైనపుడు ఆ విధమైన ప్రతి స్పందన కలగటం సర్వసామాన్యమే. నీ మనస్సు దైవముపై లగ్నమై ఉన్నదనుకో, అప్పుడు నీ చుట్టుత కలయ చూస్తే, ప్రతివారిలో నున్న ఆ దివ్యత్వమే అంతమంది ద్వారా వివిధ రకములైన పనులు చేయించుచున్న అనుభూతి కలుగుతుంది. ఏ ఎరుక, నిద్రలేవగానే కలుగుతుందో, ఆదే చేతన, నిద్రపోయేటపుడు, ఏ బిందువు నుండి మేల్కొంటుందో అదే స్వస్థానమునకు చేరుకుంటుంది. కాగా, చేతనను ఆధారముగా చేసుకునే మనదేహ వ్యాపారము జరుగుతుంది. జీవస్పందన నాధారముగా చేసుకొనే, జీవవ్యాపారము జరుగుచున్నది. మన శరీరములో జీవము / ఒక సూత్రదారమైతే, చేతన మరియొక సూత్రదారము. భౌతికముగ ఈ రెండు సూత్రములు, మన మనస్సులేక బుద్ధిద్వారా దేహవ్యాపారములను నడిపింపజేయును. చైతన్య రహిత స్థితిలో ఏ పనిని చేయజాలము, మరి ప్రాణశక్తి లేనిదే ఏ రకమైన ఉత్తేజము కలుగదు. మొత్తము జీవ సామ్రాజ్యమున, ప్రతి జీవరాశికి సంబంధించినవరకు ఈ రెండు శక్తులు కలయికయే పనిచేయుచుండును. అందులో నున్న జీవరాసులన్నియు జీవశక్తివలననే చలించ గలుగుచున్నవి. ఒక నిర్ణీత లక్ష్యము కొరకుగాను, ఎరుక యుండుట వలననే, అవి అట్లు ప్రవర్తించును. వారు ఏమి మాట్లాడినా, ఏ దిశగా నడచినా ఈ రెండు శక్తులు అనగా ప్రాణశక్తి మరియు చైతన్యశక్తి ఆధారశక్తులుగా నడిపించుట వల్లనే, కార్యశీలతను క్షుణ్ణముగనే గమనించవచ్చును గాని దానికి ఆధారభూతమైనశక్తి దైవమునకు చెందినదే గాని మనకు కాదు. మనము దానికి చెందిన వారము మాత్రమే. ఇక, 'మన చేతన, మన చైతన్యము' అని మాట్లాడుతాము, కాని నిజానికి 'మన చేతన' అనేది లేదు. మనము ఆ చైతన్యము

నందే జీవించుచున్నాము. 'మన జీవితము' అని అంటాము, ఆ ఉండేది మనకు చెందినది కాదు, అది ఒక జీవ మాధ్యమము, అందులో మనము చలించు చున్నాము. మనము శ్వాసక్రియను జరుపుచున్నాము అని అంటాము, గాని మనము ఉచ్ఛ్వాస నిశ్వాసములు జరుపుట లేదు. శ్వాసయే మనలో శ్వాసక్రియను జరుపుచున్నది. శ్వాసక్రియ మన అధీనమున లేదు, మనమే దాని అధీనమున ఉ న్నాము. శ్వాస వెనుకకు మరలితే, ఇహ, అంతే, మనము ఆ దేహమున లేము! అందుచేత శ్వాసక్రియ మన ద్వారా నడిపించబడుచున్నదా లేక శ్వాసక్రియ మనల్ని నడపిస్తున్నదా మీరు ఎరుకతో నుండగా... అంటే, మీరు పనిలో నున్నట్లే, అన్ని పనులు చేతన వల్లనే నిర్వహింపబడుచున్నవి. మీరు చైతన్య రహితులై, మీరు ఏ కార్యాన్ని నిర్వహించ లేరు. నిద్రించేటపుడు ఏ విధమైన బాహ్య చలనము లేదు కదా! మరి అనేక రకములైన మనస్సులయొక్క పొరలగుండా చేతన కార్యములను నిర్వహించును. గత కాలమునకు సంబంధించిన సంస్కారములు, అనుభవపూర్వకముగా తన మనస్సున ఏర్పడిన విషయ స్పందనలు వలన ప్రతి మనస్సునకు తనదైన విశేషములు ఏర్పడును. మానవజీవులుగా అందరు ఇంచు మించు ఒకర్ని ఒకరు పోలి యుందురు. అయితే, మాటలు, చేతలు, శక్తి యుక్తులు మనందరిలోను వేరువేరుగా ఉంటాయి. ఒకటిగా నుండవు. అలా ఎందుకంటే, మన యొక్క పూర్వరంగములు ఒకలా ఉండవు కదా! సాధారణంగా ఒక విషయాన్ని ఒక దృక్కోణం నుండి చూస్తాము కనుక, భావనలో అందరూ ఒక్కటే అంటాము. అది నిజము కాదు. జంతువులన్నియు ఒక్కటే కాదు. గాడిద గాడిదే, గుఱ్ఱము గుఱ్ఱమే, ఏనుగు ఏనుగే, సింహము సింహమే. అవి అన్నియు జంతువులే, కాని ఒకటి కాదు. ఇక మానవులైన మనలో అందరి మధ్యా సమానముగా నుండే స్వభావ విశేషము లేమిటని, విశ్లేషిస్తే అవి చేతన మరియు ప్రాణము. చేతన నుండే ఉద్భవించిన ప్రాణము, దేహముతో మనల్ని జతపర్చుతుంది. కావున, ప్రధానంగా మనం చేతనం యొక్క అంతర్భాగమే, ఆ చేతన ఒక మడుగువంటిది. దాని నుండీ కొంత, మన దేహములయందుంచబడినది. ఎలా ఉంటుందంటే,

మాటకు, అనేకమైన పాత్రలు ఒక నది యందు ముంచబడిన యనుకొండి. అవన్నీ ఆ నదీ జలాలతో నిండిపోవును, లేని పక్షంలో అవి ఖాళీ పాత్రలే కదా! వానిని ముంచలేదనుకొండి, ఏ పాత్రలో ఆ నదీ జలముంటుంది? ఉండదు. ఆ నదిలో ప్రశాంతముగా నున్న మడుగువలే, అది చైతన్యముతో నిండి యున్న మడుగనుకొండి. ఆ చైతన్యమడుగులో మనమున్నాము, అందులోనే చలనములు, అందులోనే మన జీవి యొక్క ఉనికి కూడా యున్నది. ఈ రోజున ఆ స్థితిని చైతన్యము అని పిలుస్తున్నాము, కాని, 2000 సం॥ క్రిందట ఒక జ్ఞాని (xxxxx) అన్నాడు– జీవించి యున్నాము "కదలియాడుచున్నాము; వానియందే గలదు మా జీవమంత" ఎవరు ఆ "వాని"? ఎవని గురించి ఇధ మిద్దమని పేర్కొనలేమో ఆయన, ఆయనే వాసుదేవుడు – వాసుదేవ సర్వం యితి– అని మన శాస్త్రాలు వర్ణించినాయి. అనగా, ఎల్లర యందును తనకు తానుగా, అంతర్యామిగా ప్రతి వారియందుంటాడో ఆయన మరి మన వరకు మనము ఆయన యందే వశించి యుంటాము. ఆయనలో ప్రతివారము ఉంటాము గనుక మనలో కూడా ఆయన వశిస్తాడు. ఒక నది ఆనాదిలోనే యున్నట్లు! ఇంకా చెప్పాలంటే,పాత్ర నదియందున్నది కనుక నది పాత్రల్లోనూ యున్నది. అదే మాదిరిగా పాత్రలుఅక్కడ లేకపోయినను నది మాత్ర మున్నది కదా! కాగా, పాత్రలలో నది జలములే యున్నవి కావున నదీ పాత్రలలో యున్నది. చెప్పాలంటే వాస్తవానికి మన చేతన, మన ప్రాణము, మన శక్తి యుక్తులు అన్ని ఒక భ్రమ. ఈ మౌళిక మాయ వలననే, ప్రతి ఒక్కరు బాధింపబడుచున్నారు. ఈ మాయ మనలో 'అహంకారాన్ని నిర్మాణము చేయును. ప్రతి ఒకనికి తన గురించి అహంతో కూడిన ఆడంబరముంటుంది.

తతిమ్మా వారి కంటే తాను ప్రత్యేకత కలిగిన వ్యక్తిననే భ్రమతో వారికి దూరం దూరంగా ఉంటాడు, అందుకు తగిన ప్రయత్నము కూడా చేస్తాడు. అందుకు తాను అందరిలో ఏ విధంగా ప్రత్యేకత కలిగియున్నాడో తెలుసుకునేందుకు అనుక్షణం ప్రయత్నం చేస్తూ, ఇతరులు తన కంటే ఏ విషయమున ప్రత్యేకత

కలవారు కారో కూడా గుర్తించటానికే ప్రయాసపడతాడు. ఇతరుల కన్న తాను అధీకుడననే భావనే ఒక మౌళిక సమస్య. నేను ఒక విశేషమైన వ్యక్తిని అనే అజ్ఞానపు భావన కలగటానికి మూలకారణం తాము స్వయం సామర్థ్యం కలవారమని కలిగే భావనల వలన. అలా అనిపించవచ్చు, కాని అది ఎంతమాత్రము వాస్తవము కాదు. మనం స్వయం సమృద్ధి కలిగియున్న వ్యక్తులు కాదు.

ఒక విశ్వజనీనమైన శ్వాస కలదు. అదే శ్వాసను పీల్చుకొనుట, శ్వాసను బయటకు విడచి పెట్టుట చేయును. శాస్త్రము లన్నియు ఒకటిగా చెప్పే సత్యమొక టున్నది. పరమేశ్వరుడు శ్వాసను విడచిపెడితే జీవరాసులన్నియు శ్వాసను పీల్చుకుంటాయి. ఆయన శ్వాసను లోనికి పీల్చుకుంటే జీవరాసులు శ్వాసను బయటకు విడచి పెడతాయి. ఆయన బయటకు శ్వాస విడచిపెడితే మనము లోనికి శ్వాశిస్తామంటే అర్థము చుట్టూ యున్న వాతావరణము నుండి క్రమగతిని ఆయనే గాలిని లోపలికి పంపుట లోపలి నుండి బయటకు విడచిపెట్టుట జరుపుతున్నాడు. మనలో ఒకసారి ఊపిరి ఆగిపోతే గుండె కొట్టుకొనుటకు మీరు చేసే ముష్టిఘాతములుగాని, రకరకాలుగా ఛాతిని రుద్దుట వలనగాని గుండె ఇక ఎంతమాత్రము పనిచేయదు. అప్పుడు మీరు అంతా అయిపోయిం దంటారు ఏమిటి అయిపోవటం? ఏదైతే ఈ పాత్రలలోనికి ప్రవేశించిందో అది వెనుదిరిగిపోయింది! చైతన్యం మన నుండి నిష్క్రమించింది!

వేదాల్లోను, శాస్త్రాల్లోను అనేకానేక పేర్లతో పిలుస్తారు. జీవ చైతన్యమునే, మాస్టరు అని పిలుస్తారు. వేద వాఙ్మయమున మాస్టరు అంటే ఈశ్వరుడే.

ఈశ్వరుడనే పదానికి మరో పేరు 'శివుడు' కాదు. ఈశ్వరుడంటే మాస్టరు సర్వశక్తిమంతుడు. యజమాని శివుడు, విష్ణువు అను దివ్యమూర్తులు కూడా కొంత నిమ్న తరగతికి చెందినవే, ఎందుచేతనంటే 'చైతన్యం' వంటీ ఆధార శక్తి వారికి గూడ కలదు. వెలుగు అనే మడుగు నుండి ఒక ప్రతిమను కనుక సృష్టిస్తే అది విష్ణువు అనబడుతుంది. కాగా ఆయనకు వేరే కార్య నిర్వాహక

ధర్మము నిర్ణయింబపడి యుంటుంది. ఆ వెలుగు కుండము నుండి మరియొక రూపును సృష్టిస్తే శివుడు ఒక సంకల్ప స్వరూపునిగా ఆవిర్భవిస్తాడు. అలా ఆవిర్భవించే కొద్ది, జ్ఞానము, ప్రేమరూపాలు, ఇచ్ఛా, జ్ఞాన, క్రియా శక్తి రూపాదులు వెలవడును. నామావళి వల్లేవేస్తాముగాని వానియొక్క ప్రధాన భావమేదియో తెలుసుకొనము. సమస్య అంతయు అక్కడనే ఉన్నది– భారతీయులు చదువుట మాత్రమే చేస్తారు; ఒక గణేశ, శరవణభవ, శివ, విష్ణు, బ్రహ్మ, దుర్గ ఇత్యాది నామముల యొక్క అర్థము మాత్రము తెలుసుకొనకనే పఠిస్తారు. ఇవన్నీ రకరకాల క్రియాత్మక శక్తి సామర్థ్యములతో కూడిన వెలుగు యొక్క రూపాంతరములే. మాటకి వ్యక్తిగతముగా వివిధ శక్తి సామర్థ్యములు మనము కలిగి యుంటామే, అదే విధముగా ఆ దేవతా మూర్తులు కూడ రకరకాల శక్తి యుక్తులకు అధి దేవతలు, ఈశ్వరుని గూర్చి మీరు ప్రస్తావిస్తే, ఏ చైతన్యమడుగు నుండి విశ్వజనీన మేధస్సు, సౌరమేధస్సు, గ్రహముల మరియు, మౌళికములు వైశిష్ట్యముతో జనీస్తాయో ఆ జన స్థానమునకే ఈ విషయము చెందుతుంది. మీరుమాస్టరు అను శబ్దమును ఉచ్ఛరిస్తే అది వారికే చెందుతుంది– ఆ ఈశ్వరునికీ! ఆయన ఉన్నారు– ఎలా? మనముగా!

**ఈశ్వర :** 'సర్వభూతానామ్ హృదేషి అర్జునస్తథావా!' ఆ మాస్టరు నీ హృదయకుహరము వరకు చొచ్చుకొని వస్తారు. ఇక క్రిందకు, ఒక నిమ్న స్థానమునకు మాత్రము దిగిరారు. ఎలా ఉంటుందంటే అశ్వాన్ని మనము అధిరోహిస్తాము గాని, ఇటునుండి అటుకాదు. ఆయన ఒక కంపనముగనో, ఒక శ్వాసక్రియగనో, ఒక కాంతి కిరణముగనో దిగివచ్చి మనలనుద్ధరించును. మాస్టరు చేయు సహయాము అట్లుండును. మాస్టరుగారు అతి ప్రాచీనులు, ఆద్యులు, ఆపైన ఉన్నదంతయు పర బ్రహ్మమే. ఒక మాస్టరు ఫలనా కార్యము కొరకు సంకల్పిస్తే ఆయన వెలుగుగా రూపాంతరము చెందుదురు. ఆయన ప్రయోజనకరమైన సంకల్పములేని స్థితిలో నున్నచో ఆయన నిర్వచింపబడరు. అందుకే మాస్టరు స్వభావము నందు నిర్వచింపబడు భాగము నిర్వచింపవలను కాని భాగము అని రెండుగా నుండును. సగుణ స్వరూపునిగా నిర్వచింపబడు

భాగము వలన అన్నీ సాధ్యమే. ఆయనే ఆద్యుడు ఆయనే ప్రప్రథముడు కూడా. ఆయనే అదితిగా పిలువబడు చున్నాడు. ఆయనే మహా విష్ణువుగను, శివునిగను, ఆదినారాయణునిగను, సూర్యనారాయణునిగను కొలువబడుచున్నాడు. ఆయనకు సహస్రనామములు కలవు. మరి ఆ నామముల ద్వారమున వారిని గుర్తించగలవు. ఎందువల్లనంటే మనము బుద్ధి జీవులము గనుక! బుద్ధిగాక మనస్సుపైన ఆధారపడి జీవించేటపుడు ఒక రూపానికి మరోరూపానికి గల వ్యత్యాసమును కొలువగలము. అందువలన ఈ పృద్వికి సంబంధించినంత వరకు బాగానే యుంటుంది. మరి దివ్యకార్యములకు అదే ప్రతి బంధకముగా నిలుస్తుంది. ఒకానొక క్రియాత్మక కార్య క్షేత్రమునకు ఒక స్వభావము మేలు కలిగించేదిగా నుంటే అదే మరో క్రియాత్మక కార్యక్షేత్రమున ఒక అడ్డుగా పరిణమిస్తుంది. నదిని దాటటానికి పడవ చక్కని ఉపకరణమే. మరి అదే పడవను తలపై మ్రోయవలసి వస్తే, అది ఇబ్బందే గదా! (అవసరమైతే మోస్తాము కూడా) బాహ్యాపరమైన క్రియాశీల ప్రపంచమున మనస్సు ఒక చక్కని ఉపకరణము. అయితే దానివలన జరుగుచున్న విషయాన్ని చూడగలుగుట, ఈ పృద్వి స్వభావమును లోకం పోకడను కనుగొనుట, మున్నగునవి కాగా, దైవీపరమైన విషయ విజ్ఞానమున ఆసక్తి చూపినపుడు, బుద్ధి లోకమున మనస్సు దానితో లయమగును; ఇక క్రియాశీలతలో ఎటువంటి విభజన ఉండబోదు; అభిప్రాయము నందుగాని, విమర్శయందుగాని, యుక్తాయుక్త పరిజ్ఞాన విషయమున గాని ఎటువంటి తేడాలు లేక అంతయు సమతుల్యముగా నుండును. అంతయూ ఏకత్త్వముగా ఏర్పడి ముచ్చటగనే యుండును. అంచేత దివ్యమందిరమునకు తొలి సోపానమే మనగా 'బుద్ధి' తదుపరి, పరమానంద ప్రాప్తికి ఉన్నతదశలను దాటవలసి యుండును– ఆ పరమ స్థితినే 'సాన్నిధ్యము' అని పిలుస్తారు. అలాగాక, ఎవరైతే నిమ్మతర మనోకక్ష్యలను దాటలేరో వారికి మాస్టరుగారి దివ్య సాన్నిధ్యము లభించదు. వారు ఆ విధంగా సాధన చేయలేరు కనుక వారికది లభ్యము కాదు. మనోమయ కోశమున వారున్నను, వారికి నిర్మలమైన పూర్తిగా సంసిద్ధమగు మనస్సుతో నుండవలయును. చైతన్య శోధనయే

నిరంతర జీవిత క్రియగా యుండాలి. ఒక చెట్టునో, రాతినో చూచునపుడు అది కేవలము రాతి రూపమున నున్న పదార్థము. ఒక కొండ కూడ రాతి యొక్క రూపమే. చాలమంది సాధకులు పాశ్చాత్యదేశముల నుండి ఇక్కడకు వచ్చి నీలగిరి కొండలు గురించి చెప్పబడిన దేవతల కథలు ఎంత వాస్తవమో అనే ఉత్కంఠతో తెలుసుకుందామనుకొన్నారు. కొండలను కలియచుట్టి వచ్చారు. ఏమిటి తెలుసుకున్నారు? చెట్లు చేమలు, రాళ్లు రప్పలు, జంతువులను చూస్తామన్నారు ఏ దృక్పథంతో చూస్తే, ఆ విధంగా కనపడుతుంది ప్రపంచం. అదే రాతిని సచేతనమైనదిగా భావిస్తే అది తన వెనుక అదృశ్యముగాయున్న ఎన్నో గాథలను విప్పుతుంది. ఒక వ్యక్తిని చూస్తే ఏమనిపిస్తుంది? బాహ్యమున రక్తమాంసముల ముద్దేగదా, అని అనిపించవచ్చును. ఆ భావనదాటి, ఆతనితో సంభాషణా పూర్వాక్రమముగా కొంత సమయు గడిపితే, అతనిలో నున్నది రక్తమాంసములు మాత్రమేగాక ఆపైన ఇంకేదో యున్నట్లు, కేవలము మనస్సు మాత్రమే గాక, చిత్రమైనదేదో దాగియున్నట్లు గుర్తించగలవు. మనస్సు వెనుక ఏమి యున్నదో కూడా కొందరు దర్శించగలరు. అచ్చట చైతన్యము ఏమి చేయుచున్నది. మిలుకు మిలుకు మంటోందా? లేక నిశ్చలముగా యున్నదా? కాకపోతే కాంతివంతముగా యున్నదా లేక మరేదో అస్పష్టమైన ఆకారము దానికున్నదా, అనే భ్రాంతి తనలో ఏర్పడక మానదు. అది మిలుకు మిలుకు మని ప్రకాశిస్తే చూచేవాడు దాన్ని చిన్నారి అంటాడు. చుట్టుప్రక్కల అది గందరగోళమును సృష్టిస్తే, తనకున్న శక్తి యుక్తులతో, అపుడు దానిని చేతన వలననే పనిచేయుచున్న స్వచ్ఛమైన స్థిర రూపములు కరుడు గట్టిన మేధ యొక్క రూపముగా భావిస్తారు. స్థిరరూపమును దాల్చిన మేధ స్వరూపములే, భావ స్పష్టతతో పేర్కొకొనబడి యుండును. ఏది మంచిదో ఏది చెడ్డదో వారే నిర్ణయించి ఇతరులపైన ప్ర×××× జేస్తారు. వ్యక్తులకు నైతిక మానసిక నియామావళి ఉంటుంది, అంచేతవారు ఆ నియమావళి ననుసరిస్తూ ఇతరులను ఆ కొలబద్దతో కొలిచి ఒక అవగాహన ఏర్పరుచుకొంటారు. ఇవన్నీ మనస్సు యొక్క లీలలే! వాటిని దాటి మరికొంతలోనికి వెళితే, మరికొంత

ఊర్ధ్వదిశగా పరికించి చూస్తే, మాస్టరు గారి యొక్క సన్నిధి గోచరించును. అందువలన మాస్టరుగారి సన్నిధిని అనుభవించాలంటే మనం ఎచ్చట ఆశీనులై యుండాలి? మాస్టరుగారి యొక్క శీర్షమును తేరిపార చూడాలి. దానినే మొనతేరిన పంచముఖ నక్షత్రం అని అంటారు. ఆ నక్షత్రం పంచేంద్రియములకు, పంచమౌళికములకు, పంచవ్యాకోచ సంకోచములకు, పంచ భావోద్వేగములకు ఒక ప్రతీకగా నిలుస్తుంది. అందుకే మనము.

మీ దేహమున, మనస్సు అతిగొప్ప కేంద్రము. ఒక గొప్ప ఆదర్శాన్ని నిలుపుకొనే బిందువు (తావు) అదే. ఆ ఆలోచన, ద్వేషము, పక్షపాతము, విభజనలకు నీడ నీయదు. ఆ స్థితి బుద్ధి తత్త్వమునకు మిమ్ములను, దగ్గర చేయును. మాస్టరు ఆ కలయిక యందు బుద్ధితత్త్వమునకు దిగి వచ్చును. ఆపైన హృదయ కేంద్రమైన అనాహతమున ప్రవేశించును. బుద్ధి జీవులు మణిపూరక కేంద్రము వరకు విస్తరించగలరు. వారు మణిపూరకం వరకు ఆరోహణము చేయాలి. అందుకొరకు పరిశుభ్రమైన మనస్సు, ఎటువంటి ద్వేషముగాని, దురాశగాని లేకుండా, అన్ని ధర్మములవారు నిర్వచించినరీతిలో ఆ స్వచ్ఛతను కలిగియుండాలి. ఎందరెందరో ఎన్నెన్నో, నైతిక ధర్మాలను, నీతి సూత్రాలను గురించి, సాంఘికాచారల గురించి, మంచి నీయమాలను గూర్చి చెప్పటం తనకు చాలా దృఢమైన సంకల్ప బలం కలిగితే తప్ప వీటన్నిటిని నేర్పటం కుదరదు. అధిక శాతం జనాభాకు అటువంటి సంకల్ప శక్తి ఉండదు. బుద్ధి యనెడు వెలుగును ఒక ఋజు మార్గమునకు అలవాటుచేస్తే, ఇవన్నియు అప్రయత్నముగనే నీలో జరిగిపోతాయి.

అపుడు మంచి అలవాట్లను అనుసరించటానికి పడవలసిన శ్రమ తప్పుతుంది. మంచి అలవాట్లను అలవరచుకోవటం అనేది మనస్సు ఆడే ఒక ఆట. నైతిక మార్గమునకు, మంచి మర్యాదలకు అలవాటు పడుట కూడా మనస్సు యొక్క ఆటే! బుద్ధి కక్ష్యలోనికి గనుక మీరు ప్రవేశిస్తే, ఏది అత్యావశ్యకమో, ఏది సామరస్యమైనదిగా నుంటూ, విభజన సంభవించక నుండునో అను అంశములు కూడ వాటంత అనిగనే జరిగిపోతుంటాయి. ఎవరి సాన్నిధ్యము తమ

హృదయముననే అంతర్యామిగా యుండునో ఆ దరికి చేరమనే మాస్టరు ఎల్లప్పుడూ ఉద్బోధిస్తుంటారు. అసలు నీవు నీ హృదయానికి దగ్గరవుతున్నకొద్దీ మాస్టారు సాన్నిధ్యానికి కూడా దగ్గరవుతుంటావు. ఎప్పుడైతే నీ హృదయమునకు బాగా చేరువుగా నుండుట జరుగుతుందో, నీవైన దృక్పథాలు అభిప్రాయాలు పూర్తిగా తొలిగిపోతాయి. అభిప్రాయాలు, దృక్పథాలు లఘుకోణముల వంటివి. ఈ దృక్పథాలతోనే మనుష్యులు నలిగిపోతూ యుంటారు. ఒకరి అభిప్రాయలు మరొకరి అభిప్రాయలతో సరిపడకపోగానే కదా అభిప్రాయ భేదాలు ఏర్పడుతాయి. దృక్పథాలు మనల్ని పూర్ణం నుండి దూరము చేయును. తమ తమ వ్యక్తిగత దృక్పథాలు తమకుండవచ్చును. మనతో నున్నవారందరిలోనూ ఒకే రకమైన దృక్పథం ఉండాలని కోరుకుంటాము. అది కేవలము అజ్ఞానము నీ ఎదుటివానివారే నీకు సమాన దృక్పథం ఎందుకండకూడదు? ఎవరిది వారికే గొప్ప. ఆ విధంగా దృక్పథాలు ఒకటిగా నుండవు. బుద్ధి కక్ష్యకు చేరువగు కొలది దృక్కోణముల మధ్య అంతరము కరగిపోయి వాస్తవ దృశ్యం గోచరిస్తుంది. మనస్సు యొక్క శీర్ష బిందువును నీవు తాకినపుడు దృశ్య వస్తువు కనపడుతుంది. కొంత శిఖరానికి నీవు చేరినపుడు, ఆ బిందువును చేరటానికి నాలుగు ప్రక్కల నుండి అనేక మార్గాలున్నట్లు నీవు గమనించగలవు. కాని నీవుఒకే పంథాలో ఒకే మార్గాన్ని పోయేటపుడు, ఆ మార్గమే ఏకైక మార్గమని నమ్ముతావు, ఆ మార్గం గుండానే ఆ కొండ శిఖరాన్ని కూడా చేరగలవు.

మరి మీదకు వెళ్లి, 360 డిగ్రీల బిందువు నుండి చుట్టూ ఒకసారి దృష్టి సారిస్తే, ఆ కొండ నారోహణ చేయటానికి, సులభమార్గాలు, కష్ట సాధ్యమైన మార్గాలు, దుర్భేధ్యమైన మార్గాలను కూడ కనుగొనగలవు. ఒక గుంపుతో నున్న వ్యక్తులమధ్య అభిప్రాయ భేదాలు ఎందుకు కలుగుననగా వారి వారికి ఉన్న బలీయమైన భిన్నభిన్న ఆలోచనల వలననే. ఆయా అభిప్రాయాలు ఎంత బలీయంగా ఉంటే, అంత ఎక్కువగా వారికి మానసిక అనార్థాలు అపోహలు కలుగుతాయి. వారి వారి మానసిక భ్రమలకారణంగా వాటివలన ఏర్పడిన

చీలికల కారణంగానూ ఆ బృందమున దూరంగా ఉండాలని ప్రయత్నిస్తారు. ఆ బృందము బాగులేదని, గుంపులో లేకపోతేనే బాగున్నామని అభిప్రాయపడతారు. ఆ జట్టు జరిపే కార్యక్రమాలు నచ్చక, అవి లేకపోతేనే బాగున్నామని తలంచెదరు. మనం పాల్గొనుట తగ్గించుకొని, తప్పకుందామని కూడా భావిస్తారు. ఇవన్నీ కూడా మానసిక భ్రమలే. అలా ఎందుకు భావిస్తున్నదంటే, విభిన్నదృక్పథాల వల్లనే సయోధ్య సాధించలేక! అంచేత ఆ బుద్ధి యొక్క కల్పన ననుసరిస్తే, రకరకాల దృక్పథాలు ఒకటొకటిగా మాయమై ఎదుటివారి యొక్క వాదన, నీ యొక్క అభిమతములను జోడిస్తే చక్కని ప్రణాళికా రూపము వచ్చి ఒక వాస్తవిక దృశ్యాన్ని మీరు చూడగలరు. గమనిస్తున్నారు– మాస్టరుగారి చూస్తున్నారు. ఆ వెనుక నాకు MTA కనిపిస్తుంది, దానివెనుక ATM కనపడుతున్నది. దృక్కోణము మారితే అవి ఆవిర్భావము మొదట స్పష్టమౌతుంది. మీరు అసమ్మతిని చూపేకన్న ఆమోదాన్ని చూపుతారు, సహకరించటానికి ఎక్కువ యిష్ట పడతారుగాని పోటీపడటానికి, ఆదేశించటానికి మొగ్గుచూపరు. చాలామందికి ఒక విషయ సాధనలో ఇదొక్కటే మార్గము, అన్యమార్గము లేదంటారు. అదే విషయమున, మీరు బుద్ధి కక్ష్యలో ప్రవేశిస్తే, కేవలము ఏదో ఒకే ఒక్క మార్గముండదు. పాశ్చాత్య దేశాలు చేసే ప్రబోధముల ప్రకారము, అక్కడ ఒకే ఒక్క మార్గము మాత్రమే కలదు. ఎంత సంకుచితమైందో అది! అంచేత పాశ్చాత్య మేధావి వర్గం వారు అందునుండి మెల్లమెల్లగా బయటపడాలని ప్రయత్నిస్తున్నారు. అనంతకోటి అవకాశాలు, ఉపాయాలు ఉన్నాయి. మీరు ఒక అవకాశమును గురించి చెప్పగలరు కాని ఎక్కువ అవకాశాలుంటాయి. కనుక ఈ దృక్పథములు లయమైతే వాస్తవ దృశ్యం వెలుగులోనికి వస్తుంది. ఆ దృశ్యానుభూతి కలిగినపుడు మీరు ఆదృశ్యాన్ని వేరే విధంగా చూస్తారు. ఈ నీలగిరులలో చాలా విషయాన్ని ఆ విధంగా చూచుట జరుగుచున్నది.

అంచేత, అసలు విషయానికి వస్తే, మాస్టరుగారి సాన్నిధ్యాన్ని గుర్తించ గలగటం ఎప్పుడు సాధ్యపడుతుందనగా మనం మన మనస్సు యొక్క అగ్ర

కేంద్రమున నున్నపుడు ఆ మనస్సు ద్వేషము లేక యుండును. అందుకొరకే, మనవారు ఏమీ చెప్పారంటే, ప్రార్థన జరుపటానికైనా మానసిక ప్రశాంతత ఉండాలి. చాలామంది ప్రార్థనా సమయానికి ప్రశాంత చిత్తము కలిగియుండరు. ఎందువల్లనంటే, అప్పటికే వారు తమ బృందములో చుట్టు నున్న సహచరుల వలనగాని లేక తమ ఇంటనైతే, కుటుంబ సభ్యుల హంగామావలన ఎవరు వచ్చారు, ఎవరు వెళ్లిపోయారు– అనే సంగతుల వలన స్థిమితమును కోల్పోతారు. ఎవరి వేగం వారిది. వారి కుంటుంది. ఎవరి జ్ఞానము వారిది. మనస్సు సామాంతరంగానే పరుగిడుతుంది, అంతేగాని నిడివిగా కాదు. ప్రార్థన ఎల్లప్పుడు ఊర్ధ్వముఖంగానే సాగే ఒక క్రియ – సమాంతరంగా జరిగే క్రియకాదు. ప్రార్థనా సమయమున, మనస్సు ఒక ప్రేరణకులోనైయుండగా మాత్రము జరిగేది సమాంతర మానసిక క్రియ నిజానికి భయంకరమైనదే. ఎందుచేతననగా "నేను ప్రార్థనలు చేయనపుడే బాగున్నాను" అనే తలంపును కలుగజేస్తుంది. ఇది ఎందువలనంటే, ఊర్ధ్వ ముఖత్వము లేకపోగా, చేసే క్రియ గాడి తప్పిన దన్నమాట. మనకు ప్రశాంత చిత్తవైఖరి ఏర్పడి యున్నచో గురి కుదురుతుంది. ఆ ప్రశాంతతలో ఏదేని మాస్టరుగారి యొక్క రూపమును స్మరించినను, లేక వెలుగు యొక్క ప్రకాశమును గూర్చి యోచించినను లేదా, ఒక పవిత్ర కొండను గూర్చి దీక్షగా భావించినను క్రమముగా ఆ గుర్తుద్వారా వెలుగు ఉత్పన్నమై సమీపించుచున్న దను భావము కలుగును. మరి మీరు ఏ పనిలో నున్నా, రోజంత ఆ వెలుగును చూచుటకు ప్రయత్నించ వచ్చును. ఈ క్రియ ఆధ్యాత్మికమైనదని, ఈ క్రియ ప్రపంచమునకు సంబంధించినదని మాత్రము దానిని భావించ వద్దు. అచ్చట నున్నదంతా ఒకే వెలుగు. సర్వాంతర్యామి ఎల్లప్పుడూ పనియందు నిమగ్నమై యుండును. అలాజరుగకపోతే ప్రాపంచిక పనిపాట్లు కూడా నిలచిపోవును. జీవము ప్రకాశించని ప్రాపంచిక పరమైన పనులు మీరు చేయవచ్చును. ఎలా ఉంటుందంటే, భూగోళమును సమాంతరరేఖ మధ్యగా నున్నట్లు భావించి విభజించు చున్నాము గదా! అదేమోస్తరుగా జీవిత కాలాన్ని గూడా ఆధ్యాత్మికము మరియు

ప్రాపంచిక జీవితముగా విభజిస్తాము. నిజానికి అచ్చట ఎలాంటి విభజన రేఖఅంటూ లేకపోయినను సరే! ఉన్నది సర్వాంతర్యామి ఒక్కటే. ఆవిభజన దృష్టితో చూచేవానికి ఒక విభజన రేఖ ఉంటుంది. ఆ రేఖను కొన్ని చోట్ల యున్నట్లు చూడాలనుకున్నవానికి, మరికొన్ని చోట్ల లేదని భవించు వానికి అయితే మాత్రము ఆ విభజన రేఖ అచట లేనే లేదు. అది పరిమితం చేయబడలేదు. మాస్టరు గారు కాలానికి బద్ధులు కారు- ప్రొద్దుట 6 గం॥లకు గాని సాయంత్రం 6 గం॥లకు కాని సర్వకాల సర్వావస్థలయందు ఆయన సన్నిధి వెలుగుచునే ఉన్నది.

ఆయన విశాఖపట్నం, బెంగుళూరు, విజయవాడ, నాగర్ కర్నూల్‌లో దర్శనమియకుండా, ఒక్క నీలగిరుల్లోనే ఉంటారనటం సరి కాదు. ఆయన ఒక ఊరుకు పరిమితం కాదు. ఆయన కాలానికి బద్ధుడు కాడు. అవన్నీ ఆయన నుండి ఉద్భవించినవే. కాలము, ప్రవేశములు ఆయన ద్వారానే ఏర్పడినాయి. నామరూపాలకు అతీతుడు. అది ఒక మహత్తర శక్తి.అది మాస్టరుగారు. మనం నిత్యం నమస్కారమ్స్ మాస్టర్ అనే స్వాగతాంజలితో చేసే ప్రార్థన, వారిని ఉద్దేశించి చేసిన పిలుపు. ఆ మాస్టరు ఒకానొక రూపమున దర్శనమిస్తారు. తరువాతి సోపానము, ఆయనను ఒక కిటికీ ద్వారాను, ఒక రూపమునను ఆయాన్ని దర్శించటమే.అనంతమైన ఎరుకతో అనంతాకాశమునకు ఎదురుగా యున్న ఒక గవాక్షము. అంచేత మీ సమయాన్నంతను ఆ కిటికీ వైపు చూట్టానికో, లేక ఆ కిటికీ గుండా బయట కనుపించే ఆకాశమును వీక్షించటానికో ప్రయత్నిస్తారు. అయితే ఇక్కడ ఆకాశమే మాస్టరు, కిటికీ మాస్టరు యొక్క అనేక రూపములలో ఒకటి. మీరు మీ కిటికీ నుండి చూట్టమూ, ఆయన తన కిటికీత ద్వారా చూట్టానికి ప్రయత్నం చేయటం, దాని ద్వారానే సంభాషణ జరుపటం, ఇదంతా ఏదో తెలివి తక్కువనిపించవచ్చు.

కొన్ని గవాక్షము లున్నాయి. వాటికి నిడువు కడ్డీలు నాటబడి ఉంటాయి. దైవము యొక్క ఫాలభాగమున నిడువు ఊచలున్నాయి, అని మీరు వర్ణించవచ్చు. అడ్డముగా యున్న కిటికీలు గుండా మీరు చూచి మాస్టరు నుదుటను విభూతి

పట్టీలున్నాయని ఒక అనుభూతిని పొందవచ్చును. ఇవన్నీ ఏమిటి? మనస్సు మనతో ఆడే ఆటలు మీరు రూపాన్ని దాటి వెళితే, అచట నుండేది శక్తి. ఆశక్తికి అనేక రూపకల్పన కనువుగా మారే సంభావ్యతా శక్తి కలదు. అది అంతయూ విద్యుదైస్కాంత క్షేత్రము. అదే మనము అనేక నామములతో పిలిచే దైవము. భారతీయులు కనుగొన్న సాంకేతిక జ్ఞానమున, అదీ విద్యుచ్ఛక్తి అని పిలువబడి, అనేకానేక ఉపకరణములకై వాడబడుచున్నది. అదే సూత్రముగా, ఎన్నో దేవతామూర్తులద్వారా ప్రత్యేక ప్రయోజనములను సంపాదించవచ్చును. ఒక కార్యసిద్ధిప్రయత్నమున, దానికి పొందికను ప్రసాదించేవాడు గణేసుడు. గందరగోళ పరిస్థితి నుండి క్రమమార్గమున సర్ది పెట్టగలిగేవాడు గణపతి– తనప్రత్యేకత అది! ఆశక్తి బృహస్పతి యొక్క నైజము. మీరు సక్రమముగా యున్నచో అనేక విషయాలను ఆకళింపు చేసుకొనవచ్చును. అవ్యవస్థస్థితిలో ఎక్కువ విషయ గ్రహణము జరుగదు.

రంగు రంగుల తోరణాలు, సంగీతం మొదలైన అలంకరణలు ఎందుకు చెయ్యవలసి వస్తుంది. ఆహ్లాదకర వాతావరణం వలన మనస్సునకు ఉత్తేజంతో పాటు చేపట్టిన కార్యక్రమం పట్ల మరికొంత దృష్టి పెరుగుతుంది. అన్నింటి కన్న, నీవు మాస్టరుగార్ని భక్తితో స్వాగతించ గలవు. ఇక్కడ 'మాస్టరు' అనే మాటకు భావమేమంటే, మొత్తము విశ్వానికి ఎవరు ఆధారభూతుడో వారు. ఈశ్వరుడన్నా అదే అర్థం 'మాస్టరు' అన్నా అదే భావన. కాకపోతే అదే భావాన్ని ఒకరు ఇంగ్లీషులోను, ఒకరు సంస్కృతంలోను మరొకరు తెలుగులోను చెప్పి, తమలో తాము పోట్లాడుకుంటారు. ఇక్కడ స్పైయిన్ పౌరుడుంటే, ఆయన "మొయిస్ట్రో" అని అంటాడు. అదంతా ఒకటేనండి. అసలు ఏమిటో అర్థం చేసుకొనకుండా మనం తగవులాడుతాం. ఈ 'మాస్టరు' మొట్ట మొదటి వాడు కావున 'గురు' అని పిలుచుట జరుగుచున్నది. 'గురు' అనగా నేమి? 'గురు' అంటే 'లఘు' కాదు. ఆయన 'చిన్నవాడు' కాదు. ప్రతీది ఆయనముందు చిన్నదే అది 'గురువు' అంటే. ఒక మూసగుండా జరిగే శక్తి పాతము ప్రయోజనకరముగా నున్నచో అది కూడా మాస్టరు అని పిలువబడును ఒక వేణువు ద్వారా శక్తి

ప్రసరింపబడినట్లు ఒక వెదురు బుంగద్వారా శక్తి ప్రసరింపబడినట్లు శక్తిని తన ద్వారా ఇతరులకు పంపిణి చేయుటకు తన్నుతాను అర్పణచేసుకొన్నపుడు, తాను ఒక ఉపకరణముగా పనిచేయుటకు సంసిద్ధత తెలియజేయునపుడు అతడు మాస్టరుగా పిలువబడును. నిజానికి మాస్టరు అక్కడున్నట్లే, మాస్టరు అక్కడనే ఉన్నారు గూడ మాస్టరు అనంతుడు, శాశ్వతుడు. మాస్టరు మాస్టరునకే ఒదిగి బొదిగి యుంటాడు. అతడు మాస్టరుచేతిలో ఒక వేణువుగా మారిపోయాడు. ఆ వేణువుననే గానం చేస్తాడు. ఆయన భగవంతుని యొక్క ఉకపకరణము– ఆయన ద్వారానే అన్ని కార్యములు నిర్వహింపబడును. ఆయనకు ఆయన ఏమీ చేయడు. కాలువను మాత్రం ఆయన తెరుస్తాడు. ఆ జగద్గురువు దాని ద్వారా ప్రసరిస్తాడు. ఒక తటాకము నుండి నీటిని, నీ స్నాన గదికి పంపవలెనన్నచో కుళాయి, గొట్టము రెండూ ఏర్పాటు చేయబడ్డాయి. గొట్టము సరిగా అమర్చినచో, కుళాయి చక్కగా పనిచేయునపుడు, కావలసినంత నీరు నీకు లభిస్తుంది. నీకు కుళాయి నీటిని ఇస్తున్నదా? నీరు తటాకమునుండి వచ్చును. తటాకము నీరుఇస్తున్నదా? వర్షపాతము వలన తటాకము ఏర్పడుతుంది. వానల నిచ్చేదెవరు? ఆ విధంగా ప్రశ్నిస్తూ మూలనికి పోతే విషయము వేరేగానుంటుంది. అంచేత నీవు చూచేది ప్రత్యక్షబ్రహ్మను, పరోక్షబ్రహ్మను మాత్రమే. అదే ప్రత్యక్ష గురువు, పరోక్ష గురువు! కనుక సగుణబ్రహ్మము నుండి నిర్గుణ బ్రహ్మమునకు మార్గము సుగమము. అది మీకు నేరుగనే కనిపించును. ఎందుచేత అది మీయందే ఉన్నది గదా! అందువలన ఇది క్షేమము అని విశ్వసిస్తారు. ఇది మనయందలి దైవము యొక్క స్థానము (మాడుచూపుతూ) దైవము మనలోనికి ప్రవేశించే ద్వారము. ఈ కపాలము ద్వారా మనలోనికి ఆయన ప్రవేశిస్తారు. మీరు నాభి చక్రము నుండి హృదయ కేంద్రమువరకు ఎదిగితే ఆయనే ప్రవేశిస్తాడు. హృదయము వరకూ దిగివచ్చి మిమ్ము‌ను కలుస్తారు. తరువాత రోజుల్లో ఆ దిశగా మీరు సాధించే ఉన్ముఖత్వము వలన, ఆ శక్తితో మీరు గావించే అనుసంధానము వలన ఇక్కడ (హృదయ స్థానము) ఆయనతో సమావేశము జరుగును లేక వారి అనుగ్రహము వలన మీ

సహస్రారమున కూడ సమావేశము లభించవచ్చును. ఎక్కడ సమావేశము జరగాలి అనునది మీ నిర్ణయముతో సంబంధము లేదు. వారి సాన్నిధ్యమును అనుభవించుట, ఉన్ముఖత్వం పెరుగుట అను ఈ రెండు క్రియలపై సమావేశము నిర్ణయింపబడుతుంది. చాలామందికి మాస్టరు అనే పదానికి సరియైన అర్థమే తెలియదు. అవగాహన లేక అనేక వక్రభాష్యాలు మన బృందములో చెబుతారు. మనుష్యులు అటువంటి పదాలను అణగద్రొక్కి వారికి తోచిన భావార్థాలను చొప్పిస్తారు. అలా తేలికగా వాడిన కొన్ని మాటలు 'బాబా' 'స్వామి', ఈశ్వర 'మాస్టర్' 'వాసుదేవ' 'సదాశివ' మొదలగునవి. ఒకరు 'వాసుదేవ' అని స్మరించవచ్చును, మరొకరు 'సదాశివ' అని అనవచ్చు మరికొందరు పదేపదే మహాలక్ష్మి అనవచ్చు– ఏ నామమైతేనేని, ఆ నామము వెనుక నున్న శక్తి ఏ పాటిదో గుర్తించాలి. ఆ మహాశక్తి నుండి అనేక శక్తు లుద్భవించ గలవు. అదో విద్యుత్కేంద్రము, ఎన్నెన్నో మహా ప్రయోజనములు ఒన గూడు చున్నవి. ఆ శక్తి నీ చేత ఆలోచింప జేయు చున్నది. నీలోని ఉచ్ఛ్వాస నిస్వాసములను నడిపించుచున్నది నీ ద్వారా జరిగే ప్రతి పనిపాట్లకు ఆధారభూతము. అది లేకపోతే చలనమే లేదు, జీవ వ్యాపారములు బంద్. ఆ దిశగా ఉన్ముఖత్వమును కరిగి యుండుటయే యోగము. వేరుగా యున్నదాన్ని మొత్తముతో కలుపుటయే యోగము. వ్యక్తులు యోగా గురించి అనేక అర్థాలు చెబుతారు, అంచేత ఆ మాట కూడ విపరీతముగా అరగదీయబడినదే నని చెప్పాలి. అంతర్యామిగా నున్నవానితోను, నీ చుట్టుతా ఆవరించియున్న వానితోను, సంయోగము చెందదలచి నిరంతర ప్రయత్నము చేయుచున్నచో మీరు యోగమునే చేయుచున్నారు. దానికి ఇన్ని పని గంటలని ఉండదు. నిర్లీత సమయమనిగాని యుండదు. నిర్లీత సమయాల్లో మాత్రము చేయు ప్రయత్నము యోగాభ్యాసము కాదు. అదేదో ఫేషన్ అనబడుతుంది. జీవితమంతయు యోగమే! నీవు అది జీవించాలి. అది నీతో కలుపబడి యుండును. నీకు మాత్రము ఆ ఎరుక లేకున్నది. నీవు దానితో సంధానపడవలసిన పనిలేదు. అది జరిగియే యున్నది. నీవు గాలిని పీల్చుట లేదా? ఆలోచించుట లేదా? నీ ఆలోచనలకు మూలమేది? నీవు

గాయత్రీ మంత్రాన్ని ధ్యానిస్తావు, కాని అది ఏమో తెలియదు నీకు! దేనిని గురించి గానము చేయుచున్నవో తెలియకనే, గానుగుమిల్లులా యాంత్రికంగా గానము చేస్తూ యుంటావు. అందువలన ఆశక్తి నీలో నిక్షిప్తమై నీవు చేసే ఆలోచనకు, గమనమునకు, అవగాహనకు వినియోగింపబడు చున్నది. అటుగా మనస్సు మ్రొగ్గుటయే దానితో, ఎరుకలోనే, సంయోగము చెందినట్లే. స్పృహలేక పోయినా దానితో సంధానము జరిగినది. ఇపుడు స్పృహ కలిగియుండి అది ఏమో తెలుసుకోవాలి. ఆదేదో నీకునచ్చిందిలే అనుకోకు. అది అప్పటికే జరిగింది, ఉన్నది ఉన్నట్లైతే అది ఉండేటపుడు, దానిని ఆధారముగా చేసుకొని ఏదైనా చెయ్యి, కొనసాగించినా, నీవు దానితో అదే ధ్యాసలో యుంటావు. దైనందిన జీవితమున అదే యాగము.

మీరు జోషిగారి నడగండి. ఆయన బ్యాంకుకు వెళ్లునపుడు, అక్కడపనిలో నున్నపుడు మాస్టరును మారుస్తారేమోనని? అత్యవసర సమావేశమోలో కూడా ఆయన మాష్టర్ను మరువరు, ఆయనతోనే ఉంటారు. అంతే మీరు చేసే ప్రతి పనిని వేరే పనితో ఒక ఐక్యభావనతో సంధానిస్తున్నారన్నమాట. ఆ విధంగా ఐక్యత చెందుతూ ఏ కార్యరంగమునైనను ప్రవేసించవచ్చును. మాటకి సంసార రంగము నైననూ గావచ్చు, మీ కుటుంబమున మీరు ఎంతో చక్కగా విషయాన్ని తీర్చిదిద్ద గలరు; ఉద్యోగరంగమైతే, ఎంతో చాకచక్యంగా నిర్వహిస్తారు. దైవముతో ఐక్యత భావాన్ని సాధించి వ్యవహరిచండి, సమాజములో మీరు ఎంతో గణుతి కెక్కిన వారవుతారు. ఎందుచేతనంటే తక్కిన వారికంటే ఒక వినూత్న వ్యత్యాసము మీ తీరుతేన్నుల్లో కానవస్తుంది! మీరు సామర్థ్యమున మిన్న, సామరస్యమున గొప్ప. అందువల్లనే యుక్తిగా కార్యములను సాధించగలుగుతారు. యోగము అంటే అర్థము సర్వమునూ త్యజించవలెని గాదు. త్యజించి వెర్రిగా ఆసక్తి కలిగిన పనిలో మునిగిపోవటమూ కాదు. అనగా శక్తిని మనస్సుద్వారా ప్రసరించ నిచ్చి, నీవు దానితో తాదాత్మ్యము చెందాలి. చెందగా నీ ద్వారా నిర్వహణ జరుగుతుంది. అంతే! నీవు దీనంతకు సాక్షీ భూతముగా నిలుస్తావు. మన కార్యక్షేత్రములలో ఈ

రకంగా పనులు నిర్వహించాలని భావించబడుతున్నది. ఇట్టి ఐక్యతా పద్ధతి వలన జనించిన మాటల గారడీలో మునిగాము, రకరకాల భావనల్లో తేలియాడుతున్నాము. అటువంటి మాటలు చెప్పవలసి వస్తే, సూటిగానే చెప్పండి, వినేవారు ముగ్ధులవుతారు. ప్రధానముగా ఇదంతా చేతన యొక్క విస్తృతే, ఇది నీవు పనిచేయునపుడు నీలోనికి దిగి వస్తుంది. చేతన ఏ ఒక్కర యొక్క సొత్తు కాదు. నీవు గనుక ఆ చేతన, నీ స్వంత సోత్తే అని భావిస్తే, దానిని నీవు ఎంతో సంకోచింపజేసి సూక్ష్మరూపంగా మార్చినట్లే.

నీకు జరగన్ను సంభవాసంభవాలను తగ్గించావన్నమాట. నీవు మేల్కొనగానే పనీపాటు చేసేది ఆ చేతనయే. జీవ సూత్రముగా చేతనయే దిగి వచ్చును. దానినే గురువు అనిపిలుస్తారు.

"ఈశానాః ప్రాణదః ప్రాణో జ్యేష్ఠ శ్రేయస్థ ప్రజాపతిః" వేల ఋక్కుల నుండి మచ్చుకు ఒక్క ఋక్కును ఎంచుకొని భాష్యం చెబితే సరిపోతుంది.

'ఈశానః ప్రాణదః' అంటే "ఆయన ప్రాణదాత" 'ప్రాణ' అనగా ఆయనే ప్రాణము, 'జ్యేష్ఠా' అనగా ఆయనే ఆద్యుడు శ్రేష్ఠా – ఆయనే ఉత్తమోత్తముడు, ప్రతిది ఆయన ద్వారా సాధ్యపడును. ఆచార మాత్రంగా ప్రతిరోజూ విష్ణుసహస్రనామము చదివితే అంతా సరిపోదు ఎందుచేత అందులో ఒక ఉద్దేశ్యం అనేది లేదు. ఉద్దేశ్యం లేక సంకల్పం అనేది ఉండాలి– విష్ణుమ్ విష్ణుర్విషట్కారో – అని అంటాము. నే చెప్పదలచు కొన్నదేమంటే– మీరు అక్కడనే ఉన్నారు, దైవము నీతోనే యున్నాడు, మరియు నీ చుట్టూ తనే యున్నాడు. దైవము ఆకాశమువలె సర్వవ్యాపి, నిశ్చలుడు. ఆకాశము మీద మేఘాలు, రంగురంగుల హరివిల్లు కనిపిస్తాయి. అవన్నీ క్షణికములే. ఇట్లే పోతుంటాయి కారుమేఘాలు, తెల్లని మేఘాలు మరికొన్ని నల్లని మేఘాలు ఒక సన్నని బంగారు రంగు అంచులు తొడిగినట్లుంటాయి. దట్టమైన వర్ష మేఘాలుంటాయి. వచ్చిపోవటానికే, అన్నట్లు కొన్ని మేఘాలు క్రమ్ముతుంటాయి. ఆకశము అనంతము

శాశ్వతము! మనం లేకపోయిన గ్రహాలు అక్కడ లేకపోయిన నింగి మాత్రము అచ్చటనే యుండును. అవన్నీ ఆకాశములోనే ఆవిర్భవించును. అంచేత అదిమీతోనే యుండును. ఒక గ్రహాన్ని ఏది ఆవరించి యుంటుందో అదే మిమ్ము సహితము ఆవరించి యుండును. అందుచేత ఏదైతే మీకన్న ముందే దానిని అంటిపెట్టుకొని యున్నదో, అటువంటి దానిద్వారా మీరు ఆకాశంతో సంబంధం స్థాపించుకొండి. అది అక్కడున్న సౌలభ్యం. ఆ కనుపించే గిరికి మీరు నాతోవస్తే, గతంలో కొంతవరకు దానిని నేను ఎక్కాను కనుక, మిమ్మును అక్కడకు నడపించ గలగటమేగాక, నేచూచిన కొన్ని ముచ్చటలను చూపించగలను. మీకుగా మీరు పర్వతారోహణ చేసినా వాటిని చూడగలుగుతారు. ఇందులో ఏది సులభం? ఆ ఒక్క గురువుగారే, ఎవరైతే తమపట్ల ఉన్ముఖులై ఉంటారో వారి ద్వారా సర్వకార్యలు జరిపిస్తారు. ఇక ఉన్ముఖులైనవారికి వ్యక్తిగతమైనదేది ఆ విషయాల్లో నుండదు. అసలు వ్యక్తిగత జీవనము అనేదేదీ ఉండదు. ఒక సీలు వేసి మూసేసిన డబ్బా కాదు జీవితమంటే. ప్రవేశింప వీలు కాని సీలు వేసిన డబ్బాలవంటివి మనకెన్నో ఉన్నాయి. నిజానికి అది బట్టబయలే– ఎలానంటే, కుంభరాశిని సంకేతించేకుండ రెండు వైపుల తెరువబడి యుండును. సాధారణంగా కుండ ఒక వైపు మాత్రమే తెరువబడి ఉంటుంది. కుంభరాశి కుండ మాత్రము రెండు ప్రక్కల తెరువబడి ఉంటుంది. ఒక అదృశ్య స్థితి నుండి కుండగుండా దృశ్యస్థితి చోటులోనికి ప్రయాణం చేస్తుంది. ఎవరైతే ఇరు ప్రక్కల తెరచుకొని యుంటారో ఆయనే మాస్టరు. ఎవరైతే ఒకే ఒక్క వైపు తెరచుకొని యుంటారో ఆతడే మానవుడు. అతడు రెండవ ప్రక్క తెరచుకొనిలేడు. అంచేత, మాస్టరనే వారు రెండవ ప్రక్క కూడా తెరచుకునేందుకు తగిన ఉపాయమును చూపించగలడు. అప్పుడు మీరు పూర్ణ పురుషుడవుతారు. మనం మాస్టరు అనే విషయం గురించి ఆ అభిప్రాయాన్ని వెలిబుచ్చటానికే చేసిన ప్రయత్న ప్రసంగం యిది.

ఇప్పుడు మాస్టరు అనే అంశము నుండి, ఒకానొక స్థానికాంశము దిశగా మరలివద్దాము. నీలగిరి కొండలు నీలిరంగుకొండలు కావు. వీనిలో అతి ఎత్తైన

శిఖరము 2,637 మీటర్లు. అందుకనే వాటిని గిరులన్నాముగాని పర్వతాలనలేదు. గిరులనగా కొండలు, మరి పర్వతము లనగా నిటారుగా పెరిగిన కొండ. అలాగే ఉదా॥ హిమాలయ పర్వతములు, నీలగిరుల, శేషగిరి, శ్రీశైలం, యాదగిరి గుట్ట మొదలగునవి. గుట్ట అనగా ఒక దిబ్బ, కొండ అనగా ఎత్తుగా యున్న దిబ్బ. నీలగిరులు కొండలు, మదామ్ బ్లావెట్స్కీ వీటిని నీలగిరి కొండలు అనిపిలిచారు. పాశ్చత్యులకు, ఆమెయే ఈ నీలగిరుల మాస్టరుగారి గురించి (కనీసము 51.33%) విజ్ఞానాన్ని అందించారు. నీలగిరి కొండ లంటే ఏమిటి? నీలికొండలు అని మీరు అన్నప్పటికి, అవి నిజానికి ఒకటే కొండ. నీలగిరి అన్నారనుకొండి, నీలగిరి కొండ అనే ప్రసిద్ధి కెక్కింది. నీలగిరి అన్నారనుకొండి అది ఒక పెద్ద దిబ్బ. అవి నీలికొండలన్నా, నీలివర్ణము వలన అని అర్థము కాదు. ఈ ప్రాక్ దేశాల గురించి అధ్యయనం చేసిన అనేక పండితుల పశ్చిమ దేశాలనుండి ఇటకు వచ్చిరి. నీలగిరుల అనుపేరు ఎందుకు వచ్చినదని విశ్లేషించారు. అయితే అలా అనటానికి ప్రత్యేక కారణాలేమియు లేవన్నారు. సాధారణంగా కొండలచుట్టును వర్ణము దిగినట్లు కనిపిస్తుంది. ఈ ప్రాంతమున ఆ నీలి వర్ణము దట్టముగా దిగివస్తుంది. కొండల ప్రాంతమున ఇది సహజమే. మరిప్రతిచోటా జరుగదు. విశాఖపట్నంలో కూడా తరచుగా నీలివర్ణం దిగివస్తుంది. ఎందుకంటే విశాఖనగరం షడ్భుజాకారంగా ఉంటుంది. దశాబ్దలుగా ఆ నగరముననే యున్నా ఈ విషయము వారికి తెలియదు. ఆ నగరము షడ్భుజాకారంగా యుండునని ఎవరైనా వ్రాసినట్లుగా కూడా తెలియదు. అందులకే అది విశాఖ అని పిలవబడింది.

'విశాఖ' అనగా 'షణ్ముఖ' అని అర్థము. షణ్ముఖ అనగా 'షడ్భుజి' అని అర్థము, జాగ్రత్తగా గమనిస్తే ప్రతి వస్తువుకూ ఒక ప్రత్యేకత ఉంటుంది. లేకపోతే అంతా ఒక్కటే కదా! నీలివర్ణము దిగి వస్తుంది. ఆ వర్ణము దిగి వచ్చిన ప్రదేశము లున్నవి. ఈ రకమైన నీలివర్ణము దిగివస్తుంది (దుర్గకొండ) ఈ వర్ణము బృహస్పతికి చెందుతుంది. ఆయనే అగస్త్యుడు మాస్టర్ జూపిటర్‌నే అగస్త్యుడని పిలుస్తారు.

నేను ఇచ్చటకు మొదటి సారి వచ్చినపుడు, దీన్ని గురించి విన్నదేమంటే, నీలివర్ణము ఈ కొండలకు చెందినది కాదని అది మాస్టరుకు చెందుతుందని ఈ కొండల నావరించి నీలిరంగులో నున్నపొగ ఆవరించి యుండును. ఊటీ గ్రామ వాతావరణము, బజారు, పొగచూరిన అడ్డురోడ్లు దాటి బయటకు వచ్చి ఆ కొండల దృశ్యమును గమనించాలి. నీలివర్ణమే, నీలిమందురంగుగను, నీలి ఆకాశపు రంగుగను, ఇంకా ఊదానీలిరంగుగను దిగివచ్చును. ఈ త్రివర్ణ రంగులు దిగివచ్చుట చూడగలవు. అందువల్ల ఆ కొండలు నీలివర్ణ కొండలుగా నీలగిరులగా పేరుపొందినవి. మనము నీలగిరులని పిలుద్దాము. ఈ నీలగిరులు తూర్పు పశ్చిమ కనుమల మధ్య వారధిగా నిలువబడతాయి. తూర్పు కనుమలు ఒకటిగానుండక చెల్లాచెదరుగా నుంటాయి. అని ఒక పెట్టని కోటవలె ఏర్పడ లేదు; లేక ఉత్తర అమెరికాలో నున్న రాళ్ల కొండలుగా గాని, ఏండసీ కొండలు గాగాని, కనీసము పడమటి కనుమల నైనను పోలియుండవు. పడమటి కనుమలు ఎత్తైనవి, దట్టమైనవి, మరియు గుంపులు గుంపులుగా నుండి సముద్ర మధ్యమున ఒక పెట్టని గోడగా నుండును. తూర్పు కనుమలు ఒక వృద్ధుని పండ్ల వరుసలవలే, ఒక పన్ను విడచి, ఒక పన్ను పోయి, మధ్య మధ్య పెద్ద ఖాళీలతో నిండి యుండును. అయినా కొండలు ఏర్పడి ఉన్నాయి. తూర్పు కనుమలు పశ్చిమ కనుమలు ఒక బిందువు వద్ద కలియును. ఆ బిందువుయొక్క నీలగిరులున్నాయి. అది గుర్తుంచుకొనవలసినది. తూర్పు పశ్చిమ కనుమలు ఒకదానితోనొకటి విలీనమైనట్లుగా నుండును.

మనలో తూర్పు కనుమలు పశ్చిమ కనుమలు హృదయ కేంద్రమున ఒక దానితో నొకటి కలియును. ఫాలభాగము తూర్పును, మూలాధారము పశ్చిమ కనుమలకును ప్రతినిధులుగా నిలచి యుండగా, హృదయస్థానమున అనాహత చక్రము ఒక దానినొకటి కలియును. దక్షిణాదికి మాస్టరు, బృహస్పతి అని చెప్పబడింది. అగస్త్యులవారు దక్షిణార్థమున నుండుటకే నిర్ణయించుకున్నారు. దక్షిణాత్యము అనగా భౌగోళికముగా ఏర్పడిన దక్షిణదేశమున మాత్రము కాదు.

దక్షిణదేశము ఇహపరాల కూడలి స్థానం మనలో దక్షిణాపథం హృదయ స్థానం అనే గుర్తించబడింది. సంస్కృత భాషలో ఈ ప్రాంతాన్ని 'దక్షిణ' అని పిలుస్తారు. ఈ ప్రాంతంలో 'దాక్షిణ్యం' ఉంది, ఒక గురువుగార్ని దక్షిణామూర్తి అని కూడా పిలుస్తారు. తూర్పు కనుమల్లోనూ పశ్చిమ కనుమలలోను అనేక పవిత్ర క్షేత్రము లున్నవి. తూర్పు కనుమల్లో శ్రీశైలం, తిరుపతి మొదలగు పడమటను సహ్యాద్రీ పర్వతములు, దత్తాత్రేయ కేంద్రములు, గణేష క్షేత్రములు కలవు. గణేశుడు పడమటకు అధిపతి. మరి ఈ సమావేశకేంద్రము నీలగిరులకే అందాల కేంద్రము. తూర్పు పడమరలు ఈ స్థలముననే కలియుట, పైగా నీలగిరులలో ఈ నీలగిరి శిఖరాన్ని లౌకిక సంభాషణలో దీన్ని రంగస్వామిపిళ్ళై శిఖరము అని వ్యవహరిస్తారు. దీనిని రంగస్వామి శిఖరము అని ఎందుకు పిలుస్తారంటే ఇచ్చట రంగని యొక్క క్షేత్రమొకటున్నది కనుక– రంగ అంటే కృష్ణుడని అర్థము. అది చాలా పురాతన కాలము నుండి రంగయని పిలువబడే కృష్ణునకే నివేదింపబడింది. మరి 'స్వామి' అను పదము వారి నామములకు చివర చేర్చిపిలుస్తాము. వరదరాజస్వామి, గోవిందరాజస్వామి, వేంకటేశ్వరస్వామి మొదలగు ఈ 'స్వామి' అను విశేషనాన్ని సనాతనంగా ఉపయోగిస్తున్నాము. అంచేత అది రంగస్వామి వారి దేవాలయం అయింది. మహా పురాతన కాలం నుండి, ఇక్కడ నివసించే ఆదివాసులు దీన్ని 'దుర్గమ్మ కొండ' యని పిలుస్తారులేక 'దుర్గకొండ'. ఈ దుర్గకొండ నీలగిరులకు ఈశాన్య దిక్కుగా యున్నది. ఆ ప్రదేశము నగల ఒకలోయ మరియొక సరస్సు దీనిని తూర్పుకనుమలతో కలుపును. ఈ సరస్సును– భవానీ సరస్సు అనిపిలుస్తారు. ఆ ప్రక్కనే యున్న లోయలో ప్రవహించే నదిని భవానీ నది అని అంటారు. ఈ కొండ శిఖరము యొక్క తీరును గమనిస్తే కొండపై కాలుమోపి సుఖసనమున తీరి కూర్చొని యున్న భారీదేహ సౌష్ఠవము కలిగిన ముని పుంగవునిలా కనిపిస్తుంది. ఆ వాటిక గురించి విపులముగా వివరణ ఈయలేదు గాని, మాస్టర్ ఇ.కె.గారు తమ 'పురుషమేధ'మను గ్రంథమునందు, మాస్టరు జ్వాల్‌కూల్, జైమిని మహర్షితో కలసి ఈ ప్రదేశమునందే యున్న అగస్త్యమహర్షిని దర్శనము

చేసుకొనుటకు వచ్చినట్లు వ్రాసేరు. థియోసోఫికల్ సాహిత్యమున, అగస్త్యులవారిని దేవబృహస్పతిగా గుర్తించారు. అగస్త్యులవారు జన్మతః భగవానుడే, *'అగస్త్యో భగవాన్ ఋషిః'* అటుపైన ఆదిత్యహృదయం పఠించేటపుడు ఆయనను స్మరించి మొదలుపెడతారు. "ఆదిత్యహృదయం రామరామ మహాబాహో..."

ఆయన శ్రీరామునికే గురుదేవులు. ఆయన ఒక రూపమున నున్న పరమశక్తియే. ఆయన ఉనికి ప్రత్యేక ప్రతిష్ఠను నీలగిరులకు తెచ్చి పెట్టింది. తూర్పు పడమరలకు వారధి కట్టినపుడు పూయవలసినరంగు, స్థలము, ఆ వంతెన యొక్క సౌందర్యములను ఒక ప్రధాన అంశముగా గుర్తుంచుకొనేవి. ఎందుకనంటే, ఆ మెళుకువ గమనిస్తే, మనం బుద్ధి కక్ష్యలోనికి ప్రవేశించటం సులభతరం అవుతుంది. హృదయస్థానం చేరటానికి నాగరిక ప్రపంచానికి కనిపించకుండా ఉంటూ, అనేక బృందాల వారు ఈ పర్వత శ్రేణుల్లో తపస్సుచేస్తూ యున్నారు. పాక్షిక దివ్యమానవులుగా ప్రకాశించే వీరు నాగరిక సమాజమునకు దూరముగా యుంటూ, సౌహార్ద్ర సమరస కంపనములను జనావాసములకు ప్రసరింప జేస్తారు. అతి ప్రాచీన కాలము నుండి ఈ రకమైన సేవ జరుగుచునే యున్నది. ఋషులచే పంపబడిన సామరస్య కంపనములు ప్రజలను వైపరీత్యములకు గురికాకుండా కాపాడును. నీలగిరికొండల ప్రాంత మంతయు, మాస్టరుగారికి చెందిన దివ్య బృందములతో అలరారుచున్నది. ఈ మానవులను తోడాలని అందురు. వీరు చాలా ఔదార్యవంతులు; సౌమ్యస్వభావము కలవారు. స్ఫురద్రూపులు ఐరోపా వాసులవలే దృఢకాయులు, పసిమిఛాయ కలిగి ఉంటారు, ప్రతివారు ఏడడుగులు నిడువు కలిగియుంటారు, కాని అరుదుగా అగుపిస్తారు. బ్లావెట్స్కీ తమ 'ఐసిస్ అన్ వెయిల్డు' అను గ్రంథమున వీరి వర్ణనకై రెండు పుటలు కేటాయించారు. మన బృందముల గురించి అవి తీసి ఉంచాను. తరువాత ఇవ్వబడును. అది దయచేసి చదవండి. గురువుగారే గాక వారి శిష్యకోటీ కూడా అంతే ప్రాధాన్యత కలిగియుంటారు. శిష్యులను చిన్న చూపు చూచి గురువుగార్ని దర్శనం చేసుకోవటం కుదరదు. హనుమాన్‌ను నిర్లక్ష్యం చేసి రాముని దగ్గరకు

పోలేరు. లక్ష్మణుని నిర్లక్ష్యంచేసి రాముని కొలువలేరు. సుగ్రీవుడు అట్టి తప్పిదము చేసినవాడే లక్ష్మణుని ఉపేక్షించి రాముని కలవాలనుకొన్నాడు. కాని అట్టి ప్రయత్నము ఫలించలేదు. అప్పుడు హనుమ సూచించాడు- ఆ విధంగా చేయవద్దని, లక్ష్మణుని ద్వారా మాత్రమే దర్శనము చేసుకొనమని. రాముని గౌరవించినంతగా లక్ష్మణుని గౌరవించి తీరవలయునని సలహా యిచ్చాడు. వారిరువురు విడదీయబడనివారు గురు శిష్యుల సంబంధము ఎన్నడూ విడదీయబడనిదే. గురువు శిష్యుని ద్వారా కూడా అనుగ్రహించవచ్చు. అంచేత వారిపట్ల ఎన్నడూ అమర్యాదకరముగా ప్రవర్తించవద్దు.

ఇక్కడ బృహస్పతి ఎంత ప్రముఖుడో, వారి బృందములు కూడా అంతే ప్రాముఖ్యత కలవి. ఈ ప్రాంతమునకు సంబంధించి, ఈ విషయము అంత ప్రాముఖ్యతను సంతరించు కొన్నది. సూచన ప్రాయంగా ఇటువంటి కొన్ని విషయములను మీకు చెప్పాలి.

బృంద జీవితములో ప్రప్రథమంగా జ్ఞాపకముంచుకొనవలసిన విషయమే మంటే విశ్వచైతన్యమును స్వాగతించి, తను నీలో దిగేటట్టు ఏర్పాటు చేయాలి. అందుకు నీవు అనుమతించాలి. నీవే అందుకు ప్రతిబంధకము. నీవు అడ్డా నిరోధం అయితే, నీ అహం ఒక పెద్ద అడ్డు అన్నమాట. అది భిన్న స్వరూపం కలది. తన బృందం నుండి విడివడి ఉండాలనీ అభిలషిస్తుంది. కాగా ఒక ప్రత్యేక నూతన అనుభూతి కావలనుకొంటుంది. నీకు నీవే ప్రత్యేక మనుకుంటే నీ దగ్గరకు ఏమీరావు, సరికదా, నీకు దగ్గరగా నున్నవి నీభ్రమలు మాత్రమే! ఇది బాగా గుర్తుంచుకొండి. నీవు నలుగురిలో ఒకనిని మాత్రమే- బాగా తెలుసుకొవాలి. ఒక చెట్టుతోను, ఒక జంతువుతోను ఏకత్వాన్ని భావించు 'అ, అది కుక్క' దాన్ని కుక్క అనబోకు, కుక్క అనేది కేవలము నీవు పెట్టిన పేరు, కాని అది ఒక శక్తి సముదాయము. కావున చేతనతో ఏకాత్మతా భావన సాధించుము, నీవేదో ప్రత్యేకమైన వ్యక్తిననే భావన కూడదు. ఆ విధంగా భావించుట వలన నీ చుట్టూ నీవే ఒక చుట్టు గీతను, గీచి ఇక దేనిని నీలోనికి రానీయకుండా అడ్డుతగులు

తున్నావు. వేరొకరి విషయంలో వారు చాలా తెరుచుకొనిన మనస్సుతో నుండాలంటాము మనవారికి మాత్రము కుదరదంటాము. ఎల్లవేళల సంసిద్ధతతో యుండుము. మాస్టరుకు నిన్ను నీవు అర్పించుకొనుము- అంతే నీలోనికి శక్తిపాతం, జరుగుతుంది. ఆ శక్తు లెప్పుడు నీలో దిగటానికి సర్వ సన్నద్ధముగానే ఉంటాయి. అందుకు గాను నిన్ను నీవు మాస్టరుకు అర్చించుకొనుటకు ఉన్ముఖముగా నుండవలయును. పైగా మీరు ఆయనతో అంటుండాలి, ఏమని- నేను కొరకరాని కొయ్యను, నన్ను బద్దలు కొట్టండి అని అలాగే మనమనస్సు ఒకోసారి మహా మొండిగా నుంటూ దేనిని లోనికి రానీయక అడ్డు తగులుతుందనుకొండి, అపుడు మాస్టరుగార్ని ప్రార్థించండి, నాకు స్పష్టముగా ఇపుడు తెలియుచున్నది. కాని తమకు ఆ విషయముఎన్నడో తెలిసియే యుండును. నా మనస్సు మహా మొండిగా యున్నది అనుగ్రహించి దానిని పగులగొట్టండి. మరియు నాలో ఓ రాజబాట ఏర్పడునట్లు చూడండి. తమరు తప్పక నాలోనికి దయచేయండి, తమ పాదమును ఇట మోపండి, దయతో నాద్వారా పనిచేయండి, నా ద్వారా చూడండి, నా ద్వారా భాషణ చేయండి. తమరే చేస్తూ యుండండి, నేను సాక్షిగా యుంటాను ఒక విధంగా చూస్తే, అగి సోమరిబాట ఎందుకంటే మాస్టరు మీరు సంకల్పించిన భావన కన్న గొప్పగా అందంగా చేయగలరు. మీరు ఒక నూరు సంవ్సతరముల బృందజీవన విధానము యోగమార్గమునకు యోచిస్తే, ఏం జరుగుతుందో తెలుసా, మీలో ప్రతి ఒక్కరు ఆశ్చర్యపోతారు ఏమని, తను అనుకొన్నదానికన్న అగి చాలా భేషుగ్గా ఉన్నదే, అని! అదెందుకో? మీరు మాష్టరుగార్ని ఆ విషయమున పనిచేయనిచ్చారు కనుక. ఇక్కడ, మనం విచారించవలసిన విషయములలో మొట్టమొదటిది, మాస్టరుగారి సాన్నిధ్యాను భూతి. మాస్టరు సి.వి.వి. గారు బృహస్పతి ఆశ్రమమునుండి ఇచటకు వస్తారు. మన గ్రహమునకు, ఆయనే, దక్షిణాపథమునుండి శక్తిని స్వీకరించారు, అటులనే మన సౌరమండలమునకు కూడ. దక్షిణ(ధృవ)తార. అంతా దక్షిణదిక్కుకు సంబంధించినదే. దక్షిణముననే గదా నీలగిరుల స్థావరము. దక్షిణ మనగానేమి- అంటే దక్షిణార్ధ గోళము

కాదు, ఆ మాటకు వస్తే, భారతదేశమే దక్షిణార్ధ గోళమున లేదు, అది ఉత్తరార్ధ గోళముననున్నది. ఇక్కడ దక్షిణము అని అంటే అది తూర్పు పడమరలు కలసినచోటు, అది భారతదేశము యొక్క దక్షిణ భాగమె అయి యున్నది. అంతకంటే ప్రముఖమైన విషయమేమంటే తూర్పు పడమరల ఏకమైన బిందువు- అదే హృదయస్థానము ఈ దక్షిణము కలుపబడియున్నది. ఈ గ్రహము లేక గోళమునకు చెందిన హృదయ కేంద్రము భూమధ్య రేఖకు కర్కాటక రేఖకు మధ్యగా యున్నది. భూమధ్యరేఖ నాభి బిందువుకాగా, కర్కాటకరేఖ ఉన్నత హృదయ కేంద్రము. ఈ రెంటికి మధ్య అసలైన హృదయ కేంద్ర మున్నది. ఆ విధంగా చూస్తే నీలగిరులు భూగోళము యొక్క హృదయ స్థానమున నిలచి యున్నవి. ఇక, భూగోళమునకు దక్షిణము, సౌరకుటుంబము నకు దక్షిణము కూడా యున్నవి. దానిని మనము దక్షిణ నక్షత్రము అంటాము. ఉత్తర దిక్కు నక్షత్రమున్నట్లే, దక్షిణ నక్షత్రము కూడా యున్నది. ధృవ నక్షత్రము ఒక ప్రక్క నుండగా దక్షిణ నక్షత్రము ఆ ప్రక్కగా యున్నది. దక్షిణ నక్షత్రము కూడ ఒక వ్యవస్తే, మాటకి, సప్తర్షి మండలము వంటిదే, మనలో చాల మంది తెలుసుకొనవలసిన దేమంటే, సప్తర్షి మండలము సౌరకుటుంబమునకు తండ్రివంటిది. ప్లాడియస్ మన సౌర మండలమునకు తల్లి ఈ సౌరకుటుంబమునకు తల్లి తండ్రి కూడా ఉన్నారు. అంటే ఈ సౌరవ్యవస్థను రెండు శక్తులు పోషించి స్థిరపరచినాయి మాతృశక్తి- ప్లాడియస్ నుండి ఆవిర్భవించింది. దానినే మనపదజాలమున కృత్తికలని అంటాము, 'గ్రేట్ బేర్'ను సప్తర్షి మండలము అని పిలుస్తాము. సౌరకుటుంబమును తండ్రి ఈ సప్తర్షి మండలమే. కృత్తిక మండలము, ఆరుగురు తల్లులు మన సౌర కుటుంబమునకు మాతృమూర్తిగా వ్యవహరించబడును. ఈ సౌరమండలమునకు, ఒక 'గురు' ధర్మము కలదు ఇది దక్షిణ నక్షత్రమున కూడ ఇమిడి యున్నది. ఈ దక్షిణ నక్షత్రమునే 'డాగ్‌స్టార్' అంటారు. దాని అర్థము. 'సరమేయమండలము' సంస్కృతమున 'డాగ్' అను మాటకు సమాన పదము 'సరమ' మరి తన చుట్టు నాలుగు కుక్కలతో సంచరించే గురూత్తము డెవరో మీకు తెలియును! ఆ నక్షత్రమును

మన భూమిమీద నుండి చూస్తే అది కుక్కతలవలే కనిపించును. అందుకని ఆ నక్షత్రాన్ని ఆ పేరుతో పిలుచుచున్నాము. 'డాగ్ స్టార్'ను సరమేమండలము అని మనము పిలువగా పాశ్చాత్యులు 'సిరియస్' అను నామముతో పిలుస్తారు. సౌరకుటుంబమునకు ఇది దక్షిణదిశగా కనిపించును. జీవులలో ఒక దక్షిణ దేశమున, భౌగోళమున, సౌరకుటుంబమున కొక్కొక్క దక్షిణ దిక్కు ఉండగా, ఆపైన ఉన్నతమైన మరియొక దక్షిణము కూడా యున్నది. ఆ చోట వరుణుడుంటాడు. ఆయన పడమర నుంచి పనిచేస్తూ, తూర్పునకు అనుసంధానిస్తాడు. నీవు ఉన్నచోటునుండి ఒక స్థితి స్థానమునకు ఆస్థానము నుండి గ్రహమునకు, గ్రహములనుండి సౌరమండలమునకు, ఇంక పైపైకి, ఆపైకి గల సంబంధాన్ని నిర్ధారించుకుంటూ పోవాలి. ఇక గురువులందరూ దత్తాత్రేయ మండలము నుండి, సారమేయమండలం నుండి సిరియసఀ లేక దక్షిణ నక్షత్రము నుండి అవతరిస్తారు. పరమ పవిత్రుడైన ఆ సర్వాంతర్యామికి సంబంధించినవే ఈ నామములన్నీ ప్రతి గురువు హృదయస్థానమునుండి మాత్రమే ఆవిర్భవించాలి. హృదయములోనే మరల జన్మిస్తారు. పునర్జన్మ పొందిన ప్రతి మానవుడు, హృదయముననే జన్మించి, వృద్ధి చెంది, తండ్రి యొద్దకు వెళతాడు- అనగా, శిరస్సునందు మరల తిరిగి వచ్చి హృదయమున ఉంటూ తన పనిచేస్తాడు. అచ్చట మీ గురువుగారితో మీరు సమావేశము కాగలరు. నాభికి ఒక్క అడుగు దూరమున మానవుడు స్వార్థపరముగానుంటాడు. ఈ చేతనను గురుస్తానమునకు నడిపితే, సీలువేసిన కుండలేక సీలువేసినడబ్బాలా ఉండనక్కర్లేదు. ప్రతి దానికి సీలువేస్తే అట్టిది క్రుళ్లిపోతుంది. నిలువయుంచిన నీరు కొద్ది దినముల పిదప దుర్వాసన వస్తుంది. ప్రవహించే జలము మాత్రము చెడిపోదు. హృదయమున చక్కని ప్రసారము జరుగును, పరస్పర ప్రసారము కూడా జరుగును. మాస్టరు సి.వి.వి.గారు ఈ ఆశ్రమమునకు చెందినవారే ఇక్కడ నుంచే ఆయన కుంభకోణము వెళ్లారు. కుంభ-కుంభరాశి, కోణము తీరిన పార్శ్వము. కోణమున్నచో కుండ ఎక్కడనున్నది? ఇదే కుండ అయి ఉండాలి. నిజానికి నీలగిరి కొండ

ఆక్రమించినచోటే 'కోదనడు' అని పిలువబడును. 'కోదనడు' అనగా కుండ యొక్క కుదురు. కన్నడభాషలో కొడ అనగా 'కుండ' అంచేత 'కోదనుడు' అనగా కుండ యొక్క కుదురు. ఎలానంటే తమిళనాడు– అనగా తమిళుల ప్రదేశము, తెలుగునాడు– తెలుగువారి ప్రదేశము కుండ యొక్క కుదురు– కోదనడు కాగా 'కుంభ' అనబడుకుండ మరేమిటి? కుంభరాశియొక్క శక్తులు, వాటియొక్క కేంద్రబిందువు, దుర్గకొండ, రంగస్వామి శిఖరము, బృహస్పతి ఆశ్రమముగా పిలువబడుచున్న ప్రదేశము రేపుకాక ఎల్లుట, పౌర్ణమినాడు అచటకు వెళ్లాలని సంకల్పించాము. అక్కడ హోమము చేద్దమని అనుకుంటున్నాము. ఎందుచేత నంటే ఈ తరుణములో పంచభూతముల సహకారము మనకెంతైనా కావాలి. అది సాహసయాత్ర! లేకపోతే అగ్నిహోత్రుడు ఉగ్రరూపం దాలుస్తాడు. అది మాస్టరుగారి బిడ్డల యొక్క అభిమతము. ఇక అట్లా జరుగుట గురించైతే అవి మాస్టరుగారి ఇష్టా విలాసమే!

తరువాత ఇవాళ రేపు మాస్టరుగారి గురించి వారి యోగం గురించి చర్చిద్దాం. వంద సంవత్సరములే మాస్టరు యోగమునకు విస్తృతము. మాస్టరుగారు అన్నారు. 240 సంవత్సరములైంది. తక్కువ ఏమీ కాదు. ఈ వందలోనే భూగోళముయొక్క నాలుగు దిశలకు అంతగానో కొంతగానో వ్యాపించింది. ఆయన కుంభరాశివారు, ఆయన చాలా చురుకైనవారు. యురేనస్ యొక్క గమనశక్తి వడివడిగా సాగుతుంది. అతను పనిచేస్తున్నాడు, మనలో కూడా అతణ్ణి పనిచేయనివ్వాలి. అది చాలా ముఖ్యం. మనం మాస్టారు గారి చుట్టూనే, యున్నాము, కాని ఆయన్ని మనలో ప్రవేసించ నీయటం లేదు. నేను ఒక రహస్యం చెబుతా, ఆయనను మనలోనికి ఆహ్వానించాలంటే, మనం సంసిద్ధులై యుండాలి. ఏది తెరబడి యుండాలి, అంటే నీ మనస్సు! మీ మనస్సును అర్పించండి. తెరచుకొని యున్న మనస్సు, విచ్చుకున్న పద్మము సూర్య కిరణములను తనలోనికి పొనిచ్చు చందమున, మాస్టరుగార్నిలోనకు స్వాగతించుము. వర్షపు చినుకులను భూమి తన లోనికి పీల్చుకున్నట్లు. మీరు దేనిని ఆహ్వానించినా మీరు తెరచుకునే యుండాలి.

మిమ్ము చూడ వచ్చిన వారికి స్వాగతం పలకాలంటే మీ ఇంటి సింహ ద్వారమును తెరచి యుంచవలెను గదా! తలుపుల కిటికీలు మూసివైచి అతిథులను వచ్చేయండనము గదా! మాస్టరు గారు ఒక గొప్ప అతిథి ఆయన లోనికి రావటానికి సిద్ధమే. మీరు పిలచిన క్షణమే ఆయన రావటానికి చూస్తారు. మరి వారి ఆ గమనం మీలోన తలుపునో, కిటికినో తెరచి యుంచడాన్ని బట్టి జరుగుతుంది. ఒకవేళ తెరువలేకపోతే, ఆయన్నే ప్రార్థించండి, ఏమని– నేను తెరచుకొని యున్నానో లేదో నాకు తెలియదు, లేనిచో భేదించుకొని మీరే దయచేయండి– అని మాస్టరు ఛేదిస్తారు కాని బాధను కలిగించేదిలగా యుంటుంది.

అందుచేత ఉన్ముఖులై ఉండండి, తెరచుకొని ఉండండి, లోనికి ప్రవేశించి, సాధన చేస్తాను. ఆయన ప్రవేశిస్తారు, జరుగవలసిన క్రియను జరుపుతారు. నిజానికి మనం కూడా ఆ క్రియను చేయనక్కరల్లేదు. బృహస్పతి సౌలభ్యము అలాంటిది. ఆయన చేసేదేమిటి? ఆ విషయాన్ని రేపు ప్రసంగిస్తాను ఒకరిలో ఒకరు మాస్టరుగార్ని దర్శించేందుకు ప్రయత్నం చేయండి తదుపరి ధ్యాన కార్యక్రమం ఉన్నది. చాలా మందికి తెలియకపోవచ్చు మాస్టరుగారు 90 రకాల ధ్యాన పద్ధతులను తెరచుకునేందుకు చెప్పారు. మాస్టరు సి.వి.వి.గారు వాటిని చక్కగా విపులికరించారు కూడా ఆసక్తిగల విద్యార్థులు వాటిని చదివి, ధ్యానానికి ఉపక్రమిస్తారు. అటువంటి పద్ధతు లున్నట్లే సుతరాము, అనేకమందికి తెలియదు. ఆయనను ప్రతివారిలోను దర్శించటానికి ప్రయత్నం చేయండి. ఆ పద్ధతిని ఆమూర్తిని దర్శిస్తే, అది ఒక రథాయాత్రగా మారును. మనం ఒకరితోనొకరు కలహించుకుంటూ, ఎదుటి వారిలోనున్న లోపాలను మన కనిపించినవాటిని, ఎత్తి చూపటానికే ప్రయత్నిస్తాము. ఇది మనస్సు వినోదానికి ఆడే సాధారణ విషయం. అందులో మనం చిక్కుకుంటాం.

కావున అందరిలోనూ ఆయన్ని దర్శించటానికి ప్రయత్నించండి సుఖ జీవనం గడపండి. మాస్టరుగార్ని మీలో ప్రవేశించ నీయండి. ఐదవ తారీఖున బహుశః ఒక ప్రార్థనా పత్రాన్ని అందులో మాస్టరు గార్ని మనలో ప్రవేశించమని

వినతి నర్పిస్తూ, తమకు మమ్ముని ఏమి చేయలో దాన్నిగా చేయమంటూ మరియు మనల నందర్నీ, తమ దివ్య వాక్కును నలుమూలలా వినిపింప చేయటానికి ఉపయోగపడే పిల్లని గ్రోవిగా మార్చమని విజ్ఞాపనము చేయటమైనది. కాని మనం మొట్టమొదట పరిణామము చెందకుండా, మాస్టరుగారి గురించి ఉపన్యసించటానికి సిద్ధపడతాము అది సరి కాదు. మనలో ఒక పరి పూర్ణ మార్పు జరగాలి. మనస్సున మాస్టరు గారి సన్నిధిని అనుభవిస్తూ రేపు విషయాలన్నీ ముచ్చటించుకుందాము. ఈ సభాస్థలి నుండి నిష్క్రమించేటపుడు కూడా మాస్టరుగారి సన్నిధిని మనసున నిలుపుకుంటూ ప్రశాంతముగా ఆహ్లాదంగా వెళాదాము. ఆహ్లాదాన్ని విడువనక్కరల్లేదు. అదీ ముఖ్యమే.

ఒక తీవ్ర వదనాన్ని అనుకరిస్తూ మాత్రము, మాస్టరు సన్నిధిలో నున్నామనే భావన,

మనం మాస్టరుగారి సన్నిధిలో ఉన్నాము గనుక ఇలా ఉండాలనే భావము ఇతరులకు కలిగేటట్లు తాము, తీవ్రవదనాన్ని తెచ్చి పెట్టి కోవద్దు. వాస్తవంగా మీరు మాస్టరుగారి సన్నిధిలోనే ఉన్నామనే విశ్వాసం మీకు కలిగితే నీలో కొంత పాలుహాస్యరసం కూడా ఉండాలి సుమీ! చాలామంది ఆధ్యాత్మికతను ఒక తీవ్రమైన విషయంగా పరిగణిస్తారు. చురుగ్గా ఉండండి! ఆడుతూ పాడుతూ ఉండండి! సంతోషంగా ఉండండి! పరమానందాన్ని పొందండి! సన్నిధి దగ్గర నుంటూ మానసిక ఆహ్లాదాన్ని విడువనక్కరలేదు. అలా సహజీవనము చేద్దాం. ఇప్పుడు 'అసలు మనం' ఏమిటో తెలుస్తుంది– అలా ఉన్నాము కూడా! మన కది సవాలే! ఎలా ఉన్నా మాస్టరుగారు మనకు సాయము చేయుటకు సంసిద్ధముగనే యున్నారు. అందుకు తగిన ఉన్ముఖత్వమును పెంపొందించుకుందాము. ఇచ్చట విపరీత శీతల వాతావరణాన్ని భరించాలి సిద్ధపడే వచ్చారు. ఈ గది దాటితే ప్రతిచోట చలిగానే యుంటుంది. ఇంతమంది ఒకే చోట గుమ్మిగూడి వెచ్చని రంగురంగుల దుస్తుల్లో ఉన్నాము గనుక అది వెచ్చగానే యుంది. మీరు బయటకెక్కడికి వెళ్లను మీ ఇంటి దగ్గరున్నట్లుండదు గదా! కొంత మేరకు సిద్ధపడే వచ్చాము, ఈ

కార్యక్రమములో పాల్గొనాలనే నిర్ణయం తీసుకునే వచ్చాము. మన కట్టెలను తీసుకొని వచ్చి పడేశాము. మనస్సు ఇంతవరకు అంగీకరిచింది కదా! ఆహారాన్ని తీసుకునేటపుడు, సన్నిధిని అనుభవమునకు తెచ్చేటపుడు మన మనస్సు కొంతగా ఎదురు తిరుగుతుంది– అమోదించదు. అది భోజన పళ్ళెము వరకూ రానిస్తుంది. కాని నిన్నుతిన్నివ్వదు. ఆ జిత్తులకు మోసపోవద్దు! సన్నిధిలో నుండటానికే ఎల్లవేళలా ప్రయత్నించండి, ఉంటూ ఒక నిర్ణయానికి కట్టుబడి ఉండండి. "నాకు ఏమి జరిగినా దానిని స్వీకరించటానికి నేను సిద్ధముగనే యున్నాను అదంతా ఒక ఆటగా భావిస్తే ఇది ఒక గొప్ప క్రీడ అవుతుంది. లేదంటారా అది ఒక పెద్ద చికాకు వ్యవహారము. నేను ఎన్నో బృందములతో కలసి మెలసి ఉండితిని. నాకేమీ జరుగలేదు. ఈలాంటి అనుభూతులు మన సభ్యులు చెప్పగా విన్నాను. ఇంకా యింకా సంసిద్ధంగా యుండడి, ఎక్కువ ఫలితాన్ని పొందండి, ఆనందంగా యుండండి.

4వ రోజు ఉదయం

# ద్వితీయ ఉపన్యాసము

సోదర సోదరీ మణులందరకు సౌహార్ద్ర, సౌభ్రాత్ర శుభాకాంక్షలు!

మాస్టరు సి.వి.వి.గారి జన్మదిన వేడుకలు, మనందరిలోనూ మాస్టరుగారు అవతరించుటను దర్శింపజేయును. ఈ పర్వదినమున ఉదయం 6 గంటలకు ఇచ్చట సమావేశమైన భక్తుల మనస్సులలోను, మరియు ప్రపంచము నలుమూలలా ఈ విధముగా సమావేశమైనందరి హృదయములలోనూ మాస్టరుగారు అవతరించుగాక! మన ప్రార్థనల ప్రయోజనము మన మాస్టరుగారు అందరి హృదయములలోనూ అవతరించుటయే. ఒక ప్రగాఢమైన ప్రార్థనను ఎక్కడ ఎవరు చేసినను అది ఆయా హృదయములలో మాస్టరుగారిని అవతరింప జేయగలదు. నేను వివరించినట్లు, మాస్టరు అనగా 'మహాచైతన్యమని పిలువబడే మూల చైతన్యము. ఒక అనుభూతిని పొందుటకు, నడచుటకు, ఆరోగ్యముగా జీవించటానికి, ఈ చైతన్యమే హేతువు. మనము ఆ మహాచేతన లేక విశ్వచేతన లోనే యున్నాము. మనలో నున్నది కూడా ఆ చేతనే! భగవద్గీత యొక్క తొమ్మిదవ అధ్యాయము యొక్క సారము కూడ అదే! మనము ఆయనలో నున్నాము. ఆయన మనలో నున్నారు. ఈ సత్యాన్ని దర్శించాలి, దర్శించి గుర్తించాలి. 'సిద్ధించుట' వంటి పదములను దయచేసి విడిచిపెట్టండి. సిద్ధించుట అనునది లేనేలేదు. అదంతా అనుభవమునకు రావలసిందే వాస్తవికతను గుర్తించవలసిందే. మితిమీరిన సాధన, మితిమీరిన అభ్యాసము జనులను, దానికి దూరం చేస్తాయి. అభ్యాసము పేరిట జనం చాలా చేస్తారు అందువలన అసలు విషయానికి, దూరమవుతారు. రకరకాల ప్రత్యేకతలు, క్రియలు మర్మములు తమయొద్ద నున్నవని చెబుతూ వారి వారి సిద్ధాంతాల్లో వారే చిక్కుకొని తీరాన్ని చేరలేరు. దైవత్వానికి, దైవమును గురించి చేసిన భావనలు అప్రధానములు మరియు ఆనుషంగికములు. దివ్యత్త్వము, సర్వవ్యాపి, అలా కాకపోతే, ఆ సాన్నిధ్యమే కనుక లేకపోతే, ఒకరిని ఒకరు చూడలేరు. ఒకరితో ఒకరు సంభాషించలేరు. మాట్లాడలేరు.

శరీర ఏ భాగము కదలదు, కనీసము రెప్ప ఆర్పలేము. వ్యాపించి నడిపించెది ఆ చైతన్యమే. కుక్క తోకలో గల 'ఊపు' వెనుక కూడా అదే యున్నది. గొర్రె యొక్క దయనీయపు టరుపులోను, వ్యక్తుల సాధారణ భాషణలోనూ యున్నది ఆ ఒక్కటే– అదే విశ్వచైతన్యం. అనేక రూపాల ద్వారా ఆ ఒక్కటే జరుపు విశ్వమయ క్రియ, అది. మానవులుగా మన గురించిన ఒక స్ఫటిక సాదృశ్యవలయాన్ని నిర్మించాము, అందువలన అది, ఈ చేతన మనయందు, మన పరిసరముల యందు వ్యవహరించుతీరును, గమనించనే గమనించనీయదు.

మాట కీ 'విష్ణు' అను మాటను చెప్పామనుకొండి. జనాలకు వారి దైన ఒక రూపము వారి మనస్సులో తటాలున మెదులుతుంది. చతుర్భుజములతో నున్న ఒక రూపాన్ని దర్శించటానికి వారు ప్రయత్నిస్తారు. చుట్టూ ఆభావననే వ్యాపింప చేస్తారు. వారు దైవాన్ని అక్కడ దర్శించరు, చేతనను గమనించరు. దైవము ఒక అర్ధనారీశ్వర ద్వయ భావన – సత్ చిత్ స్థితి. సృష్టిలో ఆయన పురుష ప్రకృతుల సంయోగము. మనము సజీవముగా యున్నాము గనుక మనకు ఎరుక యున్నది. 'ఉండుట' అను స్థితి నుండి 'ఎరుక' సహజంగా కలుగుతుంది. ఈ ఉదయము మనందరికీ అట్టి అనుభూతి కలిగింది కదా! అందరం మేల్కొన్నాము. సిద్ధం కావాలని సంకల్పం కలిగింది. కాఫీ ఒక కప్పు పుచ్చుకొని, ప్రార్థనా ప్రాంగణమున ఉపస్థితులు కావాలని, ఇదంతా మనలో నున్న చేతన యొక్క పటుత్వము వలనే. మనోవాక్కయ కర్మలయందు మూడు విధములుగ వ్యవహరించెది ఆ చేతనయే. ఒక్క మానవుల యందు మాత్రమే ఆ విధంగా వ్యవహరించటం గాక చరాచర జీవరాసుల యందు చేతన మెదులు తుంది. గ్రహములు సంచరించును. సౌరకుటుంబములు పోషింపబడును. సృష్టినే వత్తు నడిపించబడును. అన్నింటా సఫలతను పెంపొందించును.

ఏదేని ఒక భావన దైవమును చేరుటకు ఒక ఉపకరణము మాత్రమే. భావనలు పరిమితులు, ముగింపులు కాదు. మనకు వేనకు వేలు భావములు కలవు. మానవులు ఒక్క దేవదేవుని నుండి అనేక దేవతలను కల్పించారు.

భగవంతుడు మానవులను సృష్టించాడు. మానవుడు అనేకమంది దేవుళ్లను సృష్టించాడు. మరి నా దైవమునకు నీ దైవమునకు పడదు. ఆ పడని దేమిటి? భావనలను మీరు కరడుకట్టించి పడకుండా చేస్తారు. ఆ రకంగా భారతదేశంలో, శైవులు, వైష్ణవులు, శాక్తేయులు, గార్హపత్యులు గణపతి ఆరాధకులు, ఏర్పడినారు. సూర్య ఆరాధకులున్నారు. ఒకరిని ఇంకొరు 'అజ్ఞానులని' ఆక్షేపిస్తారు. వెండితెరపై రకరకాల చిత్రాలు కనిపిస్తాయి, కాని మరి ఆధారము వెండితెరే గదా! కొందరు జగన్మాత అంటారు. కొందరు శివుడని, కొందరు విష్ణువని, మరికొందరు కృష్ణుడని, కొందరు గణపతియని, ఇక మరికొందరు వీరెవ్వరూ కాదు– గాయత్రీ మాతయే అంతటికి మూలమని చెస్తారు. ఈ భావనల ద్వారా ఈ జగమావల నున్న వానితో సృష్టిని కలుపటానికి చేసే ప్రయత్నమే అని అర్థము చేసుకున్న వారు, చాలా తక్కువ మంది జనులు, కొందరము పేర్లకు అతుకుకొనిపోయుండగా, మరి కొందరం రూపాలతో ముడివడి ఉంటాము. అది, గమనించవలసిన పెద్ద సమస్య. మనలో ప్రతివారికి కులదైవము, కుటుంబ సంప్రదాయము అనేది ఒక టుంటుంది. దానికి మనము అతకుకొనిపోయి కొలము వెళ్లబుచ్చుతాము కదా! దైవానికి సంబంధించి చూస్తే ప్రతిచోట ప్రాంతీయ విశ్వాసము, ఆరాధనా సంప్రదాయములు ఉంటాయి. మరి మనం ఆ చట్రంలో ఇమిడి పోయి బ్రతుకు తాము. మరి అందులో నుండి సారభావములగురించి ముచ్చటించు కొందాము. చట్రము యజమానౌతుందా? ఒక చిత్రాన్ని ఒక చట్రంలో బిగిస్తాము, అది యజమానిదంటాము. ఆ చిత్ర ఫలకమున నున్న మాస్టరు ఎందుచేత అంత ప్రముఖులు, అంతముఖ్యులు? దీన్ని బాగా గుర్తుపెట్టుకొండి. ఎవరినైతే మాస్టరు అని కొనియాడుతున్నామో, ఆయన మన అందరి మనోఫలకముల మీద ఉన్నారు. మీరు నన్ను చూస్తున్నారంటే నేను మిమ్మును చూస్తున్నానంటే, మన మధ్య జరుగుతున్న ఈ 'చూచుకొనటాన్ని' నడిపించే కర్త, ఆ ఒకే ఒక్క 'చేతన' దివ్యచేతన లేక మహా చేతన. జీవవృత్తి ప్రవృత్తుల యందు నాటకకర్త కూడా అదే!

మాస్టరు ఇ.కె.గారు ఆశంసనమును కోరినట్లు, 'నాలోనఁ గల వెల్గునాపరిసరముల వారి రూపమున గన్పట్టు గాక! అన్నింటికిని మూల విరాట్టు అనదగ్గ ఆదివ్య వెలుగునకు ఆమడ దూరమున ఉంటాము. ఒకరితో ఒకరు సమావేశమయినపుడు నల్గురు కలియునా? ఈ క్రియ నభ్యశించినచో మనము దైవమునకు దగ్గరవుచున్నట్లే. ఈ క్రియను పాటించనిచో మన భావాలను పంధాలను ఇంకా అంటిపెట్టుకున్నట్లువుతుందిగాని, దైవముతో కలుపుకొనుచున్నట్లు గాదు, ఎందుకనగా అవి మీ భావాలు, మీ ఆలోచనా పరిధి నుండి ఏర్పడినవి. మీ మనోమయ తలము నుండి పుట్టిన భావాలు, అవి దైవమును గూర్చి మీకు గల భ్రమల పరంపర. ఇంత మట్టిముద్దను తీసుకొండి, దానితో ఒక గణేశ విగ్రహాన్నో, దుర్గాదేవి విగ్రహాన్నో, మాస్టరు సి.వి.వి.గారి విగ్రహాన్నో లేకపోతే మాస్టరు ఇ.కె. గారి విగ్రహాన్నో రూపొందించారనుకోండి, మరివీటన్నిటి మూలాధార మెక్కడ? అది మీలోను, నాలోను, పరిసరములలోనూ, దృశ్య రూపములలోనూ అదృశ్య రూపములలోనూ ఉన్నది. దాన్ని దర్శించటమెలాగో నేర్చుకొండి. అప్పుడు మాత్రమే మీరు ఆకాంక్షాపరులు, లేనిచో మేము ఆకాంక్షపరులు కాము, కాగా ఎందరోమేము మాస్టర్లమేనని భావించే వారున్నారు. మాస్టరు అనగా ఎవరు? ఎవరైతే, ప్రతి ఒక్కరిలోనూ 'చేతన' ఏ రకముగా కార్యనిర్వహణ జరుపుచున్నదో దర్శించగలిగేవారు, అని అర్థము, ఆ చేతనా మాధ్యమము నుండి ఏ జీవరాశి తప్పించబడలేదు. ఎందువలనంటే దోమ సైతం చైతన్యమున జన్మించవలసిందే రూపమును కట్టుకొనవలసినదే. దోమలో దోమ మాత్రపు చైతన్యం నిండి యుంటుంది, మరి అదే రకంగా ఈగలోను, ఏనుగులోను, పులిలోనూ చేతన వ్యాపించి యుంటుంది. ఆదిశంకరుల నుండి ఆధునిక గురువులవరకూ ఈ సత్యాన్నే చెబుతూ వస్తున్నారు. ఒక భావనను వ్యాపింప చేసేవాడు గురువేకాదు. ఒక భావన కాకూడదు, అది 'చేతన' 'ఎరుక' అందువల్లనే కొందరు శివలింగానికీ తమను తాము పరిమితము చేసుకుంటారు. కొందరు విష్ణుమూర్తిని, ఇదంతా తాము తమ మనస్సున కరడుగట్టిన భావమున ××చ్చిన

వేలము వెర్రివంటిది. మహాచేతన సర్వమును, దేనిని విడువకుండా, తన యందే ఇముడ్చుకొని యుండును. ఇది దాని యందలి సౌందర్యము! మనము జగద్గురుపీఠమున ఎటువంటి స్వేచ్ఛను సభ్యులకు వదిలిపెడుతున్నమో మీకు తెలుసుగదా! ఎవరి భావమునకు తగినట్లువారు దైవముతో తాదాత్మ్యము చెందవచ్చును. కడకు జరుగవలసిందే మంటే, వారి భావ ప్రపంచము నుండి విడివడి చైతన్యముతోనే ఏకత్వమును సాధించాలి. మీరు ఏ రకమైన ఆరాధన చేసినాసరే మాటకీ, రుద్రాభిషేకము, విష్ణుహోమము, గణపతి పూజ లేక ధ్యానమో లేక ప్రార్థనో కావచ్చును, కాని అంతిమమున నీలో జరుగవలసినదంతా ఒక్కటే నీలో నీరూపమున నున్న చైతన్యరూపాన్ని కనుగొనుట. ఆ రూపము, ప్రతివారిలోను సొంతము తమను పోలియున్న ఒక ప్రతి రూపముగా నిలచి యుండును. నీటిని గ్లాసులో పోస్తే గ్లాసు ఆకారము గనే కనపడుతుందా నీరు. నీటికి ఒక ప్రత్యేక ఆకారము కలదా! ఈ పళ్లెములో పోస్తే పళ్లెము ఆకారముగనే నీరు కనపడుతుంది. ఒక గ్లాసు రూపము కుండరూపముగా కూజా రూపముగానూ యుండగలదు. అది పారదర్శకము గానూ యుంటుంది, ఒక ఆకారములోనికి చొచ్చుకొనూ పోగలదు. అది చేతనయొక్క స్వస్వరూపము.

దేముడెక్కడున్నాడండి అని మాస్టరుగార్ని ఒక శిష్యుడు ప్రశ్నిస్తాడు. ఆయన అంటారు, నీలోన నాలోన మన ఇద్దరి మధ్యనున్న చోటులోనూ యున్నాడు. మధ్యనున్న చోటులో మనమేమీ దర్శించలేము. వాస్తవానికి అది ఒక దానితో నిండియే యున్నది. అందువల్లనే, అది వ్యాప్తించి యుండుట వల్లనే దానిద్వారా నేను యిక్కడ మాట్లాడు విషయము మిమ్ము చేరుచున్నది. దేవుడని, చైతన్యమని, దివ్యత్వమని మనము ముచ్చటిస్తున్న ఆ పరమేశ్వరుడు, ఇక్కడ కేవలము ఆ రెండు రూపాల్లోనే గాక వేర్వేరు వస్తువుల కావలనున్న చోటు యందు కూడా నున్నాడు దానిని చూడగలిగే వాడు ఎవరు అంటే అంతరిక్షమును చూడగలిగే వారన్నమాట.

'పృద్వినంతరిక్షమ్ జ్యోర్ ద్విశోవంతరదిశ' అని మరీరాగా యుక్తంగా

పలుకుతాము. మీరు ఈ దేశములో ఎంత చక్కగా సంస్కృత భాషలో ఉటంకిస్తూ యుంటే అంత గొప్పగానూ గౌరవింపబడతారు. ఇలాచేసినా, అంతగా మరోదేశములో మన్ననలను పొందరు.

సరే, మీరు ఈ మాటలద్వారా పొందిన అనుభూతి ఏమిటి? 'అంతరిక్షణా – అంతరీక్షణమ్' అంటే, చొచ్చుకొని పోవటం దైవానికి సంబంధించిన అస్థిత్వాన్ని చోటులో కనుగొనగలుగుట జాగ్రత్తగా గుర్తుపెట్టుకొండి! ఇక మీరు జరిపే క్రతువులుగాని, చేసే పూజలుగాని, అభ్యసించే క్రియలుగాని, మీకు ఆ సమన్వయ యుక్తిని గాని అనుసంధాన క్రమాన్నిగాని అందించకపోతే, మళ్లీ మళ్లీ అనేకచుట్లు వృథాగా చక్రభ్రమణము చేస్తూ యుంటారేగాని ఫలం దక్కదు. అందువల్ల మీతో పొరలు పొరలుగా అహంభావము, గర్వము పెరుగుతూ, నేను ఒక్కడినే ఆచార పరాయణుడను అనుకొంటూ ఒక ఆధ్యాత్మిక భ్రమ పూరిత హోదా మాత్రము పెంచుకొనగలుగుతారు. నిజముగా మీరు కొంత ఆధ్యాత్మిక సంపత్తిని ఆర్జించుకొంటే మాత్రము, ఏ భ్రమ మిమ్మును ఆవరించదు. అది! మీకు మీ వ్యక్తిగత అహంత గూర్చే గుర్తుండదు. విశ్వాత్మతో ఎల్లవేళాల మీకు సంధానము కుదిరి యుంటుంది. ఎంత మాత్రము మీ కేంద్రీకరణము మీలో ఏర్పడదు. మీ కేంద్రబిందువు అంతటా ఉంటుంది. ఆవరణ రేఖా ఎక్కడా కనబడదు. అందంగా ఈ చిలుక పలుకులు పలుకుతాము. ఎదుటి వారిలో ఇదే ఆత్మను చూడగలుగుచున్నానా అనేది ప్రశ్న. ఆ విధంగా దర్శించగలిగితే అదే అనన్యత. వేరే కాదు. కాని అది అనన్యమెట్లు అవుతుంది. నేను జి.యల్.యన్ శాస్త్రిగారిలో నన్నే నేను చూచుకొనగలిగితే, మరో భావన రాకపోతే, అది అనన్యత అనబడుతుంది. ఎవరికి వారే అన్నట్లు గదా మనం చూచేది మనయొక్క చేతలు చర్యలు లౌకిక మర్యాదలుగా ఆమోదించబడిన వాటికి అనుగుణంగా ఉంటాయి. మరి జనసామాన్యాన్ని విస్మరించలేముగదా! అంతా సమానమే అంటాము సర్వసాధారణమే అని అంటాము గాని అందులోనూ వైవిధ్యమున్నది. అందుకనే దాన్ని విశ్వము అనిపిలుస్తాము. అందరిలోనూ కొంత సారూప్యతా యున్నది, ఒకింత అన్యతా యున్నది.

ప్రతివారిలోనూ ఈ సంగతి యున్నది. అందరూ సంఘటితమగుటకు ఒక సామాన్యవేదిక యున్నది. వైవిధ్యమున్నచో సంఘటన దుర్లభమే అయితే మనందరిలోనూ ఉన్న సారూప్య సూత్రమేది? స్పందనాత్మక జీవము, దానికి ఆధారభూతమగు 'చేతన' ఇది అందరిలోనూ సమానమే. దానిని సరిగా అనునయింపజేస్తే, అది దైవాను కూలంగా నడుస్తుంది. మరి అలాగాక ఇక దేనితోనో– అంటే ఎరుక లేక చేతనను గాక– సరిపోల్చిన మీరు దైవీ విషయముతో కలిపినట్లు గాదు. మరేది? అక్కడ ద్యోతకమయ్యేది మహా చైతన్యం. తాను ఆ మహాచైతన్యము లోనికి అడుగు పెడితే, తన వ్యక్తిత్వము, గుర్తింపు కోల్పోతాడు, అయ్యో నా గుర్తింపేది అనే భావన ఇక లేదు. తన గురించి తాను ఆలోచించడం ఎప్పుడో మరచాడు, ఎందువల్ల ఎట్లా అంటే, మంచు గడ్డ ఉష్ణ ప్రసరణము వలన కరగి సముద్ర జలాలలో ఐక్యమౌతుంది, ఒక రూపాంతర పరిణామము పొందింది. ప్రతివారము ఒక ఘనీభవించిన మంచు గడ్డ వంటి వారమే, మరి ప్రత్యేక మంచుగడ్డకూడ కరగి సముద్రజాలలో కలువవలసిందే– అంటే అవధులు లేని అనంత చైతన్యమున, కరగిపోతే, నీ వ్యక్తిత్వమున అస్తిత్వము అదృశ్యమౌతుంది. ఇక్కడిది భావనాత్మక స్థితి మాత్రమే. అది భావనాత్మకమే అయితే అది మరెంతో సుందరంగాను, వైభవంగాను భాసిస్తుంది. ఆ స్థితిలో మీరు ఆనందముతో నిండియుండ గలరు. అటువంటి వారినీ మాస్టర్సు అంటాము. వారిని మనము పూజిస్తాము. ఆ స్థితికి వారు కరగి వస్తారు. వారు అట్లా కరగిపోయి, అనువైన రూపము ద్వారా జనాల్ని ఉద్ధరిస్తారు. అందువల్లనే వారిని పూజిస్తాము. వారు దృష్టాంతములు, ఆచరించి బోధించారు. వారి నడవడికతో, వారిని మనము ఎలా అనుసరించలో తగు సంకేతం కూడా లభిస్తుంది. కాగా ప్రతివ్యక్తి ఒక మాస్టరు కావచ్చు. ఎప్పుడు? తన చుట్టు ఆవరించియున్న చేతన తోనూ, తనలో నున్న చేతనతోను, చక్కని సంపర్కమును ఏర్పరుచుకొన్నప్పుడు తన యొక్క వ్యక్తిత్వము క్రమేపి మహా చైతన్యముతో లీనమై పోవును. అందుబాటులో నున్న పద్ధతులు, సూత్రాలు ఏదేని ఒక పనిని, నిర్వహించటానికి కేవలం సూచనగా పనిచేస్తాయే

తప్పు, అవి వేనిని బంధించలేవు.

నీలో నున్న చేతనను సంపర్కములోనికి తెచ్చుకొనదలిస్తే, ముందు నీవు స్నానమాచరించాలా లేదా అనే ప్రశ్నలు కలిగినది ఇప్పుడు. స్నాన మాచరించుట వలన ఈ పని సులభతరమవుతుందని తెలిస్తే, చెయ్యి, లేదా వద్దు! ఇందులో చేతనతో సంపర్కము కలిగి యుండుట ప్రధానము గాని అన్యమైనవి అప్రధాన ములే. మాస్టరు సి.వి.వి. గార్ని గూర్చిన ప్రసంగ పర్యావసాన మంతయు ఇచ్చటనే యున్నది. నీవు స్నానం చేస్తే చెయ్యి, లేకపోతే మాని, అది నాకు అనవసరం. నీలో నున్న నన్ను పొందుము. కృష్ణుడు కూడ అదే మాటను చెప్పెను. నీవు భారతీయమైన దుస్తులు వేసుకొన్నవా లేక పాశ్చాత్య దుస్తులు ధరించావా నన్నది ప్రధాన విషయం కాదు నీకు. నీకు సమస్య కాని పద్ధతిన నీ కిష్టమైన దుస్తులు వేసుకో. ఆయన నీకు ఏది ముఖ్యము– దుస్తులు ధరించుటా? దుస్తులతో అలంకరణా? ఒక భంగిమలో వస్త్రధారణా? అని అడిగారు. జనులు అనేకమంది ఈ భంగిమల మోసములో కూడా చిక్కుకున్నారు. చేతనతో సంపర్కము పెరగాలన్నదే ప్రధాన విషయము, నీకు పెంచుకొనవలెనన్న సంకల్ప మున్నది గదా! మరింకేమి కావాలి? ఒకవేళ కాదనుకున్నా, అక్కడ మనస్సనేదొకటి ఉన్నది. దానిలోనే చేతనా సంపర్కము పెంచుకో. ఆ చేతన అన్నది ఏమిటి? అది ఆకాశము వంటిది. అది నీలోనూ నాలోనూ, మన మధ్య, మన చుట్టుతా, ప్రతిచోటా యున్నది. మరి జనులు ఈ రోజుల్లో ఆకాశమును దర్శించుటే మానివేసారు గదా! వాళ్లుచూడరు. దర్శించటానికి వారికి సమయమే చిక్కుటలేదు. వారికి కలిగిన బెడద అంతా తమ చుట్టూ యున్న వస్తువులే! రకరకాల వస్తువులు, రకరకాల మనుష్యులు, వీటిని గురించిన అనేక ఆలోచనలు ఇదే సొద!

నీవు ఆకాశము వంక చూస్తే ఏమి జరుగుతుందో తెలుసునా? అది అనంతము అడ్డు ఆపులేకుండా కన్పిస్తుంది. కుప్పలు తెప్పలుగా వచ్చిన నీ ఆలోచనలన్నీ ఆ అనంతాకాశములో కరగిపోతాయి. అటువంటి అనుభూతికొరకే మిమ్ములను సముద్రతీరమునకు ఒక పర్యటనగా వెళ్లిరండి అనటలంలో గల రహస్యం

యిదే. ఎల్లలు లేని విశాల జలసాగరం మీ ముందు కనిపిస్తుంది. జరిగేది అదే. ఒక పర్వతం ప్రక్కకు వెళ్లండి. మీరు ఎంత కురుసగా నున్నారో తెలుస్తుంది. అనంతత్త్వమును దర్శించుటయే ఒక గొప్ప అనుభూతి అందుకే అంత పెద్ద ప్రకృతి రూపాన్ని తేరిపారి చూడాలంటారు. ఏ చైతన్యాన్ని మనము 'దేముడు' అని పిలుస్తామో ఆయన అనంతుడు. ఆయన రూప రహితుడు, ఒక రూపానికి ఆయనను పరిమితం చేయలేము కాగా ఆయన కావాలంటే, ఏ రూపమున నైనను ప్రవేసించి పనిచేయును.

ఆనాడు కొందరు కృష్ణణ్ణి బంధించాలని ప్రయత్నించినపుడు ఏమి జరిగింది? కృష్ణుడు రూపరహితుడు, ఆకృతి కందనినాడు. కృష్ణుడొక్కడేకాదు. అలా మనలో నున్న ప్రతి ఒక్కరూ అంతే. దానినే మనము ఆరా తేజస్సు అని అంటాము. దాని రంగు ఏదైనప్పటికి ప్రతివారి చుట్టూ ఒక ఆరా తప్పనిసరిగా ఏర్పడుతుంది. మీరు మీ దేహపరిధిని దాటి నిల్చుంటే, మీ దేహము నుండి కొంత భాగము బయటకు నచ్చి యుంటుంది. అదే మీ యొక్క 'ఆరా' దానినే మన భాషలో 'అధిక్రమాత్' అని పిలుస్తాము. అనగా అది 'ఆరా' లేక తేజస్సు, ఒక మూర్తి చుట్టు వలయముగా ఏర్పడుతుంది. మీరు మీ దేహమున లేరు. మీరు ఆ దేహము ద్వారా పనిచేస్తుంటారు. దేహము జతను కూర్చుటకు ఒక చక్కని మాధ్యమము. నీవు కేవలము ఒక చిన్న వస్తువుగా ఈ దేహము నందున్నాననే భావన కలిగితే, బంధింపబడినట్లు అనుభూతి కలిగితే, దాని నుండి ఎలా బయటకు విడుదల కావాలి అనేది మరోప్రశ్న. అది మరో కథ. నీ భావన నీవు కల్పించుకో, బయట పడటానికి ప్రయత్నించు. కాని మనుష్యులు మీ శరీరములలో చిక్కుకుపోతారు, అది కూడా మిమ్ములను బయటకు పోనీయదు ఒక గృహాన్ని నిర్మించుకుంటావు, దానికి అతుకుకొని ఉండిపోతావు. చాలా వస్తువులతో మనం పెనవేసుకొని జీవిస్తాము. అంతేకాదు, మన చేతులతో మనం నిర్మించిన ఏ వస్తువుతోనైన బంధము పెంచుకొంటాము. అటువంటి ఒక బంధం ప్రాతః కాలమున చిక్కుపెడుతుంది. ఉదయం వేళ ప్రార్థనా సమయం మరి 6

గం॥లకు, అది చాలా కష్టమే అనుకొంటాడు. అలా గం॥ 5-15 ని॥ల అనుకుంటాడు. అది ఇంకా కష్టతరమే, అలా భావిస్తూ మనము నిద్రపోము. ఈ ఆలోచనలన్నీ, దేహచైతన్యమునుండే ఉద్భనిస్తాయి. అయితే ఆ స్థితిని విదిలించుకొని బయట పడితే మాత్రమే, ఆ పాత్రః కాలము ఎంతో ఆనందముగా యుంటుంది. అంచేత నిస్సందేహంగా బ్రహ్మీముహూర్త ఘడియలే ఆ దినమునకు సువర్ణ ఘడియలు. మన కిష్టమున్న లేకపోయినా అది అంతే! అది చవిచూచిన వారు ఉ ॥ 3 గంటలకే సుచిగా కూర్చుంటారు. కాగా ఉ॥ 7 గంటల వరకు నిద్రించే వారికి గం॥ 3కు మేల్కొనేవారిని అనారోగ్యవంతులని భావిస్తారు. అది అనారోగ్యము కాదు, ఉత్సాహముతో నిండిన ఎరుక. పొంగి పొరలే చైతన్యమే ఆ స్థితిని కల్పిస్తుంది. ఎన్ని చెప్పిన చేతనతో సంధానము నేర్పరచుకొనుటయే ప్రధాన కర్తవ్యము. మీరు అందులో ఒక భాగమే, మొత్తముతో సంపర్కము పెంచుకొనుచున్నరన్నమాట- దాన్నే మూలము, పితామహులని, స్వామి అని, బాబా అని, మాస్టరని అనేక పేర్లతో పిలుస్తాము. ఈ కృషిని విస్మరించి, ఇతర ప్రయత్నలన్నీ చేయటం మొదలిడితే, మీరు ఆ పావురాలగూడు నుండి బయట పడటం ఎన్నటికి జరుగదు. ప్రతివారికి,దైవమునకు సంబంధించిన స్వంత పావురాల గూడు ఒకటుంటుంది. తమ తమ నివాసములలో దేవుని మందిరం అన్నట్లు అతి తక్కువచోటును విడచి పెడతారు కొందరు. ఏదో ఒక మూల సందులో ఆయన్ని కూర్చో పెడతాము. మరి మనకు విశాలంగా ఉండాలి గదా! వాస్తవానికి, ఈ విశాలచోటు, నీవు నేను సమస్తం ఆయనకే చెందుతుంది. ఆయనకే ఈ రకమైన అవగాహన మీకు లేకపోతే, అది ఓ వెర్రితనం అనాలి. అంతేమరి. ఈ లోకంలోకి వచ్చారు వెళ్లారు. చాలా చాలా పిచ్చిపనులు చేసి మరీ వెళ్లారు, కాని ప్రతిసారి హృదయములోనూ ప్రశ్నించే వ్యక్తి ఉందా- ఇదంతా మనం ఎందుకు చేస్తున్నట్లు, దేని గురించి, చేతనకు సంబంధించి మనం ఏం చేస్తున్నాం? ఎక్కడ సంబంధం కలుపుకోవాలి? ఎక్కడ చేయాలి? అంటే జవాబు మాత్రం, ప్రతిచోట! వెలుగు ఎక్కడ దిగివచ్చి గ్రహములకు తనను తాను ప్రసరించిందో, అక్కడ అందరూ

కలసి తమ భక్తి ప్రపత్తులను, భక్త్యాంజలి ఘటించాలి. చాలా ఆనందాయకమే గాక, మహా వైభవోపేతముగా ఉంటుంది. మరి ఆ సమయమున కలిగే అన్ని ఇబ్బందులను కష్ట నిష్ఠూరాన్ని అధిగమించాలి. అవి నిజానికి కష్టాలా? కావు. ఆ విధంగా మనం బ్రతుకుతున్నాము. నాకే మిచ్చింది నాకేమి వచ్చింది ఈ సమాజం అంటే ఆనందం లభించదు. నేనిస్తే నీకు ఆనందం లభించును. అలాగే నీవు కొంత అర్పిస్తే నీకు ఆనందం కలుగుతుంది. నా కేమి వచ్చింది, అంటే మాత్రం నీకు సంతోషం కలుగదు. బాగా గుర్తు పెట్టుకొండి. అదో అందం! కమలాన్ని అర్పించడం జరుగుతుంది. సూర్యకిరణాలు పడుతున్నాయి. అది అర్పణకాని, కోరటం కాదు. మాట మాటకి దైవాన్ని కోరటం, అజ్ఞానాన్ని ప్రదర్శించటం అవుతుంది. పేరాశ ఔతుంది. దైవానికే ముందు నిన్ను నీవు అర్పించుకో అన్నింటికి తాళపు చెవి అర్పణయే! అర్థించటం అజ్ఞానం సుమీ! ఒక గురువు చెప్పినట్లు ముష్టి వానిలా మాట మాటకీ అర్థించకు, శిబి చక్రవర్తిలా బలిచక్రవర్తిలా అర్పించు. చక్రవర్తిలా అర్పించాలి. వారు తమను తామే అర్పించేసుకున్నారు. గొప్ప గొప్ప వారందరూ తమను తాము అర్పించుకున్నారే తప్ప అర్థించలేదు. అర్పించుట అనేది ఒక యజ్ఞమే, అర్థించుటనేది యజ్ఞము కాదు. నీవు ఏ మేరకు అర్పిస్తే ఆ మేరకు నీకు ఆనందం కలుగుతుంది.

ఇంతకి నీవు ఎవరికి అర్పిస్తావు. అనంత విశాల చైతన్యానికి! అక్కడ నీ ఒక అల, అది ఒక మహాసాగరము. అంతమాత్రాన నీవు సర్వాన్ని కోల్పోయినట్లు కాదు. బ్రహ్మాండుడు అందులో ఒక చిన్న భాగమే అయిన అండము ద్వారా కూడా పని చేస్తాడు. కాబట్టి, నీవు మొట్టమొదటగా మాస్టరుగార్ని అర్థం చేసుకో, విషయాన్ని ఆకళింపు చేసుకో. ఈ విశాలచేతనయే మాస్టరు జూపిటర్‌గా పిలువబడుచున్నది. ఆయనంటే మరి, అది. మరి అగస్త్యులు వారు ఇంకేమిటనే దెవ్వరూ ఊహించలేరు. సృష్టిలో ఆయన పూర్తి చేసిన బృహత్ కార్యములు, అసమానము, అసమాన్యములు. ఆయనకు ఎక్కడ ఎవ్వరితోను పోలిక ఇక లేనే లేదు. బృహత్ ప్రణాళికల మాట. నిర్వహణ వచ్చేసరికి అగస్త్యుల వారినే తలవాలి.

జగత్తున సంభవించిన అన్ని అత్యాయిక పరిస్థితుల్లోను సృష్టిని రక్షించినది అగస్త్యులవారే. అంతటి ఒక బ్రహ్మాండశక్తితో కలసి మనం పనిచేస్తున్నామన్న మాట. మాస్టరు సి.వి.వి.గారి నామాన్ని తలంచగానే, మాస్టరు ఇ.కె. గారు జ్ఞప్తికి వస్తారు. భారతీయ సాహిత్య సన్నివేశములు ఆయనకు క్షుణ్ణముగా తెలియును. మధ్యాహ్న భానుని కిరణమువలే, ఇ.కె. గారు ప్రకాశిస్తారు. నా వరకు, నేను మాస్టరు ఇ.కె. గారి గురించి స్మరిస్తే, ఆయన నడినెత్తి సూర్య వెలుగును తలపింపజేస్తారు. మాస్టరు సి.వి.వి. గారు ఆయన్ను తమ సంపర్కములోనికి తీసుకునేటప్పటికీ, ఆ విధంగా ఉండేది వారి ప్రభ, ఎందువల్లనంటే ఆ సమయానికే ఆయన గాయత్రీ వెలుగుతో నిండియుండెడి వారు. ఇక మాస్టరు సి.వి.వి. గారంటారా, ఆయన మహా వినయమూర్తి. ఆయన గూర్చి ముచ్చటిస్తే, చాలు, ఇ.కె.గారు ముందే విధేయుడైపోతారు. నేను ఒకే ఒక్కసారి ఈ విధంగా ఆయన్ని విశాఖపట్నం బీచ్‌లో అడిగాను "మాస్టరు సి.వి.వి. గారి గురించి మీ అవగాహన ఏమిటి మాస్టారు? అక్కడ మేమిద్దరమే కూర్చొని యున్నాము. ఇసుక తిన్నెల మీద కూర్చొని సముద్రం వైపు చూస్తున్నాము. మాస్టరుగారున్నారు. నేనున్నాను. చుట్టూ సముద్రం ఉంది పైన ఆకాశముంది. మాస్టరుగార్నిలా అడిగాను.

"మీకు గాయత్రీ దర్శనము జరిగింది. శ్రీకృష్ణ దర్శనము జరిగింది. కాని సి.వి.వి. గారికి మీరు ఎలా చిక్కారు? ఎందుకు" ఆయనే స్ఫురద్రూపి. ఆయనతో కలసి పనిచేసినవారికి ఆ విషయము తెలుసు. ఆయన ఇలా అన్నారు. కుమార్! మాస్టరుగారి చేతనలో ఈ భూమండలం ఒక చిన్న అణువు మాత్రమే.

అది పరమ సత్యము. మీరు ఊహించను కూడా ఊహించలేరు. ఆ మాట నన్ను పూర్తిగా విధేయుణ్ణి చేసింది. ఆయన మహామేధావి. శాస్త్రాలన్నింటిని ఆపోశనం పట్టారు. ఎవ్వరికైనా చటుక్కున చమత్కార సమాధానము నీయగల నిధి. కాని మాస్టరు సి.వి.వి. గారి ప్రస్తావన వచ్చేటప్పటికి, ఆయన పూర్తిగా విధేయుడయ్యారు. మెత్తబడ్డారు. ఏదో చిన్న అదృష్టం వలన ఆయన ప్రజ్ఞాశక్తి మమ్ముల్ని తాకింది. ఇందులో ఏది ప్రధానమైనదంటే, తెంపులేని ఆ చేతనతో

సంపర్కము కలిగి యుండాలి– ఎట్లా– సి.వి.వి. అను శబ్దాన్ని ఉచ్ఛరిస్తూ. అయితే ఆ ప్రార్థన చేయకుండా కూడా సంపర్కమును పొందవచ్చును. నేను ఏదో ఒక మత ప్రచానము చేస్తున్నాననుకోవద్దు. ఆది నుంచి అలా చేయటం నా మార్గం కాదు. సాధన సౌలభ్యానికి అది ఒక తాళము చెవి. తాళములు అనేకము ఈయబడినది. ఆ విషయ సాదనకు బాట చూపేటటువంటివి. ఆ తాళమువల వలన కొంతమందికి ద్వారములు తెరువబడెను. లోనికి వెళ్లి ఆ తాళపు చెవులను వెనక్కు తెచ్చి, మార్గాన్వేషకులకు మార్గమును సులభతరము చేసారు. మాస్టరు సి.వి.వి.గారులోనికి వెళ్లి వచ్చినవారే. 1910కి పూర్వమే ఆయన ప్రతి విషయమున పరిణతి నొందిన సిద్ధుడే. కృష్ణా అని ఆయన పిలచే ఒక చేతన యొక్క సంపర్కములోనికి వచ్చినవారే. ఆయననే వీరు ఆరాధించేవారు. ఒక మహత్తర శక్తియే సి.వి.వి.గారికి ప్రసాదింపబడినది. అది ఎంతమాత్రమున భావన కాదు. భావనా ప్రపంచమును విడచి పెట్టారు. మాస్టరు సి.వి.వి.గారు అన్ని సిద్ధాంతములను వదలి పెట్టి, ఆపైనతమ సంబంధము తిన్నగా భగవంతుని తోనే నడచునని అన్నారు. 11 సం॥ ఆ స్థితిలో ఆయన ఉన్న పిదప, బీజాక్షర సంపుటిని, అందున, అవి ఆయన నామముతో కలిసియుండే శబ్ద సంకేతములను వ్యాప్తి చేయవలసినదిగా ఆదేశము వచ్చినది. భగవదనుగ్రహం ఎల్లపుడు ఆ విధంగానే ప్రసాదింపబడును. దేవుడు తన బిడ్డను మరింత మహిమాన్వితునిగా రూపొందించటానికే ప్రయత్నిస్తాడు. తండ్రికి తన బిడ్డ యడల ప్రేమ అపారము. ఆయన, సి.వి.వి. అను శబ్ద సంపుటిని నలుగురికి ఈయవలసినదిగా అనుమతి నిచ్చారు. తద్వారా సాధకునిలో ప్రజ్ఞ చైతన్యవంతము గావింపబడుతుంది. అది నా నామము కాదు, మీ నామము కాదు, అది ఒక శబ్దము. 'నా పేరు' అంటే మీరు మీ వ్యక్తిత్వమున చోటు చేసుకున్నట్లగును అందుకనే సి.వి.వి.గారు తమ నామమునే మొట్టమొదటి మీడియమ్ (వాహిక)గా ఎంపిక చేసారు. అంతేగాని తానే మాస్టరునని మాత్రము లిఖించలేదు. ఆయన పలికే మంత్రము ఒకటే–

"మాస్టర్ నమస్కారమ్స్" అంతే 11 సం॥లూ అలాగే చెప్పేవారు. ఇంతకి

ఎవరా మాస్టరు? ఆయన గురించే నా శ్వాసశక్తిని నిన్నటి నుండి వినియోగిస్తున్నాను. మాస్టరు నమస్కారమ్ ఆ మాస్టరు చెంతకు పోవటానికీ, ఆయనే సి.వి.వి. గార్ని మహిమాన్వితునిగా మారుస్తూ తాళము చెవి నిచ్చారు. అంచేతను సి.వి.వి. ఒక తాళముగా మార్పు చెందగా, మాస్టరు సి.వి.వి.గారు ఆయన మాటల్లో యిలా అన్నారు; మాస్టరు ఎమ్.ఎన్‌గారు చిన్న మాస్టారయ్యారు.

మాస్టరు సి.వి.వి.గారు కార్యక్షేత్రమున నున్నపుడు మాస్టరు ఎమ్.ఎన్. గారు ఆయనను అనుసరించేవారు, పైగా కార్యమును పూర్తి చేసేవారు. యోగక్షేత్రమున ఆయన చాలా చురుకైన వ్యక్తియని చెప్పగలను. జాజ్వల్యమాన అగ్నిశిఖగా, పంచభూతములలో ఒక మూలకముగా చుట్టూ కలయ చూస్తూ, మనం అగ్నిక్రతువును నిర్వహించేటపుడు, తమ ఉనికిని బాగా గుర్తించేలా కల తిరుగుతూ యుంటారు. మాస్టరు ఇ.కె. గారు కూడా వారి శక్తి జ్వాల చేత స్పృసింపబడినారు, అంచేతనే ఒక తాళము చెవిగా మారారు. భావన కాదు అచ్చట, నేర్పు, సౌలభ్యం వంటి స్థితులు సర్దబడును. మాస్టర్లు ఇ.కె. ఎమ్.ఎన్. లేక సి.వి.వి. గార్ల వంటి ప్రముఖల ద్వారా మీరు మహాచేతనతో సంబంధము నెరపవచ్చును. నిజానికి, కృష్ణుడు, రాముడు, లక్ష్మీదేవి, దుర్గ, సరస్వతి, ఆ కోవకు చెందిన ఏ నామ మైనను సరే విశ్వచైతన్యముతో తాదాత్మ్యము చెందుటకు ఒక తాళము చెవిగా ఉపయోగపడును. (అదే ముక్తికి బాట వేయును) ముక్తి అనగా తాను ఒక దానికి బంధింపబడి యున్నట్లు కాదు. అయినను ఆ స్థితిని పొందుటయే విముక్తి ముక్తునిగా ఏ భావనా రూపమునకైనా చేరవచ్చును. కాని బందీ కాక ఉండవచ్చును.

“కుంజర యూథంబు దోమ కుత్తుక జూచ్చెన్” అన్నట్లుగా, ఏనుగంతటి చేతన, లీలగా అతి చిన్న కీటకమున ప్రవేసించును. చేతన, పరిమాణమునకు పరిమితము కాబడదు. భిన్నముగా భావించి, కృష్ణుని అచ్చట కట్టెపడివేయ వచ్చునను కొన్నారు. ఆయన రూపము అచ్చటిచోటను అధిగమింపజాలనిది కాదు. ఆయనతల్లి బాలుడైన బాలకృష్ణుని బంధించాలని సంకల్పించింది. ఆమె

చివరకు బంధించలేకపోయింది ఎందుకని, బాలుని పరిధి అంతకంతకు పెరుగుచుండెను. ఎంత పొడవైన త్రాడైనా సరిపోదు. ఏమిటంటారు? అంచేత కృష్ణుడు భారతీయుడనో మీరు భారతీయుడనో గర్వము చెందనక్కర్లేదు. అది సరి కాదు. మన మహామహులను చూచి మనం గర్వపడవచ్చును, కాని వారి ముందు మన మెంత వారము? అసలు అట్టి వారిని అర్థము చేసుకొన్నామా? అట్టి విషయములలో, భారతీయులకు ఎక్కువ సమస్యలు ఎదురవుతాయి. ఎందుచేతనంటే, వారి ముందు ఎందరో ఘను లున్నారు, మరి వారందర్నీ కరడుగట్టిన తమతమ భావనలలో బంధించివైచారు. పాపం! భారతీయులకు ఆ స్థితిలో వేరే మార్గము లేదు. ఒక ఉన్నత దృక్పథము నుండి విశ్లేషిస్తే, అంటారు గదా, అటువంటి ఉత్తమ భారతీయులు దేవుడనే మెలికల భావనలో చిక్కుకుపోయేరే! ఒక మాట మీరు గుర్తుంచుకోవాలి, 'మాస్టర్' అనే మాట మీరు ఒక పిలుపుగా పలికారో, మీలోను నాలోను మన చుట్టుతా, మన పైని, మన క్రింద, మనకు గల నాలుగు దిక్కులయందు, మొత్తము చోటు నంతటా వ్యాపించి యున్న చేతన నంతటికి వర్తించును. ఉపనిషత్తులు, వేదాలు కూడ ఒక మాట చెబుతాయి. ఆయన అక్కడ, ఇక్కడ, తూర్పున, పశ్చిమాన్న మన అన్ని ప్రక్కల ఉన్నాడు. ఇక ఎన్ని దిశలయందున్నాడో చెప్పజాలము. 360 డిగ్రీల్లోను చోటున్నది కనుక ఎన్ని దిశలు యున్నవో చెప్పలేము.

అవంతరైదేశీ, యశ్చ దేవతాః ।
యెతగ్యంప్రతి వసంతి యతభ్యశ్చ నమో నమః ॥

అంత మంది దేవతలున్నారా? ఉన్నారని నీవు భావిస్తే అంతమందీ ఉన్నారు. కాని అందరూ ఆ ఒక్కరే. ఒక్కటే అనేక రూపాల్లో నున్నది. ఒకటే బహు రూపములుగా యున్నదను సత్యాన్ని జీర్ణం చేసుకోవాలి, ఏ ఒక్కదానిని నీవు ఒక భావన యని తలచావో దానిని ఆ బహురూపములయందు వ్యాపింప జేసి చూడు. అది అజ్ఞానము. మనము 'ఓంకారము' నుచ్ఛరించునపుడు, ప్రార్థన చేయునపుడు వినిపించేదే మాస్టరు. ఎందుకని– యుగయుగాలు మానవాళి ఆ

విధంగానే చేస్తున్నారు. ఈ విధంగా అనటం మానవివేయాలి. అన్వేషణ చెయ్యాలి. ఎందుకు 'ఓమ్' నుచ్ఛరిస్తున్నావు. నీవు దానిని ఉచ్ఛరించక ముందు అచట నిశ్శబ్దత యున్నది. ఉచ్ఛారణ ఆపివేసిన తరువాత ఆవరించేది నిశ్శబ్దతే. నిశ్శబ్దము నుండి నిశ్శబ్దమునకు శబ్దము ద్వారా చేరుట. నిశ్శబ్దము నుండి శబ్దము జనించినది, మరల శబ్దమునుండి నిశ్శబ్దములోనికి వచ్చితిమి. అవధులు లేని ఈ అస్థిత్వ స్థితిలోనికి మనల్ని కొనిపోయే వాహిక శబ్దమే. ఒక చిన్న యూనిట్ (అంశ) మహా సముద్రమును కలుస్తుంది. (ఒక చర్య) చిన్న భాగము పూర్ణమును కలియుచున్నది. ఒక్కసారి నాదము చేసినా మీరు అందులో లయము అవుతారు. మీరు పూర్ణముగా భక్తిశ్రద్ధలు 'ఓమ్' నందు యున్నచో ఒక్కసారి ఆ నాదము చేసినను చాలును. మీరు గాలి వదిలే ప్రతి నిశ్వాసముతోను 'ఓమ్'ను ఉ చ్ఛరించండి. ఒక కెరటము మహా సాగరమున లయమై పోతున్న దన్నమాట. రెండవసారి, మూడవగారి కూడా నాదము చేయాలి. చేస్తున్నామా? ఏదో యాంత్రికంగా చేస్తాము. మనస్సు మనమీద ప్రయోగించే ట్రిక్ ఏమంటే ఆ నాద క్రియను యాంత్రిక పద్ధతిగా మార్చి వేస్తుంది. అదో అందం. చాలాసార్లు మనం ప్రతిసారీ చేసే నాదోచ్ఛరణలో శ్రుతి కలుపము. రక్త మాంసముతో నిండిన ఈ శరీరానికి, ఆ నాదక్రియతో సంధానము కుదిర్చినా అది ఏదో ఒక శబ్దాన్ని మాత్రం చేస్తుంది. మీరు స్వరము కలుపరు. మీరు అప్పటికీ ఇంకో మానసిక వృత్తి యందు మునిగియుంటారు. తటాలున "గురుబ్రహ్మా గురువిష్ణుః గురుదేవో మహేశ్వరః" అని స్తుతిస్తారు. దాని అర్థము ఏమిటి? గురువు ఎవ్వరు? గురువు అంటే ఎవ్వరో నిన్న వివరించాను గదా! ఎల్లలులేని అనంత చైతన్యం మనము జీవించే ఈ అస్థిత్వమే దానియొక్క భూమిక సత్‌చిత్ గురువు అనబడుతుంది. 'సత్తు' అనగా – ఉన్నటువంటిది, 'చిత్' అనగా చైతన్యము లేక ఎరుక. అదే గురువు. ఆ గురువే మీ బ్రహ్మాగా దర్శన మిచ్చును. అదే మీరు గావించే క్రియాశీల చర్య ఆ గురువుగారే మీరు ఆర్జించిన విజ్ఞానముగా ఆవిర్భవిస్తాడు. ఆయనే మనలో నున్న 'ఇచ్ఛాశక్తి'గా ఆవిర్భవిస్తాడు; అదే బ్రహ్మావిష్ణు మహేశ్వరులు –

క్రియాశక్తి జ్ఞానశక్తి, ఇచ్ఛాశక్తి. ఈ మూడూ ద్వితీయములేగాని ప్రధానములుగాదు. అందువల్లనే గురుశిష్య సంప్రదాయమున, బాంధవ్యము గురువుతోనే మరియు త్రిమూర్తులు గురుదేవుల తరువాత నిల్చొనే ద్వితీయులు. మీరందరూ 'గురుచరిత్ర' చదివే ఉంటారు. అందులో మొదటి అధ్యాయముననే, దీపక్ ఉన్నాడు, ఆయన గురుదేవులతో సమానముగా ఆరాధించుట కిచ్చగించడు. గురు నారాధించుట ద్వారా విశ్వేశ్వరునితో బంధము పెంచుకొంటారు. ఆ సర్వేశ్వరుడుడే సంకల్పము, జ్ఞానము మరియు క్రియాశక్తిగా మిమ్మును ఆశీర్వదిస్తాడు. భగవత్సంకల్పాన్ని ఒకటిగా మీలోన కలుగజేస్తాడు, వరుసగా దివ్యజ్ఞానము, దివ్య సంకల్పము కలుగుతాయి. అది ఊర్ధ్వము నుండి అధోముఖముగా దిగి వస్తాయిగాని అధోముఖమునుండి ఊర్ధ్వముఖముగా మాత్రము అవతరణ జరుగదు అయితే–

"గురుర్బ్రహ్మ, గురువిష్ణు గురుర్దేవో మహేశ్వరః" చెప్పినా, గురువు ఈ త్రిమూర్తులకన్న ఉన్నతుడే. అట్టి గురువునకు నమస్కారములు అర్పింతురు. మనకు త్రిమూర్తి ఎక్కడున్నారు. మాస్టరు ఇ.కె. ఎమ్.ఎన్. మరియు సి.వి.వి.లు ఆ ముగ్గురి ద్వారా జగద్గురువును పూజిస్తాము. అపుడు 'మాస్టర్ నమస్కారమ్' అని పిలుస్తాము. ఆయన ఈ ముర్వురినిదాటి ఆపైన ఉండుటవలన క్రిందకు దిగి వస్తాడు. మీకు ఎంతో పుష్కలముగా నీరు లభించవచ్చును. కాని మీ గొట్టములను ఒక వరుస క్రమముగా అమర్చనిచో, మీకు నీరు రాదుగదా! ఈ ప్రదేశమున నున్న విద్యుత్ కేంద్రముతో తీగెలను కలుపనిచో, మీకు విద్యుత్ సరఫరా జరుగదు.అందుకని తప్పని సరిగా కేంద్రముతో సంధానము ఏర్పరచి తీరాలి. అదే మొస్తరుగా ఓంకార నాదము ద్వారాను, త్రిమూర్తులను గుర్తుకు తెచ్చుకొనుటద్వారా, నీ చుట్టుతా, నీలోన యున్న పరిమితి లేని చైతన్యముతో సంధానము కలిగి యుండాలి. కాగా, శ్వాసనులోనికి తీసే ప్రతిసారి పుష్కలంగా, జీవ చైతన్యమును లోపలకు ప్రవహింపజేయు క్రియ జరుగుతుంది. గాలిని విడచిపెట్టు సమయమున మీరు ఆయన లోనికా పోవుచున్నారు. ఎంత అందంగా యుందో ఈ ఏర్పాటు చూడండి! అది మీలోనికి ప్రవేశిస్తుంటే మీరు అతనిలోని

ప్రవేశిస్తున్నారు. ఈ విధంగా మనతో శ్వాసక్రియ జరుపబడుచున్నది. మనము మాత్రము శ్వాసక్రియను మనము జరుపుటలేదు. ఈ సదుపాయమును ఆయనే కుదిర్చి అమర్చాడు. అందువలన, ఆయనతో మన సంబంధము వృద్ధి చెందగలదు.

గాలిని పీల్చేటపుడు గాలిని వదిలేటపుడు చైతన్య స్వరూపుడను, మీ వసతిలోనికే ఆహ్వానించండి– నా ఇంటికి వేంచేయుము– అని పిలువండి. మనలోనికే ఆయన ప్రవేశించుట, ఆయనలోనికి మనము ప్రవేశించుట కన్న సులభము. సూర్యకిరణములు కమలమును చొచ్చుకొనుట, కమలమే సూర్య కిరణములకై ఎదురేగుటకన్న సరియైన పద్ధతి కదా! కమలము ఏంచేస్తుంది. అది తెరచుకొని నిరిక్షిస్తూ యుంటుంది. మనము కూడ తెరచుకొని నిరీక్షించాలి 'ఓమ్'తో నిండియుండి ప్రార్థనా నాదము చేస్తూ యుండే స్థితి మనస్సు ఊర్థ్వ ముఖముగా ఎదురు చూచుట వంటిదే.

ఈ విషయములను నేను వివరించేటపుడు అన్యమైన విషయములు గుర్తుకు వస్తున్నాయా? మీరు ఒక్కరుగా ఆరాధన చేయునపుడు కూడని విషయము లన్నీ జ్ఞాపకానికి వస్తాయి గదా! తాను ఒక్కరే ప్రార్థన చేయుచున్నంతసేపు, ఆ రోజుకు సంబంధించిన సమస్యలు, నిన్నమొన్నటి సమస్యలు, రేపటి సమస్యలు కలగాపులగంగా వేదిస్తాయి. కూర్చొని ప్రార్థన చెయ్యాలని కండ్లు మూసీ ముయ్యగానే, తమ వ్యక్తిగత విషయాలన్నీ జ్ఞప్తికి వస్తాయి– ఆరోగ్య సమస్యలని, కుటుంబ సమస్యలని, లేకపోతే నా భార్య నా మాట వినలేదనో, తన భర్త వట్టి మాలోకమనో ఒక మహిళ తలపోసుకుంటుంది. చాలామంది వనితలు తమ తమ భర్తలతో ఎలాగతో ఒకలాగ సాగుతారు. కొందరు భర్తలు నిజంగానే తెలివి తక్కువ వారే, అయినా తాము చాలా తెలివైన వారునున్నట్లు ప్రవర్తిస్తారు. అటువంటి గృహిణులను చూచి కనికరించాలే తప్ప ఏమీ చేయలేము. అదే మోస్తరుగా కొందరు భార్యలు, తమ భర్తలకు తీరని మెడనొప్పిగా ప్రవర్తిస్తుంటారు. వారు ఒకర్ని గురించి ఒకరు అలా తల్చుకుంటూ, తమ ప్రార్థనా సమయమున మిక్కిలి

మానసిక విచారానికి లోనవుతూ యుంటారు. కొన్నిసార్లు తమ పిల్లలతో ఇరుకుగా ప్రక్కప్రక్కనే కూర్చొని లేవలేకపోవటం జరుగుతుంది. వాళ్లు ముందే కావాలని అనుకుంటారు. వాళ్లు లేవరు. వీళ్లు లేవాలనుకుంటారు. ఏం పిల్లలురా బాబు లేవమన్నా లేవరు... ప్రార్థన జరుపుట అంటే ఇదా? అబ్బా ఈ ముడుకు నొప్పి ఒక భయంకరమైన సమస్యగా తయారైంది. ఒక ప్రక్క మన ఆరోగ్య దేవతను స్తుతిస్తు మరో ప్రక్క వ్యక్తిగత సమస్యలను విమర్శించుకుంటూ యుంటాము. అదండీ మన సమస్య! మౌళికంగా మనం మన సమస్యలను ఏ కరువు పెడుతూ యుంటామే గాని, ఆ సమయమున, ప్రార్థన గురించిన విషయములు తలకెక్కవు. అది అర్థ రహితమే! గణేసుని స్తుతి అటుంచి, తన యొక్క గోడును ఆయన ముందుంచక పోతే అది ప్రార్థనే కాదు. అంచేత ఏం చేస్తారంటే, కొందరు ఇలా ఆలోచించుట ప్రారంభిస్తారు– నేను చక్కగా చదువుచున్నానా? నా కంఠం అందరికి వినిపిస్తోందో లేదో? ఈ విధమైన సమస్యల తట్ట నా మనస్సున ఉంటే, నేను గణేసునితో ఉన్నట్లే కాదు.

నీవు కండ్లు మూసుకొని, "శ్రీ మహాగణాధిపతియే నమః ఆ వాహయామి" అను మంత్రమును చదవగా – నీకే మనిపించాలి, ఆయన వచ్చి నీ దేహమునంతను ఆవహించినట్లు అనిపించాలి.

'బాబూ నీకేం కావాలి?'

ఏమీ అక్కర్లేదు, మాస్టర్ తమ పాద పద్మములను కడగాలని, తమ హస్తములను కడగాలని, చక్కని స్నానం చేయించాలని ఉంది. నా కేమి అక్కర్లేదు. పూజ చేయుటద్వారా కలిగే ఆనందం గురించి 15 ని॥ గణేష్ పూజలో ఎంత మట్టుకు మనం ఆయనతో అనుసంధానపడతాం. ఎందుకంటే మనస్సుకు ఇతరత్రా అనే కవ్యాపకము లుంటాయి. ప్రశాంతంగా ఒక్కనిమీషం కూర్చుందాం అనుకుంటే తన యొద్దనున్న దస్తరాల నన్నింటిని నీ ముందు పడవేస్తుంది. ఆ విధంగా అనేకసార్లు జరిగే మన ప్రార్థనలు ఆరాధన కొచ్చేటప్పటికి అంతా దుఃఖ

భూయిష్టంగా మారిపోతుంది. నివేదనలో ఆరోగ్య సమస్యకు, ఆస్తి సమస్యలు, కుటుంబసమస్యలు, సాంఘిక సమస్యలు ఒక వాయిగా నుంటాయ్. ఇంకా, నిన్న ఎవ్వరో ఒకటి చెప్పారు దాన్ని మోస్తున్నాను. అది పొగడ్త అయినా మోస్తాను. అది విమర్శ అయినా చాలా కాలమే మోస్తాను. పొగడ్తలను మధ్యలో మరచిపోవచ్చు కాని విమర్శను మరచిపోలేము. ఆ బరువులను మోస్తూ మోస్తూ ఒకచోట కూలబడ్డాక ప్రార్థన చేయాలనేటపుడు అదంతా తన ఎదుట ప్రత్యక్షం!

తెల్లవారిన దగ్గరనుండే జనులు తమతమ అనారోగ్యం గురించి గుంపులుగా చేరి మాట్లాడుతారు. ఇవాళ, మనం గమనిస్తే, ప్రతిచోట 2 లేక 3 మనుష్యులు చేరి తమ ఆరోగ్యం ప్రధాన విషయంగా ముచ్చటించు కొంటుంటారు. కేవలం శరీర ఆరోగ్యం గురించే! నీ చైతన్య పురుషుడు ఆరోగ్యంగా యుంటే నీ శరీర ఆరోగ్యం గురించి విచారించనవసరము లేదు. పెద్ద సమస్య తెగితే చిన్న చిన్న సమస్యలు త్రోవలో పడతాయి. ఎంతసేపూ ఆరోగ్యం గురించే వీరి తలంపు. ఏం చేయాలో ఆ విషయంలో అదిచేసి దాన్ని గురించి మరచిపోవాలి. జరుగ వలసింది జరుగుతుంది. అందుచేతనే మనస్సును లగ్నముచేయుటకే, ఓంకార నాదము, గురుప్రార్థన, శక్తి బలపడుటకు ఇత్యాది ప్రార్థనలు చేయుట జరుగును. వాటి భావములో ఏకత్వమును ప్రగాఢంగా భావించు. ప్రతి శ్వాస దానితో శృతి కలపాలి. ఆ విధంగా తాదాత్మ్యతను గడించాలి. ఒక రకమైన అయస్కాంతీ కరణమే అది. నీవు ఎంతగా పిలిస్తే అంతగానూ ఆవహన జరుగుతుంది- మరి క్రిందకు కాకపోయినా మీ ఉదర వితానము వరకు దిగుతుంది. అదే ఆయనకు ఆసనము. అది సింహద్వారము. అదే ప్రాకారము. దానినే మనం హిరణ్య ప్రాకారమని కూడా పిలుస్తాము. శ్రీమాతకు హిరణ్య ప్రాకారమున్నది. అనగా ప్రాకారములు బంగారు మయము. ఆమె ఆ మేరకు వచ్చి తన ప్రభావమును చూపుతుంది. వెలుగు అక్కడ ప్రభావము ఇక్కడ, ఈ బిందువు వరకు (   ) ఆ ప్రకారంగా మీరు పిలవంగానే ఉదరవితాను వరకు వేంచేస్తారు. నీవు ఆర్తితో పిలిస్తే తప్పక వస్తానని భగవానుడే ప్రతిజ్ఞ చేసాడు. ఇక భగవద్గీత చెబుతుంది.

ఈశ్వర సర్వభూతనామ్ హృద్దేషి అర్జున తిష్ఠతి। ఇక్కడ ఆ సీనుడై ఉన్నది అర్జునుడు కాదు. మరి "ఓ అర్జునా ఈశ్వరుడే హృదయమున ఆ సీనుడై ఉన్నాడు" కాని ఆయన ఎల్లప్పుడూ ముందు నుంచే అచ్చట ఉపస్థితుడై ఉంటాడు. మీరు ఆర్తితో చేసే తీవ్రమైన పిలుపు దాన్ని బలోపేతం చేస్తుంది. మీ ఉన్ముఖుతను ఇంకా ఖరారు చేస్తున్నారన్నమాట. వారిని ఆశీనులు గావించి మీరు దర్శిస్తూ యుండాలి. ఆయనకు ఏ రంగూ లేదు. అది పరమ సత్యం. తెల్లని తెలుపులో ఆయన నీలి రంగులో యుంటాడు- ఆ తెలుపు ఇంత తెల్లగా ఉండాలని చెప్పటానికి అంత తెలుపులేనే లేదు. ఆ తెలుసే కొలమానానికి అందని దైనప్పుడు, అదే నీలిగా భాసిస్తుంది. అందుచేత శ్రీరాముడు, నీలమేఘశ్యాముడు లెక్కకు అందడు. అలాగే కృష్ణుడు. నీలి రంగుకు ఆవలిగట్టు లేదు. అది తమాషా! ఆయన మనకు చేరువవుతున్నకొద్దీ తెల్లని రంగులో అగుపిస్తాడు. అందుచేతనే ఆయన పాండురంగడని పిలువబడుతున్నాడు, ఆయనే రంగడు. ఆయనే పాండురంగడు. ఆయనే కృష్ణుడు ఏది? ఎవరు? ఆ చైతన్య సాగరమే! ఒకోసారి నల్లని నలుపుగా, నీలముగా ఒకసారి, ఇక నింగి నీలి రంగుగా వేరోచోట దర్శనమిస్తాడు. ఆకాశములోనికి వీక్షించండి, మీ కెన్నో విషయములు అవగత మౌతాయి. ఆరంగీ హృదయతీరమునకు వ్యాపిస్తే అది బంగారు ఛాయగా కనపడుతుంది. అది నిజం.ఫలానారంగని ధృవీకరించకండి. ఇది యిదని విడమరచి చెప్పటం మన కలవాటు. మనస్సుయొక్క స్వభావమే అది- అ విధంగా ధృవీకరించి ఏర్పరచటం హృదయానికి కల కుతూహలం.

నిన్న మాస్టరుగారు ఇడ్లీనే తిన్నారు గనుక, ఈనాడు కూడా ఇడ్లీనే పెడతాను. ఆయన ఇడ్లీ మాస్టారు! వారి అలవాట్లతో వారిని ముడి వేసి మనం వ్యవహరిస్తాము. అంతే కాదు, కొందరిని అలవాట్లను బట్టి గుర్తించటానికి ప్రయత్నం చేస్తాము. కాని, ఈయన అలా నిర్ణయించబడదు, గుర్తించబడడు. మీరు ఆయనను దర్శించారనుకొండి, ఆయన వదనం చూసారు, వజ్రకాంతిలో వెలిగిపోతాడు.

"కోటి సూర్య సమప్రభ!"

ఎంతమంది సూర్యులను జోడిస్తే అంతటి వెలుగు వస్తుందో తెలియదు గనుక 'కోటి సూర్య సమప్రభ' అని చెప్పేది ఒక పోలిక మాత్రమే. ఉదాహరించటానికే వజ్రములని ప్రయోగముగా వేయటం జరుగుతుంది. చెప్పాలంటే ఎందరి సూర్యులనుండి అంతటి వెలుగు వస్తుందో చెప్పలేము. అందుకు ఒక కొలతకై వజ్రములని అనవచ్చును. అయితే ఈ వజ్రములు కూడా అంతగా ప్రకాశించవు. వజ్రపు వెలుగు అనగా మధ్యాహ్న సూర్యుని వెలుగు అని భావన. ఏదీ, మధాహ్న సూర్యుని వెలుగులోనికి చూడండి– మీరు గ్రుడ్డివారవుతారు. మీరు కొంతగా ఫాలభాగమునుండి; హృదయకోశము వరకు వచ్చేరనుకొండి, అది బంగారు ఛాయగా గోచరిస్తుంది. హాయిగా ఉంటుంది. ఉదయ భాస్కరుని చూసారనుకొండి, ఆయనలో బంగారు ఛాయ కనపడుతుంది. ఉదయించే వేళ, సూర్యుడు ఎర్రగా ఉంటాడు, మెల్లమెల్లగా పశిమిరంగుగా మారతాడు. సూర్య భగవానుడు నీ హృదయ కుహర స్థాయికి పొడి చాడనుకొండి, ఆయన బంగారు వర్ణముగా నున్నాడని, అందులోనే అదే కాంతితో వెలుగొందు చున్నాడని భావించండి– హృదయ కుహరములో! ఆసనాన్ని ఏర్పరచండి. ఆశీనులు కానీయండి. ఆయన పాదపద్మముల చెంతనే మీరూ కూర్చొండి. అయితే సుషుమ్న నాడికి దగ్గరలోనే యున్న ఆ ఉదర వితానమునకు క్రిందిగానే యుంటారు.

ఆయన సింహాసనము మీద ఆశీనులైనట్లు భావించండి. ఇంకా అక్కడ పాదపీఠిక యున్నట్లు దానిని వారి పాద పద్మముల చెంత వేసినట్లు, మీరు దానికి అతి చేరువలోనే కూర్చున్నట్లు భావించండి. ఆయన మీతో కలసి వున్నట్లే భావించండి. ఒక రూపము ఆయనకుండాలి అని మీరు కోరుకుంటే, ఆ రూపము ఒక మాస్టరుగారిదై ఉండవచ్చు. రూపరహితునిగానే చూడాలనుకుంటే, బంగారు వెలుగు మీపై ప్రసరింపబడుతున్నదని, అది మీ హృదయ కుహరమునే తాకుతున్నట్లుగా భావించండి ఆ స్థితికై మీరుఎంతో ఉన్ముఖత్వము కలిగి ఉండాలి. అచ్చటనే, అందరూ చెప్పేమాట ఒకటున్నది– అదే పరిశుద్ధమైన మనస్సు

అప్పుడే నిద్రనుండి మేల్కొంటాము గదా, అంచేత ప్రాతఃకాలమున మనస్సు శుద్ధముగా ఉంటుంది. అప్పటికీ ఏలాంటి మాటమాట దొర్లకపోవటం, వాగ్యుద్ధాలు ఇటు వాళ్లతో గాని అటు వాళ్లతో గాని లేకుండా యుంటే, పరిశుద్ధత ఏర్పడుతుంది. చాలామందికి ప్రాతః కాలమున జీవిత భాగస్వామినియే దగ్గరుండవచ్చు, లేదా భర్త ఉండవచ్చు, వీరు ఒకరినొకరు చికాకుకూ గురిచేయగలరు, లేక ప్రశాంతతకే దోహద పడవచ్చును కూడా! ఏదన్నా జరుగవచ్చు, అది మనపై ఆధారపడి యుంటుంది. చుట్టూ విభిన్న పరిస్థితులు నెలకొని యున్నాసరే, సాధించవచ్చు, కాకపోతే మొదట్లో అది కొంత కష్టతరమైన ప్రయత్నం కావచ్చు. అందుకనే ప్రాతఃకాల ఘడియలు ప్రశస్థమైనవని పెద్దలు సూచించారు. అప్పుడే వికశించిన పుష్పము మాదిరి అని ఆ సమయాన్ని కొనియాడుతారు. కావచ్చుగాని, అధిక శాతం ప్రశస్థతను కలిగి యుండరు.  వాళ్ళ ముఖాలను చూస్తే, అవి క్యాబేజీలల కనిపిస్తాయి. సాధరణంగా రోజూ సాయంత్రానికి క్యాబేజీలు వికసిస్తాయి. కొన్ని చాలా ప్రశస్థంగా ఉంటాయి. మొత్తం మీద ఉదయం వేళ అంత ప్రశాంతంగా కనిపించవు. అంటే ఇక్కడ, వారిలో బద్ధకము, తమస్సు పేరుకొని యున్నట్లు అయినా ఫరవాలేదు. ప్రతిదీ చక్కగనే సాగుతుంది. ఇందులో ఏది ముఖ్యము అంటే ఉదయము నిద్రనుండి వేగముగా మేల్కొనవలెను. లేచిన తరువాత స్నానం చేయాలంటే స్నానం ముగించుకో, కాదనిపిస్తే స్నానం మానేయవచ్చు. మరి బద్ధకం మాత్రం నీలో పెరుగుతుంది. అప్పుడు నీవు మంచం మీద ఉంటూనే అను సంధానం చేయవచ్చని భావిస్తావు. అదీ చెయ్యవచ్చు. ఏది ముఖ్యమంటే అనుసంధాన క్రియ. సమాంతరంగా పండు కొనియున్న మీరు సమాంతర సంధానము చేయవచ్చు. మాస్టరు సి.వి.వి.గారు ఇలా చెప్పారు. వెల్లకిల మంచం మీద నుంటూ ప్రార్థన చెయ్యాలనుకుంటే, అలాగె చెయ్యి కూర్చొని నేలమీదో కాళ్ల చాపుకునే చెయ్యాలనేపిస్తే, అలాగే చెయ్యి లేక కుర్చీలో కూర్చొని ప్రార్థన చెయ్యాలన్నచో, అలాగే చెయ్యి. సంధానాన్ని కూర్చటమే ముఖ్యమైన విషయము” కావచ్చు. ఆ భాషణలో కొన్ని మర్మాలు లేకపోలేదు. పండుకునే చైతన్య సంపర్కము

చేస్తే మళ్లీ నీవు నిద్రలోకి జారిపోయే ప్రమాదం లేకపోలేదు. అలా అయితే చెయ్యవద్దు. నిటారుగ కూర్చొనే చెయ్యి. స్నానం చేస్తే నీకు బాగుంటుందంటే చెయ్యి. కొందరు స్నానం చెయ్యపోతే ఏదో అసౌకర్యాన్ని పొందుతారు. వారిలో నిలువబడిన ఎరుక ప్రధానం. అంచేత స్నానం చెయ్యి, తదుపరి సంధానం కుదుర్చు. ఈ ఉన్ముఖత ప్రాతః కాలముననే ఆరంభమై, మనము ప్రార్థన చేసే వరకు సాగుతుంది. ఏ మాస్టరుగారు చెప్పినదైనా, ఒకటి చదివితే అవి మంచి ఉన్మీల తను కలుగజేస్తుంది. అగరువత్తులను వెలిగించండి, ఉన్ముఖులవుతారు. నీ చుట్టూ యున్న గాలి శుభ్ర పడును, సువాసనను వెదజల్లును. గాలిలో నుండరాని పదార్థములు పోవును. ఈ రకంగా కొన్ని ధర్మ సూక్ష్మాలున్నాయి. మీరు కూర్చొనగనే కావలసిన మానసిక ప్రశాంతత ఏర్పడదు.

ప్రతి మానవుడు మనస్సునే ఆధారంగా ఎంఉచుకొంటాడు. అందువల్లనే మనము మానవులము. మనుష్యుడు అనగా మనస్సు కలవాడే మానవుడు. మనస్సు కేంద్రము. అది ఐదు భాగములు కల పనిముట్టు. దానిని పంచ సూత్రము కోశ సూత్రము. అది చూచిన దానిని జ్ఞప్తికి తెచ్చుకొనును. విన్నదానిని గుర్తుకు తెచ్చుకొనగలదు. చవి చూస్తే రుచిని చెప్పగలదు. స్పృశిస్తే విషయముల తీరును చెప్పగలదు. ఐదున్ను, శబ్దము, దృష్టి, రుచి, వాసన, ఇవి ఒకచోట కలిసే బిందువునే మనస్సు అంటారు. మనస్సు ఈ ఐదు ఇంద్రియములద్వారా పనిచేస్తుంది. ఈ పంచకోశదేహమున, ఐదు జ్ఞానేంద్రియములు ఐదు కర్మేంద్రియములు కలవు. ప్రధానంగా ఈ పంచభౌతిక కాయమును బట్టే ఐదుముఖముల నక్షత్రము కలదు. దానిని సూచిగా నుంచవలయును. అప్పుడు నారింజ రంగుగల నక్షత్రమనబడును. ఈ ఐదు కలసి ఉన్నచో మనస్సు పూర్ణ స్థితిలో నుండును. అది మరల ఈ ఐదు భాగములుగా విడిపోగలదు. మట్టి ద్వారా గంధము తెలియును. నీటి ద్వారా రుచి తెలియును. అగ్నిద్వారా చూడ గలుగుట కలుగును. గాలి ద్వారా స్పృశించుట తెలియును. ఆకాశము ద్వారా శబ్దము వ్యాపించుట తెలియగలదు. సంప్రదాయంగా, ఈ ఐదింటిని ఒకచోట

కలుపుటకు, దీపమును గాని కొవ్వువత్తిని గాని వెలిగించవచ్చును. వాసనకు సుగంధము, రుచికై ఒక కప్పు కాఫీ గాని, టీ గాని పాలుగాని, బోర్నావిటాగాని, కనీసము గ్లాసు నీరిచ్చిన తెలుస్తుంది. శబ్దము గురించి, సి.వి.వి. మంత్రోచ్ఛరణమే కేంద్రస్థానమైన మనస్సు సూచిగా నుండవలెను. ఉంచినచో ఏకోన్ముఖులగుట సులభము. ఆ విధంగా వాతావరణము అనుకూలముగా యుంటుంది. నీవు చేయు ఉన్ముఖ క్రియకు మీ ఇంటి యందు ప్రతిసారి, ముందు జరిగినచోటనే మరల చేయాలి. అయితే నీ స్థితి పెరిగి, ఎక్కడ కూర్చున్నా, మీరు ఆ స్థితిని పొందగల మంటే వేరే విషయము. ఈ అంశములన్నియు మీరు కేవలము సహకారులేగాని ప్రధాన అంశములు కాదు– నేను ఫలానా కుర్చీలోనే కూర్చోను, ఆ రకము అగరువత్తీనే వెలిగించాలి, అని ఒక షరతుండరాదు. కావలసినదంతా, ఒకే దృష్టి కలిగి యున్న మనస్సు. శుచిత్వము గల మనస్సు కర్తవ్యమును శీఘ్రగతిని పూర్తి చేయగలదు. మనస్సు శుచిగా లేని పక్షమున, చెడు అలవాట్లకు అది ఆలవాలమౌతుంది. చాలా దురాలోచనలను, కోరికలను, ఇష్టాయిష్టాలను ప్రోగుచేసుకుంటుంది. స్వభావము, కొరగాని, విషయములతో నిండిన కలగూర గంప అవుతంది. అదనంగా ప్రతి మనిషికి ఎలాగు ఇష్టా యిష్టాలు, సుఖదుఃఖాలు, సౌకర్యములు, అసౌకర్యములు మోతగా ఉండనే యున్నవి. ఈ లగేజీతో నీవు కూర్చుంటే నిన్ను యింకా క్రిందకే అణచి వేస్తుంది. ఈ లగేజితో చెప్పండి, కాస్సేపు దించుతా నిన్ను ఆయనతో కాసేపు మాట్లాడి వస్తాను. తరువాత విషయము వేరేగా మారుతుంది. పులి (మొసలి – కోతి గుండెకాయ) కథలా ఉంటుంది. చిన్న కథలోనే, గొప్ప సత్యాలు ఇమిడి ఉంటాయి. పెద్ద పెద్ద కథల్లో నున్న విలువలు తెలుసుకోవాలన్నా ఆ నిర్ధిష్ట దిశ ఏర్పడే యుండాలి. కండ్లుమూసుకొని ఓంకారము నుచ్చరించుము. ఒకసారి నాదము చేసి క్రియ పూర్తి చేయగల ద్రష్ట లెందరో కలరు. వారి సంసర్గము యింతలో అనుభవించి నిష్క్రమిస్తారు కూడా. అది వారి విశేష ప్రార్థన. ఆ విధంగా ప్రార్థన చేయండి, ఏం జరుగుతుందో గమనించండి. నీ హృదయ కుహరమున మాస్టరు వేంచేసి యున్న సమయము, ఆ దిశగా నీవు ఉన్మీలుడవై ఉంటే, ఆయన తన శక్తిని నీ

దిశగా ప్రసరిస్తాడు. అది ఒక్క అయస్కాంతపుముక్కకు సమీపముగా ఒక ఇనుప ముక్కను ఉంచబడినట్లుండును. గుమ్మానికి ఒక ప్రక్క మాస్టరు ఉండగా, ఈ ప్రక్క మీరున్నట్లు– ప్రవేశద్వారమున తెరచినపుడు తలుపు మీ దిశగా తెరవబడినట్లు, మాస్టరుగారి ముఖమును కెదురుగా యుండదు. మనస్సు యొక్క ద్వారాన్ని తెరవండి. మాస్టర్ల శక్తిని మిమ్ము తాకనీయండి; దాని ప్రభావము నీపైన పనిచేయుచున్నదని విశ్వశించుము, నీ కది యిష్టమైతే బంగారు వెలుగు నీపై వెదజల్లుబడుచున్నట్లు భావించు,ఇంకా బాగుందనిపిస్తే మాస్టరుగారు దృక్కులు నీపై పడుతున్నాయని కూడా ఊహించు, ఆ పైన మాస్టరుగారి నిన్ను తాకుతున్నారని భావించు– ఆ భావనచాలు, ఒకరు నిన్ను అంటనక్కర్లేదు. ఆయనతో ఈ రకమైన సంబంధాన్ని నెలకొల్పాలి. ఒకటి రెండు రోజులలో ఇది దృఢమౌతుంది. అది నీ పై పనిచేయుచున్నదని మనస్సున తలంచాలి. పోను పోను అది ఒక అలావాటుగా మారుతుంది. అది అలవాటుగా మారితే, నీ ప్రమేయము లేకనే జరిగిపోతూ యుంటుంది. అలవాట్లు చక్రభ్రమణముగా జరిగి పోతుంటాయి. కొందరి విషయమున అది పరిపాటియే అయినా, దానిని అనుభవించటానికి కూడా ఒక సుళువున్నది.

జలము నారాయణుడు మీరు 'నరు'డుగా దానికి సంబంధించినవారు. ఆ విధంగా భావిస్తే మీరు స్నానం చేయునపుడు ఆ అనుభూతి సత్యమే. ఆ విధంగా మీరు భావించరనుకొండి, అది నీరే మరి మీరు స్నానం ముగిస్తారు. మనస్సు ప్రతిపనిని ఒక అలవాటుగా మార్చేవరకు సుఖాన్ని పొందుతుంది. అప్పుడు అలవాటు నిన్ను నిర్భందిస్తుంది. ఉదయాన్నే మనలో చాలమంది కాఫీనో,టీనో తీసుకుంటాము గదా! చవిచూచే ప్రతిసారి దానితో మనకున్న బంధం ఏమిటి? అదేమిటో నిర్వచిస్తామా, కేవలం యాంత్రికమే. అదో నిర్జీవ నిత్య కృత్యము. అది మనకు నిర్జీవమే, దానివరకు అది జీవము లేనిది కాదు. దానిని మనకు నిర్జీవముగా చేసాము. ప్రతిది దినచర్యవంటిదే, అంచేత మనమే దానికి నిర్జీవులము. ఒకరోజూ శివపూజ చేస్తున్నారనుకొండి, అది ఒక దినచర్య మాత్రమే. అప్పుడు

ఆతడు నూతనమైనది మరేదో కోరుకుంటాడు. ఈ విధంగా అడపా తడపా మార్చటం మనస్సు యొక్క స్వభావము. అది కొట్టుకుపోతూ యుంటుంది, అస్తమానూ కొట్టుకు పోతూ యుంటుంది. ఎందుకు జనం అలా మారతారోమరి. కొందరు తమ పాత జోళ్లు బాగానే యున్నా క్రొత్త వాటిని మార్చేస్తారు. దుస్తులు అనేక రకాలున్నా, క్రొత్తవి కొంటునే యుంటారు, అలాగే చేతి వాచీలు, బాగా పనిచేసే వాచీ, తమ జీవిత కాలానికి ఒకటుంటే చాలు. మీ ఆరోగ్యం బాగులేకపోతే, బాగు చేయించుకుంటున్నారు గదా. అలాగే మీ వాటిని కూడా బాగుచేయించవచ్చు. మీరు మార్చటానికి అలవాటుపడితే, మీ మనసు కూడా మార్పునే ఎప్పుడూ కోరుకుంటుంది. తను చేసే ఉద్యోగాన్ని ఎప్పటి కప్పుడే మార్చే వారున్నారు మీకు తెలుసా! ఎందుకలా? ప్రస్తుతం మీరుచేసే ఉద్యోగం మీ అవసరాల్ని తీర్చగలిగితే, మీరు మీ ఉద్యోగాన్ని మరి ఎందుకు మార్చాలి. జనాలు తరచు ఇళ్లు మార్చేస్తారు, క్రొత్త కొత్త ఉద్యోగాలు కావాలంటారు. మానవుల్లో మరోతరహా మానవజాతి ఉందండోయ్ వారు తమ తమ జీవిత భాగస్వామినులనే మార్చేయాలంటారు. ఎందుకని మీరు అడిగితే అంటాడు గదా – 'అందులో ఒక ఆనందం ఉందోయ్ నీకు తెలీదు' అది, అంత ఆనందదాయకమైనదెన్నటికి కాదు. అదో జబ్బు! అంతే. ఒక పురుషునకు, ఒక స్త్రీయే – అది నిలకడ అంటే. ఒక మనిషి ఒకే ఉద్యోగాన్ని చేయటం అంటే స్థిరత్వం ఉంది. ఒకాపని నుండి అనేక పన్లు చేయవచ్చు. అది వేరే. సొంతం ఉద్యోగాన్నే మార్చేసుకో నక్కర్లేదు. పది ఉద్యోగాలు మారటం అనేది స్థిరం తక్కువ తనాన్నిమాత్రమే తెలియజేయటం కాకుండా ఆ వ్యక్తి యొక్క తిరుగుబోతు తనాన్ని చెప్పకనే చెబుతుంది. ఒక ఉద్యోగం నుండి మరియొక ఉద్యోగినికి మారటాన్ని మాత్రం మార్పు అంటాము కదా! మనకు మహిళలున్నారు. వారికి గాజులు పట్ల గొప్ప ఆసక్తి. ఒక జతగాజులు జీవితాంతం సరిపోతాయి. వ్యక్తులు గతించినా బంగారు గాజులుమాత్రం అలానే ఉంటాయి. వాళ్లు ఎప్పటికప్పుడు మార్చేయాలంటారు. ఎందుకని. నాకు అర్థం కాని విషయం. ఏం జీవిత విధానామిది? నగలు షాపుకో, బట్టల దుకాణానికో,ఎందుకో కందుకని

బజారుకు, పాతవన్నీ పారివేసి క్రొత్త వస్తువులు తెచ్చుకుందామనో, క్రొత్తవి తెచ్చుకోవటం, పాతవైన వస్తువులను పారివేయకపోవటం- మనస్సు ఆయా విషయాలతో కొట్టి మిట్టాడుతుంది. ఉద్యోగం మారటమే మారటం, ఒకటే మారటం- ఒక దానిపై మనసు పుడితే, దాన్ని పొందేవరకు నిద్రపోదు. అదేదో అత్యావశ్యక పరిస్థితి అయితే తప్ప ఇక ఆగదు ఆ మనస్సు. అప్పుడైనా ఎందుకు ఆగుతుందంటే, పోటానికి తగిన మార్గము లేదు గనుక. లేకపోతే చస్తానంటుందండి. అత్యావశ్యక పరిస్థితిలోకూడా ఒకవేళ ఆగితే, ఉద్రికత్త పరిస్థితిని సృష్టించి, తనకుతాను కంగారుపడిపోతుంది. అదండి మనస్సంటే, అట్లాంటి మనస్సు కలవారు, ఉదయమున గాని తాము ఎప్పుడు ప్రశాంతముగా నుంటే అప్పుడు దానిని గురించి విశ్లేషించాలి. అటువంటి దాని ప్రభావము మెల్లగా పడితే, రెపరెపలాడే దీపం,యొక్క రెపరెపలు తక్కువస్థాయికి దిగుతుంది.

చంచలమ్హిః మనః కృష్ణా! అర్జును డంటాడు, కృష్ణా ఈ మనస్సు చంచాల స్వభావము కలది. నీ వేమి చెబుతున్నావు కృష్ణా!

అది నిజమే కావచ్చు. అయినప్పటికి దానిని క్రమమార్గమున పెట్ట వచ్చును. ఎలాగ? నిశ్చలముగా ఉన్న దీపముతో దానిని జోడించు, నిశ్చలముగా యున్న దీపముతో సంధానము జరిగినచో నీవు కూడా నిశ్చలముగా నుండగలవు. రెండు అనిశ్చల మూర్తులు ఎక్కువ అనిశ్చలతలను ఇద్దరి మధ్య పెంచును. ఒక నిశ్చల వస్తువు ఒక అనిశ్చలవస్తువు, ఒక టీచరు ఒక విద్యార్థి వంటి జత. ఒక నడిచే జంతువును ఒక గుంజ, అక్కడ గుంజ ఒక గురువు. ఆ జంతువు అదే పరిధిలో సంచరించగలదు గాని దూరము పోలేదు. నిన్ను నీవు ఇపుడు ఒక మాస్టరుతో బంధమును వెయ్యి. ఆయన నిన్ను కట్టివేయడు. ఆయన అంతగా పట్టించుకొనడు. ఆయన ఎప్పుడు పట్టించుకుంటారంటే, 'నీ ప్రక్క నుంచి నీవు కోరితేనే' ఆయనకు కోరికలు లేవు. నీవు స్థిరముగా నుండదలిస్తే, నీవు సుఖముగా జీవించాలంటే, నేను స్థిరముగానే యున్నాను. నేను ప్రశాంతంగా హాయిగా యున్నాను. నీవు నాతో సంధానము కలుపుకో నీకూ ఆ స్థితి కలుగుతుంది. నీవు ఎవరితో

అనుసంధానమును కలిగి యున్నావు అనేది ప్రశ్న అది నిర్ణయిస్తుంది. ఐశ్వర్యవంతులు మరల ఐశ్వర్యవంతులతోనే సంబంధము పెంచుకుంటారు. సమాన వియ్యం సమాన కయ్యం అన్నట్లు- ఇక అట్టి ప్రపంచముననే జీవిస్తారు. శక్తివంతులైన జనులు, శక్తి వంతులైన జనులతోనపే కలుస్తారు, అటుపైన శక్తివంతులైన ప్రపంచముననే జీవిస్తారు. ప్రతివారి మదిలోనూ ఒక ప్రధాన ఆశయ ముంటుంది, దానిలోనేవారు జీవితాన్ని గడుపుతారు. కాగా కొందరు మనస్సును అధిగమించి ఆవల తీరమున నున్నారు, వారితో బంధాన్ని కట్టు నీవు కూడ ఆ స్థితికి ఆరోహించగలవు, అక్కడ నుండి ఇంకా చాకచక్యముగా పనిచేయగలవు. నేను కూడా ఆ నేలపైనే కూర్చొని ఉన్నాననుకొండి, నేను మీ అందర్నీ చూడలేను గదా! ఇప్పుడు ఒక ఉన్నతమైన ఆసనము మీద కూర్చొనుటవలన మీ అందర్ని చూడ గలుగుచున్నాను. ఇది ఓ సౌకర్యము కాదా! అటులనే మనలో నిలువుగా పెరిగే ఎరుక కూడా యున్నది. అందు మూలముగామీ యొక్క ఎరుకను ఇంకా పైపైకి పెంచవచ్చును. ఇంతకు ముందున్న ఎత్తునకు పైమాటే. అక్కడే ఉండి ఇష్టాగోష్టితో పాల్గొండి. అతి సులభము. నీరు పల్లమెరుగు, సులభంగా క్రిందకైతే ప్రవహించును శక్తి కూడ క్రిందికి సులభముగనే ప్రవహించును. ఎత్తు ప్రదేశమునకు నీరు ప్రవహించుట కష్ట సాధ్యము. చాలా ప్రయత్నం జరగాలి. ఎత్తుగా నున్న ప్రదేశములకు శక్తిని తీసుకొని వెళ్లినను, క్రిందికి దానిని తీసుకొని వచ్చుట సులభము. మాస్టరుతో ఏ మేరకు సంబంధము పెట్టుకుంటావో ఆ మేరకు మీతో మాస్టరు బంధమును నెరపును అంతవరకు మాత్రమే.

నీవు నా వొంక చూస్తే నేనూ నీ వొంక చూస్తాను అవునా కాదా! నీవు నా వంక చూడకపోతే, నేను నీ వంక చూచినా ఏమి ప్రయోజనము. నేను నీ ప్రక్క చూస్తే నీవు వేరో ప్రక్క చూస్తావా,కాదు. అలా కాదు. ఎందుకనగా ఆ చూపు అన్ని వైపులా ప్రసరిస్తుంది. అది నీలోనున్నది, నాలో నున్నది, అన్ని దిక్కులా యున్నది. కావలసిందంతా సత్సంబంధమే. కావాలనుకుంటే ఆ వెలుగు వైపునకు మీ దృష్టిని సారించండి. మీకు ఒక రూపమే ఇష్టము, కాదనుకుంటే, బంగారు

వెలుగు గురించి మీ మదిలో తలపోయండి. లేక ఒక మాస్టరో, ఒక రూపము పట్ల, బాగా యిష్టమున్నదనుకొండి, వారితో సంబంధం పెట్టుకొండి. అటువంటివన్నీ బంగారు రూపాలే అని భావించు ఆ విధంగా చేయుటవల్లనే మనం ఇపుడు చూచే బంగారు విగ్రహాలు ప్రతిష్ఠ జరిగింది బంగారు కోవెళ్లు నిర్మాణం జరిగింది. మరి బంగారం వ్యాపారం కొనసాగుతుంది.

మనం ఈ హిరణ్మయత్వాన్ని అంతరంగమున దర్శించాలి. లోహ రూపమున నున్న బంగారము మనపై తన ప్రభావమును చూపుతుంది. కాని అది వేరే స్థాయికి సంబంధించినది. హృదయమున దర్శించిన హిరణ్మయత్వము నీ పరిణామమునకు దోహదము చేయును. మనం శ్రావణమాసములో ఉన్నాముగదా. ఈ మాసమున బంగారమును కొనాలి– ఎక్కడ, షాపుల్లో కాదు, మాస్టరు గారి యొద్ద, మాస్టరుగారి ఛాయ నుండి చిన్న మెత్తు బంగారాన్ని మనం సంపాదించ గలిగితే, మీరు సింహరాశియొక్క మాసమున ఘనకార్యమును చేసినట్లే, ఈ మాసమునకు బంగారమున కున్నంత విలువ యున్నది. ఈ శ్రావణమాసమున సూర్యకిరణములు బంగారు శక్తినే ప్రసరిస్తాయ. అది ఈ మాసము యొక్క ప్రత్యేకత, అందువలన శ్రేష్ఠమైనది. అందుచేతనే లక్ష్మీపూజ చేయటం; లక్ష్మి అంటే బంగారమే అంటాంగదా “హిరణ్యవర్ణమ్ హరిణీమ్” అని లక్ష్మీదేవి అనే భావనతో పెనుముడి వేసుకున్నా మీకు బంగారం కలుగకపోవచ్చు. ఉన్న సమస్యంతా వ్యక్తియొక్క భావనే నండి. అదంతా ప్రక్కన బెట్టి సారాంశమునకు వద్దాము. ఉన్న సంకేతముల ద్వారా తత్త్వానికి వద్దాము. ఒక రూపమునకో, పేరునకో ఆకర్షింపబడి అక్కడితో ఆగిపోకుండా అందులో ఇమిడి యున్న అంతరార్థాన్ని తెలుసుకోండి. కప్పు ఏ కప్పు అయిన అందులో పోసిన కాఫీ రుచి కరముగా యున్న సరిపోతుంది. ప్రార్థన చేసి, దైవాన్ని ఆవహింప చేసుకొని మాస్టరు గారి ప్రక్క ఉన్ముఖుడై సువర్ణ ప్రభావాన్ని పొందాలి. మాస్టరుగార్ని కేవలము ప్రార్థిస్తూ, వారిపట్ల ఉన్ముఖత గనుక లేకపోతే, ఆ విధంగా ఎన్ని జన్మలు ఆరాధన చేసినా, అది ఏ మాత్రము పలితము నీయదు. మాస్టరు అనగా విశ్వచేతన. అది నీవు

కొలిచే ఏ రూపమునసైనను ఉంటుంది. భారతీయుని అవగాహన దృక్పథములో యున్న సౌందర్యమే అది. దైవము సాకారుడు, నిరాకారుడు అనే భావనకు విలువనిస్తాము, గౌరవిస్తాము. ఎందుచేత? అదే అంతిమ సత్యము. రూపమున కావలనున్నది కూడా ఒక రూపమే కాగా అన్ని రూపములు ఆ రూపము నుండి వచ్చినవే. ఆ రూపాన్ని అందులో నుంటానికి అడ్డు చెప్పదు. అంచేత రూపరహిత స్థితికిగాని రూపము ఒక స్థితి యని గాని, నీ సంబంధమును పెంచుకో. మరి బంగారు వెలుగు విరివిగా ఆవిర్భవించు చున్నపుడు, చిత్రము యొక్క రేఖలు మటుమాయమవుతాయి. ఏమీ సందేహము లేదు. 'భిగ్' మని ఒక ఫ్లేష్ లైటుపడితే ఆ వెనుక నున్న ఫ్రేమ్ కూడా కనిపించదు. ఒక చిన్న లైటును మాత్రమే చూస్తే, చుట్టూయున్న ఫ్రేమ్ కూడా కనిపించదు. ఒక చిన్న లైటును మాత్రమే చూస్తే, చుట్టూ యున్న ఫ్రీమ్‌ను చూడవచ్చును. వెలుగుకాంతి అధికమైనచో 'ఫ్రేమ్' కనిపించదు. భగవద్గీతలో శ్రీకృష్ణుడు చెప్పినట్లు రూపమునుండి రూప రహిత స్థితికి చేరతాము. కాని మీ మేధ రూపరహిత శక్తి నడుమ, అంతా చక్కగా నున్నట్లు అనుభూతిని పొందితే ఆ స్వర్ణమయ శక్తినే అనుభూతి చెందవచ్చును. దాని మధ్యనే ఉండవచ్చును. దానికీ మీరు కాగలిగినంతగా ఆపట్ల ఉన్ముఖులు కావచ్చును, మీరు త్రాగినంతగా దాన్ని త్రాగవచ్చును, ఆపైన ఆ శక్తి మీ శరీరము నలుమూలలా వ్యాపించు చున్నట్లు, మీ వ్రేళ్లు, గోళ్లు, బొటన వ్రేళ్లు, మీ పాదములు దానితో నిండుచున్నవను భావన చేయండి. దానిని రుక్మిణీ అని అంటారు. దానిమార్గము ఒక బంగారు వన్నె, శరీరము యొక్క అణువణువునా వ్యాపించుట సంస్కృతమున 'రుక్మ' అనగా బంగారము, దానికి బంగారు ఛాయకలదు. ఆ తరువాత 'నీలి' వర్ణముతోనే కనిపించును. వేరొకదానితో కాదు. అందువలననే రుక్మిణి దేవి కృష్ణుని అనుసరించును. అది మృణ్మయ వస్తువులతో మాత్రము కలువదు. మీరు పశిడి వన్నె కలవారైతే నీలి వర్ణములా భాసిస్తారు. తొలుత స్వర్ణమయము కండి. ఆ స్థితిని అమరత్వము అందురు. చెప్పకుందాం.

కార్యకర్తలకు ధన్యవాదములు చెప్పుకోటానికి చాలా పూటలు మిగిలియే

ఉన్నాయి. మనము తీరికిగా ముచ్చటించుకొనవచ్చును. మనము ఉన్మీలనముతో ఉన్ముఖులగుటకు మనకు అడ్డుగాని నిలిచేది మన విచిత్ర స్వభావములే– అదే, అసంఖ్యాకమైన జన్మజన్మలలో నిర్మాణము చేసుకొన్న ప్రవర్తనా శీలము. కొన్ని నియములు లోతుగా నాటుకుపోయి ఉన్నవి. అవి మార్గమధ్యమున ఆటంకములుగా నిలుస్తాయి. గతజన్మల కర్మఫలం అది. ఒకాయన మరో ఆయనపట్ల ఉన్నట్టుండి అతిగా మిత్రత్వం పెంచేసుకుంటాడు.

దాని వెనుక ఎంతో గత చరిత్ర ఉంటుంది. అలాగే ఉన్నట్టుండి ఒకాయన మరొకర్ని అస్యహించుకొంటాడు. దాని వెనుక కర్మ చరిత్ర ఉంటుంది. కర్మఫలితంగా ఏర్పడిన స్వభావ పటిమ అది– అందుచేత కొందర్ని మహా ఇష్టపడతాము. కొందర్ని అసలు ఇష్టపడము. ఆ సంఘటనను మీరు విశ్లేషించు కోవాలి. “నేను ఎందుకు ఆయన్ని యిష్టపడను, మరో ఆయన్ని ఎందుకు అంతగా యిష్టపడతాను.”

మీ మట్టుకు మీరు మేధవిననే అనుకుంటారు. మీ యిష్టా ఇష్టాలనుగురించి యోచించండి. ఏదో మీలో కుంటుపడింది. ఆ కుంటును తొలగించాలి. ఆయన అంటాడు. ఆయన దానిని మాట్లువేసి తొంగించగలనని “నేను మెకానిక్కును, నేను గంట్లు తీస్తాను. మీ వంకలను, వికృత రూపాల్ని సవరిస్తాను, రూప భేదాలను సరిచేస్తాను, అసమగ్రతలను సమగ్రము చేస్తాను, ఉండకూడని వానిని తొలగిస్తాను. నేను పూర్తిగా నిర్మలత్వము తెచ్చి, ఉద్ధరించి, నిన్ను నేను సౌందర్యమూర్తిగా చేస్తాను” ఇది ఆయన యొక్క ప్రతిజ్ఞ. కర్మ అని మనము చెప్పి మోసే ఆ కర్మ ఏమిటి. కర్మ కర్మ నుండే పుడుతుంది. కర్మలంటే పని, కృత్యము; కర్మ అంటే అదృష్టము;మన పని పాటలనుండీ ఒక అదృష్టమును సృష్టించి దానికి బందీలమవుతాము. మనము నేర్చుకోవాలి. మాస్టరే, మీరు నేర్చుకునేటట్లు చేయగలరు. ఆయన గట్టి పర్యవేక్షకుడు. కర్మ ఫలాన్ని తటస్టీకరించుటను గురించి, నీవు తత్ఫలితముగా స్వర్ణమయుడగుట గురించి సాయంత్రం మాట్లాడుకుందాము.

మాస్టరు గారియొక్క పని అంతా ఏమంటే మనందర్ని సౌందర్య వంతముగా

చేయటం కదా! సౌందర్యమూర్తులుగా మనల్ని ఉద్ధరించాలి. ఆ దృక్కోణం నుండి ఆత్మావ లోకనం చేసుకుంటే, మనం ఎంత వికృత రూపులమో అర్థమవుతుంది. మన నడత, మన ప్రవర్తనలలోనే వికృతి స్వభావము ఎంతగానో యున్నది. ఆయన దానిని భస్మీపటలం చేస్తారు. ఆ అగ్ని కాలాగ్ని. నీలో యున్న వికారమును అగ్నికి ఆహుతిచేసి, నీలో యున్న అందమును కాపాడును. నీలో యున్న సుగుణాన్ని నిలబెడతారు. మరి నీకు నీ పరిసరాలకు ఏది మంచిది కాదో దాన్ని నిర్దాక్షిణ్యముగా నిర్మూలిస్తారు. ఇది ఆయన యొక్కపని. అది ఎట్లా జరుపబడుతుందో సాయంత్రం చెప్పకుందాం. ధన్యవాదములు. మీరు ఓపికతో విన్నందుకు ధన్యవాదములు. ప్రతి సమావేశము 3 గంటల జరుగుతుంది. ఓపికతో సహకరించిన మీ శరీరములకు ఉన్ముఖులవుతున్న మీ మనస్సులకు వెలుగు విజ్ఞానాలకై ఎప్పుడెప్పుడని ఎదురు చూస్తున్న మీ ఆత్మలకు నా ధన్యవాదములు.

4వ రోజు సాయంత్రం

# తృతీయ ఉపన్యాసము

సోదర సోదరీ మణులందరకు సప్రేమ సోదర నమస్కారములు!

ఈ ఉదయమున జరిగిన ప్రస్తావనలో మన మాస్టరుగారిని మనలోనికి ఎట్లా ఆవాహన చేయాలి, తరువాత ఆయన స్వర్ణకాంతితో మనం ఎలా ప్రయోజనం పొందాలి అను విషయమును ముచ్చటించు కొన్నాము. తమ యొక్క వెలుగును వితరణము చేయుట ద్వారా తమ ప్రభావమును మన మీద కలుగ జేస్తారు. మన హృదయాల్లో ప్రవేశించేటపుడు, ఆయన అలాగే, అంటే వారి సహజ స్వర్ణకాంతితో ప్రకాశిస్తారు. దైవలీల అదే. హృదయ కమలము యొక్క వర్ణము సువర్ణమే. అయితే మాస్టర్సు, వర్ణము వర్ణమే కాదు. మీకు నాకు మధ్యనున్న వెలుగు వలె ఉంటుంది. అంత పారదర్శకముగా యున్ననూ అది మన ముందే భూమికను బట్టి మారుతుంది. ఆ వర్ణము బుద్ధికోశమున ప్రకాశించును. శిష్యుడు కూడ ఆ ఆవరణలో ప్రవేశించిన, వాని యొక్క వర్ణము స్వర్ణకాంతే! దానినే సువర్ణ దేహములేక ఈథరిక్ దేహము అని వ్యవహరిస్తాము లేక చతుర్ద ఈథర్ అది సృష్టి యందే ఇమిడి యున్న మర్మము. ఇక ప్రతి భూమిక లేక కోశమున ఒక వర్ణ సూచి యుంటుంది. శబ్ద తరంగముంటుంది. సంఖ్యబలముంటుంది అందుచేత ప్రార్థనా సమయమున మాస్టరుగారి స్వర్ణ వర్ణమునకు తెరువబడి యుంటారు. ఆయన నుండి వ్యాపించే వెలుగు కాంతులు మీ భౌతిక దేహముపై ముద్ర వేయుగలవు, అంతే కాదు భౌతిక కణజాలమునందునను చొచ్చుకొని పోగలదు. మీరు ఒక రకపు రేడియో ధార్మిక వెలుగునకు, అయస్కాంతీకరణమునకు, ప్రవేశపెట్టబడును. కాని మీ మీ స్వభావ స్థితి గతులను బట్టి అది నిలకడగా నుండక మారవచ్చును. ఈ స్వభావ వ్యత్యాసములు మీ మేధయందే భద్రపరచబడి ఉండును. ఇట్టి సహజ ప్రవృత్తి అందరియందు ఒకలా నుండక మారుతూయుండును. ఈ ప్రవృత్తిని క్షాళన చేసి

పారదర్శకము గావించాలి. ఎందుచేతనంటే అట్టి వెలుగును ఈ నిమ్న తలములు మూడింటిపైన ప్రకాశింపచేయాలి– అనగా మానసిక, ప్రాణిక, భౌతిక తలములు. ఆ విధముగా ఒక క్రియ జరిగినపుడు దైవ సామ్రాజ్యము భూమిపై స్థాపింపబడినట్లే! అనగా దివ్య వెలుగు మీ దేహమున కణజాలము వరకు ప్రవేసించినట్లవుతుంది. మీరు ఆ వెలుగు వలన ప్రకాశిస్తారు. అది మీ ద్వారా పరిసరములలోనికి ప్రసరిస్తుంది. అది ఒక క్రియా విశేషము.

ఒక చిన్న ఇనుపముక్కను అయస్కాంతము ముక్క ప్రక్కన నుంచినచో, క్రమముగా అయస్కాంతీకరణము చెంది, ఆ ఇనుప తన ముక్క మరో ఆయస్కాంతములు పని చేస్తుంది అయస్కాంత తరంగములను తన స్వంతము కాకపోయినా ప్రసరిస్తుంది. తనముందు నిలచిన వాటిని కూడా కాదు. మూలమే ఆ విధంగా అయస్కాంత తరంగములను ప్రసరించవచ్చు. కాని ఇక్కడ శిష్యుడు కూడా గురువుగా మారుతాడు. ఇది ఒక క్రియ. ఈ క్రియలో రెండు అడ్డంకు లున్నాయి. ఒకటి మన ప్రవర్తనకు సంబంధించినది, దీనినే స్వభావమంటారు. స్వభావము అంటే, మనలో ప్రతి ఒక్కరు అలవాటు పడిన వివిధ ఆలోచనా సముదాయము. ఇంకా స్వభావ మంటే 'స్వ–భావ' తన యందే జనించిన ఆలోచనము. ఒకే సందర్భమునకు ప్రతి ఒక్కరు తమ స్వభావమును బట్టి వివిధ రీతులలో స్పందిస్తారు. అది స్వభావమున గల వైవిధ్యము వల్లనే. అదే సందర్భము కొందరికి ఆహ్లాదకరముగా నుంటుంది. కొందరికి ఆనందమును కలుగజేస్తుంది, మరికొందరికి పరమానందము కలుగుతుంది. కొందరికి అదే ఘాటు అనుభవము నిస్తుంది, ఏమైనా వారియొక్క స్వభావ స్వరూపమునుబట్టి, ఆకళింపు చేసుకొను రీతిని బట్టి భిన్నరుచులలో ఒకే సన్నివేశము ద్యోతకమవుతుంది. ఇక్కడ మౌళికంగా ప్రతి ఒక్కరు అడిగే ప్రశ్న ఒక టున్నది– అందర్నీ భగవంతుడే సృష్టించాడు గదా మరియెందుకీ వ్యత్యాసములు?

రూపములను మలిచాడు, తనవలే నున్న మానవ రూపాన్ని కల్పించాడు. మానవుడు సంపూర్ణముగ భగవంతుని రూపమే. తాను సర్వశక్తి మంతునిగా

తనలోనున్న అన్ని శక్తి సామర్థ్యములను మానవునికి ప్రసాదించాడు. విశ్వసౌర, గ్రహాంతర, మేధస్సును ప్రకృతి కావలనున్న విశేషాన్నంతను, మానవునిలో చూడగలము. తనను పోలియున్న ఈ మానవుణ్ణి దైవము ఎంతో ప్రేమతో మలిచాడని పాత నిబంధనలు పేర్కొన్నాయి. మరికొన్ని శాస్త్రాల్లో కూడ ఈ విధంగానే చెప్పబడి ఉంది. “జీవో దేవ సనాతనః” భగవంతుడు ఎంత సనాతనుడో మానవుడు కూడా అంతే సనాతుడు. మానవునకు నిర్ణయించుకొనే శక్తిని కూడా ప్రసాదించాడు. ఒక రాజావారు తన ముద్దుబిడ్డ అయిన రాకుమారునికి రాజ్యము నంతను స్వేచ్ఛగా పర్యటించగల అధికారాన్నిచ్చినట్లు. ఇస్తూ ఒక హితపు పలికాడు. “అంతా నీలోనే యున్నది; కావున నీ బుద్ధిని సంప్రదించు; నీ వివేచనా జ్ఞానము నుపయోగించి మరీ ప్రవర్తించు” మరి అంతా స్వాతంత్ర్యము నిచ్చినా, స్వతంత్రించి ఒక పని చేయటానికి వివిధ వ్యక్తులకు అది వివిధ పరిమాణములలో నివ్వబడింది. మళ్లీ ఒక ప్రశ్న కలుగుతుంది– ఎందుకని ఈ వృత్యాసములు? ఈ సృష్టికి కారణమేది, ఏమి దాని లక్ష్యము అనే మూల ప్రశ్న ఉదయిస్తుంది– జీవులు తమ తమ జీవితములను ధన్యము చేసుకునేందుకు సృష్టి చేయబడింది. ఇక సృష్టికి కాలప్రమాణము ఇంత అని నిర్ణయించబడి ఉన్నది. ఆ నిర్ణీత సమయములో ఏవన్మంది తమ జీవితములను ధన్యము చేసుకొనలేక మిగిలిపోతే, సృష్టి ప్రళయము రూపమున లయ మగును. అంతలో, ధన్యజీవులు ఏ కొద్దిమంది మాత్రమే ఆవలి గట్టును చేరుకొనగా, ధన్యులు కానివారు అధిక సంఖ్యలో మిగిలిపోతారు. వారు మళ్లీ వెనక్కి మరలిపోయి సాఫల్యతను పొందటానికి సంకల్పిస్తారు. మనలో ఏ అంశము సాఫల్యమును సాధించలేకపోతుందో, ఆ అంశమునుగురించి జన్మనెత్తటము జరుగుతుంది. ఎప్పుడైతే జీవి అన్ని విషయములందు సఫలీకృతుడవుతాడో, అప్పుడు పూర్ణజీవిగా మారతాడు. ఈ ధన్యత సిద్ధంచకపోవుటవలన సిద్ధించుకొనే నిమిత్తముగా ఒక ప్రేరణ కోరుకొంటాడు. అందుచేత ఎవరైతే ప్రళయమున కొట్టుకుపోతారో వారందరు బ్రహ్మమునందే యుంటారు. మాకు మరో అవకాశమును అనుగ్రహించండి, మరో అనుభవాన్ని గడిస్తాం. ఈ మారు ధన్యతను సాధీస్తాం అని ఆ మిగిలిన

వారందరూ మొర పెట్టుకుంటే చాలా సుదీర్ఘమైన గర్భావధి తరువాత ఆయన ఉచ్ఛ్వాస నిశ్వాసములను ప్రారంభింస్తారు. సృష్టికి ఎంత కాల ప్రమాణమున్నదో, అంతే ప్రమాణము ప్రళయానికి కూడా వర్తిస్తుంది. గుర్తుపెట్టుకొండి. మీ ఉచ్ఛ్వాస నిశ్వాసలు సమాన కాల ప్రమాణమును కలిగి ఉంటాయి. ఆయన కూడా అదే మోస్తూరుగా ఆక్రియను జరుపతాడు. అలా మరల ఎందుకు చేస్తాడంటే, జీవులపట్ల ఆయనకు గల అవ్యాజమాన ప్రేమయే. అందున తమ జీవితములను ఎవరు ధన్యత సఫలీకృతం చేసుకోవాలని సంకల్పిస్తారో వారిపట్ల బ్రహ్మమునుండి, అప్పుడు, ఒక దివ్య సంకల్పము వ్యక్తమౌతుంది. 'అదితి' అని పిలువబడే ఒక అద్భుత వెలుగు జనిస్తుంది. ఆ వెలుగు నుండి వరుసగా త్రిమూర్తులు, కుమారులు, సప్తర్షులు, ప్రజాపతులు, మనువులు, అనంతరం జీవులు ఆవిర్భవిస్తారు. పెద్ద కథ. వారందరికి రకరకాల ప్రణాళిక లుంటాయి. నెరవేర్చాలి. అవి వారి పూర్వ చరిత్రను బట్టి వారు గడించిన అనుభవాలను బట్టి కేటాయించబడతాయి. కాగా వారు పూర్వం తమ జీవితకాలంలో ఏ ఏ విషయాలను సఫలీకృతం చేసుకున్నారో వాటి వైపు దృష్టి నిలుపుట ఈ సారి జరుగదు. తరువాత అట్టివారు మిగిలి ఉన్న విషయములలో దేనికొరకై అలమటిస్తారో, ఆసక్తి కనబరుస్తారో వాటి గురించి కృషి చేసి, ఇక దీనివలన కైవల్య ప్రాప్తి లేదని తెలుసుకొనేవరకు ఆ ప్రయాణం సాగుతుంది. ధనాశతో భ్రాంతిలో పడిన వానికి సంపదల పట్ల, ఘనత పట్ల మక్కువ తీరని వారికి, ఎంత సంపాదించినా అది కొంత పరిమితి వరకేనని తెలిసేటంతవరకూ సంపాదించి, తృప్తి చెందటం జరుగుతుంది. అదే మోస్తరుగా కీర్తి కండూతి విజ్ఞానశాస్త్ర పాండిత్యము, మాటకు– స్వస్థవృత్తము జ్యోతిషశాస్త్రము, నిరుక్తము, కాలజ్ఞానము, ద్రవ్యమానములు, అలంకారశాస్త్రము, క్రతుశాస్త్రము మొదలగు జ్ఞానార్జనకు ఎన్నెన్నో మార్గములు కలవు, కాని అవి ఏవీ స్వయం ప్రతిపత్తి కలవి గాదు,కేవలము అసంపూర్ణములే అని గ్రహించారు. మరి అనంతమైనదేదో దాన్ని తెలుసుకోవాలని ఒకచోట అసలు మార్గానికి వస్తాడు. ఈ మధ్యలో రకరకాల అనుభావాలను ప్రోగు చేసుకొంటాడు. కొందరికైతే కొన్ని

విషయముల పట్ల అసలు ఏ మాత్రము ఆసక్తి యుండదు, మరికొన్ని విభాగాలపై ఎక్కువ ఆసక్తి కలిగి యుంటారు. ఎందుకనంటే, కైవల్యమును సాధించాలనే తపన వెనుక యున్నది గదా! అందుకే శ్రీకృష్ణ పరమాత్మ, భగవద్గీతలో అంటారు. "ఎవరు ఏ అన్వేషణలో పడినా, దేనిని గూర్చి అన్వేషించినా ఆతడు నా వైపునకే అరుదెంచు చున్నాడు" అని మరి ఏ శాస్త్రము ఇంత ఖచ్చితముగా, భగవద్గీత సందేశమిచ్చినంతగా చెప్ప లేదని విశ్వసిస్తాను. "అన్ని అన్వేషణలు నన్నే చేరును అన్నది అమోఘము. కాలగతిలో ఏదో ఒక రోజున ఒక దాని పిమ్మట మరొకటి మరొకటితో అలసి విసిగిపోతావు, ఎందుకంటే ప్రతి అంశమునకు చిట్టచివరి పరిమితి అనేది ఉండి, పూర్ణత్వమును అందించ లేదు. అందుచేత మీరు అనంతమైనదేదోనని విశ్లేషిస్తారు.

సర్వశక్తివంతము, అనంతము ఐనది ఒక్క దైవమే! దైవాన్వేషణనున్న వ్యక్తి, ఆ అన్వేషణలో లేనివానిని తక్కువగా చూడటమంటే, దైవాన్వేషలో లేని వారి కంటే వీరే అసలు సిసలైన అజ్ఞానులు, అందరూ ఏదో రూపమున ఆత్మతృష్టలో మునిగినవారే. అది సాగనివ్వండి! తనకు కైవల్యాన్ని అందించే బిందువుకు ఏదో ఒక రోజున చేరతాడు. మరిఏదో లేదని వెనక్కు చూడనవసరము లేనే లేదు. దేనికి కొరత ఉండదు. కాదంటే జనాలు అనుకుంటారు ఏమని అహా! ఇతడు డబ్బు వెంట పడతాడు. అహా! ఇతడు పేరు ప్రతిష్టల వెంట పడతాడు. ఈయన ఆ సైన్సు ఈ సైన్సు వెంట పడతాడు. ఆయన గుప్తశాస్త్రములకై ప్రాకులాడతాడు! అని వాటన్నిటికీ కూడ, హద్దులున్నాయి. మానవుడుగా ఆ వైఫల్యము లేక ధన్యత కొరకే దైవము అన్న బంధమును పెనవేసుకోకు, అలా చేస్తే దేనిని ఏ ధన్యత పొందలేదో అది నీ అంతరంగమున ఆందోళనను సృష్టిస్తుంది. అందుకే భగవంతుడు యిలా అన్నాడు. నీ అంతిమ కైవల్యమునకే గాక అన్యమైన విషయములందు కూడా సహాయ పడతాను. మాస్టరు సి.వి.వి.గారు ఏమన్నరంటే, "నేను నిన్ను ఆ మరో ప్రపంచమునకు తీసుకువెళతానని అనుకోకు. ఇక్కడే నీకు అంత, పూర్ణత్వమును ప్రసాదించగలను. ఇది సన్యాసమార్గము కాదు. ఈ మార్గము

ఇహపరాలలో ధన్యతను అందించగలదు.” దానియొక్క విశిష్టత అది. ఒక అవతారమూర్తియే ఆ విధముగా అభయ మీయగలడు. ఎందుచేతననగా, ఇంతకు ముందు ఉపన్యాసమున ప్రస్తావించినట్లు, భువికి దివికి మధ్య అంతరము లేదు, వేర్పాటు లేదు. ఎవరి అనుభవమును వారు గడించాలి. కొందరు తల్లిదండ్రులు వారి పిల్లలను విడచి పెట్టి అనుభవమును సంపాదించుకొనమంటారు. కొన్నిమార్లు మీరు మీ పిల్లలతో ఎక్కడికో వెళ్లారనుకొండి, కారణాంతరాల వలన ఆ పర్యాటనను కుదించవలసి వస్తుంది. కానిమీ పిల్లలు మారాము చేస్తారు, మళ్లీ మనం అక్కడకు ఎప్పుడు వెళతాము. అంతగా మనము అక్కడ సరదాగా గడుపలేదు. మీరు వెళ్ళకపోతే, వాళ్లను వెళ్ల నివ్వరా? భగవంతుడు కూడా అంతే. తండ్రియు తల్లియు ఆ భగవంతుడే, పురుషుడు– ప్రకృతి కూడా ఆయనే. సొంతము ఇటు పురుషుడూ కాదు అటు స్త్రీ కూడా కాదు. ఒక బిందువువరకు మన అన్వేషణలో వైవిధ్యము కనపడతుంది. మన అందరం ఆ స్థితిలోనే ఉంటాము. అందువలన మన స్వభావములలోనూ వ్యత్యాసము కనపడతుంది. మీ వెనుకటి అనుభవము వలన కొన్ని విశిష్ట లక్షనములు మీలో ఉంటాయి, కొన్నింటిపట్ల అధికముగా స్పందించి మొగ్గు చూపుతాం, అందులో భయం అటు వంటిదే! పరిచయ మేర్పడని వారిపట్ల ఉండే భయం అట్లాంటిదే, ఏదో తెలియని భయం తొణికిసలాడుతుంది, ఆందోళన ఊరికే చెందటం, చిరాకు పడటం, గర్వం, అవగాహన లేకపోవటం, పెంకితనం, అతి తెలివి ప్రదర్శన మొదలగునవి. ఇంటిని ప్రక్షాళన చేసేటపుడు, చాలా చెత్త చెదారం ఉంటుంది. యజమాని అనవసర సామాగ్రిని ఎంచును, వాటిని పారబోయాలి. అక్కరలేని వస్తువులను ప్రక్కన బెట్టినట్లే కావలసిన వాటిని శు భ్రము చేసినట్లే, మాస్టరుగారి శక్తి మనలో ప్రవేశించి క్రమంగా క్షాళన చేయును. అది ఒక పాకీ పని. హనుమాన్ లంకను ఎలా ప్రవేశించేడో చూడండి, అక్కడ నున్న దుష్టశక్తులను ఎలా నాశనము చేసాడో చూడండి– లంకకు ఆ దైవమే పంపగా అక్కడకు వచ్చాడు. ఒక గురువు, దైవము పంపినపుడే గుంపుల మధ్యకు వచ్చును. ఆయనకు వ్యక్తిగతమైన ప్రణాళిక ఏదీ ఉండదు. రామాయణం మొత్తం

మీద, హనుమంతునకు వ్యక్తిగత ప్రణాళిక ఉన్నట్లు ఎక్కడా కనిపించదు. వ్యక్తిగతమైన సమస్యలేనిది ఒక్క హనుమ మాత్రమే. లంకకు పంపబడ్డవాడు కూడా ఆయన ఒక్కడే. ఒంటరిగానే లంకలో ప్రవేశించాడు. లంక ఏమిటి? అది ఒక ద్వీపము. ప్రధాన భూభాగము నుండి వేరు చేయబడినది. అవునా కాదా? మనము కూడా మానవ పరిణామమున వేరు చేయబడ్డ జీవులమే. ఎందువలన? మన అజ్ఞానము వలన చెదిరిపోయి, మన చుట్టూ అడ్డుగోడలు నిర్మించుకొన్నాము. విభజన అనునది అజ్ఞానమునకు చిహ్నము. నిన్న నేను ప్రస్తావించినట్లు వేరింటి మనుగడ అన్నది ఎక్కడాలేదు. విడిపోవాలనే భావన భౌతిక వాదము వైపు మ్రొగ్గుటయే అగును. ఐక్యతతో జీవించాలనెడి వాదము ఆధ్యాత్మిక వాదము జీవము ఏ కత్రితమైన పదార్థమే. మేధ భౌతికమైనదే; మనం అంటుంటాము. ఏమీలేదు పట్టించకోకు అనేది ఒక మంత్రము. మీ మనస్సు, భౌతికము సంయోగము చెందితే, మీరు విభజన వలన కలిగే అసౌకర్యమును భరించ నక్కరలేదు. లంకాద్వీపము విభజనకు గుర్తు. అమ్మవారు లంకానగరమునకు గొనిపో బడ్డది, ఎందుకని, ఆమె కొరగాని విషయమునకై మోహపడింది. ఇది అందరికి తెలిసిన కథే. అపుడు గురువే లంకానగరమున ప్రవేశించెను. లంకానగర ప్రవేశమంటే, మీ దేహమనే నగరమున ప్రవేశించినట్లు; అక్కడ అశోక వనమున అమ్మవారిని కనుగొన్నాడు. అవునా కాదా! అశోకవనమనగా ఒక స్థితి. వ్యక్తి అంతగా సమ్మోహితుడు కాక యుండగలిగే స్థితి. 'అశోక' అనే పదము చాలా ఉన్నతమైనది. అక్కడ ఆనందము లేదు విచారము లేదు. మీరు తటస్థులుగా ఉంటారు. ఆ తటస్థస్థితిలో దైవమే తప్ప తక్కిన వన్నియు అప్రధానములే. మాస్టరు ఆమెను దర్శించినపుడు, ఆమె యొక్క స్థితి ఆ విధముగా యున్నది. ఆమె ఆ స్వర్ణ లంకపట్ల కించిత్ కూడ మోహపడలేదు. ఈ భూమండలములో ఆనాడు, ఒక చోట ఒక సుందరమైన నగరముండేది అంటే అది సుందరలంకానగరము మాత్రమే. ప్రపంచమునగల ఒక అత్యద్భుత వస్తువు గురించి చెప్పండి అది లంకానగరమునకు చెందినదై ఉంటుంది. అంత సంపద, అంత వైభోగముతో లంక యున్నను మనస్సు

దానివైపు పోలేదు. అది అమ్మవారి యొక్క ఆనాటి మానసికస్థితి. రాక్షస యువతులు ఆమె పరిసరాల్లో సృష్టించే బీభత్సకాండను కూడ పట్టించుకొనలేదు. మాస్టరు మాత్రము కలుగజేసుకొని చాల రాక్షస శక్తులను నిర్మూలించారు. రామాయణంలో చెప్పబడినట్లు, అశోకవన ప్రవేశమునకు ముందు ఆర్చి ఉన్నది, దాని నానుకొనే తోరణ కట్టడములు కలవు. వాటి పైన కూర్చొని ఆ రాక్షస మూకలను నిర్మూలించాడాయన. మనము నిర్మించే కట్టడములకు ఆర్చీలను పెడతాము. ఆర్చిని నిర్మించటం ఒక అవసరం. అశోకవనమున కట్టిన ఆర్చిలు రక్షక వలయములు. అశోకవనము వంటిది మన శరీరమున ఉదర వితానముగా అమర్చబడినది. అదే ఒక ఆర్చి, హనుమ అటువంటి ఆర్చిపైనే కూర్చొని రాక్షసులను ఊచకోతగా అంతమొందిస్తాడు. దండయాత్ర ఒకసారి పూర్తి చేసుకొని మరల ఆ ఆర్చిపైనే స్థిరపడేవాడు. అదో సింహాసనంలా ఉన్నతంగా ఉంటుంది కదా!

ఆ విధంగా ఆయన యొక్క కిరణాలు మిమ్ముతాకంగానే, మీలో కొన్ని ప్రేరణలు పుడతాయి. మాటకి, అర్థంతరాన మీరు జబ్బు పడతారు. ఎందుకని? మాస్టరు గురించి ఆలోచిస్తే నీకు జబ్బు కలుగుతుంది. ఆయనది దైవాంశయా? రాక్షసాంశయా? జబ్బు మన శరీరాన్ని శుభ్రపరుస్తుంది. మీకు ఉన్నట్టుండి మనస్సు చికాకు పడుతుంది. లేకపోతే ఆవేశపూరితులౌతారు. అది మీలోనే మీతోనే లోతుగా యుండును. ఆయన ప్రేరిపిస్తున్నాడంతే, అందువలన మీరు చేసే పని యొక్క గతి మారుతుంది. వేగమవుతుంది. అది ఒక విధమగు ప్రక్షాళన క్రియ. గృహమంతా చెత్త చెదారంతో నిండి యుంటే దాన్ని సొంతము శు భ్రపరచాలి. అందుచేత మాస్టరుగారు నిన్ను స్పృస్నించగనే, మీరు కొన్ని సమస్యల నెదుర్కొన వలసివచ్చును. సరికదా మాస్టరుగారు అచ్చటనే యుంటారు. ఆయన ఆ సమస్యను పరిష్కరిస్తారని గుర్తుండాలి. ఎందుచేత, ఎక్కడో భూగర్భమున నున్న సమస్యను వెలికి తీసారు. నివాసములలో తేళ్లు, పాములు, పులులు ఉంటాయి. పులులంటే తీరని కోరికలు, తేళ్లు కుడతాయి, చురుకుగా మాటలు విశిరేస్తామ్. విమర్శలు, విషతుల్యమైన ఎత్తిపోట్లు – ఇవే అవి అప్పుడు ఒక

నక్కవలె జిత్తులు ప్రదర్శిస్తాము. వన్యమృగాలతో నిండియున్న అడవి ఉన్నదనుకొండి. ఇక్కడ అక్కడ లేళ్లు, గోవులు కూడా ఉంటాయి. ఒక ఇంట్లో ఏ మంచము క్రింద సర్పమున్నదో దానిపైననే మీరు నిద్రిస్తున్నారనుకొండి, మీకు తెలియదు ప్రమాదము పొంచి ఉన్నదని? ఒకాయన తలుపు తట్టి, మీ మంచముక్రిది నాగు పామున్నదని హెచ్చరించేడనుకోండి, మీరు ఎంతో కంగారుపడతారు గదా. ఆ విషసర్పము కొంతకాలముగా ఆచ్చోటనే యున్నది. అది గమనించగనే నీలో కంగారు మరీ రెట్టింపు అవుతుంది. ఎవరైతే ఆ నాగును నీకు చూపించారో ఆయనే, ఆ సర్పము లిక్కడనుండి సున్నితముగా వైదొలగేటట్లు సహాయపడతాడు కూడా! ఆ విధముగా పెద్ద ఎత్తున కర్మక్షాళన జరిగినట్లనుకో! ప్రతి సద్గురువు చేసే ఘనకార్యము ఇట్లాంటిదే. ఎందుచేతనంటే, గురువుగారికి మీ పట్ల అంత శ్రద్ధ ఉంటుంది. మీ వ్యక్తిత్వాన్ని శుద్ధస్ఫటికము మాదిరి తీర్చి దిద్దాలనేది ఆయన సంకల్పం. అప్పుడు మాత్రమే, వెలుగు అటువంటి వాహికము ద్వారా ప్రసరిస్తుంది. ఒకరి వ్యక్తిత్వము పారదర్శకముగా లేనిచో, వెలుగు దాని గుండా విస్తరించదు.

నీలో గల కోరికల పుట్టవలననో, కోపము వల్లనో, తీరని కోరికల వల్లనే మరి ఇన్ని నాలో ఉన్నాయనే భావన కలిగినపుడు, మరి అవి తీర్చబడినపుడు భ్రాంతిలో పడి బాధలకు గురి అవుతావు. ఎలాగో అవి తీరిన తరువత ఇదంతా చూచి గర్వపడతావు. ఇతరుల పట్ల నిరాధార అభిప్రాయాన్ని ప్రోగు చేసుకొంటావు. జ్ఞాపకం పెట్టుకొండి! గర్వమే హేతువుగా ఇతరుల పట్ల నిరాధర అభిప్రాయాలు ఏర్పాడుతాయి. ఎవరిలోనైతే గర్వము, అధికముగా యుంటుందో అటువంటి వారికే ఇతరులను గూర్చిన నిరాధార అభిప్రాయాలు ఎక్కువగా ఉంటాయి. గర్వము ఎంతగా నుంటుందో అంతగానూ తప్పుడు అభిప్రాయాలు చోటు చేసుకుంటాయి. ఇవన్నీ అంతర్గతంగా నుండే భావనలు, ఇవన్నీ శుభ్రపడాలి. ఎందుచేతననగా, గొప్ప తీయని అనుభవములతోను, ఆనంద దాయకము ఆహ్లాదకర భోగమయ జీవితము కోరుకుంటారు. కాని ఆ విధంగా జరుగకుండా పోయేందుకు, అడ్డంకులు మీలో ఉన్నాయి. మాస్టరు వాటిని తొలగించేందుకు యురేనస్

కిరణాలను ప్రయోగిస్తారు. అందుచేత మాస్టరు అన్నారు: నే చేసేది మొదట్లో చేదుగా యుంటుంది. మీరు కొనసాగిస్తే అది మధురాతి మధురముగా నుంటుంది. 'తినగ తినగ వేము తియ్యనుండు' అదో మోస్తరుగా అన్ని మధుర పదార్థలు, తినగ తినగ అతి తొందరలోనే చేదు పదార్థాలుగా మారుతాయి. మనం చూస్తాం, ఒకానొక జంట తమ ఆవేశ ఫలితముగా అంటారు. 'తాను లేక నేనుండను' ఎంతవరకు? వివాహము జరిగే వరకు! వివాహము జరిగిన తరువాత, ఇటుదటై అంటారు "తను దగ్గర లేకపోతేనే బాగుండేదేమో!" అవునా కాదా? ఆదిలోనేమధురానుభూతి కలగటం మంచిది కాదు, ఆది చేదుగానుండుటయే శుభం, అందుకనే ఆయుర్వేదమే మంటుందంటే "ఉదయమే మధుర పదార్థలు వద్దు. వేప రసం మాత్రమే తీసుకొండి ఒక ఔన్సు వేప రసం చాలా మంచిది. మ్రింగి వేయాలి. అది నీ ఆరోగ్యానికి చాలామంచిది. చేదు, కాలేయమునకు ఆరోగ్యకరము. మీ జీర్ణశక్తి బాగుంటుంది. చాలామంచి పనులు చేస్తుంది. అలాగే మీ జఠరకోశము బాగుంటుంది" ఆయుర్వేదౌషధములు చేదుగానే యుండును. అది కారణంగానే, చాలమంది దాన్ని నిరాకరిస్తారు, మెరుగు పరచటానికే అనుపానంగా తేనెను కలుపుతారు. అమృతమథనం చేయునపుడు మొదట కాలకూట విషమే పుట్టింది. ఎందువలన? అది అంతే! అగాధమున, చాలా విలువైన ద్రవ్యమున్నచో, దానిచుట్టూ అనేక రక్షక వలయములుంటాయి. వాటిని ఛేదించిన తరువాతనే ఆ విలువైన ద్రవ్యములు లభిస్తాయి కదా! అందుకనే మాస్టరుగారు చెప్పారు. ఇందుకు సిద్ధపడు. కర్మక్షాళనకు యిదే పద్ధతి సుమా! ఒకరికి వ్యక్తిగతముగా దుర్ఘటన జరుగవలసి నున్నదనుకొండి, ఉదా॥కు మీకు అతి ప్రియమైన వారికి మారక దశ దగ్గర పడిందనుకొండి, అది కూడా మీకు దుఃఖమును కలుగజేసేందుకే! అదే సంఘటన స్వప్నములో జరిగితే, ఆ స్వప్నములోనే మీరు ఎంతగానో ఘోషిస్తారు గదా! మీరు ఉలిక్కిపడి లేస్తే, ఒహో, ఇది కలే కదా, అని నిట్టూర్పు విడిస్తారు. కాని, దాని ఫలితమును మీరు అప్పుడే అనుభవించేసారు గదా! గురువులకు మీ కర్మక్షాళన చేయటానికి అనేక

మార్గాలున్నాయి. కర్మ అనగా అజ్ఞానము వలన మేము ప్రత్యేకమైన వ్యక్తులము అని భావించుటవలన కలిగే ఒక ప్రతిఫలము. "నేను" ఇతరులకన్న ప్రత్యేకత కలిగినవాడ్ని, అనే భావనను 'ప్రత్యేకత' అంటాము. తన గురించి తాను అదే పనిగా ఆలోచించటమే 'ప్రత్యేకత'కు నాంది పలుకుతుంది. గర్విష్టి అయిన ఒక వ్యక్తి ఒక గురువు గారి దగ్గరకు వెళ్లి తనుకూడా, శిష్య బృందములోని వాడనేనని చెప్పుకున్నాడు. గురువుగారిని అడిగాడు.

"గురువుగారూ, అందరికి మంచి మంచి అనుభూతులు కలిగినవి. దైవమునకు సంబంధించినవి, కొన్ని సూక్ష్మ విషయములు మొదలగునవి మరి నాకు ఎందుకు కలుగవు?"

గురువుగారు ఆతనికి ఒక అద్దము నిచ్చి అందులో 'చూడు' అన్నాడు. చూచిన తరువత గురువుగారి వైపు తిరిగాడు, గురువుగారు అడిగారు "ఏమిటి చూసావు"

శిష్య డన్నాడు " నా ముఖమే"

దానిని వెనక్కు తీసుకొని, ఒక 'గాజు ముక్క' నిచ్చాడు. అద్దానికి, గాజుముక్కకు గల తేడా ఏమిటి? గాజుముక్క వెనుక కళాయి పూత ఉంటే, అద్ద మనబడును. లేనిచో అది గాజుముక్క. అన్నాడు గదా గురువుగారు అద్దము ద్వారా ఆకాశమును చూడు శిష్యుడు చూసి గురువుగారి వైపు చూసాడు ఆయన అడిగారు "ఏమి చూచావు?" " నా ముఖమే' అన్నాడు శిష్యుడు. "గాజు ముక్క ద్వారా ఆకాశాన్ని చూడు" అన్నాడు గురువు "ఆకాశము" అన్నాడు, శిష్యుడు అది తేడా! అస్తమానం నిన్ను నీవే చూచుకొన్నావు. నీ అహం. నీ వ్యక్తిత్వము గురించే అస్తమానం ఆలోచిస్తున్నావు. కేంద్ర బిందువును నీలో సృష్టించకు. అది ఇతరులలో పెంచు. ఒకే దైవమును అందరిలోనూ దర్శించు; నీకు నీవు వర్తించుకున్న గుణగణాలను ఇతరులకు కూడా వర్తింప చేయి. వారిలోను వాటిని దర్శించు అవి ఉంటాయి. సాధారణముగా ఒక గర్విష్టి అటువంటి క్రమశిక్షణను

సుగుణములను ఇతరులలో చూడ లేడు. ఒకవేళ చూచినా కొట్టి పారేస్తాడు. అది గర్వమేనండి. మానవులు సహజంగానే స్వార్థపరులు. తను దైవమువైపు తిరగితే దైవమే తనను ప్రశంసించాలని భావిస్తాడు, గురువు పశంసలు తనపై కురిపించాలని ఆసిస్తాడు. మరి మీరు ఇతరులను ఎంతగా ప్రశంసిస్తారో నన్న విషయం పరిగణలోనికి వచ్చి ఆ మేరకు ప్రశంసింప బడతారు. తోటివారిని నీవు ప్రశంసింపలేకపోతే మాస్టరుగారు మిమ్ము ప్రశంసించ లేరు, ఎందుచేత అందరూ ఆయన బంధు జనమే. అది అక్కడున్న విలువ. కొందరు మాస్టరు గారితో ప్రత్యేక సంబంధం ఉండాలని ఆసిస్తారు. ఎంతకాలమో యుండదు. అసలెందుకు? గర్వము వల్లనే ప్రత్యేకతను కాంక్షించటం, నీవు వేరే అని భ్రమపడతావు. ఏమిటని– ఏదో ప్రత్యేక బోధనో, ప్రత్యేకముగా ఆయనున్న దర్శించటం లాంటివి. నలుగురితో కలసి పోవటమే ఆధ్యాత్మికత, ప్రత్యేకత ఆధ్యాత్మిక చిహ్నము కాదు. మనలో రకరకాల దృక్పథా లున్నాయి. వీటన్నింటిని ప్రక్షాళన చేయాలి. అందుకనే మాస్టరు గారన్నారు. మీరు ప్రార్థన చేయునపుడు, మీరు నిద్రలోనున్న సమయమున, నాకు మీరు అర్పించుకొని యుంటే, ఒక ప్రక్కనుండి, మిమ్ము శుభ్రము చేయుట ఆరంభించినట్లే.

మీరు నిద్రపోయేముందు మిమ్మును మీరు నాకు అర్పించి నిద్రపోతే గనుక, మిమ్మును నిద్రలో కూడ శుభ్రము చేస్తాను. ప్రార్థనా సమయమున కూడా మిమ్ము ప్రక్షాళన చేస్తాను. అప్పుడు సర్దుబాట్లు. బాగుచేయటం, మాట్లు వేయటం లాంటివి, వాటిలో ఆతనికి ఏది ప్రయోజనకరమో అది చేసి పనిచేయించటం జరుగుతుంది. అట్లు చికిత్స చేస్తూనే ఆయన మనకు కొంత బాధ్యతను అప్పగిస్తారు. ఎందుచేతనంటే, మనపట్ల మనం బాధ్యత కలిగి యుండాలి కదా. అది ఆయన చేయవలసి చేస్తున్నారనుకోవద్దు, ఆయన బుద్ధి పూర్వకముగాను, స్వచ్ఛందగాను చేసేవే! ఆయన నిజానికి చేయనపుసరం లేదు. మనం కూడ సహకరిస్తాము. ఆయన ఒక ప్రక్క నుండి శుభ్రం చేస్తుంటే, రెండవ వైపునుంచి మనం మురుకును ప్రోగు చేయలేము. ఆయన దేన్నుండి మనల్ని విముక్తులు

చేయటానికి సేవ చేస్తున్నారో మళ్లా అదే తయారయ్యే టట్లు చేయలేము గదా! మీ నడవడిక ద్వారా మళ్లా అదే లోపాన్ని తెచ్చి పెడుతుంటే, పని జరుగదు. మాస్టరు ఇక ముట్టుకోరు. మనం సంతరించుకొన్న కర్మ మిగిలిపోతుంది– వ్యక్తిగత కర్మ! దాన్నే అదృష్టం అంటాము. మానవుడు భగవంతుని చేత సృష్టింపబడినపుడే, కర్మ నిర్వర్తించటానికిగాను ఒక ఉపాయమును చెప్పకపోలేదు. ఇతరులకు సేవ చెయ్యి, అది నిన్ను కాపాడుతుంది. మనము చేస్తాం కాని మన ఉద్దేశ్యం అలా ఉండదు. ఒక ఉద్యోగి 30 రోజులు తన కర్తవ్యము నిర్వహించేటపుడు పలు విధాలుగా పనిచేస్తాడు ప్రతి రోజున్నూ, మరి జీతము పుచ్చుకొనే రోజు వస్తుంది; అయితే జీతము గురించే పని చేస్తే, ఆతడు చాలా చికాకు పడుతుండాలి, అలాగాక తన ఉద్యోగధర్మముగా సమాజమున అనేక మందికి సేవ చేయవచ్చునని భావిస్తే, అలా అనుకున్నా జీతము నెలసరికి వస్తుంది, ఆ రోజు తిరిగిపోతుంది కూడా. కాని నీపని కొనసాగుతుంది. అదే మోస్తరుగా వ్యాపారం కూడా నడుస్తుంది.

తన లాభాల గురించి పని చేస్తున్నట్లు, ఒకతను భావించ వచ్చును. అది వాస్తము కాదు. ఆతడు పనిచేసే కార్మికులను పెంచాలి. ఆఫీసులో పనిచేసే సిబ్బందికి జీతాలు ఇవ్వాలి. కార్యనిర్వాహకులకు జీవితం ఇవ్వాలి. యంత్రాల గురించి వెచ్చించాలి, కర్మాగార నిర్మాతలకు ఇవ్వాలి– ఎన్నెన్ని విధాలుగా డబ్బు ఖర్చుపెట్టాలి, ఆయనకు ఎంత మిగులుతుంది ఏమి వస్తుంది– ఇదంతా కాదు. పాలకుడొకరున్నపుడు ఆతనికి చెందవలసినది ఆతనికి చెల్లించు, అందుకే జీసస్ అంటాడు. “సీజరుకు చెల్లించవలసిన మొత్తాన్ని ఆతనికి చెల్లించు” ప్రభుత్వముతో ఏ సమయము నందైనను ఘర్షణకు దిగవద్దు. చెలగాటం ఆడితే ఉచ్చు బిగిస్తారు. కర్మయే ఫలితాన్నిస్తుంది. పన్నులు చెల్లించిన తరువాత, ఇంటికి కొంత పైకమును తెస్తారు. ఆ మాత్రమునకు ఎన్నో బిల్లులు కాచుకొని కూచుంటాయి– నెలసరి బిల్లులు, నెలసరి ఖర్చులు, టెలిఫోన్, సెల్‌ఫోన్, ఇంటర్‌నెట్, మరేదో ఫోన్, అద్దెలు మొదలగునవి. కొత్త వాచీ – డబ్బు లిచ్చారు గదా! ఆ విధంగా విశ్లేషిస్తూ పోతే, మీరు కేవలము ఒక యంత్రములా, చేయవలసిన కార్యక్రమాన్ని

ముగిస్తుంటారు.

ప్రకృతి మనిషిచేత, బలే తమాషాగా, పనిచేయిస్తుంది. ఒక వ్యక్తి పరమ స్వార్థపరుడే అయిన బహుళ సమాజ ప్రయోజనంకై పని చేయిస్తుంది. అప్పుడు ఒక మాయ, తానను ఆవరిస్తుంది. ఈ సృష్టి అంతయు యజ్ఞార్థకంగా నిర్మాణము చేయబడింది. యజ్ఞమనగా ఒకరు మరొకరి గురించి పనిచేయుట. ఆ విధంగా చేయటం ద్వారా యోగ్యత లభిస్తుంది. ఒక వృక్షములో ప్రకృతియొక్క సూత్రమును గ్రహించవచ్చును. వృక్షము తనకై మాత్రము జీవించుట లేదు. తన గురించనే ఎదుగుటలేదు. పుష్పములను తనకై పూయుట లేదు. ఫలములను తనకై అందించుట లేదు కదా! గోవు పాలను యిస్తుంది. మనం సంతోషంగా ఆరగిస్తాము. మానవ స్థన్యము తమ సంతానమునకు తప్ప ఇంకెవరికైనా ఉపయోగపడుచున్నదా? గోవు విషయమున అట్లు కాదుగా. గోచర్మ ముపయోగపడు తున్నది, అనేక విధములుగా- మరి మన చర్మముతో పాదరక్షలు తయారు చేయగలమా? అసలు దేనికీ ఉపయోగపడనిది మానవ చర్మమే! జంతుచర్మములు, జంతువులు, మొక్కలు పంచభూతములు, లోహములు, ఖనిజములు మొదలగునవి ఉపయోగపడుతూ, ఎందరికో ఆధారము కూడా! మానవుడు కూడా ఇతరులకు కావాలి, సృష్టిలో అతనికో స్థానము కేటాయించవచ్చును. ఒక యజ్ఞము ద్వారా బహుళ ప్రయోజనకారిగా తనను తాను అర్పించుకొంటూ దైవము నుండి వినిపించబడిన మొట్టమొదటి సూచన అదియే. సృష్టికర్త ద్వారా చెప్పబడింది. మొట్టమొదట జీవులు సృష్టింపబడినపుడు మేము ఎలా బ్రతకాలి, అని జీవులు అడిగాయి. సృష్టికర్త అవి ఎలా జీవించాలని దైవాన్ని అడిగాడు. దైవము జవాబుగా అడిగాడు. నీవు ఎలా బ్రతుకుతున్నావు? ఇదంతా సృష్టించుట వలన సృష్టి కర్తకు ఏమి లభిస్తుంది? జీతబతెత్తములులేవే! బోనస్ లేదే, ప్రావిడెంట్ ఫండ్ లేదే, బ్యాంకులో దాచుకొన్న ధనము లేదే, మొత్తము జీవరాసులకు అంతగా ఉపయోగపడుతూ, ఆతడు అత్యున్నత స్థానమును అలంకరించి యున్నాడు. కదా! అన్నాడు. దైవము మరల అన్నాడు, నీవు ఏమి చేస్తున్నావో అదే ఇతరులను

కూడా చేయనీ, చెప్పింది చేసి చూపించు, సృష్టికర్త భగవద్గీతలో నున్న వాక్యాన్ని వర్ణించాడు. “సహ యజ్ఞ ప్రజాస్వసత్వా” నేను చేసినట్టే నీవు కూడా జనాలకు చెయ్యి అలాగే వారి ఆహార పోషణకై చెయ్య. సృష్టిలో జరుగు క్రియ అది. అది కర్మ అనబడుతుంది. అది తనతో కూడి యున్నంతవరకు, అదృష్టం తనలో జనించదు. నలుగురు కుమారులు, సప్తఋషులు, సప్తయోగులు, పదునాలుగు మనువులు, పన్నిద్దరు ఆదిత్యులు, పదకొండు రుద్రులు, అష్టవసువులు, అశ్వినులు, మేధస్సు, ఇంద్రియ జ్ఞానము మరియు దేహము నున్నూ పనిచేయుచున్నారు వారందరు ప్రచ్ఛాన్నముగనే నడిపించుచున్నారు. అందుచేత వారికి ఒక ప్రత్యేక ఆరాధ్య స్థానము కల్పించబడింది. మానవుడు దాన్ని ఉల్టా ఫల్టా చేసాడు. మానవుడు తనగురించి తాను పనిచేస్తాడు. తత్ఫలితంగా మానవుడు ఎప్పుడూ కొంత కొరతలోనే యుంటాడు, అభద్రతలోనే జీవిస్తాడు, తృప్తిలేక, ఉన్నది చాలదన్నట్లు భయపడుతుంటాడు. అది సరైనది కాదని చెప్పటానికే గురువులవతరి స్తుంటారు. వారు చక్కని మార్గన్న జీవిస్తూ, ఆ విధంగా ఎలా జీవించాలో బోధిస్తారు. అందుచేతనే, గీత మూడవ అధ్యాయమున ప్రభువు బోధిస్తాడు. రెండు విధములైన కర్మలున్నాయి. ఒకటి నీ గురించి, నీవు శ్రమించటం, మరొకటి, ఇతరుల గురించి కర్మ చేయటం. ఇతరులకై శ్రమించు, ప్రకృతి నిన్ను ఎంత ఉన్నత, మహోన్నత స్థానమున నిలుపుతుందో గమనించ గలవు. నీవు పరిసరముల వారి సేవలో ఎంతగా నిమగ్నుడవై కృషి చేస్తావో, నీవు అర్థించకుండగనే అంత ఉన్నతమైన గౌరవ స్థానాన్ని పొందుతావు. ఒక గొప్ప స్వేచ్ఛను అనుభవిస్తావు, ఎప్పుడైతే నీవు పరులగురించి పాటు పడతావో నీ స్థితి మెరుగుపడును. మరి నీవు పాటుపడతావో అపుడు సంసార పాశాలు నిన్ను బంధిస్తాయి. బృంద జీవిత విధానము వైపు మీరు ఎందుకు మరల కూడదు. కుటుంబము అనేదాన్ని వారు బాగా అర్థం చేసుకోగలరు లేక ధన విషయములు లేక ఆరోగ్య విషయములు, లేక మరోకటి మరొకటిన్ను ఏదో ఒక శక్తి వారి నందర్ని కలిపి ఉంచుతుంది. మరి కొందరున్నారు. వారు చాలా బాధ్యతాయుతమైన పదవుల్లో నుంటారు, కాని వారి పదవులు

వార్ని కట్టిపడివేయటం లేదే. సామూహిక కార్యక్రమములు వారికి ఉన్నవి. అంచేత ఒక యజ్ఞార్థ నియమము, దృఢ విశ్వాసములకు మధ్యనున్న తేడా ఏమైనా ఉన్నదా? మీరు యజ్ఞార్థముగా కర్మను పాటించకపోతే మీరు కర్మ మార్గమును కూడా పాటించుట లేదనే అనాలి. దీనిని దేవుడిచ్చిన కర్మ అంటారు "కర్మచమే దివ్యమ్" అన్నారు. కృష్ణుడు వివరించినట్లు "నా చేత చేయబడిన పనులు కర్మను ప్రోగు చేయవు, ఎందువలనంటే అవి దైవకృతమైనవి. ఎందుచేత? ఈ మూడు ప్రపంచాల్లోను నేను మీ ఎవరి దగ్గరనుండీ ప్రతిపలమును అపేక్షించుట లేదు" ఇంకా అర్జునకు ఏమి చెబుతారంటే, "ఈ త్రిభువనములలోను, నాకు కావలసిందేదీ లేదు, దేని గురించీ నేను ఎదురు చూడనవసరము లేదు, నీ రధాశ్వాములను నడుపనక్కర ల్లేదు– అయినా నేను ఇవన్నీ నిర్వర్తిస్తాను. దేనికీ బద్ధుడను కాను నేను– అదే రాజహోదా అంటే మొగమాటము పడని స్థితి రాజ వైభవమే! కాని మన తెలివి తేటలు తిరిగి ప్రశ్నిస్తాయి– ఇతరుల మన్ననలను పొందట మెట్లా? మీరు ఎంతమేరకు సహాయ సహకారము నందు కొంటే, అంత మేరకు మీరు ప్రతిగా అందించాలి. ఒకాయన ఉచితముగా నీకేదో యిచ్చాడనుకో, మీరు మానసికం గానైనా ఆతనికి మెత్తపడతారు, ఆతడు రెండుసార్లు, మూడుసార్లు, నాలుగు సార్లైనా చక్కటి బహుమానాలు ఇస్తాడు. ఇక ఐదవసారి మిమ్మును మెత్తగానే అతని ఒత్తిడికి లోనైనట్లు చేయగలడు. ఇచ్చిపుచ్చుకోవటమే గదా జీవితమంటే, అని చెబుతారుమరి. అంటేగాని, ఒక్క ప్రక్క వ్యవహారము కాదు జీవితమంటే. మీరు అందుకుంటారేమో, మరి ఇచ్చుకోవలసి వస్తుంది. జ్ఞాపకం పెట్టుకొండి, పుచ్చుకొన్నదాని కన్నా మీరు పెట్టేదే ఎక్కువగా ఉండాలి. ఆదాయ ఖర్చుల జాబితా చూస్తే, అందులో నీవు ఇచ్చేది ఎక్కువ, పుచ్చుకొన్నది కొంచెముగనే యుండాలి. అసలు అది పద్ధతి. ఇంకా యింకా యివ్వటం, ఇంకాయింకా పుచ్చుకోవటం. బుద్ధుని శిష్యునికి సంబంధించి కధనొక దానిని నేను పదే పదే చెబుతుంటాను. అది విముక్తి పొందటం, మీరు ఏమియు పరిగ్రహించనప్పుడు, మీరు విముక్తిని పొంది యుండుట. మీరు ఒక వందసార్లు సాయం చేసేరనుకొండి,

మీరు కేవలము పదిసార్లు ప్రతి ఫలము పొందారు, అయినా అది మిమ్మును బంధించినట్టు కాదు. ఇటుదటైందనుకొండి. మీరు పదిమార్లే ఉపయోగపడ్డారు, వందసార్లు తృణమో ఫలమో మీకు ముట్టిందనుకొండి,అది మిమ్మల్ని శాసిస్తుంది. అది ఒక న్యాయము. యజ్ఞము కూడా అలాంటిదే యజ్ఞము అంటే వేదపఠనముతో కూడి యున్న ఒక గొప్ప కార్యక్రమమని అనుకోవద్దు. ఇంకేదో అనుకోవచ్చు, సంతృప్తి చెందరు, యజ్ఞము నిర్వహించినట్లు కాదు. మీకు ఏదైన లబ్ధిపొందాలనే ఆశలేకపోతే, కూడ, ప్రకృతి మీకు ఇస్తుంది. అటువంటివారు ప్రకృతికి ప్రియమైనవారే, ప్రకృతి వారిగురించి శ్రద్ధ వహిస్తుంది. ప్రకృతి యొక్క పనితీరును జాగ్రత్తగా అర్థము చేసుకోవాలి. ఈ మాత్రము అర్థము చేసుకోకుండా మీరు కొంత అపేక్షించారనుకొండి,అప్పుడు కూడా మీరు బద్ధులుకారు– కాకపోతే మీ కోరికలు, ఆపేక్షలు ఇతరులకు కష్టమనిపించరాదు. అది అహింస అంటే. మీరు వ్యాపారములో ఒక పనిచేయటానికి ఎక్కువ మూల్యాన్ని ప్రకటిస్తారు. అది ఒక పక్షానికి నొప్పి కలిగిస్తుంది. ఆ విషయమున అంత వ్యయమౌతుందనిపించినా ఆ పనిని మీరు చేసేయండి, మొదట, ఆ విధంగా చేస్తారు ఆయుర్వేద భిషగ్వరులు! చరకుడు, శుష్రుతుడు, రోగుల ఇండ్లకే వారు పోయి చేయవలసిన చికిత్స చేసి వెనుతిరుగుతారు. ఒక్క పైసా కూడా అడుగరు. చేసిన చికిత్స నిమిత్తము, రోగి చెల్లించవలసిన మూల్యమును వసూలు చేయటానికి ప్రత్యేకముగా వారి వెనుక ఉద్యోగులను నియమించరు. ఒక సంచి వారి వీపు భాగమున వ్రేలాడుతుంటుంది. అందులో మీరు అనుకొన్న మూల్యము వేయవచ్చును. ఒక ఫలమును వేయవచ్చును. పత్రమును  వేయవచ్చును లేదా ఏమియు వేయకపో వచ్చును కూడా! ఆయన ఇక ఆ ప్రదేశమున నిలబడడు,వెళతాడు. ఊపిరి పోస్తాడే గాని ప్రతి ఫలము నాశించడు. వేరేచోట మరో విధముగా ఆతనికి పెద్ద మొత్తము లభిస్తుంది. అది అందులో ఇమిడియున్న సూత్రము మన శాస్త్రాలలో పొందుపరచిన జీవిత విధానము ఇలా ఉంటుంది. గురువులందరూ జీవించిన బాట అది. రేపు ఎలా గడుస్తుందని ఆలోచించిన వారే లేరు ఆ రోజుల్లో, ఎవరిస్తారని ఎదురుచూడలేదు.

ఆ విషయానికి సంబంధించిన జీవితకథలు కోకొల్లలు! కుచేలుని ఉపాఖ్యానము అలాంటిదే. ఆయన్నే సుధాము డంటాము. ఆ యజ్ఞ భావన నుండి మనము పెడత్రోవను పట్టేము. మన పరిసరములనుండీ మనము డబ్బును గుంజుతాము. కనుక, విధిరాత నిర్ణయింపబడింది. మన నుండి తిరిగి పైకము గుంజబడుతుంది. అది ఒక ప్రకృతి చట్టము, ఒక సూత్రము, ఎందుకని మీరు ఇతరుల సొమ్ములను అపహరించారు, అందువలన మీరున్ను కొల్లగొట్టబడుదురు.

"వంచతే పరి వంచతే స్తేయునమ్ నోమో నమ" నైపుణ్యముగా ఒకచోట మీరు లబ్దిపొందారు. మరోచోట మరో విధముగా అదంతా పోగొట్టుకొంటారు. అదే జీవితం! ఒక్కక్షణం! ఒక చోట సంపాదించటం మరోచోట ఇచ్చివేయటం జరుగుతుంది. అంతా చాంచల్యముతో కూడి యుంటుంది. అంచేత డబ్బును త్రిప్పుచుండాలి, వాడుకలో నుంచక మీదగ్గర కూడి యుంటే అది మీకే సమస్యలను తెచ్చి పెడుతుంది. కొందరికి డబ్బు కష్టపడకుండా వస్తుంది, వారు వితరణ చేస్తారు. ధనమునకు సంబంధించిన రెండవ సూత్రము అక్కడనే యున్నది.

"ధనాన్ యజ్ఞమ్" దానము తదుపరి తపస్సు! మీరు సంపాదించిన దానికన్న ఎక్కువ మొత్తములో ఇంకా ఇంకా అర్పించాలి. ఇక్కడ నున్న ఆహూతుల్లో అటువంటి దాతలున్నారు. వారిని వ్యక్తిగతముగానే నెరుగుదును. ఆశ్చర్యం కాదు. అర్పించండి, అర్పించండి అని కేవలము పలుకులు పలుకుతూ, స్వీకరించే చేయిచాపి నుంచోటంకాదు– ఆ విధంగా మీరు కర్మను ప్రోగుచేసుకుంటారు. ఈ ధర్మ సూక్ష్మాన్ని తెలుసుకొనకుండా జ్ఞాన సంపన్నులు కూడా ఈ ప్రాధమిక సూత్రాన్ని పాటించరు. ఈ మౌళిక సూత్రమును పాటించకపోతే అసలు ఏమియు జరుగదు. ఒక ప్రక్క కర్మ ప్రక్షాళన జరగటము, మరియొక ప్రక్క కర్మను ప్రోగు చేసుకోవటము జరుగుతుంది! ఇక గుణాత్మకంగా అది పెరిగిపోతుంది. అదంతా ఒక పెద్ద గుట్టలా ఉంటుంది. దానంతటిని మీకు ఒక జన్మలోనే యిస్తే మీరు 'తా' అంటారు. ఇదంతా ఒక కాలచక్రము తరువాత మరో కాలచక్రమున, ఒక

అవతారము తరువాత మరో అవతారమున కూడబెట్టిన కర్మనే, సంస్కృతమున 'సంచితకర్మ' అని పిలుస్తారు. 'సంచిత' అంటే 'సంచి నిండా' అని తెలుగులో అర్థము. అది కాదిక్కడ. అజ్ఞానమువలన అనేక జన్మలందు మీరు ప్రోగుచేసిన కర్మ అని. కాగా, మీరు ఈ జన్మలో మారిపోయినంతమాత్రాన్న, అది మాయము కాదు. ఒక్కసారి తరగిపోదు. దాన్ని అనుభవించవలసిందే. ప్రతిజన్మయందు ఆ ప్రోగులోనిదే మీకు కొంత ఈయబడుతుంది, దానినే 'ప్రారబ్ధకర్మ' అంటారు. 'సంచిత కర్మ' 'ప్రారబ్ద కర్మ' అని రెండు ఉన్నాయి. ఈ తరువాతది వర్తమాన కర్మ అనిపిలువబడుతుంది. ఈ జన్మకు కేటాయించబడినదని! మిగిలినది భవిష్య జన్మలకు సర్దుట జరుగును. పోతే, ఈ జన్మలోనే ఈ మొత్తాన్ని ఎలా ఎదుర్కొనాలో తెలిస్తే, అందులో భవిష్య జన్మలకు చెందే మరి కొంత కర్మను సృష్టించుకోకుండా యుంటే, అంటే చూడండి, మన యొక్క చేతలలో అహింసను పాటించకుండా ప్రవర్తిస్తే, కర్మను మళ్లీ ప్రోగు చేస్తున్నట్లే! మీకున్న నైపుణ్యము వలన కొన్ని సందర్భములను దాటవచ్చును. ప్రస్తుతానికది బాగానే యున్నా, భవిష్యత్తులోనికి అట్టి వాటిని మీరు తోడుకొని వెళ్లినట్లే– కొంతకాలము తరువాత అది కొంత అసౌకర్యమును సృష్టించును. నేను చాలా మార్లు ఆ మాటనే అంటుంటా వ్యాపారమనేది ఒక నైపుణ్యముతో కూడియున్న చోరత్వమని. అందులో బండమార్గా లున్నాయి. తెలివైన మార్గాలున్నాయి. బండ మార్గమంటే మాటకీ, ఒకరి జేబులోంచి పెన్నును లాగివేయటం, వాడే మన్నాఅంటే, చెంపఛెళ్లు మనిపించటం. హింసతో కూడియున్న, చోరత్వమది. తెలివైన దొంగతన మొకటున్నది. ఉదా॥కు ఇది చాలా అందముగా యున్నదే, ఎక్కడ కొన్నారు. నా కెక్కడ దొరుకుద్ది అంటాడు ప్రతిరోజూ ఈ పాచిపాట పాడ్డమే, ఆ వ్యక్తి వీడితో భరించలేనంతగా విశిగిపోతాడు. చివరకేమంటాడంటే, "ఒరే బాబా, ఇది తీసుకో" అని ఇటువంటిదే, మరో కథ ఉన్నది. సంతలో ఒకడు మేకను కొని తన భుజం మీద వేసుకొని పోతుంటాడు; ఇంతలో ఒక వ్యక్తి దగ్గరకు వచ్చి అంటాడు.

"ఎంత అందమైన కుక్క యిది!" ఆతడు ఆశ్చర్యపోతాడు. ఇది కుక్క కాదు

మేక అని అంటాడు. ఒక కిలోమీటరు దాటిన తరువాత మరియొకడు అడ్డుగా వచ్చి, అంటాడు "ఇది గొప్ప జాతి కుక్కండి! నాజుగ్గా ఉంది అయిబ్రీడు డాగండి!" అనుమానం తలెత్తింది. మేకను క్రింద పెట్టి దాన్ని దీక్షగా చూచి, మేకే అని భుజాన్న వేసుకొని మరో కిలోమీటరు నడిచేటప్పటికి, మరో పెద్ద మనిషి వచ్చి ఆ ముందోడిలాగే, అవే మాటలు అంటాడు.

అది మేక రూపములోనున్న కుక్కేనేమో అనుకొంటాడు ఈయన. నిజమే అనుకొని దాన్ని అక్కడ పడేసి వదుల్చుకుంటాడు. ఇది చాలా తెలివైన దొంగతనం! వ్యాపారం కూడ అంత తెలివిగాను చేసిన సంఘటన లున్నాయి. పైగా ఆధ్యాత్మిక వ్యాపారము కూడా యున్నది. అగి చాలా లాభసాటి వ్యాపారం ఇవాళ రేపున్నూ! విద్యారంగమున వ్యాపారము జరుగుతున్నది. ఆరోగ్యరంగమున వ్యాపారము జరుగుతున్నది. జగమంతా వ్యాపారమయింది! ఇదంతా నైపుణ్యముగా పావులు కదుపుటయే! ఇవాళ ఎంత నైపుణ్యమును మీరు ప్రదర్శిస్తారో రేపు అంత నైపుణ్యముతోను మీరు నడుపబడతారు. ఒకప్పుడు, కొన్ని దేశాలను జయించి, వాటిని కొల్లగొట్టినాయో, వాటి చుట్టుత కర్మపాశము ఏర్పడియే యున్నది. బలవంతమైన రాజ్యములు బలహీన రాజ్యములను ఓడించి వాటియొక్క ప్రకృతివనరులను ఎంతగా తరలించుకొని పోయినను, వాటిమెడచుట్టు అంత పెద్ద కర్మ చుట్టుకొనే యున్నది. మీరు తప్పించుకొనలేరు గాక తప్పించుకొనలేరు. ఏదీ ప్రకృతి కళ్లను కప్పలేదు. ఆ విధంగా ప్రోగు చేయబడిన కర్మనుండి కొంత ఇప్పుడు నడుస్తున్నది. దానిని జాగ్రత్తగా ఎదుర్కొవాలి. ఆ ప్రారబ్ధ కర్మను ఎలా ఎదుర్కోవాలి. దాన్ని స్వీకరించటమే! ఫిర్యాదులు చేయవద్దు. ఇంకొకరిమీద దాన్ని నెట్టటానికి ప్రయత్నించకు మనకు కలిగిన కష్టాలకు ఇతరుల్లో ఆ కారణం ఎందుకు వెతకాలి? కారణం ఇతరుల్లో లేదు. అది నీలోనే ఉన్నది. బయటి వారి మీద ఆ కారణాన్ని నెట్టేసి, అక్కడికి మనం, ఏదో పద్ధతి కలవారమని, చేతులు దులుపుకొని కూచుంటాము. అంచేత, అది సరికాదు. ఒకోసారి మీకు ఇబ్బందికరమైన సంఘటనలు వాటిల్లితే, వాటిని అంగీకరించండి. కొన్నిసార్లు,

చాలా అసౌకర్యమైన సన్నివేశములు మీరు ఎదుర్కొనవలసివస్తే, కిమ్ అనకుండా వాటిని పరిష్కరించండి. దూషించుకోవటం, దాన్ని గురించే అదే పనిగా సణగటం చేయరాదు. ఒక్కొక్కసారి అలా జరుగుతుందనుకోవాలి. దీనినే అంగీకార సూత్రము. ఆ పరిణామాన్ని అంగీకరిస్తూ పనిచేసుకొంటూపోతే, అదే సమసిపోతుంది. అంతేగాని ఆ నేరమును, నిందను అన్యులపైన మోపుట వలన, ఒక అదనపు చెడు పర్యావసానం సృష్టిస్తున్నారు. ఇటువంటి ఇంగిత జ్ఞానము లేకుండా ఏ గొప్పతనం, ప్రాశస్త్యము ఉందని పూజలు, హోమములు, అభిషేకములు మొదలగునవి చేయాలి. దైవమును గూర్చే తలపోస్తూ అలా చేయటమనేది గజస్నానంవంటిది. ఏనుగు నీటిలోకి దిగుతుంది, ఎందుకని, తనపైన పేరుకొని యున్న దుమ్ముదూసర  చికాకు కలిగిస్తుంది కనుక. అంచేత ఒక సరస్సులో దిగి తన్నుతాను చాలా శుభ్రము గావించుకొంటుంది, బయటకు వస్తుంది, కాని, మరల నేలపై దొర్లుతుంది. దొర్లటం వలన మట్టిని మరల పూసుకుంటుంది– అది గజ స్నానం అంటే! స్నానం చేయటం వలన ఏమి లాభము? ఆ విధంగా ఒక ప్రక్క మనం, క్షాళణ కావటానికి ప్రయత్నం చేస్తాము, రెండవ ప్రక్క మాస్టరుగారే ప్రక్షాళన చేస్తుంటారు, మన గురించి కృషి చేస్తారు; ఇంకో ఫక్కీలో మనం అదనంగా మరికొంత జమకడతాము. ఇదంత మన ఇళ్లల్లో పని మనుషులచేత అంట్లు త్రోమించే పద్ధతిలా కనిపిస్తుంది– మొదట చాలా గిన్నెలు, ప్లేట్లు, గ్లాసులు మొదలగునవి మీరు వేస్తారు. ఆమెఓ అవన్నీ ఆ రోజంతటికి సరిపోవునులే అనుకుంటుంది. ఆమె వాటిని శుభ్రపరుస్తుంటే, క్రొత్తగా మరి కొంత పాచి సామాను ఉట్టిపడుతుంది. ఆమె వెళ్ళిపోయే ముందు కూడ మరో పాత్ర పడుతుంది తోమమని అవునా కాదా? మరి ఆ విధంగా క్రొత్త కర్మను జమ చేస్తుంటాము. కర్మ సిద్ధాంతము తెలియదు. ఏమిటా తెలివి? తన్ను తాను నాశనము చేసే తెలివి? తన్ను తాను భంగపరచుకొనే తెలివి– మనం చాలా జాగ్రత్త పడాలి. అది ఇలా జరుగుతుంది. భూతకర్మ వర్తమానములో పనిచేయును– మీ గతమే మిమ్ములను పలుకరిస్తుంది, అది మీగతమే, మరొకరిదికాదు– ఉదా॥కు మీరు గడచిన రెండు మూడు రోజుల్లోను

సరిగ్గా భోంచేయ లేదనుకొండి, ఆ ఫలితము కూడా, మీ కూడా పడి మీరు బృంద జీవితము గడుపుతున్నారనుకొండి, అప్పుడంటుందది- ఇదిగో చూడు, తలనొప్పి, ఉదర బాధలు, జ్వరమో, రొష్టో కలుగుతుంది. మీ ఆహార పానీయ అలవాట్లు పట్ల తగు శ్రద్ధ వహించ లెదన్నమాట. అంచేత అలా జరుగుతుంది. ఎవరైనా సరే, ఈ సూత్రము విషయమున మినహాయింపులుండవు. అలా జరిగితే దాన్ని స్వీకరించటమే, అంతేగాని ఆగస్టు 4న నాకు జ్వరము వచ్చిందన వచ్చు. 4 ఆగష్టున వస్తుంది, ఎందుకో తెలుసా, నీ అలవాట్లను సక్రమముగా పాటించాలి సుమా; అని హెచ్చరించటానికి! సుస్తీ ఎందుకు చేస్తుంది- అది ఒక సూచన, గతానిది, నీ అజ్ఞాన పలము అది. రెండవది, అది ఒక శుభ్ర పరచు విధానము డబ్బు విషయమున గాని కుటుంబ విషయమున గాని ఈ సూత్రమే వర్తిస్తుంది. ప్రతివారు ఒక చక్కని కుటుంబమును నిర్మించుకోవాలనే ఆసిస్తారు, కాని అది మరో విధముగా పరిణమిస్తుంది. దాన్ని కర్మఫలంగా స్వీకరించు. ఇదే కర్మ సిద్ధాంతము- నీకు ఏదైతే సమకూడుతుందో దాన్ని స్వీకరించటం తప్పదు, అది ఆహ్లాదకరమైనది కాకపోయినా, అసౌకర్యముగా తోచినా, నీకు నష్టము కలిగించేదైనా, అంగీకరించవలసిందే. ఇంకా, నిష్కారణంగా కొన్ని సమయాల్లో మీరు నిందల పాలవుతారు. సరే మీద వేసుకోవటమే- ఇదే కర్మ విముక్తికి మార్గము. మీరు చదువుకునే విద్యార్థి వంటివారు మాత్రమే. అందుకీ మాస్టారు ఏమంటారంటే, ఎప్పుడైతే వేరొకరితో చర్చింటేటపుడు కూడా నన్నే ఆయనలో దర్శించు అది నేనే! ఆతనిలో నుంటూ నీకు వ్యతిరేకంగానే పనిచేస్తున్నాను. నీ కర్మ నుండి విముక్తిని కలిగించటానికే" అన్నింట ఆ మాస్టరును దర్శించగలగటం, ఈ విధంగా ఎంతో సహాయాన్ని పొందటానికి ఒక మార్గం. చేతనతో సంపర్కము నెరపుటకు కూడా మంచి ఉపాయమే. అంతా దైవమయమే గదా! నాకు ఎంత సహాయము అందాలో అంత సాయాన్ని అందించారు, నాకే కాదు ప్రతి ఒక్కరికి ఎక్కువ తక్కువ కాకుండా, ఎంత చెందాలో అంత సహాయము అందుతుంది. దాన్ని స్వీకరించండి. చక్కని సూత్రము గదా! దానికి విఘాతము కలిగించకండి.

మాస్టరు జ్వాల్‌కూల్ గారి ప్రియ శిష్యునికి సంబంధించిన వృత్తాంతాన్ని చెబుతాను. జర్మానీలో ముప్పది సంవత్సరములు సేవ చేసారు, బోధించారు, చికిత్స చేసారు హిట్లరుకు కూడా ఆయన చికిత్స చేసారు. ఆయన చాలా ప్రఖ్యాత పురుషుడే. ఆయన 70వ సంవత్సరములో ఆయనకు ఒక సంఘటన జరిగింది. ఆయన కటి దిగువ భాగమంతయు పక్షవాతము వలన చచ్చుపడిపోయింది. కదలలేడు, మంచాన్నపడి వుండవలసిందే, ఆయన అహం పూర్తిగా దెబ్బతిన్నది. "నేను మాస్టరుగార్ని ముప్పై సంవత్సరములు సేవించాను. అందుకు వారిచ్చిన బహుమానము ఇది" ఇదీ సమస్య! ఎవ్వరు తన దగ్గరకు వచ్చిన, తన గురువుగారిది నిర్లక్ష్యం అని, పదే పదే తానే విమర్శిస్తాడు. తన గురువుగారు ఎంతో కఠినాత్ముడని, ఆయన గ్రంథములో చెప్పినదొకటి, జరుగుచున్న దొకటి, ఆయన ప్రధాన కర్తవ్యము కూడా అదేనంటూ విమర్శిస్తాడు. ఒకనాడు అశరీర వాణి, నాకు వినిపించింది! "వెళ్లు,ఆయనను ఒకసారి కలిసిరా" అని.

నేను వెళ్లి కలిసాను. ఆయన ఎందుకని అడిగారు. "మీరు కూడా గురుపరంపర సేవలోనే యున్నారు గదా" మాస్టరుగారు ఈ దుర్గతి నా కెందు కిచ్చారు. ఆయన దాన్ని వారించలేకపోయారా?" అన్నాడాతను.

"మరి నీవెందుకు వచ్చావు. మాస్టరుగారికి ఏదైనా విషయం చెప్పాలా?" అని అన్నాడాయన. నేనన్నాను, "అవును మాస్టరుగారి నుండి సమాచారము అందింది"

"ఏమిటది?"

"మీ ప్రశ్న ఏమిటో మరోసారి చెప్పండి" నేనన్నాను. ఈ దుర్గతి నాకు పట్టింది. ముప్పై సంవత్సరములు ఎటువంటి స్వార్థము లేకుండా సేవ చేసాను. అతను అన్నాడు. నేనడిగాను మళ్లీ మాస్టరుగారు పంపిన సందేశమును తెలుసుకుందామనుకుంటున్నారా?

ఆయన అన్నాడు "ఔను! దాన్ని గురించే ఎదురు చూస్తున్నాను"

మాస్టరుగారన్నారు ఎందుకు జవాబు రాకూడదు

మీ దగ్గర జవాబున్నదా?

"నీ ప్రత్యేకత ఏమిటి? నీ గొప్ప తనమేమిటి?"

నీవు సోక్రటిస్ కంటే గొప్పవాడవా? జీసస్ క్రైయిష్టు కంటే గొప్పవాడవా? అనేక రకాల భంగపాట్లు పడిన దైవము యొక్క బిడ్డల కంటే నీవు అతీతుడవా? నీవు మాస్టర్ను తూలనాడుతూ చాలా దుష్కర్మను సృష్టిస్తున్నావు. అలా చేయవద్దు. ఇది ఆయన వచ్చి నీకు చెబుతానను కొన్న సందేశం." నేను ఆయనకు చాలామంది శిష్యుల గాథలు, వారు ఏ విధంగా బాధలు పడి ఎలా అనుభవించారో చెప్పాను. మరి ఏ శిష్యుని యొక్క జీవితము గులాబీలు చల్లిన పూలబాటో, ఏది కాదో అని. మీ అహంకారము వల్లనే మీకు సమస్య ఎదురౌతున్నది. మాస్టరుగారికి మీరు ప్రత్యేకమైన శిష్యులని భ్రమ పడుతున్నారు అందువలన కర్మ ఇంకా ప్రోగుపడుచున్నది- వచ్చినదాన్ని స్వీకరించండి. దాన్ని స్వీకరించుట వలన మీరు ప్రశాంతముగా నిష్క్రమిస్తారు. దానిని స్వీకరించక పోవుట చేత మరణ రోదనకు గురి కాగలరు. అదిపరమ చేదు, అయినా నిజము. మరో ఐదు నిమిషముల తరువాత ఆయన కన్నీటి భాష్పములు రాలినాయి. అప్పుడన్నాడు.

"ఔను ఎంత అజ్ఞానము! అర్థమైంది. ఎంత అజ్ఞానమువలన బాధపడుచున్నాను." అని

ఆయన తన ఆ స్థితిని స్వీకరించాడు. రెండు మాసముల తరువాత ప్రశాంతముగా దేహము చాలించాడు. ఆమోదించటమే! మనకు రావలసింది మాత్రమే వస్తుంది. కానిది రాదు. కారణాలను ఇతరులలో ఎంచకు. ఇదే న్యాయ సూత్రము.

బుద్ధుడు కూడ ఈ సూత్రాన్ని ఆమోదించాడు. ఈ మధ్య భాగవతం

గురించి వివరిస్తూ ఈ విషయాన్ని ప్రస్తావించాను. బుద్ధునకు జ్ఞానోదయం జరిగిన పిమ్మట కూడా కొంత ప్రారబ్ధ కర్మ మిగిలిపోయింది. ఒకాయనకు జ్ఞానోదయం కలగగా, ఆయన ప్రారబ్ధ కర్మ క్షాళన జరిగిపోయిందనుకోకండి. మిగిలి ఉంటుంది. చిరునగవుతో దాన్ని అనుభవించాలి. బుద్ధుడు వెనుకకు వచ్చిన తరువాత దైవముపట్ల క్రొత్త పోకడను ప్రదర్శించాడు. అది అంతవరకూ పాటిస్తున్నా కృతకమైన పద్ధతులకు భిన్నమైనది. దైవాన్ని సాక్షాత్కారించుకొనుటకు మార్గములు వికృతము కాగా, అప్పుడు మాత్రమే వినూత్న మార్గమొకటి వెలుగులోనికి వచ్చును. అందుకని బుద్ధుడు ప్రవేశించి నప్పటికీ, జీసస్ తరువాత కాలములో వచ్చినట్లే ఆయన బోధలకు ఎంతో వ్యతిరేకత వచ్చింది. రకాల మనుష్యులు రకరకాలుగా వాదించారు. ఆయన వినే వారే తప్ప ఖండించే వారు కాదు. ఆయనకు తెలుసు. చిరునవ్వుతో, ఎంతసేపు వాదనలు చెలరేగునో, అంతసేపూ ఓపిగ్గా వినేవారు. వినటమే! కొంత సమయము వాదనలు సాగిన తరువాత, వారి ప్రధాన శిష్యుడు అడిగాడు. అంతా వచ్చేసింది. తమ ప్రారబ్ధ కర్మ నుండి తమరు విముక్తులైనట్లు చెప్పవచ్చునా? లేదు, కొంత మిగిలి యున్నదని బుద్ధుడు అన్నాడు. ఒకరోజున వారు వారణాసి చుట్టూ పర్యటించు చుండగా, ఒక వేద పండితుడు దగ్గరకు వచ్చి బుద్ధుని ముఖము మీదనే,రెండు గంటల పర్యంతం అతి పరుషంగా విమర్శించాడు. బుద్ధుణ్ణి ముక్కలు చెక్కలుగా ఖండించాలన్నంత తీవ్రతతో మాట్లాడేడు. బుద్ధుడు చిరునగవుతో ప్రశాంతముగా విన్నాడు. లోపల వాయు వున్నంత వరకు పరుష వాక్కులు వెలువడినాయి, అయిపోగానే చప్పబడిపోతుంది గదా! కేవలము ఒక చిరునవ్వుతో అదంతా కొట్టుకు పోతుంది. వేదపండితుడు చివరకు బుద్ధుని వంక చూస్తూ ఉండి పొయ్యారు. బుద్ధుడు ధన్యవాదములు పలికాడు. మీరైతే చెప్పగలరా? బుద్ధుని పద్ధతిలోనే ప్రణామములు ఆచారించుట జరిగినది. శిష్యుడు తరువాత గురువుగారి నడిగాడు. “ఏమిటిది? మీరు ధన్యావాదములు పలికి దాన్ని ఆపు చేసారేమిటి?” అది ఎలా ఉందంటే ఐస్ క్రీమ్ మీద చెర్రీ పండులా ఉంది! బుద్ధుడన్నాడు గదా ఔను నేను

ఆయనకు ధన్యావాదములు తెలుపుకోవాలి. ప్రారబ్ధ కర్మకు సంబంధించిన చివరి తునకను కూడా ఆయన తుడిచి వేసాడు. ఆయన నా ప్రారబ్ధానికి ప్రతినిధి. కర్మక్షాళన జరిగిపోయింది. అంచేత కృతజ్ఞతలు చెప్పవలసి వచ్చింది."

కర్మ పార్శ్వము లివే!

దిన దినము మీరు ఎదుర్కొనే సంఘటనలు వానికి మీరు ప్రతిస్పందించే విధానము వలన ఫలితాన్ని తటస్థము చేయుట గాని లేక మరి కొంత కర్మను భవిష్య కర్మకు చేర్చుటగాని జరుగుతుంది. దానినే క్రియ మాన కర్మ అంటారు. సాధారణంగా ఈ పదాన్ని వినము. అది సంఘనటలు ప్రాతిపదికగా ఉత్పన్న మయ్యే, ఫలితము ఆయా సంఘటనలకు మీరు ప్రతిస్పందించే తీరుననుసరించి అది మీ యొక్క కర్మను, అనగా గతానికి చెందిన దాన్ని తటస్థము చేయునా లేక భవిష్యత్తునకు కొంత ప్రరిమాణమును కర్మగా పంపించునా, అనే వివరణను బుద్ధునంతటి వ్యక్తిత్వము కలవారు మాత్రమే విడమరచి చెప్పగలరు– అట్టివారే, ధన్యావాదములు తగు విధముగా చెప్పగలరు. జనం మిమ్మును విమర్శించేటపుడు, మీరు చేయవలసిన దంతా, మాట్లాడకుండా ఉండుటయే దైవాన్ని తలచుకొంటూ యుండు. జవాబు చెప్పవద్దు. వాదోపవాదములకు దిగవద్దు.మీరు తప్పు చేయునపుడు సంజాయిషీ యివ్వటానికి ప్రయత్నించవద్దు, అదేమాట మోరియా చెబుతారు. 'ఇన్ గ్రేట్సు పట్ల కృతజ్ఞత కలిగి ఉండండి' 'ఇన్‌గ్రేట్సు' అంటే మీ ద్వారా గొప్ప సహాయమును పొంది మిమ్ములను మరచిన వారు సాధారణంగా జనం మీ సహాయ సహకారాన్ని పొందినా, మాటమాటకి నమస్కారము పెట్టరు. మీరు ఉడికిపోతారు గదా! వారికి అవసరమున్నంతవరకు మిమ్మల్ని వాడుకుంటారు, అటు పిమ్మట మీ గురించి కనీసము తలంచను గూడా తలంచరు. కనీసము 'హల్లో' అని పలుకరించరు. ఇక గౌరవించుట మాట చెప్పనక్కరల్లేదు. రక్తం ఉడుకుతుంది. ఆఁహా! చూడు వాడికి నేనెంతో సహాయము చేసాను, ఈమె కెంతో చేసాను వాళ్లు మహాకష్టాల్లో నలిగిపోతుంటేను, మరి ఈ వేళ వాళ్ళకా గుర్తింపుగాని జ్ఞాపకం గాని లేదు. మాస్టరు మోరియా సలహా మేరకు అటువంటివారి

పట్ల మనం కృతజ్ఞులమై ఉండాలి. ఎందుకంటే అక్కడితో మన ఋణం తీరిపోయింది, అన్నారు. మీ చుట్టూ 'ఇన్ గ్రీట్సు' ఉంటే మీ కర్మను మీరు ఛేదిస్తున్నట్లు భావించాలన్నారు. అందుకనే 'ఇన్ గ్రీట్సు పట్ల కృతజ్ఞతతో నుండాలి' అని చెప్పవలసివచ్చింది. అందుకనే 'బుక్ మార్క్స్ అంటూంటాను. అదే కర్మ, శిష్యరికం అంటే అలానే ఉంది. మీరు అన్న ఒకమాటకి నేను పది మాటలు మీగురించి అనటం కాదు. మీరు ఒకసారి కాదు పదిసార్లు అరుస్తారు. అనుకొండి, కర్మయొక్క వైశాల్యతను అంచనావేయలి ప్రకృతి కళ్లు కప్పి దేనిని దాయలేము. అంతా గుప్తముగా రికార్డు చేయబడుతుంది, తగు సమయమున అది బయట పడుతుంది. అందుకనే మాస్టరుగారు అన్నారు, నీవు ఇతరులతో సంభాషించేటపుడు, అవతలి వారిలో నన్ను దర్శించు. అందువలన మీ కర్మ పెరగదు. నన్ను వారిలో దర్శించుట ద్వారా, మీరు నాతో సంబంధము పెట్టుకొన్నట్లే! లౌకిక వ్యవహారమున మునిగి యున్నప్పటికిన్నీ! దానికి ద్వంద ప్రయోజనములు కలవు. ఒకానొక సన్నివేశమున మాస్టరు ఏంచేసారో చెబుతాను మీ కందరికీ తెలిసినదే అది. ఇక్కడ అది సరిపోతుంది. ఒకసారి ఆయన శిష్య డొకరు ఆయన దగ్గరకు వచ్చాడు, వచ్చి ఏమన్నాడంటే, "నేను ప్రార్థనకు కూర్చోగానే, నాకు ఎవరైతే ఎక్కువ సమస్యలు తెచ్చి పెట్టారో వారే గుర్తుకు వస్తారండి" మిమ్మల్ని స్మరించిన మరుక్షణమే వీళ్లందరూ ఒకసారి కనిపిస్తారండి. వాడు నన్ను చిన్న చూపు చూస్తాడండి. వీడు నన్ను కించపరిచాడండి. అల్లవాడు నా డబ్బులాగేసారండి. వాడు నా అప్పు తీర్చలేదండి. వాడు నన్ను పెళ్లికి పిలవ లేదండి..." అలా కొంతమందిని చిత్రించి వారి ముందు పెట్టాడు. మనం కూడ తీరిగ్గా ఉన్నపుడు అలాగే ఆలోచిస్తాము. తరువాత అన్నాడు అంచేత మాస్టారు మీరునాకు సాయంచేయాలండి. వాళ్లంతా నా శత్రువులే, వాళ్లే నా మనసులోకి వస్తారు" అన్నాడా శిష్యుడు. మరి మాస్టరుగారె మన్నారంటే, వీళ్లందరి ఫోటోలు సంపాదించిరా శిష్యుడే మనుకున్నాడు, గురువుగారు వీళ్లందరి మీద ఏదో మేజిక్ ప్రయోగించి త్రోవలో పెడతారులే, వాళ్లు తనతో బాగా ఉ ంటారు అని భావించాడు. అంచేత తనకు పడని వారందరి దగ్గరకు పోయి వాళ్ల

ఫోటోలు సంపాదించాడు. ఏమి ఉద్యోగం! అయితే ఆ రోజుల్లో ఈ రోజుల్లో లాగ ఫోటోలు దొరికేవి కావు. ఒకర్ని ఫోటో అడిగితే మరొకడు నాదీ యిస్తానులే అని పోటి పడి నాలుగు రోజులు తరువాత రా అని అన్నవారు కొందరు. స్టూడియోలకు వెళ్లి చిరునవ్వుతో యుండే ఫోటోలు ఇచ్చారు. ఈయన అలాంటివి చూసి ఇంకా ఉడికిపోతాడు. మీరిష్టము లేని వ్యక్తి చిరునవ్వుతో యుంటే, మీకు మరీ చిరాకు కలుగుతుంది గదా! ఏదైతేనేమి, ఆ విద్యార్థికి అందరి ఫోటోలు సంపాదించాటానికి రెండు మాసములు పట్టింది. గంతులు వేసుకొంటూ మాస్టరు గారిదగ్గరకు తెచ్చాడు. "మాస్టరుగారు ఇవిగో ఫోటోలు" అన్నాడు. అవి నా గురించి కాదయ్యా, నీ గురించే అన్నాడు. నా ఫోటో మీ ఇంట్లో ఉన్నదా? ఉన్నది అన్నాడు. అయితే దానితో పాటు వీటిని పటము కట్టించి, వాటినినేనుగా చూడు, ఆ విద్యార్థి నిశ్చేష్టుడైనాడు. కర్మ ప్రక్షాళన అంటే ఆ విధంగా జరుగాలి.

నీకు పడని వ్యక్తుల యొక్క పెద్ద చిట్టా నీ దగ్గర యున్నది గదా! అంటే నీ వెనుక చాలా కర్మ నిలచి యున్నది. మనల్ని ఇష్టపడని వారున్నారంటే అది వారి సమస్య; మనమే వారిని నచ్చనిచో అది మన సమస్య. అది కూడా కర్మ సంబంధమే. అంతమందితో పడక పోవుట, వైషమ్యము ఉండుటవలన ఒక భిన్న వాతావరణము సృష్టిస్తున్నావన్నమాట- తత్ఫలితమే కర్మ. వైషమ్యము దేనికి? అంతమందితో సహృదయత లేకపోతే పోనీగాని, ఉన్నదాన్ని తటస్థము చెయ్యి. అయినా ఎందుకు పొసగక పోవాలి? అది కర్మను వృద్ధి చేయును. అందుచేతనే మాస్టరుగారు, రెండవ సూచన నిచ్చారు. మీ ప్రేయరు జరిగిన తరువాత రోజంతా అందరితోనూ మాస్టరుగారినే దర్శించండి. అక్కడ ఉన్నదంతా మాస్టరు చైతన్యమే నేను నిన్న సాయంత్రము, ఈ రోజు ఉదయము వివరించినట్లు ప్రతి ఒక్కరిలోనూ ఉన్నది ఈశ్వరుడే. ఆవలి వ్యక్తియొక్క ప్రవర్తన ఎలాగైతే, అలా ఉండనివ్వండి గాని, ముందుగానే మీరు ఆ ఈశ్వరునితో సంబంధము పెట్టుకొండి.

నాలోన గల వెలుగు నా పరిసరముల
వారి రూపమున గన్పట్టు గాక!

తరువాత, మీరు అతనితో కల్పించుకొన్న ఈశ్వర సంబంధ బలమువలన, తటస్థ విధాన పద్ధతి నుపయోగించి ఎదుటి వ్యక్తితో చుట్టరికము కలుపవలెను. అంతేగాని, ముందే అతన్ని గురించి ఏర్పడిన, ఒక నిరాధార భావన నిజమని నమ్మ రాదు. అలాకాకపోతే క్రియ ముందుకు సాగదు. తటస్థీకరణ మను ఈ పద్ధతి ఒకటి యున్నది. మీరు సహకరిస్తే అది త్వరిత గతిని పూర్తి అగును. మీరు ఆ చక్కని విధానమును కొనసాగిస్తూ, ఆ వైభవమును కొనసాగిస్తే మాస్టరుగారే క్రియనంతను, ఫలవంతము చేయుదురు. ఒక విశేషమైన ఉ పకరణమును మీకిచ్చినా, దాన్ని నిలుపుకొనలేకపోతే, అదిపోతుంది. అందుచేతనే, ముందే ఈ భౌతిక తలముననే, కర్మ ప్రక్షాళన జరగాలని ఆయన పథకం వేస్తారు. కాకపోతే ప్రాణమయ, మనోమయ భూమికలలో దాన్ని శుభ్రపరచటం దుస్సాధ్యమౌతుంది. మంచిచెడులు గురించి, ఒక తప్పు ఒక ఒప్పు గురించి కరడు గట్టిన భావాలు ఏర్పారుచు కొంటాము. వాటిని ఆధారముగా చేసుకొనే ఇష్టాయిష్టాలను భిన్నభిన్నముగా అలవరచుకొంటాము. మీరు అది ఒక సమన్వయము అంటారు. పూర్ణము నుంచి కొంత భాగాన్ని ప్రక్కకు తీసివేస్తే అది పూర్ణమా? సమస్వయమంటే అంతటిని కలిపి ఉంచటమే. అంతేగాని ఒకర్ని ప్రక్కకు తప్పించటం కాదు. మాటకీ ఒకాయన ప్రతిరోజు బృంద జీవితమున పాలుపంచుకోవటానికి వస్తున్నా డనుకొందాము- కానీ ఏదో గందరగోళము సృష్టిస్తాడనుకొండి. మీరు ఏం చేస్తారు. బయటకు నెట్టేస్తారా? చెయ్యలేరు. ఆతడు మాస్టరుగారి సంకల్పము మేరకే అక్కడకు వచ్చాడు. కొంత నీ కర్మను తుడిచి పెట్టడానికే అక్కడకు వచ్చాడు. మీరు ఆతను చేసే గందరగోళము వలన చికాకు చెందితే, మరల మీరు కర్మను సృష్టించు కొంటున్నారన్న మాట. ఇటువంటి సంఘటనలు ఎప్పటి కప్పుడు కొన్ని బృందములలో జరుగుచున్నవి. వారు మాస్టరుగారిచే పంపబడిన ప్రత్యేక దూతలు. ఆ విధంగా నేను భావిస్తాను. ఇటువంటి వారిపట్ల మీరు ప్రత్యేక శ్రద్ధ వహించాలి. వాళ్లు మీ కర్మకు సంబంధించి వస్తారు గాని, వాళ్ల కర్మవల్ల మాత్రము కాదు. ఈ రకమైన అవగాహన మీకు ఉ న్నపుడు, ఈ వివరణ మీకు ముఖ్యము. అదేదో మోసపూరితంగా చేసేసి తృప్తి

చెందటం కాదు. అది మన కర్మ ఫలం.

మనతో పేరుకు పోయి ఉన్న వెనుకటి సంచిత కర్మ ఉంది గదా! ఏ కర్మ ఫలాన్ని ప్రస్తుత జన్మలో అనుభవిస్తున్నామో అది ప్రారబ్ధ కర్మ అదిగాక దిన దిన ఫలితము ఒకటి మనకు వస్తుంది, దీనినే క్రియమాన కర్మ అంటారు. ఇది గత కర్మను తటస్థ పరచటంగాని, లేక భవిష్యత్తుకొరకే అన్నట్లు నూతన కర్మను ప్రోగు చేస్తుంది.

మన దినచర్యలో కలిగే రకరకాల సన్నివేశములకు, ఏ విధంగా మీరు స్పందించాలో నేర్చుకొని ఆ మాదిరిగానే గడుపితే పర్యావసానముల ప్రత్యేక తరహాకు చెందకపోతే, మీ గత కర్మ తటస్థమౌతుంది, దాన్ని వదిలించుకొన వచ్చును. అలా జరుగుతుంది! తెలిసి కూడా మరల అదే విధంగా ప్రవర్తిస్తే, ఈ బంధి ఖానాయే మళ్లీ గతి. ఒక ఖైదీ ప్రవర్తన, పరివర్తన పూర్వకముగా నున్నచో జైలు శిక్ష తగ్గించబడుతుంది. అవునా కాదా? తన స్వభావమే పరివర్తన చెందితే, ఆత్మకు కారాగార వాసము ఇక నెందుకు. ప్రకృతి యొక్క సహజ ధర్మాలనే మన ప్రభుత్వం కూడా అనుసరిస్తుంది. కొన్ని సమయాల్లో, కర్మ ఫలితంగా అలవడిన వింత ప్రవర్తన మనకు, మన మాస్టరుకు మధ్య అడ్డుగా నిలుస్తుంది. అందుకనే మాస్టరుగారికి ఇంకా యింకా మీరు మిమ్మల్ని అర్పించుకోవాలి, అందువలన ఆయన తన అనుగ్రహాన్ని అందిస్తారు. కాగా, మీరు చేయవలసిన సాధన మీరు శ్రద్ధగా చేయండి. అది ఒక సొరంగాన్ని రెండు ప్రక్కల నుండి తవ్వి, త్వరిగతిని పధకం పూర్తిచేసినట్లవుతుంది. కాక నీవు మరికొంచెం చొప్పున కర్మను కూడ వేస్తుంటే, నీకు శ్రద్ధ లేదని మాస్టరుగారు భావించ వలసి వస్తుంది. మొదట దివ్యకర్మ సిద్ధాంతాన్ని, తదుపరి వ్యక్తిగత కర్మ సిద్ధాంతాన్ని వివరిద్దామని, వ్యక్తి ఏ విధంగా తన స్వభావమును బట్టి, సృష్టిస్తాడనేది, పిదప మాస్టరుగారు, ఇక మీరు కర్మ నివారణ చేస్తారనే విషయాన్ని చెబుతామనుకొన్నాను. మాస్టరు ఒక పార్శ్వమున మెల్లమెల్లగా కర్మ నిర్మూలన ఆరంభిస్తారు. తరువాత ఆ రోజు కారోజు కొన్ని ఛాక్లేట్లను సయితము యిస్తుంటారు. పిల్లలు బాగా చదువుతుంటే, వారిని

ప్రోత్సహించాలన్నట్లు, ఒక బిస్కెట్టో లేక ఛాక్‌లెట్ పేకట్లో లేక ఆట వస్తువుతో ఎరగా యిస్తారు. మాస్టరుతో కూడా అదే విధంగ నడుస్తుంది మనపని. ప్రేయరు చేసేటపుడు మీకు చక్కని ఆలోచనలు తడుతుంటాయి వాటిని వెంటనే వ్రాసుకో అన్నారు. అది వారిమూడవ సూచన. ప్రేయరు ఒక అంశము కాగా, ఇతరుల్లో మాస్టరు గారిని దర్శించటం మరో అంశము అవుతుంది, ఇక ఎరుకతో, చురుకుగా వ్యక్తులకు స్పందించుట నేది ఆయన రెండవ సూచనగా మనకు ఈయబడినది. ప్రేయరులో మీరు గ్రహించిన గొప్ప గొప్ప ఆలోచనలను, సాత్మికాలోచనలను, కొన్ని సూచనలను, మీరు గుర్తుంచు కోవాలనే విషయము మూడవ సూచనగా చెప్పకొన్నాం. అవి సూచనలే అయితే వాటిని మీరు పాటించటానికే ప్రయత్నించాలి, అటువంటి వాటిని ఉపేక్షించ కూడదు. మీరు వాటిని పరిగణనలోనికి తీసుకొనకపోతే, మీకు శ్రద్ధ లేదని, శ్రద్ధాసక్తులు లేని విద్యార్థిగా చూడాల్సి వస్తుంది. ఆధ్యాత్మిక రంగమున 'శ్రద్ధ' అనే పదాన్ని వాడటం అనాలోచితమే. నీకు వ్యక్తిగతముగా గురు ముఖత బోధలు అందుకోవాలనే ప్రగాఢ సంకల్పమే యున్నచో, మీ ప్రస్తుత సమస్యలకు కొన్ని కొన్ని చిట్కాలు తెలుసుకోవాలను కున్నచో, చాలా విధాలుగా అని అందుతాయి. ఎందువల్లననగా మాస్టరుగారు మొత్తము మీ జన్మనే నడిపిస్తారు కాబట్టి. జన్మ ఒక సమన్వయము, కనుక దాన్ని భౌతికమని, ఆధ్యాత్మికమని వేరు వేరుగా ఆయన చూడరు. ఆయన మీరు గావించే పురుష ప్రయత్నములు పట్ల మరియు మీ ఆధ్యాత్మిక జీవితము యొక్క ప్రగతి పట్ల బాధ్యత వహిస్తారు, ఈ రెండు విభాగాల్లోను మీరు సఫలీకృతులు కావాలని ఆశిస్తారు. ఇదంతా ఆ విధంగా జరుగుతుంది.

ఈ కర్మ సిద్ధాంతమును మాస్టరు సి.వి.వి.గారు ఆదరిస్తారు కనుక 'నేను అదివేగముగా మీ కర్మను తటస్థీకరిస్తాను అని అన్నారు. తొలుత ఆ కర్మని ప్రేరేపిస్తారు, చేసి త్వరగానే దాన్ని ప్రక్షాళన చేస్తారు. ఆ సమస్య ఎంత జటిలమైనదే ఐనను, మిమ్మునుఆ వలయుమున చిక్కుకో నివ్వరు. నిదానముగా నైనాసరే విముక్తులను చేస్తారు. అదీ చిత్రము కర్మ నిర్మూలనము చేయటానికి ఆయన

దగ్గర రకరకాల మార్గాలున్నాయి. అదో పెద్ద శీర్షిక ఔతుంది. మాటకు, ఒకాయన ఒక ప్రమాదకరమైన వ్యాధి వలన మరణించ నున్నడనుకొండి! దాన్ని ఒక సామూహిక విపత్తుగా మలచి గద్దెక్కిస్తారు. ఆ వ్యాధి ఒక 500 మందికి పంచుతారు. ప్రతివారికి అందులో కొంత వంతు ఉంటుంది. అయితే, దాని ప్రభావం మాత్రం అంతగా ఉండదు. దాన్ని తుడిచేస్తారు. అదే మోస్తరుగా బృంద చైతన్యమున్నది. ఆయన అనుయాయుల గుంపుకు దాన్ని వితరణ చేస్తారు. అందులోనూ, ఎవరైతే అంగీకరిస్తారో వాళ్లకే! దాన్ని తటస్థము కూడా గావిస్తారు. చిన్న బృందమే అయితే అందరికీ పంచుతారు. ఇక్కడ మనం 500 మంది మరో ఉ॥ ఒకాయన పది వేలు పంచాలను కొంటున్నారు. ఈ 500 మందికి పంచితే మనిషి ఒక్కంటికి 200/- రూపాయలు వస్తుంది. ఎక్కువ ఏమీ కాదు. ప్రతివారికీ ఈయవచ్చును. అలాగే ఆరోగ్యాన్ని పంచటం, ధనాన్ని పంచటం, చేస్తూ,పంచటం ద్వారా కర్మను శుభ్రపరుస్తారు, తటస్థపరుస్తారు. మానసిక భూమిక నుండీ కూడా దాని ప్రభావాన్ని నిర్మూలిస్తారు. అనేకసార్లు స్వప్నముల ద్వారాను, ఆలోచనలద్వారాను, కర్మను క్షాళన చేస్తారు. ఇక అది భౌతికమున ఆవిర్భవించటాన్ని అరికడతాడు. మాస్టరుగారు కర్మను శుభ్రము చేయు పద్ధతులలో, ఇది ఒకటి. ‘‘మూలాధారమున కుండలినిని, బంధించే ద్రవ్యమును తొలగిస్తాను. సహస్రారమును చేరవలసిన మీ ఎరుక ద్రవ్యముచేతనే అడ్డగింప బడుచున్నది. అది నిటారుగా పోనీయదు. నేను దానిని తొలగిస్తాను– ఆ ‘కుండలిని కలి’ అన్నారు. త్రవ్వి లోతులకు పోయి ఆ ద్రవ్యమును బయటకు తీయగల పనిమంతుడాయన, తదుపరి శుభ్రము చేయగల శక్తిమంతుడు. ఈ నూతన యోగమునకు సంబంధించిన గ్రంథములు కలవు. వాటిలో ఆయన ఏ విధముగా త్రవ్వేది చెప్పబడింది. ‘‘భృక్తరహిత తారక రాజయోగ’’మను చిన్ని పుస్తకము కలదు, మీరు పఠించవచ్చు. కర్మ సిద్ధాంతము మనకు తెలుసునని భావిస్తే, అందు ఇమిడి యున్న దేమనగా, సంచిత, ప్రారబ్ధ క్రియామాన మరియు ఆగామి కర్మల విషయములు ‘ఆగామి’ లనగామీరు భవిష్యత్తు కొరకై సృష్టించుకొన్న కర్మ,

ఈ నాలుగూ కర్మయొక్క పార్శ్వములు. తన్ను తాను సంస్కరించుకొని, స్వీకరించు స్వభావము కన్న అర్పించుకొను తత్త్వమును అలవాటు చేసుకొనుట ద్వారాను, ఋణములను శీఘ్రముగా తీర్చు మార్గమును అన్వేషించుట ద్వారాను- అంటే మిమ్మును మీరు బహుళార్థ సేవకై అర్పించుకొన్నవాడు, అనగా ఒకరిద్దరకు చేసే దానిని మీరు 500 మందికి చేస్తారు. ఎంతమేరకు విముక్తి జరిగిందో అర్పించటం ద్వారా చూడండి! నిర్బంధం వలన కలిగే అనుభవము కన్న స్వచ్ఛందంగా పొందే అనుభూతి గొప్పది. అందుచేతనే ముక్తికి మార్గము సేవయే!

ఆ చిన్న పుస్తకం చూడండి. అందులో 108 ప్రబోధము లున్నాయి. సేవయే ముక్తికి మార్గము; సేవించు, అర్పించు అర్పణ అనగా నీకున్న దాన్నంతటిని అర్పించటమని కాదు. శ్రమదానము చెయ్యవచ్చు. భావ సమైక్యతను సమర్థించ వచ్చును. జ్ఞాన యజ్ఞము మొదలగునవి ఈ యజ్ఞమును భగవద్గీతలో పేర్కొన్నారు- ద్రవ్యయజ్ఞము, మనోయజ్ఞము జ్ఞాన యజ్ఞము, ఇంద్రియ యజ్ఞము మొదలగునవి. నాలుగవ అధ్యాయనమున 12 యజ్ఞములు చెపపబడినవి. ఇవన్నీ సమర్పణలే. కర్మను శుభ్రపరచును. అప్పుడు మాత్రమే జ్ఞానోదయము జరుగును. ఇంటి శు భ్రము లేకపోతే జ్ఞానము జనించదు. ఇంటి నిండా సామానులుంటే, వెలుగు ప్రసరించదు కదా! మీరు దాన్ని ఎంతమేరకు ఖాళీ చేస్తే అంత మేరకు వెలుగులోనికి ప్రవేశించును. జ్ఞానము పంపిణి చేయబడుటకూడ పరిశుభ్రత పైననే ఆధారపడి యుండును. తొలుత అది జరిగితీరాలి. తరువాత జ్ఞాన కిరణ ప్రసరణ అని మీలో ప్రవేశిస్తాయి. అవి మీలోనికి దిగును. శీఘ్రగతిని ఏది ఏమిటి అను స్ఫురణ కలుగుతుంది.

రేపు కొనసాగిద్దాము. మార్గాన్ని అర్థము చేసుకుంటే ప్రయాణం చక్కగా నడుస్తుంది. అర్థం చేసుకొనకపోతే అగమ్యమే అంతా వంట ఎలా చేయాలో తెలియకపోతే వంట చేయుట ఏమిటి? చేసిన వంట మీకు గాని మరొకరికి గాని ఏమాత్రము రుచిగా యుండదు. అందుచేత పాకశాస్త్రము తెలియాలి. మాస్టరు

గారు తమ యోగసాధన గదిలో ఉంటారు. ఇది సరాసరి తమకు కలిగే జ్ఞానము యొక్క భాగమే. అంచేత, ముందుగా పద్ధతి తెలుసుకొని ఒక పని చేయాలి. లేకపోతే, మీరు తయారు చేసేది 'సూపు' కాక మరేదో వంటక మౌతుంది. దాన్ని నీవు త్రాగలేవు. ఇతరులూ త్రాగలేరు. అది మాస్టరు గారి దర్శనముకు ఒక పార్శ్వము.

రేపుకాక ఎల్లుటి, కొంత ప్రక్షాళన జరిగిందనే భావనతో ముందుకు వెళదాము. జ్ఞానోదయము ఎట్లా జరుగును. మీరు ఎట్లా బుద్ధి తలమునకు మార్గము వేయగలరు, అటు తరువాత మీరు అ బుద్ధి కక్ష్యలో ప్రవేశించుట, ముచ్చటిద్దాం. దానిని దాటిన తరువాత, ఒక పెద్ద అంగ వేయవలసి యుంటుంది. అది మీరు అను క్షణం మోసే 'నేను' అనే చేతన. అహంతను ఎక్కడో ఒకచోట విడచిపెట్టవలయును. ఒకసారి మనస్సు శుభ్రపడితే, అది తళతళ లాడే స్వచ్ఛమైన గాజువలే ఉంటుంది. ఒక చేయవలసిందంతా స్పష్టంగా గోచరిస్తుంది. మొదటిది మనస్సు రెండవది అహం. మనస్సుకు ఎందుకు ప్రాధాన్యత ఈయబడిందంటే, స్వభావమునకు ఆశ్రయ మిచ్చేది అవే కనుక ప్రవర్తన మచ్చులేనిదైనపుడు, మనస్సు పరమ స్వచ్ఛమైన మాధ్యమమును పోలియుండును. ముందు నిల్చొని దాని గుండా చూచినా పారదర్శకముగనే యుంటూ నడుమ ఒక గాజువంటి వస్తువున్నదనే ఎరుకనే కలుగనీయనంతటి స్వచ్ఛతను మనస్సు పొందును. మీరు వెళ్ళి మీ తలతో 'ఢీ' కొంటే తప్ప. గాజుయొక్క ఉనికిని తెలుసుకొనలేము. అందుకనే ఆ గాజుపై కొన్ని గుర్తులు వ్రాస్తారు. అయితే మన దేశములో అటువంటి గుర్తులు వ్రాయనవసరము లేదు, అటు వంటిగాజుపై ఎప్పుడూ ఏదో ధూళి మరకలు ఉండనే ఉంటాయి. కాని కొన్ని చక్కని ప్రదేశాలలో గాజును నిలబెట్టినచోట. చక్కగా వాని పరిశుభ్రతను అలాగే కొనసాగిస్తారు. అక్కడ గాజు ఉన్నదని కూడా మీరు కనీసము ఊహించలేరు. అటువంటి పారదర్శకత పొందిన మనస్సులవంటి మనస్సు మీకు ప్రాప్తమౌతుంది. పారదర్శకత కలిగిన మనస్సులే ఎదురుగ నున్న పదార్థ స్వరూపమును కనుగొనగలరు. శిష్యరికమే చాలా ఆసక్తికర విషయము.

దానినే వేయి విధములుగా చెప్పవచ్చును.

ఏది ఎలాగున్నా, మనం ఒక కార్యక్రమాన్ని పాటించాలి గదా! ఈ రాత్రిని కలుపుకొని అది నిర్ణయింపబడింది. నేనప్పుడే ఒక అరగంట కాలాన్ని హరించేసాను. ఎందుచేతనంటే, మీరు పరిపూర్ణ శ్రద్ధతో వింటున్నారు. అందులోనూ అది మన అందరికి సంబంధించినది, ప్రతి ఒక్కరికి సంబంధించినది. అవునా కాదా? ప్రతి ఒక్కరు కర్మపరమైన జ్ఞానమును నేర్చుకొంటున్నారు. కృషి చేస్తున్నారు. భగవద్గీతలో అది మౌళికమైన అధ్యాయము- ఒక నిచ్చెన. భగవద్గీతను పఠించి మనము గర్వపడాలని ఉద్దేశింపబడలేదు. దాని సారాంశము కర్మను పాటించమని, కంఠోపాఠము చేయమని కాదు. ఒక అధ్యాయాన్ని నేను కీర్తిస్తాను సరదాకి . మీరు గీతయందలి ఆ భాగాన్ని మీ జీవితంలో ఆచరించాలి, అది ప్రధానము. మన అహంకారాన్ని పెంచటానికి అనేక కార్యక్రమాలు జరుగుతాయి. అవి ఆచరించటానికి కాదన్నట్టు. ఏమి చెప్పాడో, దయచేసి దాన్ని అవగాహన చేసుకొని, ఆచరణ మొదలు పెట్టండి. ఆ విధంగా కర్మాచరణ చేయటం వల్లనే శీఘ్రగతిని కర్మ ప్రక్షళన జరుగుతుంది. మాస్టరుగారు ఒక యూరేనస్ కిరణ సహాయముతో మొత్తాన్ని శుభ్ర పరుస్తారు. యురేనస్ చాలా చాలా ప్రయోజనకారి. మొట్టమొదటిసారిగా ఒక గురువు ద్వారా ఆ రహస్యము బయట పడింది. ఆయురేనస్ కిరణము వెలువడి పరిణామగతిని వేగవంతము చేయునని కనుగొనబడినది. ఇంతకు పూర్వము ఆ విషయము మరుగున పడియున్నది. అది ఈ యోగము యొక్క నూతన పార్శ్వము. సనాతన సంప్రదాయ యోగములవలన కూడా అది పని చేస్తుంది కాని సమయము ఎక్కువ పట్టును.

ఈ యోగమునకు సంబంధించి మాస్టరుగారేమన్నారంటే, ఒక ఐదుగురు, ఈ యోగమును క్షణ్ణముగా 12 సం॥ సాధన చేస్తే, వారి నందరికి నేను పూర్తిగా రూపాంతర పరిణామాన్ని కలిగిస్తాను. శాస్త్రాల్లో యిలా చెప్పబడుంది ఒక వ్యక్తి

పరిణామం చెందాలంటే సద్గురువు నాశ్రయించిన తరువాత, 12 సం॥ పడుతుందని– సాధారణంగా అది 12 జన్మలనుండి 12 సం॥ కావచ్చును, కుదిస్తే! కుంభయుగ చైతన్యమునకు గల వేగము వలన అది సాధ్యపడుతుంది. అదే మాస్టరు యోగము. ఆయనే అన్నారు. అనాదిగా వస్తున్న యోగమే!

కాకపోతే జెట్‌ప్లేన్ వేగముతో ముందుకు వెళతారు. అయితే దానిని సరిగా ఆకళింపు చేసుకోవటంలోనే ఉన్నది విషయం. ఆయన గమనించారు; ఆయన చూసేరు, సాక్షిగా నిలిచారు. వంట పట్టించుకొన్నారు– బయట పెట్టారు ఆ యోగాన్ని. చాలా రహస్యాలను ప్రదర్శించారు. ఇంతకీ దానిని మనం అర్థం చేసుకోవాలి. సాధన చేయాలి.

5వ రోజు ఉదయం

# చతుర్థ ఉపన్యాసము

సప్రేమ నమస్కారములు

దుర్గ పర్వతమని, రంగస్వామి స్తంభమని పిలువబడే ఆ పర్వతమున కభిముఖముగా ఆశీనులమై ఉన్నాము. ఈ పవిత్ర స్థలాన్ని చూపించాలనేది నాచిరకాల వాంఛ. ఈ ఆశ్రమం ఋషి అగస్త్యుల వారిదిగా భావింపబడుతుంది. దివ్యజ్ఞాన సమాజం వారి పరిభాషలో అగస్థ్యుల వారిని బృహస్పతితో సరిపోల్చు తారు. ఈ నీలగిరి కొండలకు ఈ శాన్యముగా ఈ ఆశ్రమ మున్నది. ఈశాన్య దిక్కు చాల పవిత్రమైనది, అందునా అది ప్రకృతి పురుషశక్తుల ప్రతి రూపము. ఉత్తరదిక్కు శుద్ధ నిశ్శబ్దానికి సంకేతము, తూర్పు వెలుగునకు సంకేతము. ఈ రెండును ఈశాన్య స్థానమున కలియును. మొత్తము నీలగిరి పర్వతశ్రేణికిది ఈశాన్యమై యున్నది. ఈ ప్రదేశమును గూగుల్ విధానము ననుసరించి ఈశాన్యమని కనుగొన్నాము. మీకు వెనుకగా యున్న సరస్సును భవానీ సాగరమని పిలుస్తారు. ఆపైన, భవానీ నదియను ఒక నది కూడా కలదు, దీనినే మోయర్ నది అని కూడా అంటారు. ఒకసారి జ్వాల్‌కూల్ మహర్షి, వ్యాసుల వారి ప్రధాన శిష్యులలో ఒకరితో హిమాలయములు నుండి దేశం నలుమూలలా ఆకాశ గమనము ద్వారా పర్యటించి ఈ పర్వత సానువులపై దిగినట్లు మాస్టరు ఇ.కె.గారు తమ 'పురుష మేధమను' గ్రంథమున వర్ణించబడిన పర్వతము ఇదియే. అగస్థ్య మహర్షులవారి ఇరువురి శిష్యులు, ఆ ఇరువురు గురువులకు ఆశ్రమం ముంగిటనే స్వాగతము పలికారు. ప్రాణాయామము లాచరించి, వారిని ఒక రహస్య ద్వారము గుండా లోనికి తోడుకొని పోయిరి. తరువాత ఆశ్రమ ప్రాంగణముననే జ్వాల్ కూల్ మహర్షి, జైమిని మహర్షులతో కలసి, వెళ్ళి పరమగురువులు అగస్థ్యులవారిని ద్వారా విశ్వభవిష్యత్తును గూర్చి కొన్ని విషయములు తెలుసుకొన్నారు. తరువాత మాస్టరు జ్వాలకూల్ గారు ఈ బృహస్పతి ఆశ్రమమున దీర్ఘకాలమే బసచేసి జ్యోతిర్విద్యకు సంబంధించిన విషయములు నేర్చుకున్నారు. మాస్టరు ఖుతుహూమీ

అని తెలియబడే దేవాపి మహర్షి ప్రత్యేకించి పంపగా జ్వాల్‌కూల్ మహర్షి జ్యోతిర్విద్యకు సంబంధించిన లోతుపాతులను, నాదమును గురించిన విశేషములను అగస్త్యుల వారి వద్ద తెలుసుకొనుటకు వచ్చిరి. జ్వాల్‌కూల్ మహర్షి, మాస్టరు మోరియా, మాస్టరు దేవాపీల ద్వారా చక్కని శిక్షణ పొందినా అగస్త్యుల వారి ద్వారా కూడా అంత చక్కని శిక్షణా పొందారు. అగస్త్య మహర్షిని పురణాములలో ఒక విశ్వప్రణాళికకు భూమిమీద ఆత్మవంటి వారని భావిస్తారు. ఆయనను శివ స్వరూపముగా విశ్వశిస్తారు. కేవలము 5 అడుగుల ఎత్తుండి, దబ్బ పండు ఛాయలోనుండి మెరిసిపోతూ యుంటారట. ఆయన పైన అంగవస్త్రము ధరించరు గాని మాస్టరు ఇ.కె. గారు ధరించిన రంగు వంటి వస్త్రమును మాత్రము ధరిస్తారు. ఆ విధంగా ఒకటి వస్త్రము. వామభాగమున ఉత్తరీయమువంటి వస్త్రమును కప్పుకుంటారు. నుదుట పవిత్రమైన విభూతి ధరిస్తారు. మూడు పట్టీలతో మార్తాండునివలె ప్రకాశిస్తారు. ఆయన సంస్పర్శ దొరకట మనేది ఒక గొప్ప అవకాశము. భూమండలము ఏర్పడిన నాటి నుండి, ఆయన, దాని గురించే కృషి చేస్తూ యున్నారు. బాగా అనాదిలో, అనగా భూగోళము రూపుదిద్దుకొనే కాలమున, నేడు మనము ఉత్తరధృవముగా గుర్తించిన ప్రదేశము ఒక ప్రధాన కేంద్రము. దాని చుట్టూ అప్పటికి ఉత్తర ఊర్ధ్వ అర్ధభాగము వెలసినది, సగం వల్చిన నారింజ పండులా! దక్షిణార్థ గోళము ఇంకనూ ఏర్పడలేదు. అప్పట్లో భూగోళము యొక్క పరిధి రేఖ అలాఅలా పెరిగి పోతూ యుండెను. మాటకి ఉత్తరధృవమును ఉత్తర ధృవముగా యుంచి దానిపైన ఒక వృత్తాకారమున నున్న గుమ్మటం, ప్రకృతి సిద్ధమైన పందిరి, అడ్డూ ఆపు లేకుంటా పెరిగిపోతూ యుండెగాని గోళము రూపమునకు దిద్దుకొనుటలేదు. పరిధి తెగ పెరిపోతూ యుండెను. అట్టి ఉపద్రవ సమయమున, యోగులు, ఋషులు, దేవతలు మూకుమ్మడిగా, ఆ భూమి యొక్క పీచమడగ ద్రొక్కవలసినదిగా ప్రార్థించారు. ఆ దేవదేవుడు కూడ వారి ప్రార్థన విని, ఒక్క అగస్త్యుడు మాత్రమే ఆ భారీ పెరకువను అరికట్టి, దక్షిణధ్రువము ఏర్పాటునకు తగిన సానుకూలతను సృష్టించ గలడని శీల నిచ్చెను.

ఆ విధంగా పూర్ణ గోళముగా అప్పుడు రూపొందునని దైవము సూచించాడు.ఆ విధంగా అగస్త్యుడు ఈ భూమండలము యొక్క తొలినాటి ప్రధాన నిర్మాతలలో ఒక రయినారు. ఆయన యొక్క బరువు, ఆయన యొక్క శక్తివలన భూమి ఒక గోళాకారమునకు వచ్చింది. లేకుంటే ఈ భూమి అర్ధగోళాకారమున నుండెడిది. పైగా దాని పరిధిని లొంగ దీసుకున్నారు. అదే ఈనాడు భూమధ్యరేఖగా పిలువ బడుతుంది. ఆనాడే దేవతలు ఋషులు ఆయన్ని ఈ దక్షిణా పథమున స్థిర పడవలసినదిగా ప్రార్థించారు. అందువలన కలిగే లాభమేమంటే ఆయన బరువువలన దక్షిణ ధ్రువము స్థిరముగా నుండును. మన పురాణాలు ఆయన గురించి చెప్పిన విశేషముల యిది. ఈ ప్రయోజనము కలగాలనే ఆయన దక్షిణాపథమున నుండవలసి వచ్చింది. ఆయన గురించి తెలిసిన మరో విశేషమేమంటే శ్రీ అగస్త్యులవారు దక్షిణదిక్కునకు ప్రాతినిధ్యం వహిస్తారు. జీవులయొక్క దక్షిణ భాగానికి అధిపతి. జీవులకు లాభము చేకూరాలనే ఆయన పనిచేస్తుంటారు. శరీరిక సుఖాలతో మానవుడు జీవితాన్ని ననుభవించేలా తీర్చిదిద్దాలని ఆయన కృషి. ఈ దేహమున ఉంటూనే సప్త చక్రాలను లేక తలములను అనుభవములోనికి తెచ్చుకోవాలి. ఆయన మతమున ఒక ఉన్నతమైన సూక్ష్మమైన స్థితిని దర్శనము చేయుటకుగాను, ఈ శరీరము నుండి నిష్క్రమించ నవసరము లేదు. అన్ని తలములయందును ఏక కాలమున అనుభవము పొందుటకు మరియు భౌతికముతో ప్రారంభమై అంతర్గత అనుభూతులను పొందే వరకు మార్గ నిర్దేశకుడు ఈయనే. దివ్యత్వాన్ని శుద్ధ భౌతిక తలము తొలిమెట్టుగా చేసి 'పర' స్థితులను దాటి, ఒక మాస్టరు యొక్క అండదండాలతో తెలుసుకొనవచ్చును. భౌతిక లోకము నుండి పరలోకమువరకు అన్ని భూమికలమైన మాస్టరుగారి అనుగ్రహముతో అందుబాటులో నున్న విషయాన్ని అనుభవములోనికి తెచ్చుకొనవచ్చును. రామునకు, రాక్షస రావణాదులతో యుద్ధము చేయు తరుణమున అగస్త్య మహర్షి రామును ఆదిత్య మంత్రమును ఉపదేశించెను. అనగా, రాముని తనయందున్న ఆదిత్య అను విశ్వసూత్రమును సూర్యుని యందే

కనుగొని, ఆ పరమశక్తినే ఆ యుధముగా గొని దుర్మార్గుడైన రావణుని మట్టు బెట్టును కదా! అది ఆయనకు సంబంధించిన మరో ఉదంతము.

రామునని అవతరణకు పూర్వము, సూర్యవంశరాజులు భూమండలమును పరిపాలించు కాలమున సప్తసముద్రాల యందు దుష్టశక్తులు పొంచి యుండి, రాత్రి సమయమున ఈ భూతశక్తులు బయటకు వచ్చి జీవరాశికి విపరీతమైన వినాశమును, కష్టనష్టములను కలుగజేయు చుండెడివి. అంతేగాక నిర్మాణాత్మక ప్రణాళికలకు విఘాతము కలిగించేవి. ఆ సందర్భమున, దేవతలు, ఋషులు సృష్టి కర్తయగు బ్రహ్మదేవునకు మొర పెట్టుకొనిరి. మొరలాలించిన బ్రహ్మ, అగస్త్యుడీ విషయమున వారికి సాయము చేయగలడని సలహానిచ్చెను. వారందరు, అగస్త్యుని యొద్దకు పోయి విన్నవించి, ఆ సూర్య వంశరాజులకు, సముద్రము లందు దాగి యుంటున్న రాక్షసులను సంహరించుటలో సాయపడవలసినదిగా ప్రార్థించారు. ఆ రాక్షసులను కాలకేయులని పిలిచేవారు. అగస్త్యుడు వెంటనే, చుట్టూ యున్న సముద్ర జలాలనన్నింటిని, మనమేదో శీతల పానీయమును త్రాగినట్లుగా, ఒక్క గుక్కలో త్రాగివేసాడు. అదే విధముగా భూమండలమున మిగిలి యున్న సముద్ర జలాలను 'స్ట్రా' వంటి దాని నుపయోగించకనే తన దోసిలిని పట్టి జుర్రివేసాడు. అగస్త్య మహర్షి భౌతిక పరిమాణమెంత అంటే, అంత! సముద్రజలాల నావిధముగా ఆయన త్రాగివేయగా, సముద్ర గర్భము బటారు బయలు కాగా సూర్యవంశరాజులు, కాలకేయులను నెదుర్కొని ఓడించి, శాంతి భద్రతలను తిరిగి నెలకొల్పి, గ్రహముల పరిణామమును గ్రహంతర జీవుల పరిణామమునకు దోహదపడిరి. ఇది వారి రెండవ అసాధారణ అద్భుత క్రియ. మొట్టమొదటి దక్షిణ ధృవము ఏర్పడుటకు ఆయన గావించిన కృషి, రెండవది సముద్ర జలాలను ఆపోశనం పట్టి, సృష్టి నిర్మాణ ప్రణాళికను కాలకేయుల బారినపడకుండా రక్షించుట. ఆ విధంగా ఆయనకు సంబంధించిన కథలు అనేకమున్నాయి. మరొక్కటి చెబుతాను. మన పురాణాలలో చెప్పబడినట్లు, ఒకసారి పార్వతీదేవి, శివునిగూర్చి తనను పరిణయ మాడవలసినదిగా ఘోర తపస్సు

చేయుచుండెను. ఆమె దీక్ష అఖండ సంకల్పముతో ఏదో ఒక లోహ సాదృశ్యముగా నుండి భయంకరముగా మారినది. అటువంటి ప్రయత్నము సుతరాము అసాధ్యమనియే భావించబడింది. పార్వతి తన పట్టుదలను వీడక, పరమశివుడే తనకు నాధుడు కావలని తన ఘోరతపస్సును కొనసాగింది. ఆమె తల్లి తండ్రులు ఆమెను అట్టి సాహసము చేయవద్దని ఎంతగానో వారించ ప్రయత్నించారు. ఇది కుదరనే కుదరదు, అసాధ్యమని పలువురు పదే పదే ప్రాధేయపడ్డారు, ఎందుచేతననగా పరమశివుడు ఎల్లప్పుడు ఊర్ధ్వముఖంగానే ఉన్ముఖుడై ఉంటాడు తప్ప, ఒక్కసారి గూడా ఎదురు చూపులుండవు. ఎప్పుడు అని నిడివిగా పైపైకి ఉ ంటాయి గనుక అందుచేత, నీవు ఆయన గురించి అంత విపరీతముగా తపించి పోతునావని కూడా ఆయన గమనించనే గమనించదు, అని నొక్కి వక్కాణించారు. కాని ససేమిరా అన్నది. ప్రతి ఒక్కరు 'వెళ్లవద్దు' 'తపస్సు చేయవద్దు' అని ఏక కంఠంగా పలికారు. ఆమె మానలేదు. ఆమె 'ఉమా' నామధేయురాలయునది. ఉమ అనగా – కాదు. ఉ + మా = ఉ – నీవు.

మా – వద్ద – నీవు చేయవద్దు, అని అర్థము. ఇక ఏదైనా తలపెట్టు, ఇది మాత్రం వలదు. తెలిసినవారందరూ వారించటానికే ప్రయత్నించారు. కాని ఆమెది వజ్ర సంకల్పమే. ఆమె తపస్సు చేసింది, చివరకు నెగ్గింది. సప్తర్షులు, దేవతలు కలసి శివ పార్వతుల వివాహాన్ని జరిపించారు. ఆ వివాహానికి అందరూ వచ్చారు గాని అగస్త్యులు మాత్రమే రాలేదు. అందరూ వధూవరులను దర్శించుకొన్నారు. కట్న కానుకలు సమర్పించుకున్నారు. పరమశివుడు అందరి క్షేమ సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారట. సప్తర్షుల్లో ఒకరు తటాలున 'అగస్త్యులు వారు రాలేదే' అని అన్నారు. అగస్త్యుడు రాకూడదని పరమశివుడే అన్నారట. "ఆయన వస్తే ఈ గ్రహమే మటుమాయ మౌతుంది. దక్షిణ ధృవం కూడా అదృశ్యమౌతుంది" దక్షిణ దృవం మాయమైతే, భూగ్రహమే మాయమౌతుంది. ఆయన దక్షిణాదిన ఉంటూ, వివాహాన్ని అత్యంత కుతూహలంతోనే దర్శిస్తున్నారు. అందువలన ఆయన యిక్కడకు రాకూడదు, చూడటానికి రావలసిన అవసరం కూడా లేదు."

ఈ పవిత్ర పర్వతాన్ని తిలకిస్తూ అటువంటి ఒక మహాగొప్ప ఋషి గురించి ముచ్చటించుకొంటున్నాము. ప్రతి సంవత్సరము కన్యరాశి యందు నాలుగవ ఆరోహణమున పురాణములు తెలిపినట్లు గణేసుని జన్మదిన వేడుకలు జరుపుకుంటారు. మరి, ఐదవ ఆరోహణాగతిలో, అగస్త్యులు మరియు సప్తఋషుల ఆశీస్సులను పొందగోరువారు, ఆ మహాత్ములను పూజించెదరు. మరి, ఆ అనుష్ఠాన విధానమునకు సంబంధించి శ్రీ వేదవ్యాసులు వారు ఒక పద్ధతిని ప్రవేశ పెట్టారు, దాని ప్రకారము సప్తర్షులకు ఒకేసారి పూజ జరుపుతూ, మరి అగస్త్యులు వారి ధర్మపత్ని లోపా ముద్రకు మాత్రమే వేర్వేరుగా, సప్తర్షులకు చేసిన ప్రతి ఉపచారము వీరికి కూడా జరిపించే రీతిగా ఏర్పాటు చేసారు. తక్కిట యందు ఒక ప్రక్క పస్త ఋషులనుంచి రెండవప్రక్క అగస్త్యులనుంచి తూచినచో త్రాసు సమతుల్యముగా నుండును. అగస్త్యుల వారి ప్రతిభ అంతటిది! సప్తర్షులు, సప్త కిరణముల అధిదేవతలను కలిపి చూచినచో ఒక అగస్త్యుడు కాగలరు. లేక మాస్టరు బృహస్పతి కాగలరు. చిత్రా విచిత్రమైన కథలు వీరి గురించి ప్రచారములో నున్నవి. ఆయన, మరియు వశిష్ట మహర్షి ఒక భాండామున జన్మించినట్లు ఒక గాధ వివరించుచున్నది. ఇరువురును అండజములుగనే జన్మించిరి. ఆ అండమునగల పూర్ణము రెండుగా విభజింపబడగా ఒక భాగము వశిష్ఠులకు జన్మనీయగా రెండవ భాగము అగస్త్యులకు జన్మనిచ్చినది. కనుక వశిష్ఠులు సౌర కుటుంబమునకు ఒక ప్రక్క అండగా నిలచి దాని పరిణామమును పర్యవేక్షణచేయగా, రెండవ ప్రక్క సౌర కుటుంబమును అగస్త్యులు పర్యవేక్షణ చేయుదురు. ఈ గ్రహముననే వారివారి నిలయములు కూడా గలవు. ఆ ఏర్పాటు మానవ పరిణామమునకు ఎంతగానో తోడ్పడుతుంది. విశ్వమునకు సంబంధించి వశిష్ఠుడు, అగస్త్యుడు, సౌరతలమున నెప్ ట్యూన్ మరియు యురేనస్‌లు కాగా గ్రహమునకు సంబంధించి, ఈ దక్షిణాశ్రమము నుండి మరియు హిమాలయ ఆశ్రమముల నుండి నేతృత్వము లభించును. హిమాలయ ఆశ్రమము లన్నియు కలసి ఈ ఒక్క దక్షిణాశ్రమమునకు సమమగును.

కాగా, ఆ తరహా ఆశ్రమమునకే మనము పర్యటించనున్నాము. శాస్త్రాదులలో అగస్త్యుల వారి గూర్చి యిచ్చిన విషయమును ఎంతగా ఆకళింపు చేసుకొంటే అంతగాను మీరు లబ్ది పొందగలరు. ఎందువల్లనంటే, కుంభయుగ కార్యక్రమాదులకు, మాస్టరు సి.వి.వి.గారి ద్వారా పంపిణీ చేయబడుతున్న శక్తి కూడా అగస్త్యుల వారి ప్రజ్ఞయే! అది ఎట్లనిన, రాక్షసులను నిర్మూలించుటకు అగస్త్యుడు మొత్తము సముద్రజలాలను ఆపోశనం పట్టినట్లు, మనలో నున్న మలిన ఆవేశ కావేషములను ప్రక్షాళన చేసి, మలిన జలాలను వడపోసి, మలిన పదార్థమును ఒక ప్రక్కకు తోసి, పరిశుభ్ర జలములను మనకు తిరిగి ప్రసాదింపబడును. ఈ భూమండలం గురించి అగస్త్యుల వారి కృషి ఎంత ఉంటుందంటే మరి, అంత ఉంటుంది! ఆయన బహుముఖ ప్రజ్ఞాశాలి, లేఖ్ఖలేనన్ని పార్శ్వములు గల మహా మహర్షి ఆయన. రాబోయే సంచిక నుండి అందులో ఆయన గురించి ఒక రెండు పేజీల నైనను ఇటు ఇంగ్లీషులోను తెలుగులోనూ కూడా వ్రాస్తాను. అది ఇరు వర్గాల వారికి ఉపయోగపడుతుంది. ఇంగ్లీషు నుండి యితర పాశ్చాత్యభాషలలోనికి, తెలుగు నుండి కన్నడము మొదలగు భాషలలోనికి తర్జుమా చేయబడుతుంది.

ఆ కొండ (చూపిస్తూ) అక్కడ మాస్టరు ఆసీనులైనట్లు ఒక భంగిమ కనిపిస్తుంది. చూడండి, మనం కూర్చున్న దిశ నుండి! ఆయన కారు ఆ ప్రక్కగా ఉంచబడి ఉంది, ఆయన పొడవైన కేశములన్నియు ఈ ప్రక్కగా పడి ఉన్నట్లుండి, ఉత్తర దిశగా కాస్తవంగిన భంగిమలో వీక్షిస్తున్నట్లున్నది. ఆయన ఈశాన్యముననే యుండి ఉత్తరదిశగా తిరిగి యున్నారు. ఆయన పరమశివుని అవతారమే! ఇంకా అచ్చట తెల్లని పదార్థము విభూతిని పోలి ఒక చోట నున్నది గదా! అటుపైన భవిరి గడ్డముతో రూప మున్నది. ఆ పర్వత శ్రేణి యందు ఒక చోట దుర్గాదేవి ఆలయము, భగవాన్ కృష్ణుని ఆలయము కలవు. కృష్ణుని ఈ ప్రాంతమున రంగయని పిలుచుట ఆచారము దానికే రంగస్వామి స్థంభమని, దుర్గకొండయని జనసామాన్యమునకు పరిచయము. మాస్టరు ఇ.కె. గారు దీనిని దుర్గకొండ

యని ప్రస్తావించారు. కొండ క్రింద నుండి చూస్తే, అది దుర్గమమని, ఆరోహణ కుదరదనే భావిస్తారు. మన బృంద సభ్యులు ప్రయత్నించారు కూడా! అది వణ్యమృగములతో నిండియున్నదని, దుర్భేధ్యమని తేలిపోయింది. మార్గమున ఏనుగులను కూడ మనవారు చూసారు. చూడండి, ఆప్రధాన స్థంబమునకు మిగిలిన కొండలకు మధ్యగల ఖాళీ ప్రదేశముగుండా ఏనుగుల మందలు ప్రయాణము చేస్తాయి. అవి జనావాసములకు దూరమగుటచేత అనేక వణ్యమృగములకు అది నెలవైనట్లుగా భావింపబడుతుంది. అచ్చటనే ఒక బిలద్వారము కూడ యున్నట్లు నమ్ముతారు. పవిత్ర పర్వతశ్రేణుల్లో, గుహలుంటాయని, అందు ప్రత్యేక తర్ఫీదు పొందిన సాధకులు వాటిని గుర్తించగలరని మరి బ్లావెట్స్కీ రచనల ఆధారంగా చెబితే, దాని వెనుక విశాలమైన ప్రదేశము లున్నవి. వాటిలో అనేక బృందములు సహితము, సుఖ జీవనమును గడుపవచ్చును. అది మాస్టరు గారి ఆశ్రమముగను, దానిని దాటితే చక్కని లోయ ఉన్నది, ఆ లోయను దాటితే చెదురుమదురుగా యున్న తూర్పు కనుమలు దర్శన మిస్తాయి. నీలగిరులకు సంబంధించిన వెబ్ సైటును తెరుస్తే ఈ విశేషము లన్నింటిని మీరు చూడగలరు.

కాగా సింహారాశి యందు వచ్చిన పౌర్ణమినాడు, చంద్రుడు కుంభరాశి యందున్నాడు, సూర్యుడు సింహరాశి యందు ఉన్నాడు. ఇటువంటి అరుదైన పవిత్ర ఘడియల్లో మన మందరం సమావేశమై దర్శించు కోవటమనేది మనకు కలిగిన అదృష్టంగా భావించాలి. దానిని మీరు ధ్యానించనూ వచ్చు, ఫోటోలలో చిత్రికరించవచ్చును కూడా ఇంతకన్న దాగ్గరకు పోయి ఆ విశేషాన్ని చిత్రీకరించ వచ్చును. అదృష్టవశాత్తు వాతావరణం మనకు చాలా అనుకూలముగా యున్నది. పర్వతశ్రేణిని చూచుటకు తగినంత సమయమున్నది. అంతే కాదు వాటిపై దృష్టి నిలిపి ధ్యానం కూడా చేయవచ్చు. వారి చిత్రమును తీయవచ్చు, అంత పనిని ఈ రోజున పూర్తి చేయగలరు. మాస్టరు సి.వి.వి.గారు మాస్టరు అగస్త్యుల వారి ఆశ్రమము తర్ఫీదు పొంది ఉన్నత స్థితియందున్న ఒక గొప్ప శిష్యుడే. ఒక

అత్యున్నత శిష్యుడు – మాస్టరు అగస్త్యులు లేక బృహస్పతి వారి ఆశ్రమం నుండి అభివృద్ధి చెందిన వ్యక్తియని వ్రాయబడి యున్నది. మరి ప్రస్తుతము మాస్టరుకు చెందిన జ్ఞానవిజ్ఞాన సమాలోచన యందే మునిగి యున్నాము కనుకను ఆపైన దీనినే ప్రధాన విషయముగా చేసుకొని కాలమును వినియోగించు కొనుచున్నాము గనుకను, ఆదైవము, ఆ పరమగురువులు మన మిచ్చట గడుపుటకు అనుమతి నిచ్చారు. మీలో ప్రతి ఒక్కరు, మీరు ఎంతో అదృష్టము చేసుకున్నవారిగా ప్రశంశించుకొన వచ్చును. ఇలా ఒక బృందముతో కలసి సహజీవనము చేయుట ఒక విశేషము, తమకై తాము ఒంటరిగా వచ్చి పర్యటించి వెళ్లుట మరియొక విషయమౌతుంది. మాస్టరు బృహస్పతి కుంభరాశిలో కలసి, పనిచేయుచున్నారు. గనుక తాము ఒకానొక బృందముతో కలసి మెలసి ఉన్నవారికి ఆయన యొక్క అనుగ్రహం మెండుగా ఉంటుంది. ఈ కుంభ యుగ పరిస్థితులను బట్టి, బృందచైతన్యము గౌరవింపబడినంతగా కేవలము ఒంటరీగా తనకైతాను చేసే కృషికి కలిగే ఫలితము తక్కువ.

ఒకమాటలో ఒక బృందము కలిగించే ప్రచలనము ఒక బృందము సాధించే పురోభివృద్ధి, కలసి కట్టుగా అందరూ ఒక ఉన్నత తలమును ఆరోహించుట, జరుగవలసినదిగా సంకల్పించబడుట వలన, కుంభ రాశియదలి చంద్రుడు తగినంత గొప్ప అనుభవమును ప్రసాదించును. చంద్రుడొక్కడే అందరిలోకి, గొప్ప అనుభవయు నిచ్చునేగాని, ఎన్నాటికి సూర్యుడు మాత్రము ఆమోదించడు. తమకు చంద్రకాంతిలోనే ఎక్కువ అనుభూతులు కలుగునుగాని, సూర్యకాంతిలో కలుగవు. సాధారణముగా దృశ్యాను భూతులన్నీ రాత్రి కాలముననే కలుగును. అంతమాత్రాన పగటి వేళ కలుగువని కాదు. కలుగుతాయి. మాస్టర్సు రాత్రి వేళ యందే తమ తమ శిష్యులను కలవటం జరుగుతుంది– అదే నిద్రపోయే వేళ – వారి కది సౌకర్యంగా ఉంటుంది. ఎందుకనంటే, చంద్రుని వెలుగు, చైతన్య వెలుగు ఒకటే. సూర్యుని వెలుగు మరింత ప్రాణము యొక్క వెలుగున్ను ఒకటే. అది జీవరాశికి ప్రాణశక్తిని ప్రసాదిస్తుంది. చంద్రుడు తన యొక్క ఉన్నత స్థితి స్వరూపమైన

సోముని నుండి వచ్చే చేతనను సాధకునకు ప్రసాదించును. కావున ఇప్పటి ఈ స్థితి రూపాన్నే, మన మన మనస్సుల యందు నిలుపుకొని, ఇంటికిపోయి, ఈ రాత్రికే ఈ పర్వత స్వరూపాన్ని మననం చేసుకుందాం. చెదిరే మేఘం వలన కాస్సేపు ఆనీడ ఈ కొండపై పడవచ్చు. అసలైతే బాగా పొగమంచు కురియుట వలన ఏమియూ కనిపించదు. కాని అది జరుగలేదు, అలాగే వర్షము కూడా కురియలేదు. అందుచేత కొంతలో కొంత అన్నట్లు, ఆయన రూపాన్ని ఈ శిలరూపముగా, దర్శనామయ్యేటట్లు అనుగ్రహించేరు. ఆ తరువాత మీ మీ వ్యక్తిగత సాధనఫలితమును బట్టి దర్శన ప్రయత్నము చేయవచ్చు. ప్రస్థుతం ఇది మధ్యాహ్నకాలం. కావున ఒక 15 ని॥ పాటు కొండను వీక్షిస్తూ ధ్యానం చేద్దాము, తరువాత మన కార్యక్రమం ఎలా ఉంటే అలా సాగిద్దాము.

5వ రోజు సాయంత్రం

# పంచమ ఉపన్యాసము

సోదర సోదరీ బృందమునకు సప్రేమ నమస్కారములు!

ఈ సింహరాశిలో నడచిన పౌర్ణమి రోజులు భారముగనే సాగినవి. సంధ్యా ఘడియల్లో ప్రజ్వరిల్లిన హెూమశక్తిని అందరం నిండుగా స్వీకరించినట్లున్నది. ఆ తరువాత దుర్గా పర్వతమునకు పర్యటించుట జరిగింది. ప్రధానంగా ఈ బృంద సభ్యులందరూ చక్కని సహకారమును అందించారు. ఆపైన ఉదయ కాలమున వానజల్లులు రావటం జరిగినా వర్షించలేదు. దుర్గా పర్వతము ఒక చక్కని దృశ్యముగా మనస్సున మరపులేని ముద్ర వేసింది. ఒక పద్నాలుగు నిమిషములు అక్కడ మనము ధ్యానమున గడపుట వలన మొత్తము సభ్యులందరికి మంచి ఆశీర్వాదములు లభించినాయి. అది గొప్ప అనుగ్రహమే. ఆ అనుగ్రహకశక్తి తోడ్పాటు గనుక లేకపోతే ఈ రోజున జరిగిన విషయము అనుభూతికి వచ్చేది కాదు. అందుచేత మాస్టరు గారికి మనము ఎంతైనా కృతజ్ఞులమై ఉంటాము. ఆ తరువాత మనం గం॥ 5 లేక 5-30 ప్రాంతమునకు వెను తిరిగి రావటం జరిగింది. అందువల్లనే ఈ సాయంకాలపు ప్రార్ధనకు ముందు కొంత విశ్రాంతి లభించింది. మరి సి.వి.వి.గారి యోగవిషయాన్ని ముచ్చటించటానికి తగినంత సమయం కూడా మిగిలింది. నిన్న మనం కర్మ అంటే ఏమిటని, అదృష్టం అంటే ఏమిటో చెప్పుకున్నాము.

శాస్త్రాల్లో అదృష్టాన్ని విధి దాతని చెప్పబడుతుంది. అది కర్మ అని పిలువబడదు. తెలుగువారు మాత్రమే 'కర్మ' అను పదమునకు మరో విశేషమును కనిపెట్టారు. అందులో నున్నా వత్తులేని 'క' అను పదమునకు మరో విశేషమును కనిపెట్టారు. అందులో నున్నా వత్తులేని 'క' అక్షరమును వత్తి, 'ఖర్మ'గా ఉ చ్ఛరిస్తారు. అటువంటి దేదీమరి మన వాఙ్మయమున లేదు. 'విధి' అనే పదము లేదు. విధిలేక అదృష్టము అనే పదాన్ని అజ్ఞానము వలన సృష్టించు కున్నదే. ఆ

పరిజ్ఞానము లేకపోతే, మూలము నుంచే తనచేతన వేరనే భావన కలుగుతుంది. అంతేకాదు తతిమ్మవారి కంటే తనవ్యక్తిత్వము వేరే ననిపిస్తుంది. తొలి దొల్తగా, అక్కడ హద్దులు పరిమితులు ఏర్పడతాయి. ఈ రకమైన హద్దు లున్నంత వరకు, అజ్ఞానాన్ని ఒప్పుకోవలసిందే. ఇచ్చట ఒక తాళం చెవి (మర్మం) దొరికింది. దైవము ఒక మహాసముద్రమే అయితే, నీవు ఒక కెరటము వంటివానివి. చూట్టానికి కెరటము సముద్రముకన్న వేరుగా కనిపించును, కాని సముద్ర తలమునుండి విడిపోలేదు గదా! మరి మనకు గోచరించే కారణ కారకములు చుట్టునున్న వాస్తవికత వలన గాక మన చుట్టు మనము ప్రోగుచేసుకున్న విషయములే. తత్ఫలితముగా వ్యక్తిగత కర్మ లేక అదృష్టమని లేక విధి అని చెప్పబడుతుంది. అలా ఎందుకైనదని మానవుడు ఆలోచిస్తాడు. ఇదెందుకు అని విమర్శిస్తాడు. అతనిలో పునరాలోచన పెరుగుతుంది. అలా ఆలోచనా రీతి తీవ్రతరము కాబోయేటప్పటికి, ఆతడు ఒక జిజ్ఞాసువుగా మారుతాడు. అప్పుడు ఒక్కొక్కటి ఒక్కొక్కటిగా తెలుసుకుంటాడు. ఆ విధముగా అంతర్మథనము పుటకరించి, బలోపేతమై పెరుగుతుంది. ఆ స్థితివరకు అది నివురు కప్పిన నిప్పువంటిదే. అంతవరకు తెలిసినదాంతయు నాకు మాత్రమేనని చెప్పాలి. మనస్సు అని మనం చెప్పేది గత కాలపు అనుభవ సముదాయము.

అంచేత మనం మాస్టరుగారికి చేసే ప్రాతఃకాల ప్రార్థనలు పూర్తిచేసి మరి గురుముఖులమై, మనస్సు వలన కొన్ని మౌళిక సమస్యలు కలుగుమన్నట్లు మనవి చేస్తాము. చిన్ననాటి నుండి ఆ విధంగా వాటిని బహిర్గతముగా చెప్పుటకే అలావాటు పడి యుంటాము. అంతర్ముఖముగా చేయుటకు తగిన ప్రయత్నము చేయలేదు. మనస్సునకు రెండు పార్శ్వములు కలవు. ఒకటి అంతరంగము స్వగతమైనది రెండవది బాహ్యరంగము బాహ్య పరమైనది. మనస్సునకు తగినంత తర్ఫీదు నిచ్చినచో, దానిద్వారా బాహ్యరంగమునుండి అంతరంగమునుండి కూడా అందిన మేరకు జ్ఞాన సంగ్రహమును గావించవచ్చును. కాని మనస్సునకు మనము శిక్షణ నిచ్చుట లేదే! నేటి విద్యావిధానము ఆ విషయమును విస్మరించింది. చిక్కు

ఏవత్తు అక్కడనే తలెత్తుతుంది. నీవు బాహ్యమున ఎంత పరిశీలన చేస్తావో అంతగానూ అంతరంగ పరిశీలన చేయాలి. నీ మనస్సును నీ శ్వాసక్రియతో తులాభారం వేయాలి. ప్రాచీన విద్యాకేంద్రముల్లో ఆయావిద్యార్థులకు నేర్పుచుండేవారు– అంటే, మన తరహాకు సరిపోయేటట్లు బాహ్యమున జరిగే అక్షరాభ్యాసముతోపాటు, మానసికమున కూడా ఆ పరిమితులకు సరిపడేటట్లు తార్కిక మరియు వివేకమునకు సంబంధించిన విద్యను కూడ అదే సమయమున చెప్పేవారు. అక్షరాభ్యాసమనగా, ఏ విషయముగను నాశనము చేయబడదో అది. నీలో నిరంతరము ఉండేదాని గురించి తాత్కాలికమే అనబడే దానిని గురించి, వాటిపట్ల ఆచరించవలసిన విధి విధానముల గురించి వివరింపబడుతుంది. వ్యక్తులకు బాహ్య రంగము మేరకు శిక్షణ ఈయబడినచో మనస్సు బాహ్యమున సంచరించుటకే అలవాటు పడుతుంది. అన్నివేళల్లోనూ బయటనే తిరగాలని ప్రయత్నిస్తుంది. చివరకు, దైవమును పూజించు విషయమున కూడ దైవము బయటనే యున్నాడు గదా అని ఆ విధంగానే ప్రవర్తిస్తారు. ఆ మాదిరిగా యున్నచో దైవసాక్షాత్కార మెనన్నటికీ తనకు జరుగదు, దివ్యత్త్వమనగా నేమియో తెలియదు, సాక్షాత్కారమనునది నీవు అంతర్ముఖుడవైనపుడు మాత్రమే సాక్షాత్కారము ప్రాప్తించును. అందుకే "అంతర్ముఖ సమారాధ్య బహిర్ముఖ సుదుర్లబా" అని కీర్తించబడింది. అంతర్ముఖంగా ప్రయాణిస్తూ లోలోన అన్వేషన జరపాలి (10.48). కాని మనం ఏం చేస్తుంటామ్– బయటి విషయాలు, ఈ పొరుగు వారి వ్యవహారాల గురించి ఆ పోరుగువారు గురించి తెలుసుకోటానికి తెగ కష్టపడిపోతాం– కదా? అదో కోరికా! అదే విధమైన జిజ్ఞాస, ఆసక్తి అంతర్ముఖుడైనపుడు ఆచరించాలి. అది అలవరచుకోవాలి ఆ విధంగా, పద్ధతి ననుసరిస్తూ ఒక రూపాన్ని అంతరంగమున నిలుపుకోవాలి. అది స్వర్ణవర్ణము, గురురూపము, కృష్ణుని రూపము లేక విష్ణుమూర్తి, లేక జగన్మాత లేక శివలింగమో, నీ అంతరంగమున గల హృదయస్థానమున నిలిపి, దానిని నీవు దర్శిస్తున్న భావముతో నుండాలి. అంతర్ముఖత్వానికిది తొలి సోపానము. అది ధ్యాన స్థితి కాదు. ధ్యానము ఇంకా

చాలా దూరమున నున్నది. ముఖ్యమైన విషయమేదంటే, నీ నేత్రములు మూసుకున్నపుడు, లోలోపలికి దృష్టిని మరలించి చూడు, మనస్సు అచ్చట లగ్నమైయున్నది లేనిది తెలియటానికి యోగులు అనేక గుర్తులను సంకేతాలను సూచించారు. ఒకటి నీ హృదయ స్థానాన్నిగాని,లాలాటమున గాని నిశ్చలముగా చలించని జ్యోతిని చూడగలవు. ధ్యానము చేయటానికి మరియొక గుర్తును ఎంచుకొన మన్నారు. నీలి ఆకాశమున ప్రాతః కాలమున ఉదయించే బాలభాస్కరుని బింబము మరియొకటి, నీ హృదయ స్పందననే వింటూ అంతరంగమున ప్రవేశించుట కిది మనస్సునకు ప్రబల నిదర్శనం ఇది ఏ వ్యక్తికి తెలియని నిజము కాదు. అదోలనుండి జరిగే ఒక క్రియ – కేంద్రము నుండి బయటకు, బయటనుండి కేంద్రమునకు జరిగే ప్రచలనములు. ఆ క్రియను మీరు గమనించవచ్చు. మీ హృదయ కేంద్రమునగాని భ్రూమధ్య కేంద్రమునగాని బంగారు కాంతులు వెదజల్లే ఒక ఆహ్లాదకరమైన మూర్తిని నిలిపి దానిపై దృష్టిని కేంద్రీకరించుట– ధ్యానసాధనలో ఇది ప్రధానముగా ఆధారభూతమైన ఒకానొక సాధన, ఇదియే అందు నిమిత్తమే అచ్చట నున్న ఆకర్షనీయమైనది అతి సౌందర్యమంతమూ మరియు ఆకర్షణవంతమైన, ఉత్తమమైనది కూడా ఆరూపే. మనస్సు ఒక్క క్షణం మాత్రమే తన దృష్టిని అచ్చట కేంద్రీకరిస్తుంది. దానికి ఆ రకమైన శిక్షణ నీయలేదు, అందువలన తనకది అలవడలేదు. మరలా సంకల్పించగానే అది బయటకు పోతుంది. తనజీవితానికి పరిచయము కలిగి సంబంధించిన పరిసరాలలోనికి అలా అలా పోతుంది. ఈ సన్నివేశాన్ని సాధరణంగా వీధి చుట్టూ తిరిగే ఒక వీధి శునకముతో సరిపోలుస్తారు. అది మళ్లీ మళ్లీ అక్కడే తిరుగుతూ యుంటుంది. దాన్ని ఇంటికి తెచ్చి యుంచినా గేటు తలుపు తీయగానే బయటకు పారిపోతుంది.

అందుకనే నిగ్రహములేని వీధి శునకముతో మనస్సును పోల్చటం జరుగుతున్నది. మనస్సు ఇటూ అటూ తెగపరుగిడుతుంది. అయినా ఓర్పుతో మనం సాధన చేయాలి. గుప్త జ్ఞాన సాధనలో ఓర్పు ప్రధాన విషయము. ఓర్పు

సహనము, బాహ్య ప్రపంచమున చాలా సహాయకారి, మరి మహానుభావుడు, యూదులకు నేర్పిన మొదటి దైవాజ్ఞ సహనమే! క్షమ అను సుగుణము ప్రధానమైనదని, మొదటిదని, భగవద్గీత చెప్పుచున్నది. హరిశ్చంద్రుడు, నలుడు, యుధిష్టరుడు , శ్రీరాముడు మొదలగువారు తమతమ అంతరంగ ప్రపంచములను, బాహ్య ప్రపంచములను జయించారు. ఓర్పు సహనములు లేనివారెవ్వరైనను, ఆ సాధనలో అవిచ్ఛిన్నంగా కృషి చేయనేనే చేయలేదు (16.42) అయితే అనుభవ పూర్వకముగనే సాధించగలము. పైన సూచించిన రెండు కేంద్రములలో ఒక దానిని ఎంచుకొని మనస్సును కేంద్రీకరించటానికి ప్రయత్నం చేయాలి. కాని జారిపోతుంది. ఆదిలో త్వరగానే జారీపోతూ యుంటుంది గాని మరల మనస్సును వెనుకకు మరల్చి మూర్తి పై దృష్టిని పెట్టాలి. మాస్టరు సి.వి.వి.గారు చెప్పే పద్ధతి ననుసరించాలి. భగవద్గీతలో, వెనుకటికి శ్రీకృష్ణుడు ఆరవ అధ్యయమున సూచించిన పద్ధతి, ఇదీ ఒక్కటే. భిన్నముల కావు.

మనము అనుసరించే ఈ యోగమార్గాన్న, సాధన చేస్తూ, ఏ మేరకు, మాస్టరుగార్ని బంగారు వర్ణమున, మానసిక మూర్తిగా వీక్షిస్తూ సాధన వివరము ఇది. అంత సమయము మనము సాధన చేస్తే ఏమగును. (18.00) ఆ బంగరు కాంతి మనలో మరికొంతసేపు నిలచియుండును. వ్యవధి పెరుగుతుంది. క్రమంగా, ఆ కిరణముల యొక్క ప్రభావము నీపై పడుతుంది. ఈ విధంగా సాధన చెయ్యవలసిందే!

క్రియమాన కర్మకు అవసరమైనంతమేరకు శక్తి ఈ కిరణముల ద్వారాను ఆకాంతి వ్యాపన వలనను అందును. నిన్న సాయంత్రం నేను మాట్లాడిన క్రియమానకర్మను గుర్తు తెచ్చుకొండి. (xxxx) స్థితశక్తి నుండి అంతరంగము పై ప్రభావము ఉంటుంది. అది ఎలా ఉంటుందంటే, అట్టి క్రియలో వడపోత పరికరమున్నదనుకొండి, అందు విశ్లేషణ, ప్రతిక్రియలమధ్య అది ఉన్నదనుకొండి మనము మన మనస్సున తోచిన ప్రతి విషయము గురించి మాట్లెడెదమని కాదు. (19.29) అధిక శాతము వ్యక్తులు అడ్డు ఆ పూలేకుండానే మాట్లాడతారు.

అంతవరకేల, నాగరికులము, చదువుకున్న వారము అని భావించేవారు కూడా, తగిన సంయమనము పాటించకనే మాట్లాడతారు. తరువాత తాము ఏమి మాట్లాడినామని విశ్లేషించు కుంటే, తేలేది తాము మాట్లాడింది కుదురుగా లేదనిపిస్తుంది. ముందు నోటికి వచ్చిన దంతా మాట్లాడడము. తరువాత అలా మాట్లాడ కుండా ఉండవలసిందని చింతిస్తారు. క్రియా ప్రతిక్రియల్లో సగటు మనిషిలో, యాంత్రికంగా వాక్కు వెలువడుతుంది. బుద్ధి నుపయోగించక చేసే ప్రసంగము ఎప్పుడూ పేలవంగానే యుంటుంది. జ్ఞానేంద్రియముల ద్వారా వచ్చిన ఏ విషయమైన, మనస్సునకు కొనిపోబడుతుంది, వెంటనే మెదడు అందుకు స్పందిస్తుంది, అది మెదడు యొక్క ఉపరితలము నుండే ఆ ప్రతి స్పందనా జరుగుతుంది. మరి మనస్సునకు ఏడు అడ్డుపొరలున్నాయి. ఒక విషయాన్ని ఆలోతులలోనికి పంపాలి, పంపి అచ్చట వివేకముతో కూడిన పదజాలమును ఎంచుకోవాలి. అప్పుడు మాత్రమే మాట్లాడాలి. ఆ విధంగా విషయాన్ని అంతర్వర్తించి ఆత్మ పరిశీలన చేయుట వలన వివేచన పెరుగుతుంది. అనాలోచిత చర్యవలన లేనిపోని సమస్యలు తలెత్తుతాయి. నోట జారిన మాట్లను మరి వెనుకకు తీసుకొనలేము గదా! (కాలు జారితే వెనుకకు తీసుకొనవచ్చుగాని నోరు జారితే వెనుకకు తీసుకొనలేము. ఒంటిమీద తెలివి లేకుండా వినుటచేత, విజ్ఞత లేని స్వాభావిక వ్యక్తిత్వము బయట పడుతుంది. (22.30 తెలుగులో కొన్ని వాక్యము లున్నవి.)

వింటున్న మాటలను, మనస్సున పొందుపరచి యున్న వారు గొన పొర బుద్ధి స్పర్శ కలిగి యుంటుంది. ఆ బుద్ధి ముందు విన్న మాటలను పెట్టాలి, వెనుకకు మరలివచ్చిన ప్రత్యుత్తరము నీయవలె. అందువల్లనే పరమ గురువులు ఏమని సలహానిచ్చారంటే మీ మాట్లాడే ప్రతిమాట ముందు, కనీసము మూడు మార్లైన ఊపిరి పీల్చి అప్పుడు మాట్లాడండి అంటారు. అది కేవలము పిచ్చాపాటి సంభాషనైతే సరి, కాకపోయినా, ఒక్కోసారి మాట జారవచ్చును.

ఒకానొక సన్నివేశమున మీరు మాట్లాడకుండా, స్తబ్ద ఉన్నారనుకోండి,

అందుకు ప్రతి క్రియను ఆపేటటువంటి కోణమున్నదనుకొండి. మనస్సున మాటల సముదాయము నంతను మనము సొంతము మాట్లాడము కదా! అందుచేత నిగ్రహం కావాలి. మరి మనస్సును అంతర్వర్తిగా చేయనపుడు అదుపు తప్పుతుంది. మీ దైనందిన ప్రార్థనా సమయమున కొన్ని ఘడియల పాటు అంతర్యామితో తాదాత్మ్యము చెందునపుడు, మీ భావ వ్యక్తి కరణము, పదముల ఎంపిక చేసిన వినతి సమతుల్యమున నున్నచో ఫలితము అందువల్ల కరిగే తొలి ఫలితము, అనుభూతి వల్లనే ఒక చక్కని భాషణకు గల ప్రాధాన్యతను గ్రహించగలరు. మాస్టరు సి.వి.వి.గారు ఆదిలో 15 ని॥ కూర్చోమన్నారు, కొందరు 15 ని॥ల కూర్చొనలేరు. ఎంతగానంటే 5 ని॥ గడవగనే, 15 ని॥ అయినదా లేదా అన్నట్లు తమ వాచీ చూచుకొంటారు. మీరు అంతర్ముఖులు కానపుడు,మీరు సంకల్పించినంత చురుకుగా కాలము ముందుకు పోవదు. మాటకి, మీరు 15 ని॥ ఆ స్థానముననే కూర్చున్నారు, వాచీ చూచారు. గం॥ 6-05 ని॥ మాత్రమే అయినది, అంచేత మరల మరల వెళ్లండి, మీరు అంతర్ముఖులుకండి. జీవుని ఆవరించియున్న బాహ్య ముసుగును తొలగించుటయే అంతర్ముఖ క్రియ. ప్రపంచము ఉపరితలమున నున్న ఒక బాహ్యతల ముసుగు. దాని వెనుక ఒక రంగుల ప్రపంచమున్నది. దాని వెనుక శబ్ద ప్రపంచమున్నది. కాంతి ఆ ప్రపంచముతో కలసి మెలసి యున్నది. ఇక దాని వెనుక ఒక చేత నాత్మక లోకమున్నది. అటుపైన పొరల వరుస లున్నవి. అందుచేత మీ తొలి మెట్టు ఏమన, అంతర్ముఖ గమనము. ఒక దేవాలయము చుట్టుత యున్న ప్రాకారమువలె, విశాల విమాన పరిక్రమ వలె ఆవరించి యున్న ఎత్తైన ముసుగు దాటి రావాలి. మీరు దక్షిణాది సంప్రదాయ దేవాలయములు దర్శిస్తే- తమిళ దేశము- బాహ్య ప్రాకారము గర్భగుడిని ఆవరించి, కనిపించకుండా యుండేటంతటి ఎత్తుగా యుంటుంది. కదా! తిరుపతి దేవాలయం కూడా అంతే! బయటకు వచ్చి దేవాలయ బాహ్య ప్రాకారము ముందు నుల్చొని లోపలకు చూస్తే గర్భగుడి కనిపించనే కనిపించదు.

ఈ రోజున నిర్మించబడిన ఆలయములు దర్శిస్తే వాటి వెనుక అంత శాస్త్ర

విజ్ఞానము కానరాదు. సరిగదా, అర్థిక పరమైన విషయాలు ఒక ప్రధాన పరిగణన, కనుక దేవాలయ పరిక్రమలను కూడా నిర్మించము.

అందుచేత ప్రక్కనే యున్న ఒక కొండను ఎక్కి లోపలకు చూస్తే, గర్భగుడిని దర్శించగలవు. అది మరుగున యుండును. అప్పుడది ఆలయ తొలి ప్రాకారమున అడుగుపెట్టినట్టుంటుంది. ఆ వరుసలో విద్యుత్ప్రాకారముంటుంది, ఒక జ్ఞాన మండపముంటుంది, చివరను గర్భగుడి నిలుస్తుంది– అంతా, నాలుగు సోపాన ములుగా! తదుపరి ఆలయమున నెలకొన్న మూర్తిని దర్శిస్తావు. అదే మాదిరిగా, మన అంతరంగమున తీర్చియున్న సజీవమూర్తిని కూడా దర్శించగలము. కావున మనము అంతర్ముఖము కావాలననేది ప్రధాన వియముగా గ్రహించగలము. మన సంప్రదాయమున దేవాలయమునకు వెళ్ళునపుడు, మూర్తి దర్శనము చేయునపుడు, ఒక ప్రముఖ సందర్శకుడు వచ్చి, వెనుక వారికి అగుపించనీయక, తానే మూర్తి కెదురుగా నిలబడినట్లుగాక, మీరు ఒక్క క్షణము మాత్రము వీక్షించి వెనుకకు మరలిపోవాలి. గర్భగుడి నుండి వెలుపలికి వచ్చినతరువాత ఏదో ఒక మూల ప్రదేశమున కూర్చొని, కండ్లు మూసుకొనే స్వామి యొక్క మూర్తిని తన మదిలోనే మరల దర్శించటానికి ప్రయత్నించాలి. అందుకోరకే పెద్దలు మనల్ని దర్శనమైన పిమ్మట, ఒకచోట, అచ్చటనే కూర్చోమని నిర్దేశించటంలో గల భావము, కాకపోతే సందర్శకులు ఏదో నామ మాత్రంగా కూర్చొని వెంటనే లేచిపోతారు, లేకపోతే కూర్చొని కొబ్బరి ముక్కలు కొట్టుకుని తింటూ యుంటారు. నే చెబుతూ వచ్చిన అంతర్ముఖ క్రియ వలన, క్రమేణ, మీ యొక్క సంభాషణలో మాటల తీరుల్లో ఒక మార్పును గమనించగలుగుతారు.

మనము చెప్పే ఆశంసనములో అంటాము గదా, "నా యుచ్చరించెడి నాద మా వెల్గుగా వినిపించి, కనిపించి వెలయుగాక!" నిజానికి మనము మాటల నుచ్చరించేటపుడు వెలువడు వెలుగు ఎటువంటిది? నల్లగా యుంటుందా? గోధుమ వర్ణములో నుంటుందా? (29.34) లేక బూడిద రంగులోనా లేక స్వచ్ఛము గానా– దానిని నారింజ వర్ణము అని అంటారు. ఆ వర్ణము నలుగురికి ఆహ్లాదమును

కలిగిస్తే అది బంగారు వర్ణమనబడుతుంది. మరి ఒక అనుభూతి కలిగించేటటువంటిదే అయితే అది ఫలంగా యున్నదంటాము. మనకు తెలిసిన భాషకు చెందినది. మనకు తెలుసులే అని, బడబడలాడటము కాదు. దానికి ఒక శిక్షిత స్థితి ఉన్నది. నీ మనస్సుకు ఏది తోస్తే అది మాట్లాడకూడదు. ఆ విధంగానే చేస్తాననుకుంటే మీరు మీ మీ స్వభావ స్వలక్షణాలకు లోబడి యున్నరన్న మాట కాదా! అదంతే! సరియైన పదజాలమును ఎంపిక చేసుకొని మీరు మాట్లాడాలి. మీ మీ ఆలోచనలను చాలా స్పష్టంగా చెప్పగలగాలి. ఉన్నంతలో,మీకు మాట్లాడుటలో నుండే ప్రతిభ కంటే వినుటలోనే సునిశితము నుండాలి. మాట్లాడుటకంటే వినుటకే ప్రాధాన్యత నిచ్చారు. అందుకనే శ్రీ గణేసుణ్ణి పూజిస్తాము. గణేశుడు ఇచ్చిన సందేశమును వినండి. "అబ్బాయీ మొదట వినుట ఎలాగో నేర్చుకో" ఇంకా లోతుగా, ఇంకా లోతుగా వినాలి. సంపూర్ణముగను, మీరు వినగలిగినంతలోతుగాను వినండి.

మీలో నున్న సరస్వతికి బృహస్పతి కూడా తోడైతే, మీరు మాట్లాడుతుండగనే మీరు శక్తివంతులు కాగలరు. అందులో నున్న సౌందర్యమదే! బృహస్పతికి అతి సూక్ష్మమైన శబ్దాన్ని వినగలిగే ప్రతిభ యున్నది. ఆ విషయమున గణేసుని చేట చెవ్వులు ఆయన వినుట అనే క్రియకు 'అధిపతి' యను సంకేతమును సూచిస్తాయి. దగ్గరి శబ్దము కానిండి, దూరపు శబ్దము కానిండి! అనాహత శబ్దాన్ని కూడ ఆయన వినగలడు- నిశ్శబ్దము యొక్క శబ్దాన్ని. మీరు గనుక ఎల్లప్పుడూ మాట్లాడుతునే యుంటే అట్టి శబ్దాన్ని వినవే వినలేరు. చేయవలసింది, ప్రధానంగా వినటం, ఆ తరువాతనే మట్లాడటం. ఒకరు ఎంత గొప్పగా వినగలరో తెలుసుకోవాలంటే, ఆయన ఎంత కదలకుండా నుంటారో మొదట తెలియాలి.

నేను చెప్పినట్లుగా సరస్వతి లేక వాగ్దేవి నాలుక చివరనుంటుంది. బృహస్పతి మేధస్సుకు అధిదేవత. శిరస్సు చాలా సున్నితమైన శబ్దములను కూడ విని గ్రహించగల 'ఆంటెన్నా' వంటిది కేవలము ఉదాహరణ కనుకుందాం, ఒక గొప్ప జీవి మీకేదో వినిపించాలని సంకల్పించిందనుకొండి, అప్పుడు దాన్ని నీవు

ఎలా స్వీకరిస్తావు– ఎలా వింటావు? మనకు మల్లే వారికి రక్తమాంసాలు లేవు. అంచేత మాటామంతి కూడా లేవు. మనము కంఠ వాద్యమును వినుటకే అలవాటు పడ్డాము. అవునా కాదా?

నిశ్శబ్దతను భంగపరచకుండా మేము సంభాషించెదము ఉపదేశపూర్వక ప్రకటనలు! అంచేత తప్పని సరిగా అంతర్ముఖక్రియను ప్రతి క్రియలపైనా ప్రభావమును తేగలదు. అది ఒక అనాలోచిత క్రియ కాదు. మీరు ముందు క్రియను ప్రారంభించి తరువాత ఆలోచించండి అని చెప్పటం కాదు దాని తాత్పర్యము. అటువంటి భావన కిచట తావులేదు.

మీరు అంతర్ముఖత్వమును పాటించుటచేత, మనసా వాచా కర్మలయందు చక్కని రూపాంతర సంస్కారములు కలుగుటయేగాక వన్నెకెక్కుట కూడా జరుగును. బుద్ధిప్రచోదన చెందుట మీలో జరుగును. బుద్ధినే ఆత్మ వెలుగని కూడా అంటారు. బుద్ధి ఆత్మ వెలుగైతే, మనస్సు దేహపు వెలుగైతే, ఈ దేహములో ఉన్నత తలము చేరుటకు సాధన జరుగవలెనంటే, మనకు మనస్సు కావలసి వస్తుంది, కాని జీవియందు వేరొక వెలుగు నెలకొని యున్నది.

సూర్యుడు ఆత్మ అయితే, బుధుడు బుద్ధి, చంద్రుడు మనస్సు, భూమి దేహమౌతుంది. అటుపైన మొలకెత్తుట, ఫలదీకరణము, పెరుగుట, మొదలగు క్రియలు భూమిపై జరుగుటకు చంద్రుడు దోహదకారి, బుధుడు బుద్ధి నిచ్చి ఈ గ్రహానికి సహాయకారిగా నుంటాడు, కాగా సూర్యుడే దీనతకు ఆత్మ. మనం కూడా అదే మోస్తరుగా ఉన్నాము. మనస్సు ఒక మేనేజరు వంటి వాడైతే, ఆ మేనేజరు (సంచాలకుడు) యజమాని చెప్పినట్లు నిర్వహించాలి. కాని ఆ మేనేజరే, యజమాని ఏమి చేయాలో నిర్ణయిస్తే, కొన్నిసార్లు సెక్రటరీలు యజమానికి యజమానులా, అన్నట్లు చాల అధికారమును హస్తగతము చేసుకొంటారు. పావులు ఇటునటు త్రిప్పగలరు. అంచేత ఉపరితలముననే అడ్డు తగిలి అంతరంగ పార్శ్వమున కదలిక లేకుండా చేయగలదు. మరి మీకున్న జ్ఞాన సూత్రములను

లోలోతులను కూడా అన్వయించి, తద్వారా వచ్చిన ఫలితాన్ని మీరు చెప్పగలగాలి. ఆ విషయాన్ని వెనువెంటనే బయట పెట్టనవసరము లేదు. ఈ తరహా ప్రభావం మొదట నీపై కనుపడుతుంది. తదుపరి మనతోటి వారందరిలోను గురుదర్శనము చేయుట ఆవశ్యకమని సిఫార్సు చేస్తారు అది మనకు మంచి సహాయకారిగా నిలుస్తుంది. అందువలన ఎవరినంటే వారిని, ప్రేరణ ఒకటి కలుగగానే ఎదిరించటం తలపడటం వంటి పనులు చేయబోము. జంతుచోదన జంతువులలోనే కలుగుతాయి. మానవునకు వివేకము యున్నది గదా! అందుచేత జంతు ప్రేరణలు మానవునిలో కలుగవు. ఇది మనల్ని కొంతవరకు ప్రారబ్ధకర్మ బారినుండి రక్షించగలదు. కావున, అందరిలోను గురువుని దర్శించుట, రెండవది ఏపనీ చేయనపుడు అంతర్ముఖముగా వీలైనంత మేరకు ప్రయాణము చేయుట అలవరచుకోవాలి. లోలోపలకు ప్రయాణము చేయుటయే మంచిది. నేను మాష్టరు ఇ.కె. గారిలో ఇది చూసాను. వారి నుండి ఇది నేర్చుకున్నాను కూడా మేము ఇద్దరం కలసి వెళ్లేటపుడు, ప్రయాణం చేయునపుడు, ఒక విషాయాన్ని గురించి ప్రస్తానిస్తే మాట్లాడేవారు లేకపోతే బాతాకానికి అలవాటు పడ్డ వాళ్లము ఆపనిలో నుంచే, ఆయన మాత్రం కండ్లు మూసుకొని నిద్రించేటట్లుగా కనిపించే వారు. నిద్రకాదు గాని నిద్రవంటి స్థితి. మీరుగాని మాస్టారు అని పిలిస్తే 'ఆఁఆఁ' అని పలికేవారు ఆయన అంత మెళకువగానూ యుండేవారు. ఒకరోజున నేనే ఆయన్ని అడిగాను.

"మీరు నిద్రించుట లేదు– అవునా కాదా మాస్టారు?"

"అవును నిద్రించుట లేదు" అన్నారు.

"మీరు అంతర్ముఖులగుచున్నారు గదా – అవునా?" అని అడిగాను.

"ఔను! నేను లోలోపలకు జరుగుతున్నాను. తదుపరి మీతో ఏమి జరుగుతున్నది గమనిస్తున్నా" అని మాస్టరు జవాబిచ్చారు.

అదేమిటని మీరు అడగనూ లేరు, ఆయన చెప్పనూ చెప్పరు. అంచేత ఏది

ప్రస్తుతమో అది గమనించే వాడిని, అందులో ఏది మంచిదో ఏది విశిష్టమైనదో దానిని అనుసరించేవాడిని. బాహ్యమున చేయవలసినంత పని ఏమియు లేకపోతే, అంతర్ముఖుడవుకమ్ము! అంతర్ముఖుడగుట సులభమే. మీలో జరిగే ఉచ్ఛ్వాస నిశ్వాసములను గమనించండి. శ్వాసను లోపలికి పీల్చుకొనుటతో, మీరు కూడా కలసి ఎరుకతోనే అనుసరించండి! తిరిగి ఉచ్ఛ్వాశము, గాలి బయటకు వచ్చివేయును. అప్పుడు దానిని వెంబడించి ప్రయాణము చేయండి. అదో చక్కని క్రీడవంటిది. ఓర్మితో కూడిన ఆట, కాగా బాహ్యమున చక్కని సుందరమైన దృశ్యమున్నదనుకొండి, దానిని చూడటం ఒక అర్థవంతమైన పనే అవుతుంది. కాని అక్కడ చూడటానికిగాని మాట్లాడుటకుగాని ఏమియు లేనపుడు, మీరు అంతర్ముఖులు కావటం శ్రేష్ఠము. అది ఒక అలవాటుగా వృద్ధి చెందాలి, ఎందువల్లనంటారేమో, మీ స్వగృహమునకు వెళ్లుటకు అదే మొట్టమొదటి సోపానము. మీకు ఏ వ్యాపకము లేదనుకొండి, ఏం చేస్తారు, ఆ పత్రిక, ఈ పత్రిక మరేదో కరపత్రమునో పట్టుకుంటారు. మీకు తోచదు ఏ పనీలేకపోతే! ప్రపంచములో ఎంతో సమాచారమున్నది. అదంతా మనకు వ్యర్థము. ఏది మీకు ఉపయోగపడునో, అది సేకరించండి. కాబట్టి ఏం చేస్తారంటే, లోలోపలికే, ప్రయాణం చేయండి. శ్వాసక్రియను అనుసరిస్తూ నాడి స్పందించేచోటుకు చేరండి. 'సోహం' అను శబ్దము- ద్వంద్వశబ్దము- వినపడుతుంది. అక్కడకు చేరాలంటే మనం చాలా శ్రమించాలి, మనయొక్క ప్రవర్తనావళిలోనే అనే కానేక అడ్డంకులు తలెత్తుతాయి. ఈ అడ్డంకులన్నింటిని, గురువులే నిర్మూలిస్తారు. క్రమక్రమంగాను. మరోప్రక్క మనం చేసే ప్రార్థనల వలన మన వ్యక్తిగత ప్రయత్నం వలన మరి కొంతమేరకు ఈ అడ్డంకులను తొలగించవచ్చును. ఆపైన గురువును సర్వవ్యాపకునిగా చూచుటవలన మార్గము సుగమమగును.

ఇక నిన్ననే చెప్పినట్లు, మూడవ మార్గము తెరువబడుతుంది. బాహ్యా ప్రపంచమున మీరు వస్తుసంపదను పెంచుకుంటారు. అవి, మీ యొక్క శక్తి సామర్థ్యాలను ఎంతగానో హరించి వేస్తాయి. అందుకని వాటిని ప్రోగు చేయుట

కన్న వితరణ చేయుటయేమేలు. వస్తు సంపదను పెంచుకుంటూపోయి అందులో మీరు చిక్కుకొనవద్దు. కుదింపు కావాలి. ఎందుకనంటే, వస్తు సంపదకు జీవుణ్ణి ఇరకాటంలో బంధించే స్వభావము కలిగి యున్నది. అందుకే మాష్టారేమన్నారంటే మీరు ఈ యోగమార్గాన్ని పాటిస్తే, కోరుకోవటము కాదు. సమర్పణ చేయాలి" ఈ మూడూ ప్రధాన సూత్రాలు. తరువాత డైరీ వ్రాస్తూ యుండాలి. ఈ విషయమును గురించి నిన్ననే చెప్పాను. చక్కని ఆలోచనలు అప్పట అప్పట కలుగుతాయి. అచ్చం నీ స్వంతమే అనిపిస్తాయి. వాటిని కూడా వ్రాసుకో. ఈ తెలిసిన సూచనలతో కలిసి నిదానముగా వాటిని కూడా ఆచరించు శ్రద్ధగా వీనిని ఆచరణలో పెట్టినచో కాలగతిలో గురువుగానే మనకు తేటతెల్లము చేస్తారు- కర్మను ప్రేరేపిస్తారు, మనకు యిష్టములేని సన్నివేశములలో మనల్ని ఇరికించటం, మొదలగునవి. ఇది మరో సార్శ్వం అనుకొండి. చిట్టచివరి విషయము. సాధకుడు తనకున్న ఇష్టాయిష్టాలనుండి బయట పడటం! అట్టివి వస్తువాహనలనేవి మాత్రమే కాదు- తన ఆలోచనల్లో కూడ పడేవి, అసలు పడనవని ఉండవచ్చు. నాదోదృక్పథం, మీదో దృక్పథం, ఆయంది వేరే దృక్పథం. ఇలా ఉంటుంది. ఐతే, ఆయనేదో నాకంటే చిన్నవాడని ప్రక్కకు నెట్టేయడానికి ఉంకించవచ్చు. "ఎదురెదురుగా నున్న రెండు అభిముఖతలములు పూరక కోణములగును. అభిముఖ కోణములు పూరకములగు పైథాగొరస్ సిద్ధాంతముల ప్రకారము, రెండు రేఖలు ఒక దానినొకటి ఖండించునపుడు వానియొక్క ఎదురెదురుకోణములు సమానములగు ఆ సూత్రము మరియు సిద్ధాంతము వలన ...... ప్రకృతి విరుద్ధములను కుండలీకరించును. సృష్టి విరుద్ధములను ఆధారముగా చేసుకునే నిర్మాణము చేయబడినది. రేయింబవళు ్లు, పౌర్ణమి అమావాశ్యాలు, ఆరోహణ దశ అవరోహణ దశ, ఉత్తరాయణము - దక్షిణాయనము- ఇలా ప్రపంచమంతటా ద్వంద్వాములే లేక విరుద్ధము లున్నవి. తానొకటి తలిస్తే, వేరకరు దాని విరుద్ధమును తలంచును. అవును, అట్లానే ఉండాలి. ఒకరు ఆస్థికుడైతే మరొకడు నాస్థికుడు. ఒక నిజమైన సాధకునకు, అచ్చట ఒక ఆస్తికుడుండగా, ఒక నాస్తికుని చూచి ఖేదపడడు. సమస్యకాదు.

వెలుగున్నచో చీకటి యుండును. సమస్య ఎక్కడ? రెండూ ఒకే మూల బిందువు నుండి ఉత్పన్నమైనవి ఒక నాణెమునకు బొమ్మా బొరుసు రెండు ప్రక్క లున్నవి. రెండు ప్రక్కలు నాణెము యొక్క రూపములే. దాన్నే తెలుసుకోవాలి. 'ఏకమ్ సత్ విప్రః బహుదావదంతి" సత్యమొక్కటే, కాని దానినే వెయ్యి మార్గములుగా నుదహరించ వచ్చును. ఒక గోళాకృతిలో సూత్రము పనిచేయదు. కావున డిగ్రీలలో కొలుస్తాము. ఏ డిగ్రీలు రైటు, ఏ డిగ్రీలు తప్పు. దేనిని మనము నచ్చమో, దానిని సహితము కలుపుకొనగలిగే స్వభావ మున్నచో పూర్ణత్వమును పొందే అవకాశమున్నది. మీకు ఇష్టా యిష్టములు మీ స్వభావమున నున్నంతవరకు మీరు అపరిపూర్ణులే గదా! మీలో కొన్ని వంతులను కాదంటున్నారు గదా! అస్థిక జనులు, తమ ఆచారముల ప్రకారము ఐహిక సుఖములను కాదంటున్నారు, మరి అట్టివారు పరిపూర్ణులు కారు, అపరిపూర్ణులే! మాష్టరు సి.వి.వి.గారు, మీ జీవితములో అన్ని భోగములు సుఖములు తప్పనిసరిగా యుండాలన్నారు. సుఖాలను త్రోసి పుచ్చటం సుగుణం కాదు. అది అజ్ఞానం సుఖాలకోసం తగ్గించటం సుగుణం కాదు. సుఖం భోగం వాటికిగా ప్రాప్తించేయనుకొండి, విడిచి పెట్టవద్దు. లేదనకొండి దాన్ని గురించి ప్రాకులాడవద్దు. సుఖదుఃఖాలకు అంటకుండుట, తీయని అనుభవాలకు చేదు అనుభావాలకు ఒకే విధంగా స్పందించటం ఆందోళన పడకుండా యుండాలి. ఒక నాణెము యొక్క బొమ్మ బొరుసు లున్నాయి. ఆ రెంటిని ఏది కలుపుతుంది! దాని 'రిమ్మే'గా అంచు! త్రాసుయొక్క తూకం గురించి మాట్లాడినా అంతే. తక్కెడలోనున్న రెండు బరువులు సమానమైతే, మధ్యలో నున్న సూచి సమానబిందువునకి నిలుస్తుంది. ఇంట్లో పిల్లలు సినిమాకు వెళదామని పిలుస్తారు గదా, మరి మీరు ఆధ్యాత్మికవాదియైతే వెళ్లరు. సినిమాకు వెళ్ళుట అవాంఛనీయమంటారు– కాని అది వాస్తవానికి ఆవాంఛనీయం కాదు. మీ పిల్లాపాపల్ని ఆనందింపచేయటానికి తప్పక వెళ్లాలి, అయితే అదే పనిగా సినిమాలు చూడటం సమ్మతించ దగ్గ విషయం కాదు. గతంలో అనేకమంది భౌతికాన్ని కాదనటం జరిగింది. ఆ విధంగా త్రోసిరాజనటం తమ నిరుత్సాహాన్ని వ్యతిరేకతను

సూచిస్తుంది. ఆ తరహా భావన మీ తీరు తెన్నుల్లో నున్న లోపాన్ని ఎత్తి చూపుతుందే తప్ప, అది ఒక ఆధ్యాత్మిక సుగుణమని మాత్రము ఎన్నటికి అనబడదు. ఇహపరాలకు సంబంధించిన విషయము సరితూకములో నున్నపుడు, మీరు దేదీప్యమానంగా వెలుగొందుతారు. మనము దేనిని వెలుగుగా గుర్తించామో అందులో కూడా పదార్థమున్నది. వెలుగు సహితము ఒక పదార్థమే. మరి ఆ దేదీప్యత ఏమి, అని ఇవాళ ప్రశ్నిస్తున్నారు. అది, పదార్థము మరియు జీవకళ యొక్క మేటి సమ్మిళితము. అది జీవకళ యొక్క చక్కని సమీకరణము, అదృశ్యవిద్యుచ్ఛక్తి మరి మనకగుపించే ఫిలమెంటుకు గొప్ప కాంతిని ఉత్పత్తి చేస్తాయి. ఈ రెండును, ఋణధృవము ధనధృవముల సంపర్కము వలన కాంతి లేక వెలుగు జనించుచున్నది. 'మైనస్' అను ఋణ సంకేతము పదార్థమునకు గుర్తు 'ప్లస్' అను ధన సంకేతము అదృశ్యశక్తికి గుర్తు.

యోగ సమీకరణముల విషయమున మీరు బంగారు మధ్య మార్గాన్ని అనుసరిస్తున్నారు. అది ఒక తటస్థ వైఖరి. దానిని మీరు కాదనరు హత్తుకొనరు. అలా అని దగ్గరగా నుండుటగాని దూరముగానుండుట గాని కాదు. హనుమంతుడు తటస్థుడు, రాముడు తటస్థుడు, కృష్ణుడు తటస్థుడు, యుధిష్ఠిరుడు తటస్థుడు. అంబరీషుడు తటస్థుడు. ప్రహ్లాదుడు తటస్థుడు. ఆయా కథా వృత్తాంతములలో ఇమిడి యున్న పరిధుల్ని పార్శ్వములను పరిశీలించి చూడాలి. వారి చుట్టుతా సంభవించిన అద్భుతమును పట్టించుకొని, ఆ క్షణానికి చలించి పోవటం కానీ కాదు. తటస్థముగనే ఉండండని చాలాసార్లు మీకు విడమరచి చెప్పాను. మొట్టమొదటసారిగా, రాముడు రావణుని చూచినపుడు, రామునకు ఎంతో ఆగ్రహం రావాలి, సాధారణంగా! కాని అలా జరుగలేదు. లక్ష్మణునకు కోపము వచ్చింది. అందుకు భిన్నంగా రామునకు రావణునిలో ఒక గొప్ప వెలుగు కనిపించింది. ఆయన మెచ్చుకున్నాడు. ఆయన ఎంతగానో శ్లాఘించాడు రావణున్ని. అటువంటి స్థితిని ఆ సమయమున ఊహించగలమా? ఎందుచేత నంటే రాముడు ఆతడ్ని అనేక కోణముల నుండి పరీక్షించాడు. ఇక్కడ ఉన్నది.

అసలైన తాళము చెవి. ఈ తాళము మీరు సంగ్రహించనిదే, మీరు ఒక నిశ్చితమైన అంచనా ఎదుటివారి గురించి ఏర్పరచుకొనలేరు. అది నిశ్చలమో, అనిశ్చలమో, సంతోషకరమో, చికాకు కలిగించేదో, ఉత్సాహభరితమో, బాధాకరమో, లాభమో నష్టమో, మనకు గిట్టేదో గిట్టనిదో మరేదో మరేదో ఏర్పడుతుంది. ఆద్వంద్వాలకు మీరు చలించక యున్నచో, మీరు గురోన్ముఖులై యున్నట్లే, ఎందువల్లనంటే పరమగురువు తటస్థవైఖరిలో నుంటారు. గొప్ప గొప్పవారు అట్టి తటస్థ స్థితిలోనే యుంటారు. వారికి ఈ పరమసత్యము బాగా తెలుసు, అంచేతనే వారు చెడును చూడరు. ఎందరో ఆస్తికులున్నారు. వారును చెడును చూస్తారు. మీరు చెడును చూడగలుగుచున్నారు. ఎందుచేత? తమలో 'చెడు' అను విషయము బీజప్రాయముగా యున్నది కనుక అది లేకపోతే, అసలు ఈ భావనకు చోటు లేదు. కృష్ణుడు చెడుగాని పాపము గాని లేదన్నాడు. మరికొందరున్నారు- వారికి 'పాపము' గాని 'చెడుగాని' ఒక భావన అని కూడా తెలియదు. ఆయన కేవలము జ్ఞానమునే ప్రాతిపదికగా పేర్కొని, విషయ విశ్లేషణ గావించారు. మాటకి, మీరు నాతో నున్నారు, అంచేత జరిగే విషయము మీకు తెలుసు; మరికొందరున్నారను కొండి, వారు మనతో వేరు కనుకనే జరిపే కార్యక్రమము గురించి విరుద్ధముగా మాట్లాడవచ్చును. చివరికి, వారికీ తెలుస్తుందనుకొండి. కొంతకాలము వెనుక మీ స్థితి కూడా అంతే! ఇక్కడ ఉంటూ మీరు కొన్ని క్రియలు నేర్చుకున్నారు. మరి మీ ఇంటి వారో? వారు ఈ క్రియల్ని సాధన చేయరు. మీరు వారలను చులకనగా చూస్తారు కదా! ఆ మాట మాత్రం మీరు బయటకు చెప్పరు. వాళ్లకీ మంచి రోజు లోస్తాయి. ప్రతికాయ ఒకనాడు పండుతుంది గదా!

చెదురు మదురుగా పడి యున్న విషయాలను కలగలిపి, సమిష్టిగా చూచుట వలన అట్టి సర్వ గ్రాహకశక్తి కుదిరి విషయ జ్ఞానము కలుగుతుంది. దేన్నైనా చూడండి, ఈయన పెద్దవాడు, ఈయన చిన్నవాడు, అంటాము. చిన్న పెద్దలను వయస్సు విషయమున ఎలా తేల్చి చెప్పాలి. మన మధ్య సంచరించే ఈ పిల్లలు, కొంతకాలము క్రిందట మన కంటే వృద్ధులే- తప్పకుండాను మరల

వారు దేహధారులైనారు. ఆ సత్యాన్ని అంగీకరించము, గాక అనంకూడా. చిన్న పెద్దల తరతమ భేదాన్ని, వయస్సును ఆధారంగా కాక వారి వారి జ్ఞానాన్ని బట్టే ముదురో లేతో తేల్చాలి. శరీరపక్వతను బట్టి కాదు. కాబట్టి మీ పిల్లలను మీకంటే చిన్నారులేనని భావించ వలదు, వారు మీ పూర్వీకులు కావచ్చు. వాస్తవము కూడా అంతే! కాలవలయములో మీరు ఒక మజిలీ పూర్తి చేసారు, ఇక్కడున్నారు, అదే మజీలీని మీ కన్నముందే పూర్తి చేసి వెనుకకు వచ్చి చక్రభ్రమణములో మరల చేరి యుండవచ్చును గదా? అటువంటి సంఘటనలో, ఎవరు ఎవరికంటే చిన్న లేక పెద్ద? దాన్నే మానవ సౌభ్రాత్రం అంటాము. అవునా కాదా? అంచేత మంచీ చెడులు గురించి మనం ఏర్పరచుకొన్న భావాలను విడచి పెట్టాలి. తూర్పు దేశాల్లో మనం విశ్వసించే విధానాలకు పూర్తిగా బిన్నంగా పశ్చిమ దేశాల్లో నమ్ముతుంటారు. మనం ఆ తెల్లవాళ్లకు ఏమి తెలియులే అంటే వాళ్లు మనల్ని అనాగరికులనంటారు. ఆ విషయానికి వస్తే యిద్దరూ తప్పే. యిద్దరూ రైటే కదా? విజ్ఞానమయ కోశమును గూర్చి ప్రాక్-పశ్చిమ దేశాల్లో సాధనా పరమైన క్రియలను గురించి సమతూకము వేస్తే - యోగశాస్త్రమున, విజ్ఞానమయ కోశమును దాటితే అసలు క్రియలను గూర్చిన ప్రస్తావనే లేదు గదా! కాబట్టి కాలగతిలో ఈ దరిమిలా తమరు దర్శించినది, తమ అనుభవానికి కలిగిన జ్ఞానమే అప్పటికి తుట్టతుది దని భావించాలి. మన గురువుగారితో సహచర్యము అనుభవము కలిగి, నాతో పాటు పనిచేస్తున్న మన సోదరబృందమునకు మాస్టరుగారు చెప్పిన విషయములను సమాలోచన చేస్తే మాష్టార్ని మహా ఖండన ప్రియుడని అనాలి. మాటకి వర్షపాతం గురించి వినండి. ఒక చోటుకు మనం వెళ్లాలి - వర్షం పడకూడదని కోరుకుంటాం. పడాలని తీవ్రంగా కోరుతాం, ఒకసారి పడుతుంది.

ఒకతూరిపడనేపడదు. ఒక విస్తృత కార్యప్రణాళికలో వర్షపాతం జరుగవలసి ఉండొచ్చు లేకపోనూ వచ్చు. ఆ స్థితికి మీరే సర్దుబాటు చేసుకోవాలి. అందరికీ ఒకే మార్గము కేటాయించబడదు, అది పనిచేయదు. ఓర్మితో సర్దుబాట్లు చేసుకుంటే కుదురుతుందని పించవచ్చు కాని ఉ॥ ప్రపంచ క్రీడారంగంలో, సెమీ ఫైనల్స్‌లోనో

ఫైనల్స్‌లోనో ఉత్కంఠ భరితంగా ఆటసాగుతున్నపుడు ఒక క్రికెట్, ఫుట్‌బాల్, లేక టెన్నీస్ అనుకొండి– అకస్మాత్తుగా వర్షం కురుస్తుంది! కురవలేదా! చాలామార్లు మనం అందువల్ల గెలిచిన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. ఒక నాగరిక పౌరుడు అంటాడు గదా! "సిగ్గు సిగ్గు వర్షం కురుస్తోంది ఈ వాళ" ఎవరు సిగ్గుపడాలి? ఎందుకు? అలా అన్నందుకు నీవే సిగ్గుపడాలి!

విస్తృత పథకంలో వర్షం ఎక్కడ కురవాలో అక్కడ కురుస్తుంది. శాసించటం శాసించకపోవటం ఎలా? మాటకీ నీవు చక్కటి సాయంత్రం దుస్తులు వేసుకొని బయటకు వెళుతుంటే, జల్లులు పడి, వర్షం కురిస్తే ఎవర్ని నిందిస్తావ్? అథవా నీవు చేయ గలిగేది, గొడుగును వేసుకోవటమే. ఇండియాలో యిప్పుడు మనతోపాటే సెల్‌ఫోన్ను ఏ విధంగా మోసుకు వెళుతున్నామో, అట్లానే, ఇంగ్లాండులో వారు గొడుగును మోసుకెళతారు. సర్వవేళలా, సర్వత్రా! అది ఎప్పుడు కురుస్తుందో, ఎప్పుడు ఆగుతుందో వారికి తెలియదు. అంచేత పరిస్థితులకు తగ్గట్టు నీవే సర్దుకోవాలి. నేను వచ్చేసేవరకు అది కురియ కూడదనో, మరొకటి కాంక్షిస్తే అలా జరగనే జరుగదు. ఏ గురుపూజా మహోత్సవానికి నీవు వెళ్లవచ్చు, సమయానికి రైలు రావాలి అనుకోవటం మాత్రం జరుగుతుంది. కాని అదే రోజున నీవు ప్రయాణించవలసిన రైలు, మూడు గంటలు ఆలస్యంగా నడుస్తుంది!

ఆ ముందురోజు అదే రైలు సరియైన సమయానికీ రావటం పోవటం జరిగింది. ఆ తరువాత రోజూ సరియైన సమయానికే తిరిగింది! నీకు గుణపాఠాలు నేర్పటానికే పరమగురువులు నీకై చేసే ప్రత్యేక మర్యాదలు. చాలా సార్లు మన కార్యక్రమాలు తారుమారవుతుంటాయి. మనవల్లకాదు. పరిస్థితుల వలన, జరిగి మనం అనిశ్చిత పరిస్థితులలోనికి నెట్టబడుతుంటాము. అయితే కొరగాని అనిశ్చిత పరిస్థితులలో మనం ఎలా ప్రవర్తించాలో తెలుసుకోవటానికే మనకు కలిగే, ఒక రకపు ఆశీర్వచనమే ఇది. పైగా అప్పుడే మనం ఎలా అప్రమత్తంగా ఉండాలో కూడా తెలుస్తుంది. అసలు యోగాభ్యాసముయొక్క ప్రధాన లక్ష్యము మన యొక్క అప్రమత్తతను ఒక మెట్టు పెంచటానికే! మాస్టర్ సి.వి.వి.

గారి యోగమున అదే ధ్యేయమై యున్నది. ఒకసారి మాస్టర్ ఇ.కె. గారి పాదమున పుండుపుట్టి, సెప్టిక్ స్థితికి ముదిరింది. తగ్గు ముఖం పట్టుట లేదు. ఆయన అనుయాయులు వచ్చి, "ఇది మీ కెందుకు రావాలి" అని మరీ మరీ అడిగేవారు.

"నా కెందుకు రాకూడదు. నాకు రాకూడదా?" అనేవారు మాస్టర్ ఇ.కె. "కాదు కాదు మేము చాలా ఆందోళన చెందుతున్నాము"అని అనుయాయులు అంటుండేవారు. "నేను మాత్రం అందోళన చెందటం లేదు" అని జవాబిచ్చేవారు. అది తేడా! మీరు అస్వస్థతకు గురియై యుండవచ్చు. కాని నిజమైన అస్వస్థత, అస్వస్థత గురించి ఆందోళన చెందుటయే? ఉండనియ్యండీ, దాని పని అది చేస్తుంది. అది లోనుండి బయటకు పోవుదారి వంటిది. నీ పని పూర్తి కాగా, బయటకుపోవుటకు గాను నీ నిష్క్రమణకు మార్గాన్ని సుగమము చేస్తుంది. శ్రీరామకృష్ణ పరమహంసకు గొంతు కేన్సర్, రాచపుండు అని నిర్ధారణ జరిగినపుడు, ఆయన శిష్య బృందమంతయు ఎంతో కలత చెందారు. భయాందోళన స్థితిలో శ్రీరామకృష్ణుని యొద్దకు పోయి అడిగారు, మీకు గొంతు కేన్సరా? మీకా? అయితే ఏం? అని తిరిగి ప్రశ్నించారు వార్ని. బయటకు పోటానికి ప్రతివారికి ఒక మార్గము కావాలి కదా! నేను బయటికి పోటానికి ఇది నాకు మార్గము అన్నారు. మీరు అస్వస్థులైతే ఒక మాట గుర్తుంచుకొండి. అందోళన చెందవద్దు. అనేక కారణాల వల్ల, అనారోగ్యము ఈ భూగోళమున స్థిరపడినది.

ఒకాయన మన ట్రస్టులో ఒక ముఖ్యమైన వ్యక్తి, తన యొక్క అలవాట్లు ఎంత గొప్పవైనప్పటికి కేన్సరు వలన మృతి చెందారు. చక్కటి అలవాట్లు, చక్కని ఆరోగ్య సూత్రాలు గురించి నేను వాదించటం లేదు. ఆరోగ్య సూత్రాలు పాటించని వారు మంచి అలవాట్లు లేనివారు కూడా యున్నారు– నేను సమర్ధించటం లేదు– అతి సర్వత్రా వర్జయేత్ అనే విషయాన్ని మాత్రం చెబుతున్న మీరు అనారోగ్యముగా నుంటే, తగు జాగ్రత్తను మాత్రము తీసుకొనవచ్చు, అతిగా పట్టించుకొనవద్దు, కలత చెందవద్దు అతిగా దానిగురించే అదే పనిగా ఆందోళన చెందితే, నీలో నుండే, అది శక్తిని పుంజుకొని నిన్నే చంపివేస్తుంది, నిన్ను కబళించ గలదు. నీకు

కలిగిన అస్వస్థత కన్న నీవే ఉన్నతుడవు, అది పీడిస్తూ యుంటుంది. ఉ॥ చాల మంది అస్వస్థతులను చూస్తాం. అలా అలా ఊగిసలాడుతూ కొనసాగుతుందా అస్వస్థత. పరిసరాలకు తన ఉనికి వలన అపకారము జరిగితే మాత్రము, అస్వస్థత. పరిసరాలకు తన ఉనికి వలన ఉపకారము జరిగితే మాత్రము, అస్వస్థత ఇక వృద్ధి చెందదు. మరి దాని గురించి ఆందోళన చెందితే, అది ఆనందిస్తుంది" ఆహో, అతని వలన నా కింతభుక్తి దొరికె ఎంత అధికాధికాధికముగా వ్యాధిని గూర్చి కలత చెందెదవో, అంత విపరీతముగను వ్యాధి నీలో ముదురును.

మీకు, పదవీ విరమణ చేసిన వ్యక్తులు గుర్తించి తెలుసు గదా! ఆ వేళనుండే మరీ ముసలి వారవుతారు. ఇక ఆలోచన కూడా యిలా ఉంటుంది. ఎప్పుడో ఒక రోజున చావు వచ్చితీరుతుంది, కాబట్టి అందుకు మనం సిద్ధంగా ఉండాలి. ఈ విధంగా రానున్న అవస్థలకు తలుపులు విశాలంగా తెరచి పెడతారు. అవసరమున్నంత కాలమే ఆప్రాణి నిలుస్తుంది. ఇంకా ఏమను కుంటారంటే, మనం ఎవ్వరికీ ఉపయోగపడకోతే, మనం ఉండీ లాభమేమిటీ? అర్థం లేదు. ఊరికే పట్టుకొని వ్రేలాడ్డం దేనికి,అని ఆది శంకరుల వంటి మహాత్ముడే, 33 ఏళ్ళకే తమ జీవిత లక్ష్యాన్ని సాధించి, తమకుగా తామే హిమాలయములకు నడచివెళ్లి, తమ తనువును విడచిపెట్టారు గదా! వారి పని పూర్తికాంగనే పాండవులు ఇట్టే నిష్క్రమించారు గదా! రేపుచెప్పబోయే అంశము అదే– మృత్యువు. ఈ రోజు మాత్రము, మన తనువులు చాలించేందుకు గల మౌళిక సూత్రము మాత్రము చెబుతా. ఇష్టాయిష్టములకు అందులో తావు లేదు. శరీరము నుండి వెడలిపోయేది శారీరిక చైతన్యము కాదు. లేక తమ తనువును విడచిపెట్టి దూరముగా పయనమగుట గుటయూ కాదు. ఒక యోగి చేయగలిగినదంతయు ఏ మాత్రమంటే, తన దేహము నందే ఒదిగియుండి, ఆత్మానుభవమును మాత్రము పొందగలడు యోగజీవితము, జీవితమునకు సంబంధించిన ఏ విషయమును పరిత్యజించక అన్నింటిని జోడించి కొనసాగించబడును. ఆ మాటకు వస్తే కృష్ణుడు, అగస్త్యుడు ఎందరో ఋషి పుంగవులు తమతమ సంసార జీవితమును తమతమ

వృత్తులను పాటిస్తూ, బోధిస్తూ ఆదర్శంగా నిలిచారు. కాకపోతే, సాంఘిక జీవితమునకు దూరముగా నున్న చాలమంది గురువుల బాట అదే- వారి మట్టుకు వారుగా జీవిస్తూ, తమరు గడించిన విజ్ఞానమును కావలసిన వారితో పంచుకొను చుండెడివారు. అలా ఉండేది. పూర్ణ జీవితమును గడపి, అనుభవించి, విశ్వ విజ్ఞానమును సముపార్జించేవారు. అది యోగ జీవితమంటే. మీరు తటస్థ విధానమును గనుక అవలంభించ గలిగితే, ఇదంతా సాధ్యమే. మరి తటస్థ విధానము మాత్రము తప్పనిసరి; మనము తటస్థమే, కాని, పక్షపాత బుద్ధి కలిగి యున్నాము. మనతో చిక్కు అదే- ఎప్పటికప్పుడు మార్పు చెందే జీవిత విధానమున భాగస్వాములము.త్రాసునకు రెండు పెనములుండును. ఒక పెనము వైపు మ్రొగ్గు చూపుతే రెండవది తేలిపోతుంది. దానిని సరిపెడితే మొదటిది తేలిపోతుంది. ఈ విధంగా ఉంటుంది మొగ్గు చూపే తక్కెడ వ్యవహార జీవితము. ఈ విధంగా చంచల స్వభావముతో ప్రచలనముజరిగినను అవి ఉపరితలముననే కలుగును గాని అంతరాంతరాళ మున జరుగవు. అందుకే యోగశాస్త్రము ఏమని సూచిస్తుందంటే, లోలోపలికి, ఇంకా లోపలికి వెళ్లు, ఎక్కడైతే ఆపైన ఎటువంటి ప్రకంపనములు గాని కదలికలుగాని, లేని తలమునకు వెళ్లమని. మరికొంత లోపలకు ప్రవేశించినచో శ్వాసక్రియ జరుగుచుండును. ఇంకా లోతులకు చేరితే స్పందనాత్మక సంచలనము పొడచూపును. స్పందనానుభూతిని దాటితే మిగిలినదంతా ప్రశాంతత లేక నిశ్చలత మాత్రమే. యోగ శాస్త్రము తెలిపే ప్రాణాయమ ప్రత్యాహార పద్ధతుల ద్వారా మీరు మీ కేంద్రజీవ బిందువును స్పర్శించగలరు.ఆ బిందువును ఆవరించి యున్నది- సంపూర్ణ ప్రశాంతత, నిశ్చలత.

ఉపరితలమున ఎల్లవేళలా కదలికలతో చాలన స్థితిలోనే యుంటుంది. చాలాలోతున సముద్రగర్భమున తరంగములతో నిండి చలిస్తూ యుంటుంది. ఉ పరితలమున కెరటములతో ఘర్జిస్తూ యుంటుంది. ఒక నిర్మల నిశ్చల బిందువు దరినున్నచో చలన స్థితిలో నున్న పార్శ్వమును కూడ నడిపించవచ్చును, కాకపోయినా, అది ఆ స్థితిలో ఎలా ఉన్నదో గమనించవచ్చును. నదిలో కొట్టుకొని

పోతున్న వ్యక్తి, నదియొక్క అందమును చూడలేడు, కాని నది గట్టున నిలబడి యున్న వ్యక్తి నదిని, అందులో కొట్టుకుపోతున్న వస్తువులు అందు తేలుతున్న పడవులు, నడుస్తున్న నావాలు, దానిలో కొట్టుకొనిపోయే ఏ వస్తువునైనా చూడ గలుగుతాడు. అదే నదిలో తాను విహరిస్తూ నది అందాలను, నదిగట్టును గమనించగలడు.

సాధన విషయమున కూడా, మీరు మీ చంచలస్వభావమును దాటి ఒక నిశ్చల నిర్మలస్థితిని పొందటం ప్రధానంగా అపేక్షనీయము. స్థిరత లేక నిశ్చలత కోరుకున్నంత మాత్రాన్న కలుగదు. స్థిరత నీలోలోనకు వెళ్లనపుడు సాధ్యపడుతుంది. యోగాభ్యాసమున ఈ స్థిరత పోను పోను చాల ఆవశ్యకము. దానినే ఆసనమందురు.ఇది మూడవ అంగము. నిన్న ప్రస్థావించిన మూడు అంగములు మనయందున్నచో ఆసన సిద్ధి కుదురదు– ఉండవలసిందేమిటి? అహింస; మనసు వాచ్యము, కర్మలయందు సంధానము లేకయమ నియమములు, సత్యము, అస్తేయము, అపరిగ్రహము. ఈ ఐదున్ను ఒక శ్రేణి.

మరో ఐదు నియమములు చెప్పబడినవి. వానివలన బాహ్య శౌచము మరియు అంతర శౌచములను స్థిరపరచవచ్చును. బాహ్యశౌచమున శరీరము దుర్వసన కలుగకుండా చూచుకొనుట, అందుకు తగినన్నిమార్లు స్నానము నాచరించాలి. అందుకు విలాసవంతమైన విలువైన ద్రవ్యములనుపయోగించ నక్కర్లేదు. శుభ్రముగా నుంచుకొనుటయే ఉద్దేశ్యము. అంతశౌచము ఆలోచనల యొక్క ఉన్నతిని బట్టి ఏర్పడును. పేర్కొనబడిన ఏడు నియమములను పాటించిన తరువాత నియమము, సంతోషము. ఎల్లవేళలా సంతోషముగా నుండుటయనునది, నిర్మలముగను తృప్తిగను మనస్సుండునపుడు కలుగు స్థితి. మాస్టరుగారి బోధనలకు ఆస్థితి సరిపడి యుండును. వ్యాకులతతో నున్నపుడు ఏ పుస్తకమును చదివినను మనస్సునకు పట్టదు. అర్థము అంతకన్నా కాదు. చదివేరు, అంటే చదివేరులే అన్నంత వరకే. సారాంశము కూడా గ్రహింపబడదు. ఆపైన అన్నింటను ఒకర్నే దర్శించుట కూడా జరుగదు. పతంజలి తెలిపిన ఈ నియమముల నన్నింటిని

పాటించినపుడే స్థిరత్వం కలుగుతుంది. ఒక స్థిరత సిద్ధించినచో, స్థిర చిత్తమును అంతః వెలుగునకై నియోగించవచ్చును, కాని మాస్టరు ఏమంటారంటే, మీరే అదంతా చేయగలిగినపుడు మా అవసరము మీకేలనయ్యా– అక్కర్లేదు. అందుకని, ఆయన ఏమన్నరంటే, ప్రతి ఉదయము నీవు ఎటువంటి మానసిక స్థితిలో నున్నప్పటికి, నా చిత్రమును చూస్తూ కండ్లు మూసుకొనండి, నా పాదములచెంతనే కూర్చొని యున్నట్లు భావన చేయండి చాలు. తతిమ్మావాటి నన్నింటిని విడచి పెట్టినా ఇది మాత్రము చేస్తుండండి.” జరుగవలసినవేవో మెల్లగా అవే జరుగుతాయి. మాస్టరుగారు అనుగ్రహించే స్పర్శ వలన అంతా కుదుటపడుతుంది. మనకుండ వలసిందంతా శ్రద్ధ. అందుకనే ఆయనంటారు, “ నా యోగములో శ్రమతో కూడియున్న సాధనలేవీ లేవు. నాకు ఫలానా అలవాట్లు, ఆచరణలపట్ల నమ్మకము లేదు. అట్టి విధానములు కుంభరాశికి సంబంధించినది. ఎందుకు విశ్వసించ నంటే అలవాట్లు ఆచరణలు మిమ్ములను ఒక రకపు షరతులకు లోను చేస్తాయి.

మొదటిరోజుల్లో ఒక పోలీస్ ఆఫీసరుతో కలసి మెలసి ఉండేవారము. ఆయన ఒక పద్ధతిగా నడచేవాడు. మూడుగంటల కెక్కడున్నా ఆతడు స్నానము చేయటం, ఆపై ఒక గంట కాలము ధ్యానము చేయుట తప్పనిసరి. కొన్ని సమయాల్లో కేంపులో యుండుట జరిగేది. కాని తాను ఆరోజు ఎక్కడున్నాసరే, 3 గంట లవగానే, డ్యూటీలో నున్న కాన్‌స్టేబుళ్ళు, ఎస్.ఐ. గారిని కలపుకొని రెండు బకెట్ల నీళ్ళు తెచ్చి ఆయనకు అందించవలసిందే. మరి యే రకమైన యోగాభ్యాసము జరుగుతూ, ఏమి యోగం అది? ఒక రకమైన ఆందోళన కలుగ జేయటంలో యోగం పేరు చెప్పి, ఇతరులకు యోగం పడుతుంది. మాస్టరు ఇ.కె. గారితో ఆ పోలీస్ అధికారికి పరిచయం కావటం, ఆయన, “ఈ పద్ధతి నీకు పనికిరాదయ్యా” అని వారించారు. “నీవేమీ సాధించలేవు. ఒకప్రక్క అక్కడున్న పలువురుమందికీ తగని ఆందోళన కలుగజేస్తున్నావు. అదే సమయంలో నీవు శాంతిని, సమతుల్యతను సాధించాలని సాధన చేస్తున్నావు. కాగా, శాంతి నీకు దక్కదు. ఎందుచేతననగా ఇతరులకు ఆ శాంతిని నీవు పంచటంలేదు. ఇతరులకు

పంచని శాంతి నీకై నిలవదు. ఆ విధంగా ఆయన బయటపడ్డారు. అలాంటి వారున్నారు. ఉదయాన్నే స్నానం చేయకపోతే చాల చికాకు పడతారు. అది ఒక అలవాటు. పరిస్థితుల ప్రభావము వలన, ఆరోజు దుస్తులు మార్చలేకపోవచ్చు, ఆ రోజులు సంప్రదాయబద్ధంగా దైవారాధన చేయలేకపోవచ్చును. అలవాట్లు కొన్ని సమయాల్లో మనల్ని బానిసలుగా మార్చగలవు. సి.వి.వి.గారి ఆదేశాను సారము, గురుసన్నిధిని అభిలషించుట అపేక్షణీయము అన్నారు. అది చాల ప్రధానమని చెప్పారు. "సుఖముగనే ఒక స్థితిలో నుండండి. ఆ విధంగా మీరుండ గలిగితే మంచిదే. లేకపోతే మీరు కనీసము సంకల్పించండి. ధ్యానమున కుపక్రమించుటకు వేడినీటి స్నానము, ధ్యానము మీరు చేయవలెనంటే దుస్తులు అవసరము లేదు. వీలైతే ఉతికిన దుస్తులు ధరించవచ్చును. అవి లభ్యమైతే సరే, అవి కొంతగా దోహదము లగును. పరిస్థితు లనుకూలముగా లేవనుకొంటే–

అందుకనే ఆయన ఏమన్నారంటే, అలవాట్లను పొందవచ్చును కాని, వాని బారినుండి తప్పించుకొనుటలో ఒక పెద్ద సమస్య తల ఎత్తుతుంది. ఈ అలవాట్ల మార్గమున పెద్ద అవరోధముగా నిలుస్తాయి. వృత్రాసురుని కథను చదవండి. అలవాట్లు అతనికి ఎట్లు ఏర్పడ్డాయో, జనులు ఎవరు ఎట్టి పూజలు చేస్తారో, ప్రజలు ఆరాధన నెట్లు చేస్తారో, ధ్యానము చేసే ప్రజలు మొదలైనవాటిని ఇందులో చూస్తారు. మాస్టరు ఇ.కె.గారు తమ 'పురుషమేధము' అను గ్రంథమున అభ్యాసమూర్తి పేరిట రచించారు. ప్రతి ఒక్కరు తమ తమ సుగుణముల వలయములో చిక్కుకొనవచ్చును. దివ్యత్వమునందు గాదు– మరి మీ ఎట్టెదుట దివ్యత్యమే గనుక నిల్చొని యున్నను, మీరు మీ సుగుణాల గురించి ఆలోచిస్తూ యుంటారు. అది కారణమగుట చేతనే, కాబోలు, చాలమంది ద్రష్టలు చూడలేనటు వంటి సుగుణ సంపద కూడ యున్నది. భవన నిర్మాణము నందు తాపీపనికై పరంజీలను కట్టునపుడు వారు ఒక సూచన చేస్తారు. చివరినుండి రెండవ పరంజీ చేరేటప్పుడు – పరమసత్యాన్ని కనుగొనుస్థాయి– ఉపయోగించిన పనిముట్లను ఛేదించాలి. దాని అర్థము మీదకు వెళ్ళుటకు అంతవరకు నీవు ఉపయోగించిన

పరంజీలను అన్నమాట. అది దాటిన తరువాత సుగుణములు మిమ్మును నిలుపుమని నిర్బంధించలేవు.

అందుకనే మాస్టరు సి.వి.వి. గారేమన్నారంటే, "నా సాన్నిధ్యమునే కోరుము. ఆ సాన్నిధ్యము వలననే నీలో క్రమముగా యోగ సోపానములు వికసించును." పైగా సద్గుణములు నీయందు ఆ అండవలననే ప్రచోదనమును పొందును. ఇది ఒక క్రొత్త పార్శ్వము. ఇంతవరకు నేనెక్కడా తెలుపలేదు. ఆ సాన్నిధ్యము వలన, తాను సాక్షాత్తు మానవరూపమున కనిపించే దైవమేరా అని అనిపించుటకై వ్యకి యందుండవలసిన సౌశీల్యసద్గుణసంపద, వ్యక్తి ప్రయత్నము లేకనే, తనయందు కలుగును. భాగవతమున పేర్కొనిన 'సాన్నిధ్యము'నకు ఇదియే వివరణ. సిఫార్సు చేయబడినన్నిమార్లు దైవముతో సంధానమును పెంపొందించుకొనుము, అన్నింట దైవమును సందర్శించుకొనుట, చేస్తూ యుంటే క్రమేణ నీతిదాయకమైన, ఉన్నత మైన సద్గుణ సంపద పెరగ నారంభిస్తుంది. అందుకొరకై నీవు చేయు ప్రయత్నములు ఒక ప్రక్క, కాని ఆయన సాన్నిధ్యములో వాటికిగా అవే ఒకచోట చేరతాయి. ప్రహ్లాదుడే అందుకు తార్కాణము. "సద్గుణమెల్ల సంగంబుగ వచ్చి అసుర రాజా తనయు చేరె" అవి గుంపులు గుంపులుగా వచ్చి ప్రహ్లాదుని యందు చేరుచుండెను. ఎందువలనంటే ప్రహ్లాదుడు ఎల్లవేళల 'సన్నిధి'ని కూడి యుండెడివాడు. ఆతని ప్రధాన లక్ష్యము ఆ సర్వాంతర్యామితో కూడి యుండుటయే! భాగవత పురాణము కూడా ఆ విషయము గురించే గదా! ఎల్లవేళలా నీ ఉనికి ఆయన నీడలోనే కొనసాగుతూ యుంటే, యితర విషయములు నీకు అప్రధానములు - అపేక్షకరములు, సహాయకారులు, ఆనుషంగికములు, వచ్చి నిన్ను జొచ్చును. అంతకన్న గొప్ప ఏర్పాటే ముండును? ఇక మాస్టరుగారు యోగమున, యోగసాధన అనే ప్రక్రియలుండవు. మరి అది అంతయు, యోగము నందు మునిగి తేలేటటు వంటి విధానము.

యోగసాధన మొక్కటి సర్వసాధనము
అది రెండుగ లేవు; యోగజీవనమే యోగ సాధనము

మాస్టరుగారి యోగమార్గము, అసలు, యోగము తమచేత సాధన చేయబడుట లేదను భావము కలిగేటంతగ, నీ ప్రయత్నము పని లేదన్నట్లుగా నడచు చుండును. ఎంత సునాయాసంగానంటే, కారును నడుపుచున్నంతగాను చుట్టుప్రక్కల జరిగే వస్తుజాలమును దాటుతున్నట్లుగను ముందుకు పోతుంది. ఇంకా ఎలా ఉంటుం దంటే, కారు నేర్చుకునే మొదటిరోజుల్లో తమదృష్టి పూర్తిగా కారుమీదే యుంటుంది. తరువాత తరువాత కారు నడుపుట ఎంతో సునాయాసంగా దొర్లిపోతూంది; నీవు నడుపుతూ ఆనందిస్తావు కూడ. కారులో కూర్చొన్న వ్యక్తులందిరితో విలాసంగా కబుర్లు చెబుతూ మరి. అదే విధంగా, మీరు సర్వాంతర్యామితో ఎల్లప్పుడూ కూడి యుండుట వలన, గుణసంపత్తి కూడా మనలను మన ప్రయత్నము లేకుండగనే కాస్తూ ఉంటాయి. మన చేతిలో ఆయన తాళము చెవిని కూడ పెడతాడు –అందువల్ల మనలోనున్న యిష్టాయిష్టాలను  ఎదుర్కొని అధిగమించగలము.

మీరు కొంతగానైనా నమ్రత, అణకువ కలిగియున్నచో సన్నిధానము అధికారికముగనే అనుభవములోనికి వచ్చును. శ్రద్ధగా సాధన చేయుటచేత అనుభూతి అంతకంతకూ పెరిగి, జ్ఞానము తమ అంతరంగము నుండే వెలువడి శాస్త్రాదులలో చెప్పబడిన విషయములతో ఏకీభవించును. అది ఒక విశేష సమర్థతగా చెప్పబడును. శ్రీ రామకృష్ణ పరమహంస కూడ అదే చెప్పారు. “నేను ఏ గ్రంథాన్నీ చదువలేదు. శ్రీమాత కెదురుగా కూర్చొని ఆమె గురించి ధ్యానము చేస్తాను. ఏదైనా ఒక విషయము జ్ఞానముగా స్మృతికి వచ్చినచో అది తనకుగా తాను వచ్చిందే! జ్ఞానము కూడ అదే మోస్తరుగా తానంత తానే వస్తుంది. అదే అందులో నున్న విశిష్టత. ఆ విషయాన్ని శాస్త్రాలు కూడా ధృవీకరిస్తాయి. ఏ విషయాన్ని మీరు గ్రహించారో, శాస్త్రపుటల్ని తెరిస్తే, ఆ విషయము అచ్చట కనిపిస్తుంది. నాకు జ్ఞానమెరుపులు ఎంత చక్కగా కలుగుచున్నవో నని ఎంతగానో ఆనందిస్తారు. మీరు ఆ బంగారు వెలుగుదిశగా ముందు ముందుకు నడుస్తున్నారు గనుక ఆ దివ్య కాంతుల అనుభూతి కలుగుతుంది. అదే దానికి ప్రారంభం. ఒకచోటికి దాటుతున్నా రన్నమాట! అదే ఉదరవితానపు బిందువు. ఉదరవితానమునకు

దిగువనున్నది క్షర పురుషుడు – నటించేవాడు. ఎగువనున్నది అక్షరపురుషుడు. పాలనుండి వెన్న తయారగురీతిని ఆతడిప్పు డిప్పుడే ఒక రూపమును కట్టుకొనుచున్నాడన్నమాట. పాలు వెన్నకన్న తక్కువ కాలము మాత్రమే నిలువ ఉండును. కనుక ఆ సన్నిధివలననే, తేజోమయ రూపము ఏర్పడుచున్నది. మాస్టరు ఆ రూప కల్పనలో చాల శ్రద్ధ వహించి మీ చైతన్యపురుషుని శక్తియుక్తుల తీరు స్ఫుటముగా వికసించుటకు శ్రమించును. దానితోపాటు మీ మొత్తము దేహంపైన కూడా పని చేయును. ఈ విషయము రేపటి క్లాసులో వివరిస్తాను.

మనం ప్రథమ చైతన్యపరిమితిని దాటాలి. ఆ రహస్యం తెలిస్తే మనం మృత్యువును జయించిటనట్టే. తరువాత సోపానము వలన మనము మన వ్యక్తిత్వాన్ని అధిగమించి దివ్యత్వముతో సంలీనము చేసినట్టయిన, ఆ ఘట్టం వేరే. పరమ గురువులు 'అమరత్వము' మరియు 'బ్రహ్మత్వము' అని రెంటిగూర్చి చెబుతారు. ఈ సోపానములను చేరుట కష్టమే గాని దుర్లభము కాదు. రేపు మొదటి చైతన్య సోపానము గురించి చర్చించుదాము. రేపు మీరు అందరు నిష్క్రమిస్తారు. ఆ హడావిడిలో నుంటారు. నేను వేరే పార్శ్వమునుండి ఈ విషయాన్ని చెబుతూ ఉంటాను.

చివరగా నిష్క్రమణ అంటే ఏమిటి? స్మృతి కలిగి నిష్క్రమిస్తే, నీవెవరో నీకు ఎఱుక ఎప్పుడూ యుంటుంది. తిరిగి ఇక్కడకు వచ్చిన తరువాత కూడా యుంటుంది. అట్టివారే చిరంజీవులు. అందువలన గతజన్మలో వారు చేసిన క్రియావిశేషములు జ్ఞప్తియుండగా మరుజన్మలో త్వరితముగనే తామాగిన సాధనా రేఖనుండి పునఃప్రారంభింపగలరు. కపిలుని బోధలలో అది చెప్పబడినది. భగవద్గీత యందు కూడ వివరణ ఈయబడినది.

5వ రోజు ఉదయం

# చివరి ఉపన్యాసము

సోదర సోదరీమణులందరకు హృదయపూర్వక అభివందనములు.

ఈ శిబిరము చివరకు వచ్చేనాటికి మొదట గ్రహించవలసిన ప్రథమ సోపానము, మృత్యువు లేదనుకొనుట, మృత్యువు ఒక గాథ వంటిదని గ్రహించాలి. శాస్త్రములో దీనిని ప్రథమ ఉపదేశముగా పరిగణిస్తారు. మాస్టర్ జ్వాల్‌కూల్‌గారు దీనినే 'తృతీయ ఉపదేశ' మన్నారు. క్రమసంఖ్య ఏదైనప్పటికీ, ప్రధాన విషయ మేమంటే, రక్తమాంసములతో నిండిని ఈ శరీరమును అధిగమించి జీవించాలి. ఈ విషయమే మానవజాతికి గమ్యముగా నిర్దేశింపబడినది. ఈ పరిజ్ఞానముతోనే మానవజాతి పురోగమిస్తూ ఒక దివ్యప్రణాళికను ఆవిర్భవింపజేయడానికి దోహదకారి అవుతుంది. ఈ ఆవిర్భావము వలన నిమ్నతర దైవసామ్రాజ్యమున అనగా జంతుజాలము, వృక్షజాలము మరియు గొప్ప ఖనిజ సంపదతో కూడిన పరమేశ్వరుని దివ్య భూమండలముగా దిద్దబడును.

మొత్తము మానవజాతి ఎప్పుడైతే అమృతత్వమును పొందునో, అనగా ఒక అనంతస్థితిలో ఎల్లప్పుడూ మనము జీవించియే యుందుము. మనము దేహములను ధరించుట, దేహములను విడుచుట చేయుచు ఏ అనుభూతినైతే కోరతామో, దానిని పొందవరకు సజీవముగనే యుందుము. ఆ ప్రయాణమున మనము సహాయ సహకారములను అందించిన మేరకు మనకు అది వెల్లివిరియును. అమృతత్వమును మనము అవగాహన చేసికొనేటంతవరకూ శాశ్వత జీవనమనే చెప్పాలి. విషయ పరిజ్ఞానము, కేవలము తెలియబడే విషయము మాత్రమే కాదు. కానీ, అది తనకు రూపకల్పనముగా మారాలి. అలా తనకు కొన్ని ఖచ్చితమైన రూపకల్పనలు, ఈ విషయమును దర్శించుటకు ముందే తీర్చిదిద్దబడాలి.

అది ఎట్లనిన, ఒక వృక్షము ఫలము నిచ్చుటకు ముందు కొన్ని కొన్ని మార్పులను చేర్పులను పొందును. మొదట పుష్పించుట, తదుపరి ఫలముగా

మార్పు చెందుట, ఆ ఫలమును ఒకరు సేవించుటకు ముందు అది ఏ విధముగా మార్పులను చెందునో, అటులనే సృష్టిలో కూడ రూపాంతరములను, ఒక సహజ సిద్ధమైన మార్పుగా పరిగణిస్తాము. అట్టి పరిణామము ఒక క్రమపద్ధతిన జరిగినచో ఈ అమృతత్వమను విషయమును గ్రహించగలుగుతాము. ఆ పరిణామగతిలో వృక్షము పుష్పించునపుడు, ఆ వృక్షము మోటుగా కనిపించినా పుష్పము మాత్రము అతి సున్నితముగా నుండును. ఎందువలన పుష్పము, ఆ వృక్షము కంటే మనోహరముగా నున్నదనిన పుష్పము నందలి రేకలలో నున్న సౌకుమార్యమే, ఆ రేకలయొక్క పొందికయే కారణము కాగా, ఆ వృక్షమున తాను ఒక ప్రత్యేకమైన పుష్పముగా కాక, ఆ వృక్షమునకు అంతర్భాగముగానే యుండును.

అదేవిధముగా, ఒక ఫలము నందలి విత్తనములు అనేక పరిణామములను పొందును. తానొక మొక్క, తదుపరి వృక్షము, తదుపరి పుష్పించును. అదే ఫలముగా రూపాంతరము నొందును. ఇదే సూత్రము మానవునకు కూడా వర్తించును. అట్టి ఉదాహరణనే పాలనుండి గ్రహించవచ్చును. పాలను చూడగనే అందులోనున్న వెన్న కనపడదు కదా! వెన్న పాలలో అంతర్భాగముగా యున్నది. అప్పుడు చిలుకుటద్వారా వెన్నను మనము పొందగలము. చిలుకుట పాలయందు ఉ పయోగించెడి ఒక ప్రక్రియ. చిలుకుటలో క్రమేణ ఉష్ణము జనించి వెన్న పాల నుండి విడగొట్టబడి, తానొక ప్రత్యేక పదార్థముగా నిలుచును. అట్టి నవనీతము పాలపై తేలియాడును. ఆ విధముగా లభ్యమైన వెన్నను గుండ్రని బంతిగా చేసి ఆ పాలలోనే ఉంచవచ్చును.

వెన్నను నిలువ ఉంచవచ్చును. కాని వెన్న, ఆ పాలయొక్క అంతార్భాగముగా అనగా పాలుగా రూపాంతరము చెందదు. అదే విధముగా మానవదేహము పరిణామము చెందును. ఒక ప్రత్యేక పద్ధతి కలదు. దేహమున గల కణకణముల యందు, నరనరములయందు వ్యాపించియున్న చేతనను స్థూలద్రవ్యముగ ఒక చోటుకు కూడ గట్టించాలి. కట్టెలనుండి నిప్పును జనింపచేసినట్లుగా, ఈ చైతన్యమును, పదార్థమున కూడ గట్టవలయును. కట్టెలను ప్రోగుచేసినప్పుడు

కూడ, అగ్ని ఆ కట్టెలయందున్నది. కాని అగ్ని ఆ కట్టెలయందున్న దను విషయమును ఒక ఏవగానైనను గుర్తుంచుకోదు. అంతమాత్రమున జ్వాలను మన చేతిలోనికి తీసుకొనలేము కదా! ఇచ్చట కట్టెలకు, జ్వాలకును తేడా ఏమున్నది? జ్వాలయందే అగ్ని దాగి ఉన్నది. కట్టెలయందు కూడా నిప్పు దాగి యున్నది. ఈ దాగియున్న నిప్పును ఒకచోటికి కూడిక చేయవలయును. అదే విధముగ, లోవెలుగును బహిర్గతము చేసి ఉపయోగించవలయును. ఆత్మపదార్థముగా విచ్చుకొనుట వలన సృష్టి ఏర్పాటుకు అవకాశము కలుగును. దీనినే అవతరణ మని పిలుచుచున్నాము. శాస్త్రములందు యీ సంఘటననే సర్పము, జీవవృక్షమున చేసిన అవరోహణముగా వివరింపబడినది. తదుపరి సర్పముయొక్క ఆరోహణ క్రమము కూడా వర్ణించబడి ఉన్నది. ఆ ప్రజ్ఞ లేక శక్తి, అవరోహణ చేసినప్పుడు అది పదార్థమున అంతర్లీన మగును. ఇందువలననే ద్రవ్యమునందు ఆత్మ దాగి యున్నదను విషయమును గుర్తించకపోయనను, ఈనాడు ద్రవ్యమున ప్రజ్ఞయొక్క ఉనికిని గుర్తించుట జరుగు చున్నది. దీనినే విజ్ఞాన శాస్త్రమున శక్తిగా గుర్తించిరి. ఇక, ప్రతి అణువునందున ఒక నిరంతర చలనప్రక్రియ జరుగుచున్నదని, అది ఒక బ్రహ్మాండమైన శక్తియని తెలుసుకొన్నారు.

మరి చేతనాసముదాయము శరీరముయొక్క రక్తమాంసాదులనుండి జనించు చున్నది. ఈ విధముగా జనించెడి చైతన్యశక్తిని ఒకచోట కేంద్రీకరించుటను యోగమని అందురు. ఈ క్రియను అనేక పద్ధతులద్వారా చేయవచ్చును. భక్తి జ్ఞాన కర్మమార్గములు అందుకు ఉపయోగపడును. జీవవ్యాపారము ఏ విధముగా కొనసాగించవలెనను విషయము మనకు తెలిసినదే. అందుచేత అవి అన్య యోగములు కావు. అవి, ఆత్మసాక్షాత్కారమునకు గాను ఉద్దేశింపబడిన రకరకములైన సోపానములు మాత్రమే. అందులో ప్రథమసోపానము అగ్నిని కట్టెలనుండి జ్వాల ద్వారా వెలికి సంపాదించుట లేక రకరకముల పుష్పములను పరిణామము చెందుచున్న వృక్షమునుండి గ్రహించుట లేక అది వెన్నను పాలనుండి వేరుచేయుట వంటిది. అయితే, వెన్న ఎక్కువ రోజులు అదే రూపమున ఉంటుంది. అదే రీతిగా

మనము చేతనను కొంతమేరకు ఒకచోట కూడగట్టుట ద్వారా ఏర్పడిన ప్రథమ రూపమే ఒక హిరణ్మయ రూపము. ఆ హిరణ్మయరూపము తనయొక్క స్థూల రూపమునకు సూక్ష్మరూపము మాత్రమే. మాటకు, పాలనుండి వేరుపరచబడిన వెన్నముద్ద, పాలయంత పరిమాణము కలిగి యుండదు గదా! మనము వేరుచేసిన వెన్న, పాలకంటే తక్కువ పరిమాణముననే యుండును. అదే విధముగా చైతన్య సమీకరణ జరిగినచో, ఒక సూక్ష్మరూపము మలచబడును. నిన్ను నీవు ఆ స్వర్ణకాంతి యొక్క సూక్ష్మరూపముగను, ఆ సూక్ష్మరూపము ఒక దేహధారిగా దర్శించవచ్చును. అదెట్లనిన, నవనీతము పాలపై తేలుచున్నట్లు, పుష్పము వృక్షమున కున్నట్లు, హిరణ్మయరూపము తనదైన స్వతంత్రరూపమున నుండగలదు. ఏమైనా, ఒక పుష్పమును వృక్షమునుండి వేరుపరచినా, పరచకపోయినా క్రమేణ అది వాడి నేలపై రాలిపోవును. పుష్పములు ఫలదీకరణము చెందిన తరువాత కూడా రాలిపోవును. ఫలములు కూడా రాలిపోవును. అనగా పుష్పములు, ఫలములు పండుటాకులు కూడా రాలిపోవును గదా! అది యొక పద్ధతి. దీనినే "ఉర్వారుక మివ బంధనాత్, మృత్యోర్ముక్షీయ మామృతాత్ ।" అని చెబుతాము. అనగా మిగుల ముగ్గారిన దోసపండు అది దాని మోటికను అంటిపెట్టుకొని యున్నట్లు కనిపించినా అది అంటిపెట్టుకొని ఉండదు.

ఈ ఉపమానము లన్నిటిని ఎందుకు చెబుతున్నానంటే, నీ చేతన ప్రథమ సోపానమున, సూక్ష్మరూపముగా రూపాంతరము చెందినపుడు నీ దేహము రాలి పోయినను, నీవు మాత్రము రాలిపోవు. ఏ మానవుడైతే దివ్యవెలుగులో ప్రవేశించి ముందుకు సాగిపోవాలని సంకల్పిస్తాడో, తాను ఈ (తేలికయైన) లఘురూపమును సాధించవలయును. అటువంటి వ్యక్తి ఎంతదూరము ఆ వెలుగునందు ప్రయాణము చేయగలడో, అంతకు మించి, అధికాధికముగా సృష్టిపట్ల, సోదరమానవులపట్ల తాను నిర్వర్తించవలసిన బాధ్యతలు పెరుగును. అది తనయొక్క హోదానుగాని, గొప్పదనమును గాని పెంచుకొనుటకు కాదు. మరి తాను యింతకు పూర్వము కంటె తన బాధ్యతలను మెరుగుగా, చాల సక్రమముగా నిర్వర్తించుటకు మాత్రమే!

ఈ చేతన సమీకరణము అందుకొరకే యని భావించబడు చున్నది. అట్టి దృక్పథమును అవలరచుకొనుటకే ఈ బంగారు వెలుగుబాట నిర్ణయింపబడినది. క్రమముగా ఆ బంగారువెలుగునకు అలవాటు పడినచో ఆ వెలుగులోనికి ఎదగ గలము. దేనిని గూర్చి నీవు అదేపనిగా ఆలోచిస్తూ ఉంటావో, నీ మనస్సు దానితోనే పూరింపబడుతుంది. వ్యక్తులు తమ లక్ష్యమునుండి స్ఫూర్తిని పొందుతారు. అటువంటి సంఘటన లెన్నో ఉన్నాయి. ఆ స్వర్ణవెలుగు యందు ధ్యాననిష్ఠను పెట్టి నిరంతర సాధన గనుక చేయుచున్నచో, నెమ్మదిగా ఒక నిర్దిష్ట కల్పన ఏర్పడి, ఆ వెలుగును పొందగలవు. అది ఒక పద్ధతితో కూడిన స్వీకరణ లేక ఒక పంథాలో జరుగు స్వాగతించుక్రియ. అది మొదలు సర్దుబాట్లు తీరుతో జరుగుతుంటాయి. అటువంటి పరిణామమునే మాస్టరు సి.వి.వి.గారి మాటల్లో చెబితే, “దేహము నందు అన్ని సర్దుబాట్లను నేను జరిపిస్తాను. నేను ఒక అత్యుత్తమ సాంకేతిక నిపుణుడను. నీలో అవసరము మేరకు సర్దుబాట్లు చేయుదును. ఎంతమేరకంటే, నిన్ను నీవు సర్దుబాటు ప్రక్రియకు ఎంతగా సంసిద్ధతతో (తెరచి) యుండగలవో అంతమేరకూ సర్దుబాటు జరుగుతుంది. నిన్ను నీవు తెరచి పెట్టుకొని యుండక పోయినా, నీ ఆలోచనాసరళిని కుంచించి యుంచినను, నీలో ఘనమైన సర్దుబాటు నెరపబడదు. ఇందువలన, గురువునకు నీవు ఉన్మీలుడవై యుండవలయును. లేక ఆ స్వర్ణవర్ణమున తాదాత్మ్యతను చెందవలయును లేక ఆ స్వర్ణవెలుగును నీవు ఏమని భావించెదవో, దానిపట్ల గురికలిగి యుండాలి.” నిన్న సోదాహరణముగా వివరించాను గదా! నీ నేత్రములు మూసుకొని, ఆ స్వర్ణవెలుగును దర్శించు; మరి నీ దేహము పూర్తిగా ఆ స్వర్ణవెలుగుతో నిండుచున్నట్లు భావించు. తదుపరి యేఏ సర్దుబాట్లు నీలో జరుగుచున్నదీ గమనించు. గురువు సహాయము యిక్కడనే నీ కందుచున్నది. గురువు ఈ స్థితిలో, అతి చురుకుగ నీయందు సర్దుబాటు ప్రక్రియను జరిపించును.

అందువలననే, ఆయన ఏమన్నారంటే, “ నన్ను పిలు, నన్నాహ్వానించు; నీలో జరిగే ప్రచలనను గమనించు. నీ లోతులలో ఏమైనా జరుగుచున్నదేమో

గమనించి చూడుము" (19-23). మరి నీ మనస్సు ఎక్కడెక్కడో విహరిస్తుంటే, నీలో జరిగే సంచలనమును గుర్తించలేదు. అందుకే, నీ చిత్తవృత్తిని అరికట్టి వెనుకకు మరలించాలి. ఈ చైతన్యశక్తిని మనస్సునందే భద్రపరచుటచేత బుద్ధి యనెడి ఉన్నత చేతన దిశగా దానిని మరలించు చున్నాము. అది తదుపరి సోపానము. అట్టి దిశానిర్దేశన ప్రక్రియ శ్రమతో కూడిన సుదీర్ఘ ప్రయత్నము. అది కుక్కకు తర్ఫీదు నిచ్చేటటువంటిది. ఒక ఎద్దుకు శిక్షణ వంటిది. ఒక అశ్వమును తీర్చిదిద్దుగ వంటిది. ఎద్దును శిక్షణలో పెట్టుట ఎంత శ్రమతో కూడినదో నీకు తెలియునా?

జాతకచక్రమున, ప్రతివారు, ఏదో ఒక రాశికి చెందుతాము. ఆ రాశి గుణములు తమలో వివిధరీతులలో కనిపిస్తాయి. కొందరు మేషము, వృషభము, మిథునము, కర్కాటకము, సింహము రాశులకు చెందిన వారుంటారు. వారు ఆయా రాశులనుబట్టి, చురుకుతనమూ, పిరికితనము, కంగారు, అహంభావములను స్వభావమున కలిగి యుంటారు. ఈ పన్నెండు రాశులవారికి తమ తమ ముక్తి మార్గము లున్నాయి. ఆదిలోనే తగు శిక్షణ వారికి తొలి సోపానముగా అందించాలి. కాలేదనుకోండి; అందువలన డీలా పడనక్కరలేదు. తగిన ఓర్పును అలవాటు చేసుకోవాలి. మరల మరల ..... (21-40). మాస్టరు ఇ.కె.గారు తమ మంద్రజాల గ్రంథమున (Music of the Soul) శ్రీకృష్ణుడు చెప్పారు. ఒక విషయమును సూచన చేసినను, తెలుసుకొన్నట్లే అనిపించినా, ఆ విద్యార్థి విషయమున ఫలితము లేదనుకోండి. మళ్ళీ మళ్ళీ చెప్పాలి. ఆతడు పెడచెవిని పెడతాడు. మరచిపోతాడు. మళ్ళీ చెప్తే, మళ్ళీ మరుస్తాడు. (22-19) నీవు చెప్పాలి మరల మరల. ఇక్కడ ఒక సంఘటన గురించి ప్రస్తావిస్తాను. నా ముందే జరిగింది. ఒకసారి మాస్టరు గారి గురించి మా ఇంటికి ఒక స్విస్ యువతి వచ్చింది. మాస్టరుగారు మా గృహమునందే బస చేసేవారు. ఆయనతో ఆమె అభిలషించిన ప్రతి తడవు, ఆయనతో సంభాషించవచ్చునని, ఆమెకు వసతి ఏర్పాటు చేసాము. అప్పట్లో అన్ని సదుపాయములు లేవు. అది ఎవరి కుర్చీ అయినప్పటికీ కూర్చోవాలి,

అనుకుంటే తాను కూర్చుండేది. అక్కడ నున్న వాతావరణ పరిస్థితుల వలన, అమెకు ఫేన్ తప్పక కావలసి వచ్చేది. లైట్లు వేసి ఉంచి, కొంతసేపు ఏదో చదువుకున్న తరువాత ఫేన్లుగాని, లైట్లనుగాని ఆర్పకుండగనే గదినుండి వెళ్ళేది.

ఒకనాడు నేను మెల్లగా చెప్పాను. "నీవు నీ పని అయిన తరువాత, దయచేసి ఫేను, లైటును కట్టివేయమ్మా!" అని. ఆమె అలాగే అని అంది. కాని అలా చేయలేదు. మరుసటి దినము చేయలేదు. నేను మరల చెప్పాను. మళ్ళా చేయలేదు. మళ్ళీ చెప్పాను. మళ్ళీ చేయలేదు. ఆ రోజుల్లో మాస్టరుగారితో కలలసి మా యింటి దగ్గరే మూడు పూటలా ఆహారము తీసుకొనేవారము. ఆమెకు కూడా భోజనం పెట్టేవారము. మాస్టరుగారు ఒకనాడు రాత్రి చూసారు. ఆమె ఫేన్లు, లైటును ఆర్పకుండా డైనింగ్ టేబిల్‌కు సరాసరి వచ్చేయడాన్ని. మాస్టరుగారు నన్నడిగారు. "లైట్లు ఆర్పేయాలని మీరు చెప్పలేదా? భోజనానికి వచ్చేటపుడు నీకు ఫేను, లైటు అక్కడ అవసరము లేదని ఆమెకు చెప్పలేదా?

"నేను చెప్పాను గాని, ఆమె వినలేదు" అని చెప్పాను.

"అయితే మీరు మళ్ళీ చెప్పాలి" అని అన్నారు మాస్టారు.

"మళ్ళీ చెప్పాను, మరి ఆమె వినలేదు" అన్నాను.

"మరల చెప్పాలి"– అన్నారు ఆయన.

"నేను చెప్పాను మాస్టారూ! ఆమె అలా చేయలేదు" అన్నాను.

ఆయన అన్నారు. "అలా కాదు. అలా కాదు. నేను ఈసారి చెప్పదలిచా. అది పద్ధతి కాదు. కాదు. కాకపోయినా మళ్ళీ మీరు చెప్పాలి. వేలసంవత్సరాల నుండి అలానే జరుగుతోంది" అని అన్నారు. గురువులు ఒక రూపములోనో, మరో రూపములోనో వస్తారు– అదే విషయాన్ని మరల మరల చెప్పడం జరుగుతుంది. మరి మరచిపోవటం అనేది విద్యార్థి యొక్క పరిపాటి. కాని గురువు మాత్రము మరల మరల చెప్పవలసిందే – ఎంతవరకు మళ్ళీ మళ్ళీ చెప్పాలంటే, ఆ మందమరపు పంది బుర్రలో పట్టేవరకు, విసుగు చెందకుండా పదే పదే

చెప్పాల్సిందే! ఇలా చెప్పటంలో ఒక ప్రమాదం కూడా ఉంది. నీకు తలకాయ లేదని చెప్పలేం గదా! లైటు ఆర్పివేయాలని కూడా తెలియదా! అన్నామంటే, నేనేదో మందమతి అన్నాననే జ్ఞాపకం ఉంచుకుంటుంది గాని, లైటు ఆర్పివేయాలన్న మాట మాత్రము గుర్తుండదు. ఆ విధంగా గురువులు ఓపికగా పనిచేస్తారు.

శ్రీకృష్ణుడు కలియుగం ప్రారంభముననే, భగవద్గీత ఆరవ అధ్యాయమున, అర్జునునితో చెప్పారు గదా! అదే విషయాన్ని పదే పదే చెప్పలేదా! చదువుకోండి! అనుసరించుటనేది కుదిరితే, జరిగేదేమంటే, దేహముయొక్క – మూడు స్థితుల యందును కొన్ని మార్పులు సంభవించును. మనలో నున్న ఆలోచనపరులో, అవేశపరులో గుర్తుకు వస్తారు. అయితే ఏమి జరుగుచున్నదో చెప్పనూ లేవు, ఏమియు జరుగుటలేదని చెప్పజాలవు. ఒక తడిపుల్లను తీసుకుందాము. పుల్లకు నిప్పు అంటుకున్నా ఏమియు జరుగుటలేదని కూడా చెప్పము. తడిదైనా, పొడిదైనా పుల్ల పుల్లే గదా! దాన్ని నిప్పుకు తగిలించి ఉంచాననుకోండి! అది తడిచినదైతే, క్రమేణ తడి ఆరిపోతుంది. అది పొడిపుల్ల అయితే, లోనుండి నిప్పు రాజుకుంటుంది. అగ్ని లోపల ఉండును – మరి బయట వెలిగించే నిప్పు గురువు వంటిది. అందుచేత మండుతుంది. నిప్పును ఆయన అందిస్తూ యుంటాడు. అయినా, ఆ కట్టె సంసిద్ధముగా లేకపోతే అది అంటుకొనదు. మంటలు పుట్టవు. తతిమ్మావారి కంటే, మెరుగైన పురోభివృద్ధి సాధించిన కొందరు శిష్యులు ఆ బృందములో ఉంటారు. కొందరు తడివలె మరీ మందకొడిగా నుంటారు. మొండిగా, బండగా నుంటారు.

ఏది ఏమైనా, ఎంత తడిగానున్నా, చెమ్మగానున్నా అదేపనిగా నిప్పును రాసుకొని ఉంటే దానిలో మార్పు వస్తుంది. కట్టెలోనున్న అగ్ని క్రమేణ పుంజుకుంటుంది. పుంజుకొని నిటారుగా జ్వాలలు ఎగసిపడతాయి. మనం జాగ్రత్తగా గమనిస్తే ఈ ప్రక్రియను చూడగలము.

అదే మోస్తరుగా, స్వర్ణ వెలుగునకు చేరువగా యున్నచో మార్పు వచ్చును. అందువలననే సంధ్యాసమయము, చాల విశేషమైనదిగా పరిగణింపబడుచున్నది.

సూర్యోదయ సమయమున, స్వర్ణకిరణము వెలువడుతుంది. అది నిత్యము జరిగే పగటి సంఘటనలలో అతి విలువైనది. సూర్యాస్తమయవేళ కూడా స్వర్ణకాంతి వెలువడుతుంది. నిన్ను నీవు సంసిద్ధ పరచుకొనుటకు వాటిని స్వర్ణ ఘడియలుగా భావించాలి. గురువు అన్నివేళలా లభ్యమౌతాడు. అందుచేత, అది ఒక మార్గముగా గుర్తించాలి. అందుచేత, సూర్యోదయమును దర్శనము చేయుట, అందుకు తనను తాను సర్దుబాటు చేసుకొనుటకుపయోగపడే విధానములు. ఏమైనా, నీలో ఆ వెలుగును కణకణములోను విలీనము చేసుకోవాలనుకొనుటకు సాయపడే సమయములు. కొన్ని మార్పులను, చేర్పును మానసిక, ప్రాణిక, భౌతిక కక్ష్యలలో జరుపుటకు ఒక గురువు యోచిస్తాడు. కాని విద్యార్థికి ఈ విషయములు తెలియక పోవచ్చును. ఎందువల్ల నన్నచో, తనవాదమే తనది; తన అవగాహనేదో తనది. తన నిశ్చిత భావములోవో తనవిగా జీవిస్తాడు గనుక తను ఎలా ఆలోచిస్తున్నాడో కూడ తనకు పట్టదు గనుక.

ఈ గురువు కూడ అట్టనే ఉంటాడు. లోకులు పలుకాకు లన్నట్లు, అనేకమంది అనేక విధములుగా ఆయన గురించి తొలిరోజులలో భావిస్తారు. అది ఎందువల్ల అంటే, ఒకసారి ఆయన పరస్పర విరుద్ధంగా కనిపిస్తాడు. మరోసారి ఆయన అంత విజ్ఞానిగా కనిపించడు. ఆయన నీకు కనిపించే రీతికి, ఆయన నడతకు పొంతన లేనట్లుగా యుండుటవలన, నీ వలన గుర్తింపు పొందాలని ఆయన ఆశించినట్లు కనపడదు గనుక, తను చేయవలసినదేదో తను చేసుకుపోతున్నట్లు తెలియును. తాను మాత్రము లక్ష్యపెట్టడు. సుతరాము పట్టించుకోడు. నీ ఫిర్యాదులు నీకుంటాయి. నీకు కోపమూ వస్తుంది. లేకపోతే నీవు మొరాయించినా ఆయన ఖాతరు చేయడు మరి! ఇదీ సంగతి (31 : 27). ఆ వైఖరి ఎలా ఉంటుందంటే, ఒక వైద్యుడు ఒక రోగికి చేసే వైద్యవిధానములా ఉంటుంది. రోగి డాక్టరుతో అనేక వేదనలను వల్లెవేస్తాడు, గాని డాక్టరు కాదనక, అది సరే, ఓ.కె., అది సరే, అని బదులిస్తాడు.

ఇక్కడకు మేము వచ్చే ముందు, ఆపరేషన్ జరిగిన ఒక ఇంటికి వెళ్ళాము.

ఆ రోగికి అనేక ఫిర్యాదులున్నాయి. ఆపరేషన్ జరిగిన తరువాత, మీరా డాక్టరు దగ్గరకు వెళ్ళండి – చెప్పండి, ఓపిగ్గా అన్నీ వింటాడు, విని అది ఓ.కె., అంటాడు. ఆ మాటనగానే, చెంప ఛెళ్ళుమనిపించాలని అనిపిస్తుంది. – అంటాడు గదా, ఒక వారము అది అలానే ఉంటుంది. – అది బాగుంది అంటాడు, మళ్ళీ! ఆ వారము దినములు నీవు దాన్ని భరించాలి, ఆపరేషన్‌కు ముందు, దాన్ని గురించి ఒక్క మాట కూడా చెప్పడు – అది అలా జరుగుతుంది, ఇది ఇలా జరుగుతుంది అని! అలా ఎందుకు చెప్పడూ అంటే, ఏది అతి ముఖ్యమో, దాన్ని పట్టించుకుంటాడు, చేయవసింది చేస్తాడు. తత్తిమ్మా విషయాల్ని విని, పక్కన పెట్టేస్తాడు. (33 – 06)

హోమియో పద్ధతి కూడా అలానే ఉంటుంది గదా! ఒక బలమైన ఔషధ మోతాదు నిచ్చినప్పుడు, చాలా విషయాలు బహిర్గత మౌతాయి. ఎంచేతనంటే, మనకు యోగాలో ఏ సూత్రమున్నదో, హోమియోలో కూడా అదే సూత్ర మిమిడి యున్నది. అంచేత, హోమియో ద్వారా ఆత్మసాక్షాత్కారము జరుగుతుందని నా భావన కాదు. హోమియో వైద్యవిధానాన్ని ఆచరించే కొందరు వైద్యులకు ఆ భావన లేకపోలేదు. అది వేరే పార్శ్వము. అది సరియైన నమ్మకము కానే కాదు. దాని పనితీరునకు కొన్ని కట్టుబాట్లు ఉన్నాయి. అవి సీమితములే! కానైతే, అది లోతుగను, బాగుగనూ, మిగతా పద్ధతులకన్న మిన్నగా పనిచేయును. అది కేవలము దేహమునకే పరిమితము, గాని కొంతవరకు ఉద్రేకాదులను కూడ దమింపచేయ గలదు. ఆపైనున్న మానసిక స్థితిగతులనది కుదర్చలేదు.

అయితే దేహమున కొన్ని మార్పులు జరిగేటపుడు కొన్ని ఫిర్యాదు లొస్తాయి, వేదనల రూపమున. మాస్టరు ఇ.కె. గారు ఒకరికి 10 M లోనూ, మరొకరికి 50 M లోనూ ఇచ్చేవారు. ఆరు మాసములు వరకూ ఆ రోగే కొత్త కొత్త వేదనలతో ఆయనకు ఫిర్యాదు చేస్తే కేవలము పంచదార గుళికలను మాత్రమే యిచ్చేవారు. ఆయన ప్రక్కన కూర్చొని పనిచేసేవారికి, ఈ విషయం తెలుసు. అంటుండేవారు. తగిన మందు ఆతనికి పడినందువల్ల, దాని పనితీరువల్ల, ఈ వేదనలు బయట పడతాయి, అందువల్ల అటువంటి పనితీరును, మరో మందు వేసి, సత్ఫలితాన్ని

యిస్తున్న తరుణములో పాడుచేయకూడదని. అంచేత మాస్టరుగారు, ఆ మందును ఆ విధంగానే పనిచేయనిచ్చేవారు. ఆయనకు బాగా తెలుసు. రోగులు ఏ ఏ ఫిర్యాదులు చేస్తారో!

మాస్టరు సి.వి.వి. గారి జీవితములో జరిగిన ఒక సంఘటన చెబుతా. ఆయన ఒకరికి ఒక మంత్ర ఉపదేశము చేసారు. చేసి ఇలా చెప్పారు. "రేపటి నుండి చాల కోపంగా యుండటమే కాకుండా నేనన్నా కోపంగానే ఉంటావు. దాన్ని గురించి విచారించకు. చేయవలసిన పని అది చేస్తుందిలే!" అతని కుపదేశ మెలా యిచ్చారో చూడండి! మాస్టారు మకాముున్న ఇంటికి వచ్చాడు. ఆ విద్యార్థి పూర్వాచారి. ఆయన చెప్పిన ముహూర్తమునకు 10 గంటలకే చక్కగా తలంటుకొని, క్రొత్త బట్టలు వేసుకొని వచ్చాడు. మాస్టారు ఇంటి వద్దనే 10 గం॥ లకు సిద్ధముగానే యున్నారు. కాని ఒక మంగలాయనతో నున్నారు! ఆ రోజుల్లో తమకు తాముగా ఎవరూ గడ్డమూ చేసుకొనేవారు కాదు. రోజు విడిచి రోజు మంగలియే ఇంటికి వచ్చి గడ్డము చేసేవాడు. కాగా నగరిలో జరిగే విశేషముల గురించి చక్కగా చెప్పగలిగే వ్యక్తి మంగలియే! గడ్డమో, క్షురకర్మయో చేస్తూ ఆత డనేక విషయములు చెప్పేవాడు. సి.వి.వి. గారు అదే 10 గం॥కు ఉపదేశ ముహూర్తము నిర్ణయించారు. చిత్రమేమంటే, ఆ సమయానికి మంగలివానితో కూర్చున్నారు. ఇంకా స్నానము కూడా ముగించలేదు. గడ్డము చేసిన తరువాత స్నానం చేస్తారు కదా! మంగలి తన పనిలో తానున్నాడు. మాష్టారు ఆ వచ్చినాయన్ని ఒక్క క్షణము నేత్రాలు మూసుకొనమని, ఆయన సి.వి.వి. అనే మాటను మాత్ర ముచ్చరించారు. అయిపోయింది. విద్యార్థి మాత్రము ఆత్రంగా ఎదురు చూస్తూ ఉన్నాడు. "ఎందుకని నిల్చున్నావు, నీవు వెళ్ళవచ్చు. అది అయిపోయింది" అని మాస్టరు గారు అన్నారు. అది నిజంగానే పూర్తి అయినది; తెలుసా!

వచ్చినవాడు కోపంతో ఊగిపోయాడు. వందమైళ్ళు ప్రయాణం చేసి ఇక్కడకు గూడూరు నుండి వచ్చాడు. మరో వంద మైళ్ళు చెన్నై నుండి విజయవాడ వైపు ప్రయాణం చెయ్యాలి. మాస్టరుగారి గొప్పతనం గురించి తాను ఎంతగానో విని,

ఎంతో ఉత్సాహభరితంగా మరీ వచ్చాడు – ఉపదేశమేమో ఇలా జరిగింది. ఇక నీవు వెళ్ళవచ్చని మాస్టరుగారు ఖండించి చెప్పారు. శిష్యుడు చిన్నబుచ్చుకున్నాడు. తిట్టుకున్నాడు. "ఈ గురువుగారికి మర్యాద లేదు. ఆయనకు జ్ఞానం లేనట్లుంది. నైతిక విలువలు లేవు. నేను చూచిన వారిలో ఈయన మహా గర్విష్టిలా ఉన్నాడు. ఆయన తిరుగు ముఖం పట్టినపుడు ఆ విధంగా అతడు ఆలోచించసాగాడు. గురవుగారు ముందే హెచ్చరిక చేసారు గదా! అలాగే అది శిష్యుని మీద క్రమంగా పనిచేయటం జరిగింది. ఈ విధంగా పూర్వం కంటే, అదే పనిగా గురువుగారిని స్మరిస్తున్నాడు. శిష్యుడు వెళ్ళేముందు గురువుగారు ఇంకా ఏమన్నారంటే–

"ఆరు మాసముల తర్వాత మీ ఊళ్ళో నేను నిన్ను కలుస్తానోయ్!" అని. ఒక ఎడతెగని విధంగా అలా అలా ఆ గురుశిష్య సంబంధం జరిగిపోయింది.

"కామతో ... " (39–50) అంటే భాగవతంలో ఒక పద్యం ఉంది. ఒకర్ని ద్వేషించటం జరిగితే అది ఒక నిరంతర క్రియగా సాగుతుంది. ఆ విధంగానైనా గురువుతో ఏకాగ్రత, తన్మయత కుదురుతుంది. ద్వేషం ద్వారానే గురువుగారితో తెగని బంధం ఏర్పడింది. ఏర్పడి తనలో ఒక మార్పును తెచ్చింది. శిష్యునిలో గురువుపట్ల ద్వేషము, కోపము లోతుగా జీర్ణించుకు పోయింది. ఒక్క వ్రేటుతో దాన్నంతటిని భస్మీపటలము చేసారు. అంచేత ప్రతి దినము, ప్రతి ఉదయము, గురువుగారి గురించే ఆలోచించేవాడు. చూడండి ... మనల్ని పొగిడినవారిని వేగంగా మరచిపోతాము గాని, మనల్ని చిన్నబుచ్చినవారిని, అగౌరవపరచినవారిని అదే పనిగా గుర్తు తెచ్చుకుంటాము కదా!

మాస్టరు ఇ.కె.గారు ఒక ఉదాహరణ చెప్పేవారు. A అనేవాడు B అనేవాడిని వెధవ అని ఒక్కసారే అన్నాడు. B మాత్రము ఆ మాటను వెయ్యిసార్లు జ్ఞాపకం చేసుకుంటాడు. "నన్ను వెధవ అన్నాడు, నన్ను వెధవ అన్నాడు – వెధవ అంటాడా!" అని. A ఒకే ఒక్కసారి అలా అన్నా, B మాత్రము తన్ను తాను వెయ్యిసార్లు వెధవ అని దూషించుకుంటాడు.

గురువుపట్ల వీడని ద్వేషము వలన ఆయన పట్ల కలిగిన తప్పుడు భావనల వలన బయటకు రాలేకపోయాడు. ఎలానంటే తమని సరిగా చూడక, తిప్పుకొనుట చేయని అత్తలను కోడళ్ళు తమని చూడవలసిన పద్ధతిలో చూచుటలే దని కోడళ్ళు బాధపడుట వంటిది. కాని ద్వేషము వలన ఒకానొక వ్యక్తిని సులభముగా గుర్తుంచుకొనగలము. ఎన్నో సంఘటనలున్నాయి. మన ఆసామీలో ద్వేషం రగులుతూనే యున్నది గదా! ఐదు మాసముల పాటు ఆతనిలో గందరగోళం టపాకాయలు పేలుతూనే యున్నవి. ఓపిక తగ్గింది. ఐదుమాసముల మూడు వారములు దొర్లిపోయినాయి. గందరగోళం బ్రద్దలైంది. అంతేకాదు, ఒకనాడు ప్రార్థన చేస్తూ టప్‌మని ఆపేసాడు. వెనుకటిస్థితికి వచ్చాడన్నమాట. ఇదే బాగుం దన్నాడు. ఎంచేత? “ఈ గురువుగారే కదా నన్ను అయోమయ స్థితిలో దించారు మరి!” ఇంతలో తను ఒక ఉదయం నిత్యప్రార్థన చేస్తూ ఉండగా, గురువుగారే బంగరు వెలుగు వెదజల్లుతూ, నవ్వుతూ ప్రత్యక్ష మయ్యారు. ఆశ్చర్యపోయాడు మనవాడు! కోపం, ద్వేషం అంతా ఎగిరిపోయింది. మాస్టరుగారు వచ్చి తనను కలుస్తానని చెప్పినమాట గుర్తుకు తెచ్చుకున్నాడు. కాని ఇంక ఎంతమాత్రం నిలువ లేకపోయాడు. గురువుగార్ని వెంటనే చూడాలి! ఏ రైలు దొరికితే ఆ రైలు పట్టుకొని చెన్నై వెళ్ళిపోయాడు. అక్కడనుండి ఇక కుంభకోణమే! కుంభకోణం వెళ్ళగానే గురువుగారి పిల్లలు చెప్పారు – వారి నాన్నగారు నాగపూరులోనున్న ఒక కుమార్తెను చూడటానికి వెళ్ళారని. ఆతని ఆవేదనంతా, వెంటనే వెళ్ళి తన గురువుగారికి క్షమాపణలు చెప్పేయాలని! తాళలేకపోయాడు.

అక్కడకు వెళ్ళాలంటే, నాగపూర్ మధ్యభారత్‌లో నున్నది. కుంభకోణం దక్షిణదిన నున్నది. ఆ రోజుల్లో రైలుమాత్రమే ఒకే ఒక్క ప్రయాణ సదుపాయంగా నడిచేది. ఆ పైన అనేక రైళ్ళు మారి అక్కడకు చేరాలి. ఇక, ఆ రైళ్ళు ఎలా నడిచేవో మీకు తెలుసా? ఎప్పుడూ చాలా ఆలస్యంగా నడిచేవి. అంతా అనిశ్చితమే! అటువంటి ఆలస్యం గురించి ఒక జోకు చెబుతారు. మా చిన్నతనంలో ఒక రైలు నడిచేది. అది ఎప్పుడూ ఆలస్యంగా రావటమే! కాని ఒక రోజు మాత్రం చాల

ఖచ్చితంగా రావలసిన సమయమునకే వచ్చి నిలచింది. ప్రయాణీకులు మహా ఆనంద పడిపోయారనుకోండి! రైల్వేకూలీని ఏమిటని అడిగారు. వాడు ఫక్కున నవ్వి, "ఇది నిన్న రావలసిన రైలు – ఈవాళ వచ్చిందని చెప్పాడు. రైళ్ళ రాకపోకలు ఆ రోజులలో అలా ఉండేవి. ఈనాడు కొంత మెరుగైందనుకోండి!

ఏవైనా విషయాలు చేయవలసివస్తే, అమెరికా మిత్రులతో అంటాము, 'ఇది రేపు చేద్దాము' అని. రాబోయే దినము కూడా మళ్ళా 'రేపే' కదా! అలాగ ఆతడు నాగపూర్ వెళ్ళాలి. వెళ్ళాలంటే, ఆ శిష్యుడు చెన్నై రావాలి కదా! అక్కడ నుండి కొన్ని వందల మైళ్ళు ప్రయాణం చెయ్యాలి. అయినా నాగపూర్ వెళ్ళాడు. తను చేరిన కొద్ది క్షణాల ముందే మాస్టరుగారు చెన్నై వెళ్ళారు. మరో రైలెక్కి చెన్నై వెళ్ళాలి. ఈ సాధకుడు చెన్నై వచ్చి మాస్టరు గారి అమ్మాయిల్లో ఒకరింటికి చేరాడు. మాస్టరుగారికి కొడుకులు, కుమార్తెలు మరి ఎక్కువే! ఆ పిల్లలు, వారి నాన్నగారు విజయవాడ దిక్కుగా ప్రయాణ మయ్యారని చెప్పారు. మరి ఎక్కడకు వెళ్ళింది తమకు తెలియదని చెప్పారు. ఎక్కడకు వెళ్ళాలో ఈయనకు తోచలేదు గాని, వెళ్ళాలి! చివరకు తన ఇంటికి వెళ్ళటమే తెలివైనపనిగా తోచింది. కాగా తనలోనున్న ఉద్వేగము కూడ పలుచబడింది. మొదటిది ద్వేషము వలన పొంగిన ఆవేశము, ఇక రెండవది గురువుగారి ఘనతను మెచ్చుకొనుటచే ఉప్పొంగింది. ఇక ప్రస్తుతము అది కూడ చల్లబడింది. మెదలకుండా దొరికిన బండి పట్టుకొని తన ఇల్లు చేరుకున్నాడు. ఈ రోజులలో ఆ రైలుబండి కనీసం రెండు గంటలు ఆలస్యంగా నడిస్తే, ఆ రోజుల్లో ఆరుగంటలు ఆలస్యంగా నడిచేది. నేను చెబుతున్న ఈ విషయం ఒక శతాబ్దం క్రిందటిమాట. ఈ శిష్యుడు బండిదిగి ఇంటిముఖం పట్టాడు. సరిగ్గా, ఈయన దిగిన పెట్టె కెదురుగా యున్న బెంచిమీద అయ్యగారు, మాష్టారు, ఆసీనులై యున్నారు. ఏం చేస్తున్నారు? మన మిత్రుని వైపే చూస్తూ ముసిముసి నవ్వులు ఒలకపోస్తున్నారు. ఈయనగారు అవాక్కై పోయాడు. ఉబ్బి తబ్బిబ్బయ్యాడు. అమాంతంగా వెళ్ళి గురువుగారి కాళ్ళమీద పడ్డాడు. ఆనందం పట్టలేదు. నోటమాట రాలేదు.

అప్పుడు మాస్టరుగారన్నారు. "ఆరు మాసముల తరువాత నేనే నిన్ను కలుస్తానని చెప్పలేదా?"

చూసారా! గురువుగారే ఆయనను చూడటానికి ఎలా వచ్చారో! ఆతని ఇంటికి వెళ్ళకుండానే! అతనికి బండి దిగీదిగగానే, కట్టెదుట నిరీక్షిస్తూ, బెంచిమీద కూర్చొని నవ్వుతూ మరీ ప్రత్యక్షమయ్యారు గదా! ఇదో చిన్న ఉదాహరణ మాత్రమే! మాస్టరుగారి ఔన్నత్యము, ఆయన లీలలు ఎలా ఉంటాయో చవి చూస్తారని ఈ సంఘటన గురించి చెప్పాను. అంతేగాని మీ మీ తర్కప్రమాణాల్ని ఉపయోగించి ఆయనను మీరు జయించలేరు. ఆయనను కొలత వేయలేరు లేక మీ క్రమశిక్షణ గాని, మీ మంచి అలవాట్లుగాని, ఆయన ముందు పని చేయవు. ఒక శిష్యునికి ఏవో కొన్ని చెడు ప్రవర్తనలను చూపించేరు గదా అని గాని, ఉదయం 10 గం॥ల అయినా స్నానం చేయకపోవటం వంటివి చూచి భ్రమపడవద్దు. అవి నీలో యున్న ముడులను విప్పటానికి, లేకపోతే నీలో క్రమశిక్షణ లేకపోతే, దాన్ని నీలో కలిగించటానికి, ఒకసారి నీలో అతిగా క్రమశిక్షణ పేరుకుపోతేను, దాన్ని బ్రద్దలు చేయడానికనో, ఎవ్వరికి ఏ సమయాన ఏది సరిపోతుందో దాన్ని అందించటానికి ఈ మార్పులు చేర్పులు, పరీక్షలు పెడుతూ యుంటారు. అలోపతీలాగా చికిత్స అన్నింట ఒకేలా ఉండదు. హోమియోపతీలో లాగా వేదనలను బట్టి వ్యక్తులకు వేర్వేరు ఔషధముల నిచ్చెదరు. ఒక శిష్యునకు ఒక మోస్తరుగను, మరొకరికి మరోరీతిగను ఉంటుంది. ఎవరికేది పనిచేస్తుందో ఆయనకు బాగా తెలుసు. అందుకే వ్యత్యాసములు కనిపిస్తాయి. ప్రేరణలు మాత్రమే అవి – అందువలన దిద్దుబాట్లు సక్రమంగా జరుగుతాయి. ఒక కట్టెలో జరిగే మార్పువలే, అగ్ని పుట్టుట నిదానంగా జరుగుతుంది. సాధారణంగా జరిగే యోగాభ్యాసమున, హఠయోగమున శ్వాసాభ్యాసమును తీవ్రతరము చేయాలి. వెన్నును ఆధారముగా చేసుకొని కొన్ని అభ్యాసములు చేయుట వలన కుండలిని ప్రేరేపింపబడుతుంది. కుండలిని అగ్ని నీ దేహమునందు చేయబడి యుండదు. దానిని సృష్టించాలి. ఎట్లనిన, నీ ప్రాణాగ్నిని, నీ దేహకణములయందున్న అగ్నిని సంపుటీకరించుట

వలన ఏర్పడుతుంది. అది యోగమున ప్రథమ సోపానము. శరీర కణముల యందు ఉష్ణము రూపమున యున్న అగ్నిని – నీవు శ్వాస క్రియ ద్వారా జనింపజేయు ఉష్ణమును సంధానపరచుట వలన కుండలిని అగ్ని ఆవిర్భవించును. గురువు ఒక ప్రక్కనుండి అది జనించుటకు తగు విధముగా సర్దుబాటు చేయును. మరియొక ప్రక్కనుండి దేహమండల మంతను ఉష్ణము జనించుటకు తగు మార్పులు చేయును. అది కారణముగనే, నీవు ప్రార్థన నిర్వహించునపుడు, తప్పక నీ శరీరము యొక్క ఉష్ణోగ్రత పెరుగును. ధ్యానము చేయునపుడు ఉష్ణోగ్రత పెరిగినచో, ధ్యాన ప్రక్రియ సక్రమముగా జరిగినట్లు భావించవలయును.

రామాయణమున సుందరకాండ యందు, సముద్ర లంఘనము చేయునపుడు కొంత సమయము మేరకు ధ్యానము చేయుటచేత, జనించిన అగ్నివలన హనుమ వేరే రీతిగా గోచరించెను. కావున, మాస్టరు సి.వి.వి. గారు శక్తివంతముగా ధ్యానము చేయునపుడు, ప్రతి మూడు గంటల కొకసారి లోటాల లోటాల మజ్జిగ త్రాగుచుండెడివారు. నీలో వేడి అధికముగా జనిస్తే, ఉపశమనము కలుగుటకు మజ్జిగను సేవించమంటారు. కాగా ఊరగాయ అతిగా తిన్నపుడు కలిగే వేడికి మాత్రము కాదు సుమా! అది వేరే రకమైన ఉష్ణము. వేడిచేసిందని అంటాము. మార్పులు జరిగిన తరువాత జనించే వేడి ఇచ్చుటి విషయము. ఒకసారి గనుక ఆ తాపము జనిస్తే, అంటే హృదయమున స్థిరపడి యుండెడి దానినే మాస్టరు గారి శక్తి అంటాము. ఆ తాపమే నిన్ను కూడదీసుకొనును. అలా చేసే ముందు, కావలసిని సర్దుబాట్లు పూర్తి చేయును. పిదప మూలాధారమునకు మీరు చేర్చబడుదురు. అది మనల్ని ఆయన పైపైకి ఇంకా ఉద్దీపనం చేస్తారు. మనలను ఉద్దీపనం చేయుగాక!

మనం చేసే ప్రార్థనలలో, తత్సంబంధిత క్రియ ఒక స్వయం సూచనగా వెలువడుతుంది. అందుకుగాను ఒక డైరీని ఉపయోగించండి. అందిన చక్కని ఆలోచనలను, అందులో వ్రాయండి. కొన్నిమార్లు అవి మీ స్వంత ఆలోచనలు కూడ కావచ్చును. లేక కొన్ని సమయాల్లో అవి గురూపదేశములుగా అందించ

బడును. అట్టివి నిర్మాణాత్మకముగా యున్నచో తప్పక వానిని పాటించవచ్చును. పరివర్తన అనే సక్రియ నీలో మొదలైనట్లే. ఒక వృక్షముయొక్క చివరి కొమ్మలలో తెరచుకొన్న పుష్పముల మాదిరిగా లేక అచటనే కాచిన లేదా మాగిన ఒక ఫలము మాదిరి, నీ హృదయము విచ్చుకుంటుంది. పునాది మట్టమున వృక్షము పండ్లను కాయునట్లే హృదయకమలము కూడా అంతే! అది ఒక చక్రము. శక్తి వలయాకారముగా భ్రమణము చేయును. పుష్పము వికసించే శక్తి. ఒకటి స్థితి శక్తి, రెండవది గతిశక్తి. చక్రము లక్కడున్నవి! పద్మము లున్నవక్కడ! ఈ విధమైన వికాసము మొదలైనచో, అదే సమయమున అధోముఖమున నున్న చక్రములు కూడా పద్మములుగా వికసిస్తాయి. రాజయోగమున, హృదయమునకు క్రింది వరుసలో నున్న భాగమును అయస్కాంతీకరించును. ఉదరవితానమునకు గల పైభాగము నుండీ, ఉదరవితానమునకు గల క్రిందిభాగమునకు సంబంధించి ఒక క్రియ జరుగును. ఈ క్రియద్వారా, దేహయంత్రాంగ మంతయు అనగా మూలాధారమునుండి హృదయము వరకు వికసించును. ... 'ఎలా జరుగుతే అలాగే జరుగనీ', 'ఏమి వస్తే అదే రానీ .. స్వీకరిద్దాం అనే ధోరణి – కర్మ సిద్ధాంతాన్ని ఎదిరించినట్టుకాక, ఆ వచ్చినదానికి స్పందించే తీరు – వీటి గురించి నేను చెప్పటం జరిగింది. అది మెల్లమెల్లగా జరుగుతుంది. ఇది అత్యంత ప్రధాన మైనది. ఈ రోజున మనలోనున్న వివిధ వర్గముల వారున్నారు. వారు రకరకముల సాధనలు చేస్తారు, వారు విన్నవి, వారు కన్నవి కూడ. కాని స్పష్టముగా వారిని గుర్తించలేము. ఏదో తోస్తే అదే ప్రయత్నం చేస్తూ యుంటారు. ఇదీ అదీ అనకుండా – వీరందరూ ఏదో ఒక సహాయం గురించి మనవద్దకు వస్తారు. ఏ రకమైన సాయం? ఆరోగ్యం సర్దుబాటు చేసుకొనటానికో, రకరకాల ప్రాణాయామ పద్ధతులను పాటించాలనో, మాస్టరుగారు చెప్పని పద్ధతులను సాధించటమో చేస్తారు. ఇవి వారి మనస్సులో ముందే ఊహించుకొని యున్న ప్రణాళికలు. అవికూడా సాధించవచ్చు. దురదృష్టవశాత్తూ రకరకాల మార్గాలలో చిక్కుకుంటాము. ప్రధాన మార్గమున యుండి కూడా, సి.వి.వి.గారు చెప్పినట్లు, కావాలనుకుంటే వేరే క్రియలను కూడా చేయండి, అర్థం ఏమిటి? అనవసరం అని! కదా! చిత్తవృత్తిని

బట్టి రకరకాల విషయముల పట్ల ఆకర్షితు డవుతున్నావు. ఏది ఆ ముచ్చటగా తోస్తుందో, దానిని ఆచరిస్తానంటావు. అన్నీ యిలాగే యుండీ అన్నింటిలో పాల్గొనాలని భావిస్తావు. మీకు రామకోటయ్య గార్ని తెలుసుననుకొంటాను. మాస్టరుగారి యోగానికి చెందినవారు. వారొక ముఖ్య శిష్యుడు. ఆరోగ్యరక్షణకు ఎన్నడూ ఏ సాధనా చేయలేదు. ఎందుకని? మాస్టారుతో యున్నాము. ఆయనే చూసుకుంటారని. ఉండవలసిన ఆరోగ్యస్థితిని వారే చూస్తారు. అంతగా పనిచేయలేనంతగా బలహీన పడవు గదా! నీ సామాన్య ఆరోగ్యమునకు ప్రమాదము లేదు. నడచిపోతుంది. కొంత కర్మఫలము అనుభవానికొస్తుంది. కొంత తీరిపోతుంది. తతిమ్మాది పట్టించుకోకు. ఇవాళ తలనొప్పి వచ్చిందనుకో! ఒక మాత్ర మింగు; కడుపు నొప్పి, ఒక గోళీ మింగుతావు. లోపల దురదగా యున్నది. మరో గోళీ మింగ వచ్చును. ఇ.కె. మాస్టరుగారి తండ్రిగార్ని మీకు తెలిసుంటుంది. ఆయనకు ఒకసారి జ్వరం తగిలింది. మాస్టారు హోమియో మందు నిద్దామనుకున్నారు. కాని, ఆయనే మన్నారో తెలుసా! “నీవిచ్చే మందు హోమియోపతీ మందో, మరోపతీ మందో గాని, జ్వరమే గదా! మూడురోజులో, నాలుగురోజులో ఉండి పోతుంది. దాంతో కొంత కర్మ విరుగుడు జరుగుతుంది. జరగనీ! ఇక్కడ దానికి మరో పార్శ్వముంది. అయితే చాలా ప్రాణాయామ వ్యాయామము చెయ్యాలి. రకరకాల క్రియలు చెయ్యాలి. కాని మాస్టరు సి.వి.వి గాని, ఇ.కె. గారు గాని, మాస్టరు ఎమ్.ఎన్. గారు గాని, గురుపరంపర గాని, వీటిని గురించి పట్టించుకొనలేదు. సరిగదా! మాస్టరు జ్వాల్‌కూల్‌గారు, ప్రాణాయామ వ్యాయామము, క్రియలు చేయనే వద్దన్నారు. ఎందుచేత? అవి మనకు హాని చేయునట! ఇలా కాకుండా, నీవు నిత్యము చేయు వ్యాయామము మాత్రము చేయవచ్చును. సర్దుకుంటుంది.

ఇంతకన్న ఉన్నతమైన ఏర్పాటు యున్నది. నీకు దానితో సంధానము కుదిరియే యున్నది. నీ ఆరోగ్యసమస్యల వలన, ఆర్థిక సమస్యల వలన, కుటుంబ సమస్యల వలన, వ్యక్తిగత సమస్యల వలన మరీ వానిలో మునిగి పోవద్దు. అన్నీ సర్దుకుంటాయి. జరుగవలసిన సర్దుబాట్ల నన్నింటిని అదే చేస్తుంది. కర్మపార్శ్వమును

అర్థము చేసుకో! అప్పుడు అనేకానేక చిక్కులను వాటిని అలాగే స్వీకరించగలవు. కలత చెందవు. కర్మసిద్ధాంతాన్ని బాగా ఒంట పట్టించుకో! వర్తమానంలో ఎలా తెలుసుకో! ఆపైన దుష్టపరిణామాలు కలుగకుండా జాగ్రత్త పడాలి. పరమగురువు కుత్‌హూమి తమ శిష్యులకు ఒక సూచన యిచ్చారు. "మీ కార్యకలాపములు పురోగమనదిశగా సాగాలి గాని తిరోగమనదిశగా సాగకుండుగాక!" పురోగమనము వలన ముమ్మందుకు వెళతాము. తిరోగమనమున వెనుకబడతాము లేక వెనుకకు మళ్ళీ రావటం జరుగుతుంది.

మనం సృష్టించిన సన్నివేశములకు మనమే బాధ్యులమై, ప్రారంభదశకే జారిపోయి కర్మఫలాన్ని పొందుతాము. ఆ స్థితియందు ప్రతి స్పందనా జ్ఞానమే ఉండాలి గాని ప్రతి చర్య ఏమిటా అనే ఆలోచన కాదు. క్రమంగా ఈ కొద్ది ఉపకరణములతో లేక ఉపాయములతో ముందుకు సాగగలము. కాగా ఆ హిరణ్మయ శరీరమునకై రూపము దిద్దబడే క్రియలో, మూలాధారమున అగ్ని సంగ్రహము జరుగును. మరి ముందుగనే మార్పులు, చేర్పులు చోటు చేసుకుంటాయి. అవి మనస్సునకు, ఆవేశమునకు, భౌతిక శరీరమునకు సంబంధించినవే! ఇంకా కొన్ని భావనలు, గ్రహణశక్తి పరిమితులు విషయమున గల స్థితిగతులు సరిదిద్ద బడును. ఎందుచేతనంటే, అవి నీ మార్గమునకు ప్రతిబంధకములుగా నిల్చును. క్రియ ఒక రీతీలో ముందుకు జరిగే స్థితిలో, ఉష్ణోగ్రత యందలి హెచ్చుతగ్గుల వ్యత్యాసమును కూడ గమనించగలవు. ఒక ప్రక్కగా ఈడ్వబడుటను సహితము గ్రహించగలవు. నేను తరచు, మన పెట్రోమాక్స్ లైటు ఉదాహరణగా తీసుకుంటాను. దీన్ని విద్యుత్తు రాక పూర్వము ఉపయోగించేవారము. ఆ గ్యాసులైటుకు వత్తి, గ్యాసును లోనికి పంపటం, జ్వాల పుట్టుట జరుగుతుంది గదా! అయితే ఆ వత్తి (Mantle) మనయొక్క 'బుద్ధి' బుద్ధికోశము వంటిది. ఆ వత్తికి అగ్ని తగిలితే మండుతుంది. మండి వెలుగుతుంది. అది ఆ వచ్చే జ్వాలకన్న వందరెట్లు హెచ్చుగా వెలుగును వ్యాపింపచేస్తుంది. జ్వాల నందలి అగ్ని మనస్సు వంటి దయితే, మనస్సు యొక్క వెలుగే, సగము బుద్ధి వెలుగైతే, మధ్య నూరింతల వ్యత్యాస

మున్నది. తొలుత దానిని నీవు స్పృశించగలవు. ఒక శుభోదయాన్న అది రూపు తొడిగి, మరునాటికి మొగ్గ పుష్పముగా వికసించును. పుష్పించే మొక్కయందు పుష్పము వికసించే వరకు ఎన్ని మిలియన్ల పరివర్తనలు జరుగునో తెలుసునా? అదంతా ఒక రసాయన శాస్త్రమే! మార్మిక రసాయన శాస్త్రము!

ఆ మార్పులు, చేర్పులే పుష్పవికాసమునకు తోడ్పడును. అదే మోస్తరుగా మన మనస్సున ఆవేశమున, దేహమున కూడ అనేకానేక పరివర్తనలు, సవరణలు జరగాలి. మీకు కొంత అక్షరజ్ఞాన ముంది గనుక చదువను, వ్రాయను చేయగలరు. అందుకనే అక్షరాస్యులుగా పిలువబడుతున్నారు. దానితోపాటు కొంత తెలివితేటలు కలిగినాయి. కొంత మనోవికాసము జరిగింది. మరి ఇప్పుడేమో దైవ మెక్క డున్నాడు అని ప్రశ్నిస్తున్నారు. అది కుదరదు. విధిగా జరుగవలసిన మార్పులు మనలో జరగాలి. అనుభూతి అప్పుడు కలుగుతుంది. పరిణామదశ అక్కడ నున్నది. మాస్టరుగారు ఆ విషయము కొరకు తమ మాట నిచ్చారు. దాని ఫలితముగనే ఆ క్రియ మీలో యిప్పుడు జరుగుతున్నది. మీరు ఏమి చేయాలో అనే విషయాన్ని చెప్పటానికి నే నిచ్చట లేను. చేయవలసింది నే చేస్తా! ఏది? మీ గురించి. కాని యధావిధిగా ప్రార్థన చేయండి. చేస్తూ, తెలిసిన విధానాలను పాటించండి. విధి విలాసమునకు () కట్టుబడి యుండుట, అన్నింటను దైవమును దర్శించగలుగుట, ప్రతి దినము ప్రార్థన చేయుట డైరీ ప్రతిదినము వ్రాయుట వంటిది. అంతా సర్దుకుంటుంది. రాజుగారు దర్బారుకు వస్తే అంతా నిశ్శబ్దంగా ఉంటారు - కదా! టీచరు క్లాసులో అడుగు పెట్టగానే పిల్లలందరూ తమ తమ సీట్లలో కూర్చున్న మాదిరి. కిమ్ అనకుండా టీచరుగారివైపు తిరిగి బుద్ధిగా కూర్చుంటారు. కాగా అతి మంచి పాఠశాల అయుండాలి - అవునా? కాదా? ఉన్నతశ్రేణి బాల్యం కలిగి ఉండే న నిమ్నశ్రేణిల్లో సహజంగానే విధేయత ఏర్పడుతుంది. అందుచేతనే ఈ పద్ధతిలో ఊర్ధ్వముఖమునుండి అధోముఖదిశగా నుంటుంది గాని, క్రిందినుంచి ఊర్ధ్వముఖముగా నుండదు. కాగా, మీరు అంత ఎత్తునకు ఎక్కుటలేదు - అదే మిమ్మును పైకెత్తుతుంది. మహాభారతములో ఒక కథ ఉంది.

ఒకానొక శిష్యుడు నూతిలో పడిపోగా, గురువుగారు ఆతనికి హఠయోగము ద్వారా బయటకు రావచ్చని సంకేతాన్నందజేసారు. రాజయోగబాటలోనైతే గురువు ఒక త్రాటిని దింపుతారు. మీరు దానిని అందుకొనగలిగితే, ఆ త్రాడును బయటకు లాగుటద్వారా, మీరు బయట పడవచ్చును. అక్కడ చిన్నవ్యత్యాసమున్నది. రాజ యోగమున గురువే నిన్ను బయటకు తెచ్చును. గురువే తగినంత శక్తిని పంపించును. అయతే వరుణగ్రహము (యురేనస్) కిరణము చురుకుగా నున్నది. గనుక దానికి అది కూడ తోడైనచో, ఫలితము బాగుంటుంది.

కావున హిరణ్మయ శరీరము (సువర్ణ శరీరము) నిర్మాణమున నున్నపుడు నీకు ఆ రూపము ఒక లీలగా గోచరించును. నిర్మాణము పూర్తికాగానే, నీకు ద్వంద్వజీవిత విధానము ప్రాప్తించును. మనకు పరిపూర్ణమైన అవగాహన కలుగుటకే మాస్టరు ఇ.కె.గారు 'మంద్రజాలము' అను గ్రంథమును రచించారు. ఈ శిష్యుడు తన విశేషరూపమున గిరిశర్మ అని పిలువబడును. తన సహజ రూపమున జ్వాల్‌కూల్‌గా తెలియబడును. ఆతడు గిరిశర్మగా కర్తవ్యమును పాలించు నపుడు తాను జ్వాల్‌కూల్ అను ఎరుక యుండదు. మరి జ్వాల్‌కూల్‌గా తన చర్య సాగేటపుడు, తానే గిరిశర్మ యను నామముతో ఒక విశేష కార్యమును కూడా నిర్వహించుచున్నానను స్మరణ యుండనే ఉండదు. ఒకనాటి ఉదయమున, తన దైనందిన యోగకార్యక్రమము ముగిసినవేళ, తనకు ఆ మార్మికసత్యము అవగాహనకు వచ్చినది. అది తాను సహజముగా జ్వాలాకూలుడనని, లౌకిక కార్యక్రమమున గిరిశర్మగా పిలువబడుచున్నానని, మరి శాశ్వతముగా తాను జ్వాలాకూలుడనని, లౌకిక కార్యక్రమమును గిరిశర్మగా పిలువబడుచున్నానని, మరి శాశ్వతముగా తాను జ్వాలాకూలుడనని‌న్ని. ఇక ఆ నామము జ్వాలాకూల్ మార్పు చెందని తన జీవునకు సంబంధించినదని తన ఎరుకకు దర్శనమైనది లేదా గుర్తించుట జరిగినది. మరి గిరిశర్మ యను నామము, గుర్తించుటకుగాను, గిరిశర్మావతారము వరకు మాత్రమే పరిమితము చేయబడినది.

అదే విధముగా, మనందరి నామములు, మనకున్న సామాజిక హెూదాలు,

మన కులములు, మన జాతీయతలు మొ॥వి ఈ జన్మలో మనంగా గుర్తింపుగానున్న వన్నీ కూడ ఈ జన్మ చివరనే తుడుచుకునపోతాయ్! మనతో అవి ఏవీ రావు. మరుజన్మలో ఆ పురుషుడు స్త్రీ కావచ్చు. ఆ స్త్రీ పురుషుడు కావచ్చు. అనేకమంది స్త్రీలు తమ వచ్చే జన్మలో పురుషులుగా రూపొందవచ్చును. వారు వీరు, వీరు వారు కావచ్చును. అది వేరే కథ! అంచేత ఈ జన్మలో మీకు గల నామరూపముల తోను, లింగముతోను, హోదాతోను, జాతీయతతోనూ, కులముతోనూ శాశ్వతముగా తెలియబడుట, పిలువబడుట, గుర్తింపబడుట జరుగును. రెండవతి కేవలము ఒక పాత్రపోషణమే గదా! సహజ విశేషణపాత్రలు రెండూ ఒకదానితో ఒకటి మిళితమైపోతాయిలే అని తెలుసుకున్నాడు. మన జీవితాలకు కూడా ఈ విధంగా జరుగవచ్చు, అట్టిది జ్వాల్‌కూల్ మహర్షులవంటివారికే అని భావించ వద్దు. సరిగా అర్థం చేసుకుంటే, ఇట్టివి మన సుదీర్ఘ ప్రయాణమున మనము చేసే మజిలీల వంటివే. ఆ స్వర్ణదేమును గనుక పొందితే, నీకు సంబంధించిన నామాన్ని, నీ దీక్షానామాన్ని కూడా తెలుసుకొనగలవు. పశ్చిమ దేశాలలో అనేక మంది నన్ను కలసి, "గురూజీ! నాకు దీక్షానామాన్ని ప్రసాదించండి" అని అడిగేవారు.

దాన్ని మనం సంపాదించాలి. మాస్టరు సి.వి.వి.గారు ఏమన్నారో తెలుసా! "సూక్ష్మదేహము, అమరత్వం సాధించి, సూక్ష్మదేహనిర్మాణం జరగాలి." బంగారు దేహనిర్మాణమే ప్రధానంశా మిక్కడ. అది మనతోనే యున్నది. సిద్ధంగానే యున్నది. దాని దర్శనం చేసుకోవాలి. అంచేతనే మీరు దాన్ని, సిద్ధపరచుకోవాలని నేననుట లేదు. ఆ ఎత్తుకు మీరెదగాలి. దాన్ని సాక్షాత్కారం చేసుకున్న తరువాత వేరే కథ నడుస్తుంది. ఆ బంగరు దేహంతో నీవు ప్రయాణించవచ్చు. సృష్టియొక్క పునాదు ల్లోనికే వెళ్ళవచ్చు. ఆ దేహములోనే మరో పార్శ్వము, మనము పర్యటించిన ఆ ఆశ్రమమునకు సైతము వెళ్ళవచ్చును. ప్రతీరాత్రి నిద్రలో కలలు కనేటపుడు, వ్యక్తులు విహరిస్తారు. ప్రకృతి వారిని తమ తమ సూక్ష్మదేహములలో బయటకు పంపుతుంది. ఇక్కడ మరోలా జరుగుతుంది. ఇక్కడ పాల్గొనేది ఆ స్వర్ణదేహమే! సచేతనంగానే శిష్యుడు ఆ దేహముతోనే విహరిస్తాడు. ఒకానొక శిష్యుడుగాని,

విద్యార్థిగాని, ఒక ఆకాంక్షాపరుడుగాని ఎప్పుడు శిష్యుడని పిలువబడతాడంటే, అదిగో, పైన చెప్పిన సాక్షాత్కారము అతనిలో జరిగినప్పుడు. ఆ శిష్యునియొక్క అవగాహన, అంతర్దృష్టి పెంపొందుతాయి. అంతేగాక, దివ్యప్రణాళిక సయితము దర్శింపబడుతుంది. అందులో తన పాత్రను తాను పోషిస్తాడు. అటువంటివారు తరచుగ తమ దేహమునుండి బయటికి వెడలి, తమ దేహమును శయ్యపైన చూడగలుగుతారు. శ్రీ రమణమహర్షికి తమ పదహారవఏట అట్టి చిత్రము జరిగింది. అటువంటివారికి "మృత్యువు కేవలము ఒక కల్పిత కథే!" ఎందుచేత ననగా, ఆతని గుర్తింపు తన హిరణ్మయదేహమున నున్నదిగాని తన పంచ భౌతిక కాయమున కాదు. ఆ శరీరము రాలిపోయినను తాను కలత చెందనే చెందడు. గీతలో చెప్పబడినట్లు "వాంసాసి జీర్ణాని యథా విహాయ ..." పాతబడిన దుస్తులను వదలివేసి నూతన దుస్తులను వేసుకున్నట్లే – ఆ విషయాన్ని కొద్దిమంది గ్రహిస్తారు. శ్రీకృష్ణుడు, అర్జునునితో అంటాడు గదా, "ఓ అర్జునా! నీవు శాశ్వతుడవే! కానిది ఈ శరీరమే!" అది శ్రీకృష్ణునకు నిత్యకృత్యమే గదా! అర్జునునకు కాదు. సీతాకోక చిలుక ఎక్కడ? గొంగళీపురుగు ఎక్కడ? గొంగళీపురుడు సీతాకోలచిలుకగా రూపాంతరము చెందునని ఊహించతరమా? కోశావస్తద్వారా పరిణామము ప్రాప్తించింది. కదా! ధైర్యముతో అంగీకరించుట అను సత్యము అలవరచుకోవాలి. అందుకోసమే జ్వాలాకూలుడు ఆయన శిష్యునికి సంబంధించిన కథ నొక దానిని ఉటంకించాను గదా!

"అది నాకెందుకు జరగాలి?"

"ఎందుకు కాకూడదు? నీవు అలా ఫిర్యాదు చేయవద్దు." ఫిర్యాదులు మొరలు ఏమీ సాయపడవు. వచ్చినదాన్ని అంగీకరించటం, అనుసరిస్తూ మరి పనిచేయటమే! స్వీకరిస్తూ, మాస్టరుయొక్క బలమును అండగా చేసుకొని పనిచెయ్యి. ఆయన సన్నిధిలో నున్నామనెడి విశ్వాసముతో పనిచేయటమే యను మార్గ నిర్దేశ మది. ఏకసూత్ర ప్రణాళిక అది. తతిమా విషయములు వాటికవే సర్దుకుంటాయి. అయితే నీవు జరగాలని కోరుకునే అంత వేగముగ మాత్రమ జరుగవు. వెండితెర

మీద ఒకదాని తరువాత మరొకటి, సన్నివేశములు, త్వరత్వరగా తిరిగిపోతాయి. జీవుమనే ఈ నాటకరంగమున, కూడ చిత్రంగానే జరిగిపోతుంటాయి; అయితే కాలగతిమాత్రము వేరే పార్శ్వాన్ననుసరించి నడుస్తుంది. అంగీకరిస్తూ, ఏ పనినైనను చేస్తూ, ఏకోన్ముఖుడుగా చేస్తూ పోతూ యున్న సందర్భమున ప్రార్థనలయొక్క ప్రాముఖ్యత తెలియవస్తుంది. క్రమంగా మీరు మీ దేహమునుండి విడవడి బయటకు రావటం ఎలా జరుగుతుందంటే, ఒక చెట్టునుండి పుష్పము విరిసిల్లినట్లు, ఒక చెట్టు మీదనుండి పండు వచ్చేటట్లు, పాలనుండి వెన్న వెలివడినట్లుంటుంది. నీ స్థితి గతులిప్పుడు ఆ వెన్నతోను, పుష్పములతోను లేక ఒక ఫలముతోను సరిపోతుంది గాని, పూర్వస్థితిలో మాత్రమ కాదు. అది పూర్వాశ్రమం. ఒక సన్యాసితో ఆ విషయాలు ముచ్చటిస్తే, అది నా పూర్వాశ్రమం అంటాడు. అయినా సరే, ఆ ఆశ్రమంతో ఇంకా లాలూచీలుంటాయి. అది వేరే కథనుకోండి. ఆయన సాక్షాత్కారము పొందిన వ్యక్తి కాకపోతే మాత్రము, పూర్వాశ్రమము అలానే యుంటుంది. దూరంగానే ఉన్నట్లే కనిపిస్తారు కాని, దానితో లింకు మాత్ర ముంటుంది. కాని అందులో తలమునకలు కాకపోయినా! జ్వాల్‌కుల్‌గారు చెప్పినట్లు "ప్రపంచముతోనే యుండు, అంతేగాని ఆ ప్రపంచంలో మాత్రం మునిగిపోకు", "దానితోనే యుండు" అనగానే, దాని అర్థము, దానితో మమేకం కావాలని కాదు, దాన్నే వైరాగ్యం అని కూడ అంటారు. చాల రకముల పేర్లున్నాయి. అందు లోకి పోవద్దు. ముఖ్యంగా, మానవునిలో అంతర్నిహితంగా, నిగూఢంగా ఒక గొప్ప శక్తి యున్నది. దానిలో, తనలో దాగియున్న అగ్నిని ప్రోగుచేసి బంగరు కాంతిని సంపాదించగలిగే పటిమ యున్నది. అదే యోగమార్గమునకు ప్రథమ సోపానము. యోగమార్గాన్నే ఎంచుకునేటపుడు, మనలో ప్రతివారూ సాధించ వలసిన విషయముగా అది పేర్కొనబడినది. అది ప్రధానంగా అపేక్షణీయమైనది గనుక, మనం ప్రత్యేక శ్రద్ధను దానిపట్ల వహించాలి. లేదంటారా, మీ మీ కాలాన్ని, ద్రవ్యాన్ని, శక్తిని ఈ బృందజీవితాలకై వృథా చేయవద్దు. అది ప్రధానం కాకపోతే డబ్బును, శక్తిని, కాలాన్ని ఎందుకు వృథా చేయాలో చెప్పండి! మాస్టరు గారు మనపట్ల కృపాకటాక్షాలతోనే యుంటారు. ఆ కారణంగానే ఈ రకమైన

సాంఘిక బృందజీవనము, ఈ విధంగా నలుమూలలనుండీ సహకారము అందటం వీలుపడింది. విశేషించి ప్రకృతి కూడ తనవంతుగా సహకరిస్తుంది. అదే రీతిన, ఈ సంఘటనా కార్యక్రమమున పాల్గొనుచున్న వారందరూ, ఈనాడు ఏవత్ భూమండలమంతయు ఏ ఆయురారోగ్యముల గురించి తహతహలాడుచున్నారో మాస్టరుగారి మంగళాశాసనము ద్వారా పొందుదురుగాక! మృత్యువును అధిగమించుట అనే అంశము గురించి గురుపరంపర చాల సుదీర్ఘముగనే చర్చించిరి. అందుచేత ప్రధానంగా మన ముందున్న కర్తవ్యము మృత్యువునకు సంబంధించినదే! మాస్టరు సి.వి.వి.గారు దివ్యబృందములనుండి దిగివచ్చి ఈ సమస్య త్వరితముగనే పరిష్కృత మౌతుందన్నారు. ఆయనే తన దేహమునుండి 18మార్లు వచ్చి విషయం సుగ్రాహ్యమయ్యేటట్లు చూపించారు.

శ్రీ షిరిడిబాబాగారు కూడా తమ దేహము వదలిపెట్టి మరి మూడు దినముల వరకు తిరిగి ప్రవేశించలేదు. మాస్టరు సి.వి.వి. గారు కూడా అదే విధముగా 18 మార్లు ఈ క్రియను చేసి చూపించారు. మీ బంగారు దేహ నిర్మాణము పూర్తి అయితే, మీకు ఈ దేహముతో పని లేదన్నారు. లహరీ మహాశయులు ఒకే ఒకసారి తమ మనుమడుకు ప్రదర్శించారు. కాని సి.వి.వి.గారు తమ శిష్య బృందముపై చెరగనిముద్ర వేయాలన్నట్లు అదే ప్రక్రియను 18 మార్లు ప్రదర్శించారు. చేస్తూ ఏమన్నారంటే, "నేను వెళుతున్నాను, మరో ఐదు నిముషముల తరువాత నా దేహాన్ని పరీక్షించండి."

మరి వైద్యపరీక్షలు తేల్చినదేమంటే, ఇక అది మృతదేహమే! అని వాఙ్మూలమిచ్చారు. కాని తిరిగి ఆయన దేహమున పునఃప్రవేశము చేసారు. జాతి ఈ స్థితిని సాధించలేకపోయింది. సాధిస్తే మనము ఎన్నో ఇక్కట్లనుండి తప్పించుకొనవచ్చును. ఇది దేవదేవుని నిర్ణయము కావచ్చును. మరి ఆ శక్తి యుక్తులనను అందించినవారు మాస్టరు సి.వి.వి. గారు. ప్రతి సద్గురువు ద్వారా జరిగే దివ్యకార్యమిదే సుమా! అట్టివారి చరమ లక్ష్యం కూడా ఒక శిష్యుడు ఈ అమరత్వాన్ని వాస్తవమైనదని నిరూపించగలగాలని, కార్యరూపములోకి తేవాలి. అయితే ఈ

సందర్భమున, సి.వి.వి. అను అక్షరములనుండి వెలువడే శబ్ద ప్రకంపనలు వరుణ గ్రహముద్వారా వ్యాపించి, అధికముగా సహాయమున యినుమడింపచేయబడును. నీ చేతిలో ఒక అద్భుత విషయమున్నదిప్పుడు. దాన్ని రూఢిచేయుట కూడ నీపైననే ఆధారపడి యున్నది. లేకపోతే, అది నిరుపయోగమే కదా! ప్రధాన విషయాన్ని విస్మరించి, అప్రధాన విషయాలలో చిక్కుకోకు. గమ్యాన్ని మరచిపోవద్దు. ఆనుషంగిక విషయాలు నెరవేరుతాయి. అవి నీ ప్రారబ్ధ కర్మనుబట్టి జరుగుతుంటాయి. ఎందుకని గింజుకోవటం? అక్కడే .... నీకు అండగా నిలుస్తుంది.

మాస్టరుగారు మిమ్ములను సుఖసంతోషములతో ఆశీర్వదించుగాక! ఈ విధమైన సాంఘిక బృందజీవనము అతి ప్రయోజనకారి యని నా విశ్వాసం. చాల విషయాలు నేను అనుభవించాను. మీకు కొన్ని అనుభవమునకు వచ్చి యుంటాయి. అయినా కాకపోయినా సమస్య రాదు. మాస్టరుగారి పాదపద్మములకు సాష్టాంగ నమస్కారములు అర్పింతుము గాక!

*స్వస్తి !*